# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Eleventh Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 23rd July, 1987.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Water Tank at Bharat Nagar Colony.

—

*1351-(V)-Q.—Sarvasri P. Janardhan Reddy (Khairatabad), ohammed Jani (Guntur I) and M. Narsimha Reddy (Shyampet):— ll the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that the construction of water tank was ipped in the Bharat Nagar Colony which is being completed;

(b) whether the Government is having any proposal to complete construction immediately; and

(c) if not, the reasons therefor?

గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జి. రాజేశం గౌడు :—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ, త్వరలోనే పని తిరిగి ప్రారంభించడం అవుతుంది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— ఈ భారత్‌నగర్ కాలనీ ఫతేనగర్ హవుసింగ్ కాలనీలో న్నది. అక్కడ సుమారు 15 వేల జనాభా ఉన్నారు. మరి ముఖ్యంగా 10 సంవత్సరాల క్రితం హవుసింగ్ బోర్డు కాలనీ కట్టడం జరిగింది. కాని ఇప్పటి వరకు రికి వాటర్ టేంక్ లేక మంచి నీటికి ఎంతో కష్టముగా ఉంటోంది. మరి ఆ ర్మాణం సగములో ఎందుకు ఆపేశారో మంత్రిగారు చెపుతారా?

---

An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ జి. రాజేశం గౌడు:—భారత్‌నగర్ హవుసింగు బోర్డు కాలనీ నీళ్ల టాంకుకు స్థలాన్ని నిర్ణయించి రు. 8 లక్షలు హైదరాబాదు నీటి సరఫరా విభాగానికి డిపాజిట్ చేయడం జరిగింది. నీళ్ల టాంకు కట్టడానికి ఎస్టిమేట్ మంజూరు చేసి టెండర్స్ కూడా పిలవడం జరిగింది. 1-6-81 వ తేదీన దీనికి కన్‌స్ట్రక్షన్ అగ్రిమెంట్ చేయబడింది. 6-6-81 వ కంట్రాక్టర్ నుండి పని ప్రారంభమయింది. నీళ్ల టాంకుకై గృహకల్ప విభాగం వారు స్థలం కేటాయించడం నీళ్ల పైపులు వేరే స్థలానికి మార్చడం అయింది. నీళ్ల టాంకు కట్టడానికి అక్కడ విద్యుత్ తీగలు ఉండడం వల్ల వారు అవి తీసి వేయడానికి కొంత ఆలస్యం అయిన మాట వాస్తవం, అదే కాకుండా భారతీయ వైమానిక విభాగం వారు నీళ్ల టాంకు కట్టడానికి అభ్యంతరం తెలిపారు. ఎందుకంటే విమాన రాకపోకలకు హైట్‌లో కట్టడం అడ్డం వస్తుందని అభ్యంతరం తెలపడం వల్ల వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన తరువాత పురపాలక సంఘం నుంచి పర్మిషన్ తీసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలపడం జరిగింది. పురపాలక సంఘం వారి పర్మిషన్ తీసుకొని ఆ పని ప్రారంభించడం జరిగింది. డిలే అవడం వల్ల కంట్రాక్టర్ నాకు ఆ రేటు సరిపోదని అభ్యంతరం పెట్టడం వల్ల తిరిగి టెండర్స్ పిలవడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— ఇప్పుడు మంత్రిగారు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు, ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారు అభ్యంతరం తెలిపారని చెప్పారు. అది 10 సంవత్సరాల నుంచి అట్లానే ఉంది. అయితే ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారు ఎప్పుడు అభ్యంతరం తెలిపారు, మరల అ అభ్యంతరాన్ని ఎప్పుడు తీసేసారో మంత్రిగారు తెలుపుతారా? మరి కంట్రాక్టర్‌తో ఎప్పుడు నెగోషియేట్ చేశారు? ఎందుకు ఇంత ఆలస్యమయింది? హైదరాబాదు సిటీలో మంచినీళ్లకు ఎంతో కష్టంగా ఉంటే ప్రభుత్వం ఇటువంటి వాటిపైన చర్య తీసుకోవడం లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— 1981 నుంచి ఉంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— 1981 లో టెండర్స్ పిలిచారు. 1983 లో పని మొదలైంది.

శ్రీ జి. రాజేశం గౌడ్:— భారతీయ వైమానిక విభాగం వారు ఒక కిలో మీటరు దూరాన ఉండడం వల్ల అభ్యంతరం తెలిపారు. ఇది 1981 లో అగ్రిమెంట్ అయి రు. 8 లక్షలు డిపాజిట్ చేయడం జరిగింది. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం లేదు. సరే ఏది ఏమయినా సిటీలో వాటర్ టాంక్స్ హవుసింగ్ బోర్డు కాలనీస్ వాటిలో ఏమైనా అవకతవకలు ఉంటే నేను స్వయముగా తిరిగి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్):— గౌరవ సభ్యులు క్లియర్‌గా అడిగారు. అభ్యంతరం ఎప్పుడు పెట్టారు. మరి యీ అభ్యంతరం ఎప్పుడు వెయివ్ చేశారని అడిగారు. ముఖ్యమైనటువంటి విషయం ఏమిటంటే కొత్త కాలనీ కట్టుకొని నీరు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. దీనిని ఎప్పటిలో గాని కంప్లీట్ చేస్తారు?

శ్రీ జి. రాజేశంగౌడ్:— గౌరవ ప్రతిపక్ష నాయకులు బాగారెడ్డి గారు అడిగిన ప్రశ్న బాగానే ఉంది. గతములో దుర్నిర్ణయాల వల్ల జరిగిన వాటికి మేము సమాధానాలు చెప్పడం జరుగుతుంది. నేను నాయకుల పొరపాటని చెప్పడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణము వల్ల, భారతీయ వైమానిక విభాగం తెలిపిన దానికి తొందరగా నిర్ణయం జరగవలసి ఉండె. కాని ఆ నిర్ణయాల ఆలస్యం వల్ల, వాటర్ సప్లయి డిపార్ట్‌మెంట్ ఆలస్యం వల్ల కూడా ఇది ఆలస్యం కావడం జరిగింది. 1981 లో రు. 8 లక్షలు డిపాజిట్ చేసినా ఈ కారణాల వల్ల ఆలస్యం అయింది. అయితే ఈనాడు ఆ విధానం లేదు. ఏదైనా కాలనీ తలపెట్టినప్పుడు దానికి వాటర్ సప్లయి స్కీమ్ మొదలే కంప్లీట్ చేయాలని ఇప్పుడు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ టాంకు విషయములో సాధ్యమైనంత త్వరలో పని ప్రారంభించే దానికి నేను స్వయముగా వెళ్లి తనిఖీ చేస్తాము. టాంక్ ఓవర్‌హెడ్ పిల్లర్స్ పూర్తి అయినాయి, పైన మాత్రము కట్టవలసి ఉంది. పని ప్రారంభించినప్పటి నుంచి దాదాపు ఒక సంవత్సరం లోపల పని పూర్తి చేస్తామని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— మంత్రిగారు చెప్పిన సమాధానం సంతృప్తికరంగానే ఉంది. ఒక సంవత్సరములో పూర్తి చేస్తామంటున్నారు. కాని మేము అడిగింది ఇండియన్ ఎయిర్ లైన్స్ వారు అబ్‌జక్షన్ ఎప్పుడు చెప్పారు, దానిని ఎప్పుడు విత్‌డ్రా చేసుకొన్నారు?

శ్రీ జి. రాజేశం గౌడ్:— ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి లెటర్ నెం. 10001/78, 79 లో వారు అభ్యంతరం తెలిపినప్పుడు వారికి వెంటనే లెటర్ వ్రాయడం జరిగింది. దీని హైట్ ఎక్కువగా లేదు 48 ఫీట్ ఉందని చెప్పినప్పుడు వారు ఒప్పుకోవడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్ తీసుకోమని వారు తెలపడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:— అది అంతా అవసరం లేదు. ఇండియన్ ఎయిర్ లైన్స్ వారు అభ్యంతరం ఎప్పుడు తెలిపారు, మళ్లీ ఎప్పుడు ఏక్స్‌ప్లైన్స్ తెల్పడం జరిగింది?

శ్రీ జి. రాజేశం గౌడ్:— 16-3-83 లెటర్ వ్రాసినప్పుడు ప్రత్యుత్తరంగా 30-11-84 వారు పురపాలక సంఘం వారి పర్మిషన్ తీసుకోమన్నారని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు ఆ చాప్టర్ అయిపోయింది. ఒక సంవత్సరం లోపల కంప్లీట్ చేస్తాము అంటున్నారు.

శ్రీ మహమ్మద్ జాన్:— మంత్రిగారు పూర్తి చేస్తాము అన్నారు. పాత ఎస్టిమేట్ ఎంత, రివైజ్డ్ ఎస్టిమేట్ ఎంతకు తయారైంది? టెండర్స్ పిలుస్తున్నారా?

శ్రీ జి. రాజేశం గౌడ్:— అక్కడ వాటర్ ట్యాంకు లేకపోయినా వారికి వాటర్ సప్లయికి ఎలాంటి ఆటంకమూ లేదు. వాటర్ సప్లయి చేయడం జరుగుతోంది. అదే కాకుండా ఎస్టిమేట్ ఎంతయినా కానివ్వండి. మేము ఒప్పుకొని త్వరగా, తప్పని సరిగా ట్యాంక్ కంప్లీట్ చేయిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇదే కాదు, హౌసింగ్ బోర్డు కాలనీలు ఎక్కడ ఉన్నా వాటర్ సప్లయి ట్యాంక్స్ పూర్తి చేయడం జరుగుతుంది, అందరికి నీరు అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— దాని పాత ఎస్టిమేట్ ఎంత? ఈ జాప్యం వల్ల కొత్త ఎస్టిమేట్ ఎంత అనేది నా ప్రధానమైన ప్రశ్న.

శ్రీ జి. రాజేశంగౌడ్:— రు. 17. 95 లక్షలు పాత ఎస్టిమేట్. రివైజ్డ్ టెండర్స్—ఆ కంట్రాక్టర్ నాకు సరిపోదనడం వల్ల—రివైజ్డ్ టెండర్స్ త్వరలోనే పిలుస్తున్నాను. అది కూడా ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. అతనిని ఆర్బిట్రేషన్ ద్వారా మీరు ఎందుకు చేయడం లేదని పంపడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

### Cultural Sub-Centre at Srisailam.

82—

*7258-Q.—Sri Gurram Narayanappa (Uravakonda):—Will the Minister for Ports, Commerce, Sports, Youth Services and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that Cultural Sub-Centre is proposed at Srisailam; and

(b) if so, the objectives of the Sub-Centre and the funds allotted for the same during the current year?

సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జె. ఆర్. పుష్పరాజు)

(అ) అవునండీ! 31—1—1987 న తమిళనాడు గవర్నరు శ్రీ ఎస్. ఎల్. ఖురానాగారు శంకు స్థాపనచేయడంకూడా జరిగింది.

(ఆ) ఈ ఉపకేంద్ర లక్ష్యములు, ఈ క్రింద పేర్కొనబడినవి :—

1. జీర్ణదశలోనున్న దక్షిణాది కళారూపాల పరిశోధనలను పోస్ట్—డాక్టరేటు స్థాయిలో పెంపుచేయుట.

2. కళారూపాల విషయంలో అప్రమత్తత కలిగించేందుకు వర్క్‌షాపులను నిర్వహించుట

3. జానపద కళలను, వాటి నిర్దిష్ట పరిధిలో వృత్తి పరంగా నేర్చుకొనుటకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట.

4. ప్రధాన కేంద్రమైన 'దక్షిణప్రాంత సాంస్కృతిక కేంద్రము' తంజావూరునకు డాక్యుమెంటు చేయడంలో సంధాన కర్తగా వ్యవహరించుట.

5. అరుదైన చేవ్రాలు ప్రతులు, పత్రములు, పనిముట్లు/ఇతాృదులు సంగ్రహించు కార్యక్రమం చేపట్టుట.

6. సాంస్కృతిక బృందాల పరస్పర మార్పిడిని చేంపుచేయుట.

నిధులు సమకూర్చవలసిఉంది. ఈ విషయము 'దక్షిణ ప్రాంత 'సాంస్కృతిక కేంద్రము' వారితో సంప్రదింపులోనున్నది.

శ్రీ జి. నారాయణప్ప : అధ్యక్షా, మొదట కేంద్ర ప్రభుత్వం వారు ఈ కేంద్రాన్ని ఉపకేంద్రంగా కాకుండా కేంద్రమునే మన రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాని ప్రకారంగా కేంద్రప్రభుత్వం మన రాష్ట్రాన్ని వసతి, మిగతా సౌకర్యాలను కల్పించాలని అడిగినపుడు మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయినా దానిని మన రాష్ట్రంలో పెట్టకుండా తమిళనాడుకి తరలించిన మాట వాస్తవమా? అయితే తరువాత మన ప్రభుత్వం ఉపకేంద్రం కాకుండా కేంద్రం రావాలని పట్టుబట్టి చర్యలు తీసుకుందా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు : - అధ్యక్షా, ఈ దక్షిణ ప్రాంతసాంస్కృతిక కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌లోనే పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వములో సంప్రదించిన మాట వాస్తవమే, అయితే ఆ కేంద్రాన్ని తంజావూరులో పెట్టడం జరిగింది. అటువంటి పరిస్థితులతో ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడి, సంప్రదించి ఈ ఉప కేంద్రాన్ని మన రాష్ట్రానికి వచ్చే విధంగా కృషి చేశారు. భారతదేశం మొత్తంలో ఒకే ఒక ఉప కేంద్రం ఉంది. ప్రధాన కేంద్రానికి, అది మన రాష్ట్రానికి తరలించడం జరిగిందని తెలియచేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):— ఈ శ్రీశైలం సాంస్కృతిక ఉప కేంద్రం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులేమైన ఇచ్చిందా ? ఇస్తే, అగ్రాంటు ఎంత ? రాష్ట్రప్రభుత్వ గ్రాంటు ఎంత? అంతే కాకుండా ఏడు మాసాల క్రితం అక్కడ పునాది వేశారు. అప్పటినుంచి ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాత్ర ఎంత ? కేంద్రప్రభుత్వం పాత్ర ఎంత ? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎంత ప్రొవైడ్ చేశారు? పని ఏదశలో ఉంది?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు : ఈ ఉపకేంద్రాన్ని ఇచ్చేటప్పుడు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చవలసిందిగా కేంద్రం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్స్. మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా సమకూర్చడానికి సంసిద్ధతని వ్యక్తం చేసింది. దాదాపు 30 ఎకరాలను శ్రీశైలంలో భవన సముదాయాల కోసం కేటాయించిరి. కాన్‌టూర్ మ్యాప్స్ తయారు చేయడం జరిగింది, రాష్ట్ర స్పెషల్ ఆర్కిటెక్చర్ వెంకటరమణారెడ్డిగారి ఆధ్వర్యంలో కాన్‌టూర్ మ్యాప్స్ ఆధారంగా డిటెయిల్డ్ ప్లాన్స్ తయారీలో ఉన్నాయి. కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చడానికి సిద్ధంగా ఉందని తెలియచేస్తున్నాను. మిగతా విషయాలకు వస్తే, ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి దక్షిణ ప్రాంత సాంస్కృతిక కేంద్రానికి కార్పస్ ఫండ్ మెంబర్సుగా ఉన్న అయిదు రాష్ట్రాలు సమకూరుస్తాయి. ఆంధ్రప్రదేశ్,

కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరిల నుంచి నిధులను కేంద్రానికి ఇస్తారు. కార్పస్ ఫండ్‌గా, దాని నుంచి తిరిగి ఉపకేంద్రానికి నిధులను వారు సమకూర్చవలసి వుంటుంది. ఇంతవరకూ మన రాష్ట్రం నుంచి ఒక కోటి రూపాయలను కార్పస్ ఫండ్‌గా ఇవ్వమని చెప్పారు. 1986-87 లో రు. 10 లక్షలు ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరములో రు. 20 లక్షలు మళ్లీ కార్పస్ ఫండ్‌గా కేంద్రానికి ఇవ్వబోతున్నాము. వచ్చే ఆర్థిక సంవత్సరములో మిగతా డబ్బు ఇస్తాము. ఒక కోటి రూపాయలను కార్పస్ ఫండ్‌కి ఇచ్చాము. అందులోంచి ఉపకేంద్రానికి కావలసిన నిర్వాహణ ఖర్చుల, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చులను ఆ కేంద్రం భరించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రము ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేస్తుంది. ఎంత అవసరమైతే అంత మేరకు నిధులను రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది.

శ్రీ వి. రాంభూపాల్ చవుదరి : స్పెసిఫిక్ ఆన్సర్ లేదండి, వేగ్‌గా ఉంది.

మిస్టర్ స్పీకర్ : ధర్మారావుగారూ అడగండి.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) : సాంస్కృతిక కేంద్రం ప్రధాన కేంద్రం మన ఆంధ్ర ప్రదేశ్‌లో రాకపోవడానికి, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని రాష్ట్రప్రభుత్వం ప్రొవైడ్ చేయలేనందుకే తమిళనాడుకి తరలించింది. శ్రీశైలంలో తెలుగు యూనివర్సిటీ పెడుతున్నారు. దానికి, ఈ సాంస్కృతిక ఉప కేంద్రానికి సంబంధం ఉందా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు : ఈ సాంస్కృతిక కేంద్రాన్ని ఈ రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు చివరి వరకు కూడా కేంద్రంతో సంప్రదింపులు జరిపిన మాట యదార్థం. దీనికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని, సౌకర్యాలని అన్నిటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం కలిగిస్తుందని, ఇక్కడే పెట్టాలని అడిగిన మాట తమకు, గౌరవ సభ్యులకు తెలుసు. కారణాలు ఏవైన ఉండవచ్చును. తంజావూరుకి ఇచ్చారు. అటువంటి పరిస్థితులలో ప్రధాన మంత్రిగారితో ముఖ్యమంత్రిగారు చర్చించిన తర్వాత కనీసం ఉప కేంద్రం ఇస్తామని చెప్పి ఇక్కడ పెట్టారు. మెయిన్ సెంటర్‌కి సబ్ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్‌లోనే ఉందని తెలియచేస్తున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలిగించ లేకపోవడం అనే కారణంతో ఆ కేంద్రాన్ని వేరేచోట తరలించడం జరిగిందనేది యదార్థం కాదు.

శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి (ఆర్మూరు):— జీర్ణ దశలోగల ప్రాచీన కళలను పోషించడానికి సంకల్పించడం ముదావహం. అయితే కంపోజిషన్ ఏమిటి? డైరెక్టర్ ఉంటారా? ఎట్లా పనిచేస్తుంది?

శ్రీ జె.ఆర్. పుష్పరాజు : సాంస్కృతిక ఉప కేంద్రం ముఖ్యఉద్దేశము గతకాలంలో బాగా పాపిలర్, ఇప్పుడు జీర్ణదశలో ఉన్న కళలను తిరిగి రివైటలైజ్ చేయడానికి పెట్టడం జరిగింది. దీనియొక్క ప్రధాన ఉద్దేశం వర్క్ షాప్స్, ట్రయినింగ్ క్లాసెస్ పెట్టడం, కనుక వర్క్‌షాప్స్ నిర్వహించడానికి నెలకు రు. 2,000 చెల్లించే విధంగా ప్రతి ఒక్కదానికి ఒక డైరెక్టరుని నియమించడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మంత్రిగారు ఏ ప్రశ్నకైనా "సవాల్ కుచ్ ఔర్ హై జవాబ్ ఏక్ హై" అన్నట్లు సమాధానం చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఈ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? స్ట్రక్చర్ ఏమిటని గౌరవ మాజీమంత్రి గారడిగారు. ఆ విషయం మన శాసన సభ్యులకు తెలియచేయాలి. డైరెక్టర్ ఉంటే వారి క్రింద ఎందరు సిబ్బంది ఉంటారు. స్టాఫ్ ఎంత? సెంట్రల్‌గవర్నమెంట్ గ్రాంటు ఎంత? ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. క్లియర్‌గా వారి వద్ద సమాచారం లేకపోతే ప్రశ్న వాయిదా వేయండి.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— ఈ సాంస్కృతిక ఉప కేంద్ర లక్ష్యాలు తమకు మనవి చేశాను. వర్క్ షాప్స్ కండక్ట్ చేయడం, కూచిపూడి, గురుకులాల డాక్యు మెంటేషన్ ఎండ్ రికార్డ్ ట్రెయినింగ్ ఇన్ మాన్యుఫాక్చరింగ్ ఆన్ మ్యూజిక్ ఇన్‌స్ట్రు మెంట్స్ అనే వేరియస్ బ్రాంచెస్ ఉన్నాయి. ప్రతి బ్రాంచిలో నాలుగయిదు వర్క్ షాప్స్ పెడతారు. ప్రతి దానికి ఒక్కొక్క డైరెక్టరుని నియమిస్తారు. గెస్ట్ లెక్చరర్స్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒక్కొక్క వర్క్‌షాప్‌లో ఆరు నెలల కోర్సు ఉంటుంది. 15 మంది విద్యార్థులు ఉంటారు. ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున చెల్లిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు. దానిని నిర్ణయించవలసింది సబ్ సెంటర్. కేవలం రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌కు ఇంతవరకు స్టేటు గవర్నమెంటు ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— 30 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. తరువాత కాంటూర్ మ్యాప్స్ తయారుచేశారు. డీటెయిల్డ్ ప్లాన్స్ అండ్ ఎస్టిమేట్స్ తయారవుతున్నాయి. ఆ ఖర్చు అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. నిర్వహణ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కార్పస్ ఫండు క్రింద ఈ సంవత్సరం 30 లక్షలు చెల్లించడం జరుగుతుంది.

**Occupation of Malleswara Swamy Temple Lands, Nagullanka.**

**83—**

***7434-Q.—Sarvasri B. Bal Reddy (Karwan), A. Narendra (Himayatnagar), V. Sreeramulu (Wardhannapet) and N. Indrasena Reddy (Malakpet):—Will the Minister for Endowments be pleased to state:**

(a) whether it is a fact that 4 acres of fertile temple land (S. Nos. 89/5 and 75/1) of Nagullanka, Razole taluk, East Godavari district belonging to Sri Malleswaraswamy Devasthanam was unauthorisedly occupied by villagers of Nagullanka in the month of March 1987; and

(b) if so, the action taken by the Government to evict the unauthorised occupants and restore the land to the temple?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. సత్యనారాయణరావు):—

(ఏ) అవునండి.

(బి) ఆక్రమణదారులను తొలగించడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది. అక్రమణదారులపై సెక్షన్స్ 447, 327,379, తదితర సెక్షన్స్ క్రింద కంప్లెయింట్ చేయడం జరిగింది. తొలగించాలని కలెక్టరుకు, ఎస్. పి. కి వ్రాయడం జరిగింది.

శ్రీ బి బాల్‌రెడ్డి :—ఈ సమావేశం ప్రారంభమైనప్పటినుంచి దేవాలయ భూముల ఆక్రమణ విషయం వస్తూనే వుంది. ప్రశ్న వచ్చినపుడల్లా ఈ సెక్షన్స్ క్రింద బుక్ చేశామంటున్నారు. ప్రైవేట్ చేయించి దేవస్థానం ఆధీనంలోకి తీసుకొనడానికి ప్రభుత్వ ప్లీడర్స్ ఎందుకు చర్య తీసుకొనలేదు? కుమ్మక్కు అయిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీద చర్య తీసుకొన్నారా? ఇకమీదట దేవాలయ భూములను రక్షించుకొనడానికి తీవ్రమైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—స్టే యివ్వలేదు. సెక్షన్ 85 క్రింద స్ట్రెయిట్‌ఆవే తొలగించడానికి చర్య తీసుకోవాలని ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాం. ఇక మీదట దేవాలయ భూములను ఆక్రమించుకొనడానికి వీలులేకుండా చర్య తీసుకొనడం జరుగుతుంది, అక్రమణదారులుంటే వారిని తొలగించాలని సర్క్యులర్ యివ్వడం జరుగుతుంది. ఇకమీద అధి జరగదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీద ఏమైన చర్య తీసుకొంటారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—వారు చేసిన లోటు ఏమీ లేదు. వెంటనే చర్య తీసుకొనడం జరిగింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు: —6.3.87 న ఆక్రమణ జరిగింది, వెంటనే ఏప్రిల్ నెలలోనే కంప్లెయింటు పడవేయడం జరిగింది. కలెక్టరుకు ఎస్. పి కి అడ్రస్ చేయడం జరిగింది. లా అండ్ ఆర్డర్ సమస్య ఏర్పడే యిబ్బంది వుందని ఎస్. పి. కి. అడ్రస్ చేయడం జరిగింది. సెక్షన్ 85 క్రింద తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మీద చర్య తీసుకొన్నారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—దీనిలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తప్పు ఏమీ లేదు. వారి ఇన్‌యాక్షన్ ఏమీ లేదు. కాబట్టి వారి మీద చర్య తీసుకొనవలసిన అవసరం లేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:—ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కుమ్మక్కు అయినారు. వారి పైన చర్య తీసుకొనలేదంటే ఎట్లా? విచారణ జరిపించండి.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—వారు నేరం చేసినట్లు, ఇన్‌యాక్షన్ జరిగినట్లు కన్పించడం లేదు. వారు ఇంకా ఏమైనా మా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటాం.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—ఆక్రమణదారులకు సపోర్టు యిస్తూ వారితో కుమ్మక్కు యినారు ట్రస్టు బోర్డు మెంబర్స్ అందోళన చేశారు. కంప్లెయింట్ రాలేదంటే ఎట్లా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—డిపార్టుమెంటుకు సమాచారం లేదు.

శ్రీ వి. శ్రీరాములు :—ఇ. ఓ మీద ఏమి నేరం లేదంటున్నారు. ఈ విధంగా భూములను ఆక్రమించినట్లు ఇ. ఓ కంప్లెయింట్ చేశారా? ఎవిక్టు చేయించ డానికి ప్రొసెస్ ప్రారంభించారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—ఈ విషయాలు వెంటనే తెలియజేయడం జరిగింది కమీషనర్‌కు చర్య తీసుకొనడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు :—దేవాలయ భూములను ఈ విధంగా ఆక్రమించు కున్నారని కంప్లెయింటు యిచ్చి ప్రొసెస్‌ని ప్రారంభించారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—వెంటనే తెలియచేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—గ్రామస్థులు ఎప్పుడు ఈ భూములను ఆక్ర మించారు? వారిని వెకేట్ చేయించడానికి మంత్రిగారు చెప్పిన నోటిఫికేషన్ ఎప్పు డిచ్చారు? ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కంప్లెయింటు చేశారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :— 6.3.87 న ఆక్రమణ జరిగింది. 10.3.87 న అధికారులకు తెలియచేయడం జరిగింది. 21.3.87 న కంప్లెయింట్ చేయడానికి పర్మిషన్ యిచ్చింది. 2.4.87 న కంప్లెయింట్ చేయడం జరిగింది. తొలగించడానికి ఏప్రిల్ లోనూ, మే నెలలోనూ కలెక్టరుకు ఆర్డర్ చేయడం జరి గింది. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చే సమస్య వుందని ఎస్.పి కి ఆర్డర్ చేయడం జరిగింది. క్రొత్త ఆక్టు సెక్షన్ 85 క్రింద తొలగించడానికి చర్య తీసుకొనవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఎంతమంది గుడిసెలు వేశారు? ఎంతమంది దున్ను కొంటున్నారు?

శ్రీ ఎన్. సత్యనారాయణరావు :—రాత్రికి రాత్రి 100 మంది హరిజనులు గుడిసెలు వేశారు. పెర్మనెంటు స్ట్రక్చర్స్ కాదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—నాలుగు ఎకరాల మీదా దేవ స్థానానికి వస్తున్న ఆదాయం ఎంత? సెంట్రల్ డెల్టాలా ఎస్.సి.ల డెన్సిటి ఆఫ్ పాపులేషన్ మన స్టేటులోనే గాక మన దేశం మొత్తం మీదనే హైయస్టు డెన్సిటి. కొన్ని దశాబ్దాల నుండి ఇండ్ల స్థలాల కొరకు ప్రయత్నం చేస్తుంటే కోకోనట్స్ గార్డెన్స్ కొరకు ప్రొహిబిట్ చేయడం వల్ల ఇండ్ల స్థలాలు ఇవ్వలేకపోయాము. అవసరమైతే ప్రభుత్వం ఈ భూమిని ఎక్వైర్ చేసి హరిజనులకు ఫాఫ్లస్ సైట్స్ క్రింద ఎందుకు వ్వకూడదు? 9-00a. m

మిస్టర్ స్పీకర్ :—ఈ ప్రశ్న సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారిని అడగండి.

శ్రీ కుడిపూడి ప్రబాకరరావు :—అయితే ఆ నాలుగు ఎకరాలపై ఎంత ఆదాయం వస్తుంది, అమ్మితే ఎంత వస్తుంది?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ ఎస్. రంగస్వామి నాయుడు :—దేవాలయ భూముల ఆక్రమణ నుండి తొలగించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మంత్రిగారు చెప్పారు. ఈ అక్రమణలు 1975 సంవత్సరంకు పూర్వం నుండి జరిగాయి. అటువంటి వాటికి రిజిస్ట్రేషన్ జరగలేదు. రెగ్యులరైజు చేయడం జరగలేదు. బాపట్లలోని తూర్పు సత్రం భూమి అని 7 ఎకరాల భూమి ఇండ్లస్థలాల క్రింద ఇవ్వడం జరిగింది కాని ఇంతవరకూ వాటికి రిజిస్ట్రేషన్ కాలేదు, రెగ్యులరైజు కాలేదు. వాటిని కూడా లేటెస్ట్ డెసిషన్ ప్రకారం తొలగించడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

Handing over of Revenue Records by Former Village Officers.

84—

*5444-Q.—Sri V. Rambhupal Chowdary:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that revenue records have not been handed over by some former Village Officers in the State;

(b) whether it is also a fact that revenue records have been misplaced while bifurcating taluks into Revenue Mandals in the State; and

(c) if so, the action taken by the Government to streamline Revenue administration at Mandal level?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి): —

(ఎ) అవునండి,

గుంటూరు జిల్లాలోని మాడలు గ్రామ కరణం కర్నూలు జిల్లా కొట్టాల, బిల్లాలపురం కరణం, ప్రకాశం జిల్లా వెల్లపరువు కరణం రెవిన్యూ రికార్డులను స్వాధీనం చేయ లేదు.

(బి) కాదండి.

రాష్ట్రంలో ఇది వరకటి తాలూకాలు, ఫిర్కాలు రద్దు చేసి రెవిన్యూ మండలాలను ఏర్పాటు చేస్తున్నపుడు ఏ రెవిన్యూ రికార్డులు కన్పించకుండా పోలేదు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల చౌదరి :— రెవిన్యూ రికార్డులను స్వాధీనం చేయని వారిపై ఏమి చర్య తీసుకున్నారు. మండల స్థాయిలో రెవిన్యూను పటిష్టం చేయటానికి ఏమి చర్య తీసుకున్నారు? రెవిన్యూ మండలాలను, పంచాయతీ మండలాలను క్లబ్ చేసి రెవెన్యూ పరిపాలనను పటిష్టం చేసే ఆలోచన వున్నదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— మండల స్థాయిలో సర్వీసెస్ ఆఫ్ రెవెన్యూ స్టాఫ్ను, సర్వీసెస్ ఆఫ్ పంచాయతీ స్టాఫ్ను మెర్జ్ చేసే విషయం ప్రస్తుతం ఆలోచనలో లేదు. గ్రామ స్థాయిలో ఫంక్షన్స్ మాత్రం మెర్జ్ చేయటానికి ఒక్కొక్క జిల్లాలో ఒక మోడల్ మండలాన్ని సెలక్టు చేసి ఎక్స్పెరిమెంటల్గా అమలు జరుపుతున్నాము. సర్వీసెస్ మెర్జ్ కాకుండా డ్యూటీస్, ఫంక్షన్సు మెర్జ్ చేసి ఎక్స్పెరిమెంటల్గా చేయడం జరుగుతున్నది విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ విలేజి అసిస్టెంట్ బాధ్యత కూడా స్వీకరించి పని చేస్తాడు. విలేజి అసిస్టెంటు డెవలప్మెంట్ ఆఫీసర్ ఫంక్షన్స్ కూడా నిర్వహిస్తాడు ఏరియాస్ను పంచుకుంటూ డ్యూటీస్, ఫంక్షన్స్ జాయింట్గా వ్యవహరిస్తారు. జిల్లాకో మండలాన్ని మోడల్గా తీసుకుని ఎక్స్పెరిమెంటల్గా చేస్తున్నాము. ఇది బాగుంటే దీనిని విస్తృతం చేయడానికి ప్రయత్నిస్తాము. ఉప్పలపాడు గ్రామ కరణం సుబ్బారావు కాన్సర్ వ్యాధితో నెల్లూరు వెళ్లి చనిపోయారు. పెదనందిపాడు ఎం. ఆర్. ఓ. వారి సోదరుని నుండి 22-3-1987 న రికార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. వారి కుటుంబం మైగ్రేట్ అయినా కూడా స్వాధీనం చేసుకున్నారు. కొట్టాల, బిల్లాలపురం కరణం ఇంటిని నంద్యాల సబ్ కలెక్టర్ సర్చ్ చేశారు కాని ఏమీ దొరకలేదు. ప్రాసిక్యూషన్కు లాంచ్ చేయాలని ఆదేశాలు ఇస్తున్నాము. ఇప్పటికే చాలా జాప్యం అయింది. జాప్యం చేసిన అధికారులను సంజాయిషి కోరడం జరుగుతుంది. ఇక, ప్రకాశం జిల్లా వెల్లపరుపు గ్రామ కరణం కోర్టుకు వెళ్లాడు. కోర్టుకు వెళ్లినంత మాత్రాన రికార్డ్సు సీజ్ చేయకూడదని ఎక్కడా లేదు. కొంత రికార్డ్స్ 6-1-1984 న తీసుకోవడం జరిగింది. మిగిలిన రికార్డ్సు అప్పజెప్పలేదు. ప్రాసిక్యూషన్ లాంచ్ చేయటానికి ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ మూడు కేసులలో మాత్రమే రికార్డ్స్ హ్యాండోవర్ చేయాలి. మిగిలిన చోట్ల హ్యాండోవర్ చేసినట్లు మా దగ్గర ఇన్ఫర్మేషన్ వుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— తెలంగాణా ప్రాంతంలో చాలామంది రికార్డ్స్ హ్యాండోవర్ చేయనివారు వున్నారు. అటువంటి వాటిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారా? చాలా చోట్ల శిస్తు వసూలు చేయడం తప్ప రికార్డ్ ఆఫ్ రైట్స్ మైన్టైన్ చేయడం లేదు. కారణం అడిగితే సిబ్బంది కొరత అంటున్నారు. దీనిపై సత్వర చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇతరత్రా రికార్డ్స్ హ్యాండోవర్ చేయని వారు వున్నారని మా దృష్టికి రాలేదు. పైన చెప్పిన ముగ్గురు కరణాల విషయం మాత్రమే మా దృష్టికి వచ్చింది. ఇక, రికార్డ్ ఆఫ్ రైట్స్ విషయంలో వాటిని

అప్ టు డేట్ చేయబోతున్నాము. ఈ యాక్టును ఎమెండ్ చేయబోతున్నాము. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్కరెన్స్ కోరాము. వారికి ఎమెండ్‌మెంట్స్ పంపాము రిజిస్ట్రేషన్ అనేది కన్కరెంట్ లిస్ట్‌లో వుంది కనుక వారి నుండి తొందరలో కన్కరెన్స్ వస్తుందని ఎదురుచూస్తున్నాము. వచ్చిన వెంటనే లెజిస్లేషన్ చేసి కొత్త నమూనా పాస్ పుస్తకాలు తయారుచేసి అప్ టు డేట్ గా రికార్డ్ ఆఫ్ రైట్స్ దానిలో పొందుపరచి మొత్తం రాష్ట్రం అంతటా కొత్త నమూనా పాస్ పుస్తకాలు ఇచ్చి లీగల్ వాలిడిటి వుండేట్లుగా, స్టాట్యుటరి బేస్ వుండేట్లుగా తొందరగా చేస్తాము.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ (దేవరకొండ) :— మా దేవరకొండ తాలూకాలో ఎస్.సి.ఎస్.టి. లు పాణి నకళ్లు కావాలని పటేల్ పట్వారీల వద్దకు వెడితే తహసీల్ ఆఫీసుకు పొండి, మా దగ్గరలేవు అంటున్నారు. అక్కడ ఆర్.ఐ. ని అడిగితే మా దగ్గర లేవు. పటేల్ పట్వారీలను అడగండి అంటున్నారు. నా నియోజక వర్గం దేవరకొండలో ఏడెనిమిది మంది పట్వారీలు రికార్డులు ఇవ్వకుండా వుంచుకున్నవారు వున్నారు వారిపై చర్య తీసుకొని రికార్డులను హ్యాండోవర్ చేసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— గుంటూరు, కర్నూలు, ప్రకాశం యీ మూడు జిల్లాలకు సంబంధించి ముగ్గురు కరణాలు మాత్రము హ్యాండోవరు చేయనట్లు మా వద్ద యిన్ఫర్మేషను వుంది. ఇంకా ఎవరైనా హ్యాండోవరు చేయలేదనే యిన్ఫర్మేషను లేదు కంప్లేంటు లేదు రెవిన్యూ అధికారుల నుండి కూడ మాకు యిన్ఫర్మేషను లేదు. ఒకవేళ యీ మాజీ పటేలు పట్వారీలు, వారి దగ్గర వున్న యిన్ఫర్మేషనును ఎవరైన గ్రామస్థులకు సప్లయి చేసి వుండవచ్చు. రికార్డు వారి వద్ద వున్నట్లు దాఖలా లేదు. తాలూకాలు మండలాలుగా ఏర్పడినప్పుడు తాలూకా ఆఫీసుల్లో వుండే రికార్డులను మండలాలుగా విభజించినప్పుడు ఆయా మండలాలకు తరలించుమని ఆదేశించడం జరిగింది. తరలించడం జరిగింది. తరలించలేదని ఎక్కడా కంప్లెంటు రాలేదు.

శ్రీ యం. బి. చౌహాన్:—కంప్లేంటు వస్తేనే యాక్షను తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఎవరైన దాఖలు చేయలేదని వారి వద్ద యిన్ఫర్మేషను వుంటే స్పెసిఫిక్‌గా చెబితే వెంటనే యాక్షను తీసుకుంటాము,

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :— ప్రతి మండల ప్రజాపరిషత్తులో సుమారు అయిదారుగురు వి డి ఓ. లు వున్నారు. వారు ఐడిల్‌గా వుంటున్నారు. వారికి స్పెసిఫిక్ వర్కు లేదు. ఆఫీసుకు టైముకు రావాలనే నిబంధన వున్నట్లు తెలియదు. విలేజి డెవలప్‌మెంటు ఆఫీసర్సు అంటున్నారు. ఏ గ్రామాలకు వెడుతున్నారో తెలియదు. దాని మీద యిన్‌స్ట్రక్షన్సు ఏమీ లేవా ? వారికి స్పెసిఫిక్ వర్కు అప్పచెబుతారా ?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— వి డి ఓ. లు ఎప్పుడూ మండల ప్రజాపరిషత్తు ఆఫీసులో కూర్చోరు. వారు ఫీల్డు స్టాప్ అన్ని డిపార్టుమెంట్సు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు ద్వారా యింప్లిమెంటు చేస్తూ వుంటారు. ఇప్పుడు పి. ఎల్. వి.

సిస్టం అగ్రికల్చర్‌కు సంబంధించి వచ్చిన తరువాత, వారు ఎక్కువగా వ్యవసాయ కార్యక్రమాలు చూస్తున్నారు. మోడల్ మండల్స్‌లో విలేజి అసిస్టెంటు, విడిఓ. కార్యక్రమాలను రెండింటిని జోడించి సబ్జెక్ట్స్‌ను కంబైన్డ్ చేసి ఏరియా డివైడ్ చేసి వారికి పంచి ఎక్స్‌పెరిమెంటు చేస్తున్నాము—ఒక మోడల్ మండల్ యిన్ యీచ్ డిస్ట్రిక్ట్—

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికెల్) :— ముగ్గురు పట్వారీలు యివ్వలేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మంత్రిగారు చెప్పారు మీరు ప్రశ్న వేశారు, ఇప్పుడు నా దృష్టికి వచ్చింది అన్నారు. ఎందుకు ఆలస్యం అయిందో చర్య తీసుకోడానికి ఆదేశిస్తామన్నారు. ప్రభుత్వానికి ఏమీ పట్టింపు లేదా? ప్రశ్న వేసి ఏడాది అయినా ఈ ప్రశ్న ఎందుకు వచ్చింది దాని సంగతి ఏమిటీ అని యాక్షను తీసుకోకుండా ఏడాది నుండి కూర్చుని యిప్పుడు ఆదేశిస్తామంటే అది న్యాయమా? రెండవది, పాత కరణాలను మీ యం ఆర్ ఓ. ల ఆఫీసుల్లో పెట్టి యిప్పటికీ రికార్డ్సు వ్రాయిస్తున్నారు. ఏదైనా కాపీ కావాలంటే వారు వ్రాస్తున్నారు రికార్డ్సు మొత్తం టాంపర్ చేస్తున్నారు. దయచేసి, పాత కరణముతో పని తీసుకునే యం ఆర్ ఓ. ను సస్పెండు చేస్తామని ఏమైనా ఆర్డర్సు వేస్తారా? లేకపోతే మీరు వారిని తీసివేసిన అర్థమే లేకుండా పోతుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఈ మూడు జిల్లాలకు సంబంధించిన కరణాల గురించే అని ప్రశ్న వేసిన గౌరవ సభ్యులు అడుగ లేదు. రాష్ట్రములో యింకా ఎంత మంది మాజీ గ్రామాధికారులు రికార్డ్సును అప్పజెప్పలేదని అడిగారు. ఇంకా ముగ్గురు రికార్డ్సును స్వాధీనము చేయలేదని చెప్పాను. జాప్యం జరిగిందనే యథార్థాన్ని ఒప్పుకుంటున్నాను. అందుకని ఆఫీసర్సు మీద చర్య తీసుకోవాలని యిన్‌స్ట్రక్షన్సు యివ్వబోతున్నాము. నేను జాప్యం జరిగిందని ఒప్పుకుంటున్నాను. మాదాలు కరణం మీద సత్తెనపల్లి కోర్టులో చార్జిషీటు పెట్టారు. చార్జిషీటు పెడితే ఆయన మీద మేజిస్ట్రేటు వారంటు యిష్యూ చేశారు. వెంటనే ఎందుకు పట్టుకోలేదని నేనూ అడుగుతున్నాను పట్టుకువచ్చి కోర్టులో ప్రొడ్యూస్ చేసి వుండాలిసింది. చేయలేదు. అదే విధంగా నంద్యాల కేసులో అరెస్టు చేశారు. ఇక ఆలస్యం జరగదు. వెంటనే యాక్షను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— ఇప్పటికీ అదే కరణాలతో రికార్డ్సు వ్రాయిస్తున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అనాతరైజ్డుగా ఎవరైనా వారికి అనుభవం వుందని వారి వద్ద వివరాలు వున్నవని వ్రాయించుకొని వుంటారు గాని యం ఆర్ ఓ.పిలిచి వ్రాయించరు, గ్రామస్థులు ఆయనను ఆశ్రయించి ఆయన అనుభవజ్ఞుడు అని యిన్ఫర్మేషను తీసుకొని వుండవచ్చు. కాని యం ఆర్ ఓ. ఆఫీసులో కూర్చోబెట్టి అధికారయుతంగా ఆ విధంగా చేయలేదు. రేపు విలేజి అసిస్టెంట్సు రిక్రూట్‌మెంట్ అయిన తరువాత వారికి ట్రేనింగు యిచ్చి అధికార పదవుల్లో ప్రవేశపెట్టిన తరువాత యిటువంటివి ఏమీ జరుగవు.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— అంతవరకు జరుగుతాయి అంటారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇంతవరకు వారిని తీసుకువచ్చి మండల ఆఫీసులో కూర్చోబెట్టి వ్రాయించండి అని చెప్ప లేదు.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :—విలేజు అసిస్టెంట్సు స్వాధీనములో ఏ రికార్డ్సు లేవు అనేది వాస్తవమా ? ఇవాళ విలేజు అసిస్టెంట్సు, కరణం మునసబుల సహాయం తీసుకుంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఏదైనా సర్టిఫికెటు తీసుకోవాలంటే కరణాలకు, మునసబులకు వందల రూపాయలు యివ్వవలసి వస్తుంది. దాని నుండి విముక్తి ప్రసాదించే అవకాశం ఉందా ?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఏ పరిస్థితులలోను, మండల రెవిన్యూ కార్యాలయములో విలేజు అసిస్టెంట్సు దగ్గర రికార్డ్సు వున్నవి. ఎవరైన గ్రామస్థులు మాజీ విలేజి ఆఫీసర్స్‌ను అర్థించి వుండవచ్చు. కాని అధికారయుతంగా మాజీ గ్రామాధికారులను దీనికి ఉపయోగించుకోండి అని ఆదేశించ లేదు. ఆదేశించము. ఉన్నటువంటి స్టాఫ్ 2,300 మంది జూనియరు అసిస్టెంట్సుకు, ఎక్కడ వర్కు సఫర్ కాకుండా విలేజు అసిస్టెంట్సు చేయవలసిన డ్యూటీస్‌ను చేయుమని వారిని టెంపరరీగా డైవర్ట్ చేశామని చెబుతున్నాను.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— వారికి అడంగల్ అంటే తెలియదు మరొకటి అంటే తెలియదు. ఉపయోగం ఏమిటి ?

(జవాబు లేదు)

## Bridge Across River Upputeru.

85—

*7064-Q.—Smt. Y. Sita Devi (Mudinepalli), Smt. V. Saroja (Tekkali) and Smt. Rajana Ramani (Visakhapatnam II):—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that a Bridge is constructed across the river Upputeru connecting West Godavari and Krishna Divisions at Elurupadu and Pedalanka;

(b) whether it is also a fact that many irregularities were committed by the contractors in laying the pile foundations;

(c) whether it is also a fact that the cost of the approach roads was over estimated and payments made to the contractors; and

(d) if so, the action taken in the matter?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—అధ్యక్షా,

ఎ. నిర్మాణములో వుంది.

బి. పైలు పునాదులు వేయలేదు.

సి. వాస్తవం కాదు.

డి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి వి. సరోజ :— అసలు పాంక్షను అయిన మొత్తం ఎంత? చెల్లించిన మొత్తం ఎంత? కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చింది ఎంత?

శ్రీ కె. జానారెడ్డి :— ఈ పనికి 106 లక్షల 29 వేలు సి ఆర్ ఎఫ్. క్రింద మంజూరు చేయబడింది—అందులో 30 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు వారివి, మిగతా డబ్బు ప్రభుత్వం యిస్తుంది. పని చురుకుగా సాగుతున్నది. ఇంకా నాలుగు నెలల్లో పూర్తి అవుతుంది.

శ్రీమతి రజనా రమణి:— మంత్రిగారు చెప్పిన సమాధానములో కొంతవరకు వాస్తవం వుండవచ్చు కంట్రాక్టరు ఎవరు? ఈ సైట్ కంట్రాక్టరుకు ఎప్పుడు హాండోవరు చేయబడింది? వంతెన నిర్మాణం ఎప్పటికి పూర్తి అవుతుంది? ఎప్రోచ్ రోడ్ ప్రభుత్వం వారికి తత్సంబంధమైన వారికి – ఎప్పుడు హాండోవరు చేయబడుతుంది?

శ్రీ కె. జానారెడ్డి :— మెస్సర్స్ హిందూస్తాన్ ఇంజనీరింగు సిండికేట్ కంపెనీ వారికి యివ్వబడింది. 7–11–85 నాడు వారికి యీ సైట్ హాండోవరు చేయబడింది. ఇంకా నాలుగు మాసాలు అగ్రిమెంటు పీరియడ్ వుంది. నాలుగు మాసాలలో పూర్తి అవుతుందని హామీ యిస్తున్నాను.

Sri K. Bapi Raju (Kaikalur):—This bridge happens to be in my Constituency. Hon'ble three Lady M.L.As. put a question about this Bridge. They are free to do so. But, this Bridge is in my Constituency. As the concerned M.L.A., I have a right and responsibility to speak.

(Interruptions.)

What I want to mention is why they are unhappy about this.

(Interruptions.)

The question reads as follows:—

"Whether it is a fact that a Bridge is constructed across the river Upputeru connecting West Godavary and Krishna Divisions at Elurupadu and Pedalanka;"

For this question, Hon'ble Minister has kindly answered by readily saying that it is under construction. But here, the question is whether it is constructed or under construction?

(Interruptions.)

In the main question itself, there is a mistake. What I want to tell you is that unfortunately, the bridge under construction is not on the river but it is a Drain only. More over...........

(Interruptions.)

Sri P. Venkatapathi:—Sir, ..............

(Interruptions.)

Sri K. Bapi Raju:—Let them interrupt, Sir. I am going to answer all of them.

(Interruptions.)

I do not know why they are protecting those ladies.

(Interruptions.)

కన్‌స్ట్రక్షను చురుకుగా జరుగుతున్నదని మంత్రిగారు చెప్పారు. చురుకుగా జరుగుతున్న పని గురించి ఇంత ప్రత్యేకమైన శ్రద్ధతో ఎందుకు ప్రశ్న వేసారో అర్థం కాకుండా ఉంది. ఇది దుర్బుద్ధితో వేసిన ప్రశ్న అని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— ఈ మాదిరిగా క్వశ్చన్ ఎందుకు వేసారని మెంబరును క్రిటిసిజం చేయడం మంచిది కాదు.

శ్రీ కె. బాపిరాజు:— క్వశ్చన్‌లోని భాగాలన్నీ కూడా తప్పుగా అడిగితే ఎలాగా? What action you are going to take?

Mr. Speaker:—The Minister has to take an objection for that. Not myself.

I am going to the next question.

Extension of Distributory from Thungabhadra Upper Canal up to Chitravathi.

86—

*7022-O-Q.—Sarvasri G. Nagi Reddy (Dharmavaram), G. Narayanappa, V. Kesanna (Gorantla), N. Gadi Lingappa (Gooty), C. Abdul Rasool (Kadiri) and N. Ramakrishna (Anantapur):—Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether there is any proposal to extend the 28th Distributory from Thungabhadra Upper Canal up to Chitravathi through Challa Subbaraya Sagar;

(b) whether the work on the said canal has been discontinued; and

(c) if so, the time by which the work on the said canal be resumed?

పెద్దతరహా మరియు మధ్యతరహా సాగునీటి శాఖామాత్యులు (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):— అధ్యక్షా, ఈ ప్రశ్న 28 వ డిస్ట్రిబ్యూటరీకి సంబంధించింది కాదు, 29వ డిస్ట్రిబ్యూటరీకి సంబంధించింది. అయినా ఆ 29 వ డిస్ట్రిబ్యూటరి గురించి సమాధానం చెబుతాను. ఎ. లేదండి, బి. ఉత్పన్నం కాదు. సి. ఉత్పన్నం కాదు.

శ్రీ జి. నాగిరెడ్డి :— ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అంటున్నారు. 29 వ డిస్ట్రిబ్యూటరీ త్రవ్వుతూ మధ్యలో ఎందుకు ఆపివేయబడింది. పరోక్షంగా భూగర్భ జల సంపదను పెంపొందించడానికి ఈ కాలువ త్రవ్వకం చేబట్టి మధ్యలో ఆపివేసారు. దానికి కారణాలేమిటి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 9 వ కిలోమీటరునుంచి 17 వ కిలో మీటరు వరకు ఈ కాలువ పనులు చేబట్టడం జరిగింది. కొంత ఎక్సెస్ పేమెంటు చేయడం వల్ల డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుగుతున్నది. అది ఈ పనులు ఆలస్యం కావ దానికికారణం అయింది.

శ్రీ జి. నాగిరెడ్డి :— 6 సంవత్సరాలనుంచి ఈ కాలువ పని ఆగిపోయింది. సుమారు 10 నుంచి 20 వేలవరకు జీలిగ చెట్లు ఈ పారకం మీద, ఈ భూగర్భ జలం పెంపొందించడంమీద ఆధారపడి ఉన్నాయి. అందుచేత వెంటనే ఈ కాలువ పని పున ప్రారంభించాలని దానికి మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— తప్పకుండా చేయిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. నారాయణప్ప :— హెచ్. ఎల్. సి. కెనాల్ నుంచి సిబిసి, గుత్తి కెనాల్ రెండూ పోతున్నాయి. దాని క్రింద 16,000 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ 16 వేల ఎకరాలలో పోయన సంవత్సరం 4 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చారు. మిగిలిన 12 వేల ఎకరాలకు నీరు ఇవ్వలేదు. గుత్తి ఏరియాలో ఎర్రదిమ్మరాయి చెరువు, వైటి చెరువు అని రెండు చెరువులు నింపి మిగిలిన ఆయకట్టుకు ఇవ్వాలి. 7, 8, సంవత్సరాలనుంచి ఆ ఆయకట్టుకు నీరు ఇవ్వడం లేదు. అందుచేత ఆ చెరువుల నుంచి డీలింకు చేసి ఆ ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి ప్రత్యేకమైన ప్రతి పాదనలు పంపించామని అక్కడున్నటువంటి ఎస్. ఇ గారు చెప్పారు. అక్కడనుంచి వారు ప్రతిపాదనలు పంపించారా? పంపిస్తే అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? హెచ్. ఎల్. సి వాటరు కన్నెకల్ చెరువు నుంచి మొత్తం అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు తరలించవలసి వస్తున్నది. ఆ కన్నెకల్ చెరువు ఆంద్రి రివర్ పైన కట్టారు. ఆంద్రి వాటరు ఆ చెరువులోకి రావాలి. హెచ్ ఎల్‌సి వాటరు ఆ డిస్ట్రిబ్యూటరీ ద్వారా గుత్తి, తాడిపత్రి, ఆలూరు, మైలవరం మొదలైన ప్రాంతాలకు పోవాలి. ఆ డిస్ట్రిబ్యూటరీ ఇచ్చేప్పుడు అక్కడి రైతులు ఎక్కువగా నీరు వాడుకోవడంవల్ల మిగిలిన ప్రాంతాలకు రావలసిన నీరు సక్రమంగా రావడం లేదు. దానికి ప్రత్యేకమైన లింకు కావాలి. అందుచేత దానిని ఏమైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇవన్నీ ప్రత్యేక ప్రశ్నలు వేస్తే బాగుంటుంది. అయినా వారు చెప్పినవి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎస్. గాధిలింగప్ప :— నిత్యం కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంతానికి — అనంతపురం జిల్లా దక్షిణ ప్రాంతాభివృద్ధికోసం ఆశించబడుతు సమాంతర కాలువ నిర్మాణం ప్రభుత్వం ఏమైనా చేసిందా? పెన్నా అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరు నిర్మాణం ఎప్పటికి పూర్తి అవుతుంది? ధర్మవరం కాలువ నిర్మాణం ఎప్పటికి పూర్తి చేసి నీరు వదులుతారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— మొదటి ప్రశ్నకు ఇన్వెస్టిగేషను తయారౌతున్నది. రెండవ ప్రశ్నకు పనులు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను.

9-30 a.m. శ్రీ ఎన్. గాధి లింగప్ప:— హెచ్. ఎల్. సి. కాల్వకు నీరు వదలిన వెంటనే చరోజి ట్యాంక్ దగ్గిర డీప్ కట్ పెంచడం జరుగుతున్నది రెండు సంవత్సరాలుగా, వాదాపు పది రోజులుగా హెచ్. ఎల్. సి. కి వచ్చే నీరు రెండు టిఎమ్‌సీలు తగ్గిపోయి జి. ఎల్. సి. కి నీరు తక్కువ ఇచ్చారు. టైల్ ఎండ్‌కు నీరు రాక ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కపర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: దాని గురించి ఇంతకు ముందే ప్రొటెస్ట్ లెటర్స్ వ్రాయడం జరిగింది. అధికారులతో చర్చించి, ఏవిధంగా చేయాలి ఆలోచించి, దాని విషయంలో చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి: హెచ్. ఎల్. సి. క్రింద తాడిపత్రి తాలూకాలో ఆయకట్టు చేర్చుకున్నారు తప్ప నీరు రావడం లేదు. ఉదాహరణకు చల్లవారిపల్లి ప్రాంతాలు ఉన్నాయి. మిగతా కాల్వలు త్రవ్వే ప్రయత్నం చేస్తారా? నీరు ఇచ్చే మిగతా ప్రాంతాలకు కాల్వలు త్రవ్వే ఆలోచన ఉందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: హెచ్. ఎల్. సి. సెకండ్ స్టేజి క్రింద, ఆయకట్టు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి తీవ్ర ఆలోచన ఉన్న మాట వాస్తవం. నిధుల కొరత ఏమాత్రం లేదు. కాల్వ పనులు చేయాలనే సంకల్పం ఉంది. అయితే మనకు కావలసిన నీటి లభ్యత విషయం ఆలోచించాలి. దానికి ప్రత్యామ్నాయ పరిస్థితులు కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఎస్. ఆర్. బి. సి. నుంచి కొంత సేవ్ చేసి మైలవరం ట్యాంకుకు ఇవ్వాలి. ధర్మవరం, యాడ్కి కాల్వ పనులు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కృష్ణ నీరు తీసుకువచ్చి వీటికి అన్నిటికి సరఫరా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి: కృష్ణ నీరు వచ్చేవరకు ఆయకట్టులో ఉన్న భూములకు నీరు ఇచ్చే అవకాశం లేదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: ప్రస్తుతం నీరు కొరత ఉంది. పనులు జరగకూడదని వారు సూచిస్తున్నారా? అందువల్ల పనులు జరుపుతున్నాము. నీరు పుష్కలంగా ఉంటే ఈ ప్రాంతాలకు నీరు సప్లయ్ చేయడం జరుగుతుంది.

## Track Guided Transport System at Hyderabad City.

87—

*7282-Q.—Sarvasri A. Madhava Reddy (Bhongir) and A. Babu Rao (Vuyyuru):—Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that Track Guided Transport System has been proposed for Hyderabad City; and

(b) if so, the details thereof?

రోడ్లు భవనాల శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):— (ఎ) అవునండీ.

(బి) ప్రతిపాదనను ఇంకా చర్చించడమవుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—హైదరాబాదు నగరంలో రోజురోజుకు ప్రయాణీకుల రద్దీ పెరిగిపోయింది. రోజుకు రెండు వేల బస్సులు తిరుగుతున్నాయి. 2000 ఏ. డి వచ్చేప్పటికి 4000 బస్సులు పెరుగుతాయి. ప్రమాదాలు తగ్గించడానికి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడానికి హైదరాబాదులో ట్రేక్ గైడెడ్ రవాణా పద్ధతి ఎప్పుడు ప్రవేశ పెడతారు? ప్రమాదాలు తగ్గుతాయి, ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది కాబట్టి వెంటనే ప్రవేశ పెట్టమని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:— ట్రేక్ గైడెడ్ విధానం అంటే ఏమిటో కొందరు సభ్యులు తెలుసుకోవాలని అనుకొంటున్నట్లు ఉంది. అంటే రైల్వే ట్రేక్ మీద పోయేది. రైల్వేలైను వేసిన దానిని ట్రేక్‌గైడ్ అంటారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— కలకత్తాలో ఉన్నటువంటిదా?

మిస్టర్ స్పీకర్:జూ అది మెట్రో రైల్వే......

శ్రీ ఎన్.— ఇంద్రసేనారెడ్డి: ఈ ట్రేక్ గైడెడ్ సిస్టం ఇండియాలో ఎక్కడైనా ఉందా?

శ్రీ కె. జానారెడ్డి:— కలకత్తాలో ఉంది, మద్రాసులో ఉంది... ..

శ్రీ ఏ. మాధవరెడ్డి:— ఈ ట్రేక్ గైడెడ్ సిస్టం యూరోపియన్ దేశాలలో ఉంది. బ్రసెల్స్, రోమ్, ఫ్రాన్స్‌లలో ఉంది. హైదరాబాదులో దాన్ని ప్రవేశ పెడ్తారా?

శ్రీ కె. జానారెడ్డి: ట్రేక్ గైడెడ్ సిస్టం అంటే—చిన్న ఇనప రైలు పట్టాలు వేసి చేసే రవాణా పద్ధతి కానీ సభ్యుడు చెప్పుతున్న ఫారిన్‌లో ఉన్నది కాదు. హైదరాబాదులో సర్క్యులర్ రైలు కావాలని ఆ ప్రతిపాదన గురించి ప్రభుత్వం చర్చిస్తున్నది, ఆలోచిస్తున్నది. ఇప్పటికే ముఖ్యమంత్రి కేంద్రానికి లేఖలు వ్రాసారు—వారు నిధులు లేక వీలులేదని చెప్పారు. అనేకచోట్ల మంచి రిసోర్సెస్ పెంచుకుని చేయాలని ఉంది. ప్రాథమిక సర్వే జరిగింది—డిటైల్డ్ సర్వే జరగవలసిఉంది.

మిస్టరు స్పీకర్: సభ్యుడు చెపుతున్న ట్రేక్ గైడెడ్ సిస్టం ఏమిటో వారి నుంచి తెలుసుకుని పరిశీలించండి.

శ్రీ కె. జానారెడ్డి:—సభ్యుడు చెపుతున్నది నేను చెప్పిన ట్రేక్ గైడెడ్ సిస్టం విషయం కాక ఇంకొక దాని విషాధ అయితే, వారు దాని వివరాలు తెలియజేస్తే పరిశీలిస్తాము.

Over-Flow of Drainage Water Near Raj Bhavan Road.

88—

*7303-Q.—Sri Bashiruddin Babu Khan (Bodhan):—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the road connecting Irrum Manzil Colony to Raj Bhavan Road at Jaffar Ali Bagh is in a very bad shape for the last 10 years due to drainage over-flowing on the roads;

(b) whether it is also a fact that the public are very much inconvenienced due to over-flow of drainage and insanitary conditions; and

(c) if so, whether steps would be taken to repair the road and prevent over-flow of drainage?

మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి :—(శ్రీ బి. వి. మోహన్ రెడ్డి)

(ఎ) డ్రయినేజీ పై నుండి మురికి నీరు ప్రవహించడం లేదు.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, మీరు ఒక ఉపప్రశ్న మాత్రమే అడగాలని అన్నారు—దీనికి ఒక ఉపప్రశ్న చాలదు—ఇది చాలా ముఖ్యమైన విషయం—కావాలంటే మరొక రోజుకు పోస్ట్‌పోన్ చేసి, వివరంగా చర్చించే అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:—I am postponing the question in view of its importance.

Post-Mortem Examination by Doctors at P.H.Cs.

89—

*3891-Q.—Sri C. Vittal Reddy (Narasapur):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that Doctors working in the District and Taluk Civil Dispensaries are empowered to conduct Post-Mortem examination;

(b) whether it is a fact that this system is causing lot of inconvenience to the public; and

(c) if so, whether the Government consider to empower Doctors working in P.H.Cs. and Dispensaries to conduct Post-Mortem examination?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డాక్టర్. డి. వెంకటేశ్వరరావు).—

(ఎ) అవునండీ.

(బి) అటువంటి ఆరోపణ లేవీ అందలేదు.

(సి) లేదండి. ఇది సాధ్యం కాదు.

శ్రీ సి. విటల్‌రెడ్డి:— శవ పరీక్షలు చేయడానికి తాలూకా ఆస్పత్రులకు, జిల్లా ఆస్పత్రులకు శవాలను తీసుకుపోతున్నారు. దానికోసం 30, 40 కి మీ. ల దూరం పోవలసి వస్తున్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, డిస్పెన్సరీలలోను డెప్యూటీ సివిల్ సర్జన్లు ఉన్నారు. వారికి అనుమతి ఇస్తే అక్కడ కూడా శవ పరీక్షలు చేయవచ్చు. ప్రజలకు అవి అతి సమీపంలో, అందుబాటులో ఉంటాయి అందువల్ల ప్రభుత్వం పునరాలోచించి ఆదేశాలు ఇవ్వాలి. ఇప్పుడు శవ పరీక్షలకు 30, 40 కిలో మీటర్లు వెళ్లవలసి వస్తున్నది. అక్కడికి వెళ్లేప్పటికి శవాలు కుళ్లిపోతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, డిస్పెన్సరీలలోను అదే హోదా గల డాక్టర్లు ఉన్నారు కాబట్టి వారికి కూడా అనుమతి ఇచ్చేందుకు ప్రభుత్వం పునరాలోచించి ఆదేశాలు ఇస్తుందా?

డా. డి. వెంకటేశ్వరరావు:— దీనిలో ఉన్నటువంటి ఒక డిఫికల్టీ, యేమిటంటే 24 గంటలు డాక్టర్స్ ఎవైలబిలిటీ అనేది కావాలి. మనకు పి. హెచ్. సి లలో ఉన్నటువంటి డాక్టర్స్ 416. ఇద్దరు డాక్టర్లు ఉన్నటువంటి పి. హెచ్. సి. లు ఉన్నాయి. మిగిలినవి అన్నీ ఒక్కొక్క డాక్టరు ఉన్నటువంటివే. వాటిలో చేయడానికి అవకాశం ఉంటుందేమో పరిశీలించి తప్పకుండా చేయడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. విటల్‌రెడ్డి:— ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న

మిస్టర్ స్పీకర్:— సప్లిమెంటరీస్ ఎలౌ చేయడం లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి: - నేను సప్లిమెంటరీ అడగడం లేదు. క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మా యింటి ముందు హాస్పిటల్ ఉంది. ఈ శవాలు వచ్చినప్పుడు యీ సివిల్ డిస్పెన్సరీస్‌లో జనరల్‌గా కొన్నిచోట్ల డాక్టర్స్ ఉన్నారు. కొన్ని చోట్ల లేరు. ఉన్నవారు లీవ్ మీద ఉన్నప్పుడు ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ విషయం మంత్రిగారు చెప్పినారు. మా దగ్గర నారాయణకేడ్, సంగారెడ్డి వరకు 100 కిలోమీటర్లు దూరం ఆ చనిపోయిన వారికి సంబంధించిన బంధువులు వచ్చి అక్కడ 2, 3, రోజులు ఉండవలసి వస్తోంది. అక్కడ ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. అక్కడ డాక్టర్స్ ఉన్నారు. వారికి యీ అవకాశం యిస్తే సమస్య తీరుతుంది.

డా. డి. వెంకటేశ్వరరావు:— గౌరవ సభ్యులు చేసిన సూచనను పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్:— వారు చెప్పింది వ్యూ తీసుకోండి, నేను సప్లిమెంటరీ ఎలౌ చేయడం లేదు.

## Mis-use of Funds in Primary Health Centre, Phanidham.

90—

*6905-Q.—Sarvasri P. Venkatapathi (Sattenapalli), N. Raghava Reddy, J. Venkaiah (Allur) and P. Ramaiah (Nidumolu):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that lakhs of rupees have been misappropriated by submitting false claims of T.A. and D.A. and for Family Planning Operations in the Primary Health Centre near Phanidham, Sattenapalli taluk of Guntur district from 1984 to 1986; and

(b) whether the Government have conducted any enquiry and if so the details thereof?

ఆరోగ్య వైద్య శాఖా మంత్రి (డా. డి. వెంకటేశ్వరరావు):—

(ఎ) పానిధం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. పి. రామ చంద్రరావుపై ఆరోపణలు అందిన మీదట ఆయన నిర్వహించిన ఆరోగ్య కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కేసులు తనిఖీ చేయవలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి గుంటూరులోని ప్రాంతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శిక్షణా కేంద్రం గణాంక అధికారిని కోరారు. ఈ గణాంక అధికారి ఆ కేసులను తనిఖీ చేసిన మీదట పానిధం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ గ్రామాలలో 165 కేసులు పునరావృత్తమైనట్లు కనుగొన్నారు.

(బి) ఆ డాక్టరుపై వచ్చిన ఆరోపణలు గురించి విచారణ జరపడానికి గుంటూరులోని ప్రాంతీయ డైరెక్టరు డా. పి. వి. మహీపతిని విచారణ అధికారిగా నియమించడమయింది.

శ్రీ పి. వెంకటపతి:—ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. నేను ఈ ప్రశ్న చాలా రోజులు క్రిందట వేసినాను. దీనికి ఒకటే సప్లిమెంటరీ వేయడానికి అవకాశం యిస్తే ఎట్లా? ఈ ప్రశ్నకు వారు సరియైన జవాబు యివ్వలేదు. వారు 163 కేసులు చేసినట్లు తెలిసింది. తెలిస్తే యేమి చేసినారనేది యిక్కడ ప్రశ్న. ఆ డాక్టరు కొన్ని లక్షల రూపాయలు కాజేయడమే కాకుండా ఫిర్యాదులు యిచ్చిన తర్వాత 2, 3 సంవత్సరాలు డి. ఎం. హెచ్. ఓ. తో సహా యితర ఉన్నతాధికారులతో కాంటాక్ట్ అయి భాగాలు పంచుకుంటూ ఆ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కాదు మిగతా అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యిది తలమానికం లాంటిది అన్న మాట. దీని ద్వారా మిగతా విషయాలు బయటకు వస్తాయని మేము కూడా చూస్తే, స్వయంగ మేము అనేకసార్లు అక్కడకు వెళ్లినప్పటికి ఆ డాక్టరు గ్రామంలో లేని విషయాన్ని ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడం జరిగింది. అక్కడ ప్రజలు యీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అక్కడ యెందుకు ఉన్నట్లు? అని ప్రశ్నిస్తున్నారు. ఇది పణితావ్ కాదు. ఇది పణితావ్ అని సెక్రటేరియట్ వాళ్ళు వ్రాసినారు. ఇది పణితం

పణిజం సమీపంలో అని అన్నారు. పణిజం గ్రామం మధ్యలో ఉంది. ఇది పెద్ద ఊరు. అంత పెద్ద గ్రామములో ఆ డాక్టరు ఆసుపత్రికి పోకుండా డబ్బు తీసుకుంటున్నారంటే దాని మీద చర్య లేదా? దాని మీాద తీసుకున్న చర్య యేమిటో చెప్పరు. పది సప్లిమెంటరీలకే ప్రభుత్వం జవాబు యివ్వడానికి దొరకకపోతే మేము ఒక సప్లిమెంటరీ అడిగితే జవాబు యివ్వడానికి ప్రభుత్వం దొరికేది యెక్కడ? అందువల్ల వారు చెప్పిన తర్వాత క్లారిఫికేషన్ పేరుతో యింకొకసారి అడగడానికి అవకాశం యివ్వాలి.

డా. డి. వెంకటేశ్వరరావు:—వారు 165 కేసులు రిపీట్ చేసినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. మొత్తం రూ. 23,925లు మిస్‌ప్రొప్రియేషన్ జరిగినట్లుగా రిపోర్టులో తెలిసింది. వారిని సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది. తర్వాత మహీపతి గారితో విచారణ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :—వారిని సస్పెండు చేసినారు. సరే వారిని సస్పెండు చేయడం అంటే వారికి బహుమతి యివ్వడం అన్నమాట వారు చాలా ఆనందగాఉన్నారు. ఇప్పుడక్కడ ప్రజలలో యే అభిప్రాయం వస్తున్నదంటే వెంకటపతిగారు ఎం.ఎల్.ఎ. గారు అక్కడున్న ఒక డాక్టరును కూడా లేకుండా చేసినారని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—అక్కడ వేరే ఒకరిని వెంటనే అప్పాయింట్ చేయడం జరుగుతుంది.

డా డి. వెంకటేశ్వరరావు :- అక్కడ వేరే డాక్టరును అప్పాయింట్ చేయడం జరుగుతుంది. తర్వాత యీ సభ్యులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని యితర ప్రాంతాలలో ఉన్నటువంటి యీ ఖాళీలను పూర్తిచేసే నిమిత్తం 700 డాక్టర్సును త్వరలో నియామకం జరగబోతోంది. ఆ లిస్టు తయారయింది. వెంటనే ఎనౌన్స్ చేయడం కూడా జరుగుతుంది.

శ్రీ పి.వెంకటపతి :—అక్కడ రెండు సంవత్సరముల నుంచి డాక్టరు లేరు.

మిస్టర్ స్పీకర్:—వెంటనే అప్పాయింట్ చేయడం జరుగుతుందని చెప్పినారు కదా. అప్పాయింట్‌మెంటు చేసే పద్ధతి కూడా ఉంటుంది కదా?

శ్రీ పి.వెంకటపతి :—వెంటనే చేస్తామని మంత్రిగారు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :—చెప్పినారు కదా?

శ్రీ పి. వెంకటపతి :—వెంటనే అంటే యెప్పుడు? అక్కడ ఒక వారం రోజాలలో డాక్టరు ఉంటారా?

డా. డి. వెంకటేశ్వరరావు :—ఉంటారండి

**L.A.Q. postponed from 18th July 1987.**
**Nationalisation of Bus Routes in the State.**

51—

*5657-Q.—Sarvasri N. R. Jayadev Naidu (Chandragiri), N. Rangaswaminaidu (Kuppam), G. Nagi Reddy (Dharmavaram), Md. Jani, K. Venkateswara Rao (Kollapur), M. Chandrasekhar (Tandur),

**Ch. Vidyasagar Rao** (Metpally), B. Bal Reddy, N. Indrasena Reddy, A. Narendra, K. Ram Mohan Rao (Cheepurupalli), K. Yerrannaidu (Harischandrapuram), G. S. S. Shivaji (Sompet) and D. Narayana Rao (Pathapatnam):—Will the Minister for Transport be pleased to state:

(a) whether the Government will nationalise the transport through out the State; and

(b) if so, whether there is any time bound programme?

రవాణాశాఖా మంత్రి :—(శ్రీ ఎం. పద్మనాభం)

ఎ) అవునండీ.

బి) రాష్ట్ర మంతటిలోని అన్ని రూట్లను దశల వారిగా జాతీయం చేయడం అవుతుంది.

శ్రీ ఎన్. ఆర్. జయదేవనాయుడు :—అధ్యక్షా, రాష్ట్రమంతటా రవాణా వ్యవస్థను జాతీయం చేయడం జరుగుతుందా అని అన్నాము. ఈ రవాణా రెండు విధాలుగా ఉంది. ఒకటి బస్సులు ద్వారా రెండవది లారీలు ద్వారా రవాణా బస్సులు జాతీయకరణం చేస్తామని చెప్పి కొన్ని జిల్లాలో చేయకుండా ఉంచినారు. అందువల్ల అక్కడ ఉండే ప్రయివేటు వ్యక్తులు ఆ బస్సురూట్ల ద్వారా ఎక్కువ లాభాలు పొందుతున్నారు. మిగతా జిల్లాలో యెక్కడంటే నేషనలైజేషన్ జరిగిందో ఆ జిల్లాలో వారికి ఆ అవకాశం లేకుండా ఉంది. కాబట్టి మీరు యీ బస్సులు నేషనలైజేషన్ యెంత తొందరలో చేస్తారు? తర్వాత యీ లారీ ట్రాన్స్‌పోర్టు గురించి చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌లో స్మగులింగ్ ఈ లారీల ద్వారానే జరుగుతోంది. ఇవి కూడా జాతీయం చేస్తే ఈ స్మగులింగు ఆగిపోయి ప్రభుత్వానికి లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. కనుక యీ రెండింటిని పేజ్డుమేనర్‌లో యెప్పట్లో జాతీయం చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం :—ప్రభుత్వ ఉద్దేశ్యం జాతీయం చేయాలనే నిర్ణయం చేయడం జరిగింది. జాతీయం చేయడం జరుగుతుంది. 580 స్కీమ్స్ ఎ. పి. ఎస్ ఆర్. టి. సి వారు ప్రకటించడం జరిగింది. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం పరిశీలించిన తర్వాత సాధ్యమైనంత తొందరలో వీటికి ఒక నిర్ణయం చేయడం జరుగుతుంది. రెండవది యీ లారీ ట్రాన్స్‌పోర్టు విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :—ప్రభుత్వం రాష్ట్రం అంతటా బస్సుల జాతీయం చేయాలని నిర్ణయం తీసుకున్నా 40 సంవత్సరాల నుంచి ఈనాటివరకు కొన్ని జిల్లాలలో యింకా బస్సుల జాతీయం కాకపోవడం పట్ల చాలా చింతిస్తున్నాను. మంత్రిగారి సమాధానములో బస్సుల జాతీయము చేస్తున్నాము 580 స్కీములు ఉన్నాయని చెబుతున్నారు. మీకు ఒక స్కీము విషయం మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. విజయనగరం జిల్లాలో బస్సులు జాతీయం చేసి అక్కడ క్రొత్త బస్సులు [illegible] అవసరము వాస్తవం కాదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. అవి అక్కడ

నెల రోజులుగా ఐడిల్‌గా ఉండి నడవలేదనే విషయం వాస్తవమేనా? అక్కడ వాటిని వ్యర్థముగా ఉంచిన మాట వాస్తవమేనా? విజయనగరంలో యిద్దరు రీజినల్ మేనేజర్లు, ఆరుగురు డిపో మేనేజర్లు, మరి కొంతమంది కార్మికుల యితర ప్రదేశాల నుంచి ట్రాన్స్‌ఫరు అయి నెలరోజుల నుంచి పని లేకుండా అక్కడనే ఉండి జీతాలు తీసుకుంటున్న మాట వాస్తవమేనా? విజయనగరం బస్సుల జాతీయం గురించి మీరు పత్రికలలో 2–7 తేదీన జూలై 6, 7 తేదీలలోన, జూలై 15, 16 తేదీలలోన జూలై 27 వ తేదీన జాతీయం చేస్తామని ప్రకటనలు చేసిన మాట నిజమేనా? ఇప్పటికైనా విజయనగరంలో జాతీయం చేసి బస్సులు నడుపుతామని ఖచ్చితంగా చెబుతారా? కనీసం స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ బస్సులను నడుపుతామని ఖచ్చితంగా చెబుతారా?

శ్రీ యం. పద్మనాభం :—గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయం వాస్తవమే. ప్రభుత్వం పరిశీలించడం కొంచెము ఆలస్యము అయినది. యింతకు ముందు ఉన్న మినిష్టరు గారు కోర్టు డెసిషను ప్రకారం వారి దగ్గర నుంచి అబ్జక్షను విన్నారు. కాని ఆ తరువాత వారి పోర్టుఫోలియో మార్చడం జరిగింది. నేను యీ పోర్టుఫోలియో చార్జి తీసుకున్నాను కాబట్టి నేను మరల వారి దగ్గర నుంచి కోర్టు డెసిషను ప్రకారం విని సాధ్యమైనంత త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ యిస్తున్నాను.

మిస్టర్ స్పీకరు :—ఒక చోటనే యిద్దరు రీజినల్ మేనేజర్లు ఆరుగురు డిపో మేనేజర్లు, కొంతమంది కార్మికులు పని లేకుండా అట్లాగ ఐడిల్ ఎందుకు ఉంచారని సభ్యులు అడుగుతున్నారు. దీని గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ యం. పద్మనాభం :—అక్కడ అట్లాగ బస్సులు ఐడిల్‌గా పడి ఉన్నమాట నిజమే. అక్కడ ఉన్న లేబరు విషయం తెలుసుకుని త్వరలోనే వారిని వేరే చోటకి పంపించే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— రాష్ట్ర ప్రభుత్వం బస్సుల జాతీయం రాష్ట్రం అంతటా చేసి సాధ్యమైనంత త్వరలోనే ఆర్. టి. సి. బస్సులను ప్రవేశ పెట్టడం అవసరమే. ఈ మధ్య కాలములో అనేక గ్రామీణ ప్రాంతాలలోని రూట్సులో రోడ్సు సరిగా లేవని ప్రయివేటు బస్సు ఆపరేటర్సు ఆ రూట్సులో బస్సులు నడిపి లక్షల కొలది రూపాయలు లాభాలు పొందుతున్నారు. గ్రామ ప్రజలు దీని వలన బస్సు సౌకర్యము పొందుతున్నారు. ఆర్ టి సి అన్ని రూట్సులో బస్సులను త్రిప్పుతామని చెప్పి రోడ్సు సరిగా లేక తరువాత ఆపు చేసి గ్రామీణ ప్రజలను యిబ్బందుల పాలు చేస్తున్నారు. ఆర్ టి సి కి నష్టదాయకంగా ఉండడము వలన ఈ రూట్సులో బస్సులు త్రిప్పుకోవడానికి ప్రయివేటు బస్సు* ఆపరేటర్సుకు అవకాశం కల్పిస్తారా? దీనిని వెంటనే పరిశీలించి ప్రభుత్వము తగువైన నిర్ణయము తీసుకుంటుందా? మూకుమ్మడిగా చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ యం. పద్మనాభం: — 530 స్కీమ్సు పరిశీలించడం జరుగుతుంది. పరిశీలించిన తరువాత దీని గురించి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి:— బస్సుల జాతీయ కరణ విషయంలో 580 స్కీమ్సు గురించి వినాలని మంత్రిగారు యిందాక చెప్పారు. యిదివరకు మినిస్టరు గారు కోర్టు డెసిషను ప్రకారం వినడం జరిగింది, వారు మారిపోయారు కాబట్టి నేను వినవలసి అవసరం ఉందని చెప్పారు. పోర్టుఫోలియో షిఫ్టింగు వలన కుంటుపడుతున్నమాట వాస్తవమేనా?

మిస్టరు స్పీకరు:— మీాకు తెలుసు. నాకు తెలుసు. బస్సులు జాతీయ చేయడం ఆలస్యమవుతున్నందువలన నష్టము వాస్తవంగా జరుగుతున్నది. కోర్టు డెసిషను ప్రకారం మంత్రిగారు పర్సనల్‌గా వినాలని ఉంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:— జడ్జిన్ కేసు విన్న తరువాత కేసు డిస్‌పోజు ఆఫ్ చేసి జడ్జిమెంటు వెంటనే యిస్తారు. కేసు పాత మినిస్టరు గారు విని ఆయన పోర్టుఫోలియో మారి ఆయన వెళ్లిపోయారు. మరి ఈ మినిస్టరు గారు వచ్చారు. వీరైనా విని వెంటనే జడ్జిమెంటు యిస్తారా? కనీసం వీరి టరము అయ్యే లోపలైనా ఈ విషయాన్ని తేల్చుతారా?

మిస్టర్ స్పీకరు:— జడ్జి పదు వింటాడు. ఆ తరువాత ఆయన కూడా టైము తీసుకుంటాడు. ఆరు నెలలు కూడా తీసుకుంటారు ఒక్కొక్కసారి. must h·a· the case and then dispose off.

S i M Indrasena Reddy:—It is the joint responsibility.

Mı Speaker:—It is subject to satisfaction.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:— విన్నవారు జడ్జిమెంటు యివ్వకుండా వెళ్లి పోవడం అనేది తప్పు కాదంటారా?

మిస్టర్ స్పీకరు:— విషయం విని శాటిసిఫై అవ్వాలి. జడ్జి విన్న తరువాత ఆయన శాటిసిఫై అయిన తరువాత ఆయన ఆరునెలల తరువాత కూడా జడ్జిమెంటు యిస్తూంటారు. ప్రొసీజరు ప్రకారం పోతారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:— ఆ ట్రాన్సుపోర్టు మినిస్టరుగారు విని వెళ్లి పోతూరు. కనీసం ఈ ట్రాన్సుపోర్టు మినిస్టరు గారైనా విని వెంటనే చెబుతారా?

శ్రీ యం. పద్మనాభం:— ఆ ట్రాన్సుపోర్టు మినిస్టరు గారు విన్న తరువాత, వారి పోర్టుఫోలియో మారిపోయింది. నేను చార్జి తీసుకున్నాను. నేను వినకుండా జడ్జిమెంటు చెప్పడం వీలు లేదు కాబట్టి నేను విని సాధ్యమైనంత త్వరలో అయ్యేటట్లు చూస్తాను.

శ్రీ డి. నారాయణరావు:— శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లా లలోని బస్సు రూట్సు జాతీయం చేస్తామని రెండు సంవత్సరాల నుంచి చెబుతున్నారు. శ్రీకాకుళం ప్లానింగు బోర్డులో కూడా బస్సుల జాతీయకరణ జరగాలని ఒక తీర్మానం ... పత్రికల ... చేశాము, యిదివరకే బస్సుల నేషనలైజేషను

పేరుతో కొంతమంది అధికార పక్షములో ఉన్నవారు లక్షల కొలది రూపాయలు సేకరించారు. ప్రభుత్వానికి వచ్చే లాభాలు పోతున్నాయి మండల పరిధిలో ఉన్నటువంటి బస్సు రూట్సు పర్మిషను యిచ్చే అధికారం మండలాధ్యక్షులకు అప్పగిస్తారనే మాట వాస్తవమేనా?

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— ఆర్ టి సి వారు ప్రయివేటు బస్సులను తీసుకుని కొన్ని రూట్సులో నడుపుతున్నారు. ఆ పద్దతి లాభదాయకంగానే ఉంది. 50 కిలో మీటర్లు, బిలో 50 కిలో మీటర్ల రూట్సు డినేషనలైజేషను చేసి ప్రయివేటు ఆపరేటర్సుకు యిచ్చే ప్రతిపాదన ఉందా? షార్టు రూట్సు వలన నష్టము ఆర్ టి సి కి వస్తూంది కాబట్టి ప్రయివేటు బస్సు ఆపరేటర్సుకు యిచ్చే ప్రభుత్వ దృష్టిలో ఉందా?

10-00 a. m

శ్రీ ఎం. పద్మనాభం: పరిశీలన చేస్తాము.

శ్రీ మొహమ్మద్ జానీ:—దీనిలో మూడు భాగాలుగా జాతీయం చేయాలని కోరుతున్నారు. గతములో కూడా కోరడం జరిగింది. మొదట బస్సు రూట్లను జాతీయం చేయడం, తరువాత పార్సెల్ రవాణాని జాతీయం చేయడం. విజయవాడ పట్టణంలో కొంత భాగము సిటీ బస్సులను జాతీయం చేశారు. గత శాసన సభలో మేము డిమాండు చేసింది ఏమంటే గుంటూరు పట్టణంలో పూర్తిగా సిటీ బస్సులను, విజయవాడ పట్టణంలో ఇంకా మిగిలిన రూట్లను జాతీయం చేయడం దాన్ని ఎప్పుడు తీసుకొంటారు? పార్సెల్ రవాణాని ప్రయివేటు యాజమాన్యానికి అప్పజెప్పినందువల్ల, వాళ్ళు కోట్ల రూపాయలు లాభము పొందుతున్నారు. దాన్ని ఆర్. టి. సి. ఎపుడు తీసుకుంటుంది? అసలు ఆ ఆలోచన వుందా? మూడవది—గతములో మీరు జాతీయం చేసినప్పుడు చాలా మంది ఉద్యోగస్తులను తీసుకోలేదు. ప్రయివేటు బస్సుల్లో పనిచేసిన ఉద్యోగస్తులను తీసుకోకుండా పోయారు. ఈ విషయం మేము అనేక ఉత్తరాలద్వారా తెలియజేశాము. పర్టికులర్‌గా గుంటూరు జిల్లా నుండి తెలిపాము. వాళ్లను తిరిగి తీసుకొంటారా?

శ్రీ ఎం. పద్మనాభం:— విజయవాడ సిటీ సర్వీసులో తిరుగుతున్న 100 బస్సుల స్థానే, ఆర్. టి. సి. బస్సులను ప్రవేశపెట్టడం కోసం 1979లో నోటిఫికేషను ఇచ్చాము. ప్రభుత్వము పరిశీలనచేసి పథకాలను ఆమోదించడం 1983లో జరిగింది. తరువాత ప్రయివేటు ఓనర్స్ కోర్టుకు వెళ్లినందున, కోర్టు వారు ప్రభుత్వ ఆర్డరును కొట్టివేసింది. మరల అబ్జెక్షన్స్‌ను విన్న మీదట, ఫయినలైజు చేయవలసిందిగా కోర్టు వారు నిర్ణయించడం జరిగింది. 1986 అక్టోబర్‌లో హైకోర్టు వారు తిరిగి ఆరు వారాల్లో డిస్‌పోజు చేయమని ఆదేశించారు. తరువాత కొన్ని కారణాలవల్ల సకాలంలో కేసును డిస్‌పోజు చేయడం జరగదని మనవి చేస్తున్నాను. త్వరలోనే ఆ స్కీములను ఆర్. టి. సి. పెట్టిన తరువాత, ప్రభుత్వము పరిశీలన చేసి తగు నిర్ణయం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పార్సెల్ రవాణా విషయం ప్రస్తుతం పరిశీలనలో వుంది. ఇంకా టైం పడుతుంది. ఆర్. టి. సి. టేకోవర్ చేసినపుడు, ఆర్. టి. సి లోకి తీసుకోకుండా మిగిలిపోయిన పాత ఉద్యోగస్తుల విషయంలో గౌరవ సభ్యులు చెప్పిం

పరిశీలన చేసి, తగు న్యాయం చేస్తానని మనవి చేస్తున్నాను. ముందు గ్రామ ప్రాంతాల్లో జాతీయం చేసిన తరువాత సిటీ సర్వీసును జాతీయ చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు II):— శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్టణంలలో ఎన్ని రూట్లను జాతీయం చేశారు? ఇంకా ఎన్ని రూట్లు ప్రతిపాదనలో వున్నాయి? 1987–88లో ఎన్ని బస్సులు, ఎపుడు జాతీయం చేస్తారు?...ఇంటరప్షన్స్

శ్రీ మొహమ్మద్ జానీ:— గుంటూరులో బస్సులను సగం మాత్రమే జాతీయం చేశారు. మిగతా సగము ఎపుడు జాతీయం చేస్తారు?

మినిస్టర్ స్పీకర్—మొదట రూరల్ ఏరియా తీసుకొన్న తరువాత అర్బన్ ఏరియాలో గ్రాడ్యుయల్‌గా చేయబడుతుంది. అర్బన్ ఏరియాలో లాస్ ఎక్కువగా వుంటుంది. రూరల్ ఏరియా ప్రాఫిటబుల్‌గా వుంటుంది. కాబట్టి ఒక పాలసీ నిర్ణయం తీసుకొన్నారు. కాబట్టి అంతకన్నా ఇంక ఏమి కావలెను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— రూరల్ ఏరియా రూట్సు బాగా లేవు. కాబట్టి......

ఇంటరప్షన్స్......

శ్రీ ఎ. కృష్ణమూర్తి (కామారెడ్డి):— విజయనగరం గాని, విశాఖపట్టణం గాని, ఆ డివిజనలో జాతీయం చేసినపుడు, అన్ని ప్రాంతాల నుండి బస్సులను స్పేవును, పంపారు. కాని అక్కడ ఐడిల్‌గా వున్నాయని వార్తలు వచ్చాయి. ఎన్ని రోజులు అక్కడ ఐడియల్‌గా పెడతారు? ఇక్కడ నుండి 400 బస్సులను పంపినట్లు మాకు తెలుసు. అక్కడ నడపడం లేదు. అక్కడ నుండి వాటిని తిరిగి పంపుతారా?

శ్రీ ఎం. పద్మనాభం:—ఇక్కడ నుండి బస్సులను పంపలేదు. కొత్త బస్సులను తెప్పించి అక్కడకు పంపడం జరిగింది. తొందరలో తగు నిర్ణయంచేసి పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. రామచంద్రరావు (పెందుర్తి):—ఆ మూడు జిల్లాలలో ఎన్ని జాతీయం చేశారు? ఎన్ని సంవత్సరాలలో చేస్తారు? 77–78 లో ఎన్ని జాతీయం చేసారు? మంత్రి గారు 580 స్కీములు పెండింగులో వున్నాయని అన్నారు. 580 స్కీములపై వారు నిర్ణయం తీసుకుంటే కొత్తగా ఎన్ని బస్సులు అవసరం అవుతుంది? అన్ని బస్సులు వేయడానికి సిద్ధంగా వున్నారా? మొదట రూరల్ ఏరియా తీసుకొంటామని అన్నారు, ప్రస్తుతం రూరల్ ఏరియాలో బస్సులు సరిగ్గా నడవడం లేదు. ఎక్కడడిగినా బస్సుల షార్టేజి అని అంటున్నారు. ఇవన్ని దృష్టిలో పెట్టుకొని వారు నేషనలైజు చేసే నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ ఎం. పద్మనాభం:—36 కోట్ల రూపాయల ఖర్చుతో 580 స్కీములను పంపారు. వారి యొక్క స్థోమతను బట్టి ఎంతవరకు ఖర్చు పెట్టగలరో పరిశీలన చేసిన తరువాత కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని మనవిచేశాను.

గౌరవ సభ్యుడు:—లాంగ్ రూట్సు జాతీయం చేయకుండా ఇంకా ఎన్ని మిగిలి వున్నాయి? ప్రతి గ్రామానికి ఆర్. టి. సి. బస్సు సౌకర్యము కల్పించే ప్రతిపాదన ప్రభుత్వము దగ్గరుందా?

శ్రీ ఎం. పద్మనాభం:—శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో 290 స్కీములను పంపాము. తాత్కాలికంగా ఆ మూడు జిల్లాలలో 100 రూట్లలో మన బస్సులు తిరుగుతున్నాయి. ప్రతి గ్రామానికి ఆర్. టి. సి. బస్సు వచ్చే ఏర్పాటు విషయంలో ఇంకా ప్రభుత్వము పరిశీలన చేస్తున్నది. ముందుగా మండల్ హెడ్ క్వార్టర్సు నుండి జిల్లా హెడ్‌క్వార్టరుకు,బస్సు ఏర్పాటు చేయాలని, సెకండ్ ఫేజ్‌లో ప్రతి గ్రామం నుండి మండల్ హెడ్ క్వార్టరు మీదుగా జిల్లా హెడ్‌క్వార్టరుకు బస్సు ఏర్పాటు చేయాలనే ఆలోచన వుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- గత శాసన సభ సమావేశాల్లో అప్పటి రవాణా శాఖ మంత్రి గారు శ్రీకాకుళం జిల్లా బస్సు నేషనలైజేషన్ గురించి ప్రశ్న వచ్చినపుడు ఒక సంవత్సరం కాలంలో జాతీయం చేస్తామని అన్నారు. జాతీయం చేయడంలో ఏర్పడిన డిలేకు కారణాలు ఏమి? శ్రీకాకుళం జిల్లాలో బస్సుల జాతీయకరణ ఎప్పటిలోగా చేస్తారో నిర్దిష్టంగా చెబుతారా?

శ్రీ ఎం. పద్మనాభం:—నాకు ముందున్న మంత్రిగారు వారిచ్చిన అబ్జెక్షన్ విన్నాను. తరువాత వారు జడ్జిమెంట్ చేయకుండానే వారి పోర్ట్‌ఫోలియో మారినందున, మరల మొదటి నుండి విని, చెప్పడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు:—ఆంధ్ర రాష్ట్రములో బస్సుల జాతీయకరణ మొదలు పెట్టారు. మాకు అభ్యంతరం ఏమీ లేదు. మేము వద్దన్నా మీరు ఊరుకోరు. 'అవ్వా పెట్టనూ పెట్టదు, అడుక్కు తిననూ తిననివ్వదు, అన్న మాదిరిగా జాతీయం చేస్తూ ప్రయివేటు సెక్టారులో పనిచేసే కండక్టర్సు, డ్రయివర్సు మెకానిక్సును అబ్సార్బు చేయడం లేదు. ఇప్పుడయినా ఒక నిర్ణయం తీసుకొని, వారి పొట్ట కొట్టకుండా ఉద్యోగములోకి తీసుకోండి. వాళ్ళ కార్మికులు. నేషనలైజేషన్ చేసేటప్పుడు వాళ్ళ నందరిని ఉద్యోగములలోకి తీసుకొంటామని కాటొగారికల్‌గా అసెంబ్లీలో సమాధానము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:—అధ్యక్షా, ప్రయివేటు బస్సులలో పనిచేస్తున్న ఎంప్లాయీస్ అందరిని తీసుకోవడం జరుగుతుంది. కాని దొంగ సర్టిఫికెట్లు పుచ్చుకొని టెంపరరీగా హాజరు పట్టీలో నమోదు చేసుకున్న వారిని మాత్రం తీసుకోవడం జరగదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు:—అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానాలలో బస్సులను జాతీయం చేసేది ఫేజ వైజాగా ందు మఫేజాల్సు చార్టర్డు సర్వీసెస్ తరువాత సిటీ సర్వీసెస్ అన్నారు. కాని గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం లాంటి పట్టణాలలో సిటీ బస్సులను జాతీయం చేయాలని మేము డిమాండు చేస్తున్నాను. అలాగే ఇక్కడ క్రొత్త ప్రయివేటు బస్సులు కనీసం వేయడానికి వీలు లేకుండా ఆర్. టి. సి. వారు కొంత బాన్ పెట్టారు. ఉన్న ప్రయివేటు బస్సులు ఏమో సంఖ్య పెరగదు కొత్త రూట్సులో వేయాలి అంటే ఆర్. టి. సి. వారు అబ్జక్షన్లు పెట్టడం వల్ల ప్రజలు బాధలు పడుతున్నారు. దాదాపు మూడు లక్షల జనాభా ఉన్న గుంటూరులో 53 సిటీ బస్సులే తిరుగుతున్నాయి. అదే 3 లక్షల 50 వేలు జనాభా ఉన్నటువంటి విజయవాడలో 125 బస్సులు తిరుగులున్నాయి. చాలా సార్లు ప్లానింగు బోర్డులో కూడా తీర్మానాలు చేసి కలెక్టరు ద్వారా ట్రాన్సుపోర్టు మినిష్టరు గారికి చాల ఉత్తరాలు వ్రాయుడం జరిగింది. ఆర్. టి. సి. లో అది ఇంతవరకు రిలాక్సేషన్ జరగలేదు. మంత్రిగారు ంతకుముందు ప్లానింగు బోర్డు ఇచ్చిన తీర్మానం గురించి సమాధానము చెప్పవలసిందిగా కోరుతున్నాను?

శ్రీ ఎం. పద్మనాభం:—గుంటూరు సిటీ సర్వీసు జాతీయం చేసే ఆలోచన ప్రస్తుతం లేదు.

శ్రీ సి హెచ్. జయరాంబాబు: -ప్రయివేటు బస్సులకైనా క్రొత్త రూట్సు ఇవ్వండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి): -మహబూబ్‌నగర్ జిల్లాలో ఎవర్‌గ్రీన్ బస్ సర్వీస్ అని ఒక ప్రైయివేట్ సంస్థవారు దాదాపు 25 బస్సులు పైన నడుపు తున్నారు. వారు దాదాపు 4, 5 తాలూకాలలో మహబూబ్‌నగర్ జిల్లాలో నడుపు తున్నారు. ఈ సర్వీసెస్ నడిచే రూట్లలో ప్రతి ఒక చోట ఆర్. టి. సి. బస్సులు నడిచే అవకాశం ఉంది. గత అనేక సంవత్సరాలుగా వీరు అధికారులను ఇతర పై వారిని మేనేజ చేసుకుని జాతీయం కాకుండా చేస్తున్నారు. ఈ రూటులను జాతీయం చేసే అవకాశం ఏమైనా ఉందా? మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 5, 6 తాలూకాలలో నడుస్తున్నాయి, ఎవర్‌గ్రీన్ సర్వీస్ బస్సులు.

మిస్టర్ స్పీకర్: - రూట్సు ఎక్కడైతే ప్రోఫిటబుల్ ఉన్నాయో అక్కడ జాతీయం చేయవలసిందే కదా.

శ్రీ కె.చిత్తరంజన్‌దాస్:— కొల్హాపూర్, కల్వకుర్తి, వనపర్తి అన్ని తాలూకాలలో నడుస్తున్నాయి. 25 బస్సులు పైనడుపున్నాయి. అన్ని రూట్లలోను బస్సులు నడిపేందుకు అవకాశం ఉంది. ఎందుకు వీరు జాతీయం చేయడం లేదు? జాతీయం చేస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం:—గౌరవ సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకుని అక్కడ వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ జాని:—విజయవాడ, గుంటూరులలో ఉన్న సిటీ బస్సులను జాతీయం చేయడానికి మీకు ఉన్న అడ్డంకులు ఏమిటి? సగము చేశారు కదా ఈ ద్వంద పాలసీలో ఆర్. టి. సి. కి దుమ్ము దొరుకుతుంది కంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. మీరు మిగతా భాగము విజయవాడలో ఎప్పుడు నేషనలైజు చేస్తారు గుంటూరు సిటీ బస్సులను ఎప్పుడు నేషనలైజు చేస్తారు?

శ్రీ ఎం. పద్మనాభం:—జానీగారు చెప్పిన సూచన తప్పకుండా దృష్టిలో పెట్టుకుని తొందరలో చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## SHORT NOTICE QUESTION AND ANSWER.

90-A—

### Merger of Rural Electrification Societies with A.P.S.E.B.

S.N.Q†. No. 7958-P:—Sri N. Rangaswamy Naidu:—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether there is any proposal to merge the Rural Electrification Societies with the A.P.S.E.B.; and

(b) whether there is any proposal to provide funds to the Rural Electrification Societies and if so, the details thereof?

సహకార శాఖ మంత్రి (శ్రీ ఎన్. ఎతిరాజారావు):—

(ఎ) లేదండీ.

(బి) ప్రస్తుతం వున్న, ఇక ముందు రాబోవునట్టి గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలకు, ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 150 లక్షలు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు:— ఈ గ్రామీణ విద్యుద్దీకరణ సొసైటీల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 150 లక్షలు ఇచ్చాము అన్నారు. కాని గత మూడు సంవత్సరాల నుంచి దాదాపు గ్రామీణ విద్యుదీకరణ క్రింద సొసైటీలు ఏర్పడినటువంటి వరంగల్లు జిల్లాలో వర్ధన్నపేట హనుమకొండ ఈ రెండు సొసైటీలు ప్రత్యేకంగా ఏర్పాటు జరిగినాయి గాని ప్రావిజినల్ రిజిస్ట్రేషన్ అయినా కూడా ఇప్పటివరకు వాటికి డబ్బు కేటాయింపు గాని వాటి యొక్క ఫంక్షనింగు గాని లేదు. గత రెండేళ్ల నుండి అనేకసార్లు బోర్డు చైర్మన్ గారిని ప్రభుత్వాన్ని మినిష్టరు గారిని అడిగినా కూడా ఇంతవరకు ఫంక్షనింగులోనికి తీసుకుని రాలేదు. డబ్బు కూడా కేటాయించక పోవడం చాల శోచనీయమని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా కొత్త మినిష్టరు గారు అయినా

ఈ విషయంలో ఏమైనా చర్యలు తీసుకుని వెంటనే ఈ రెండు సొసైటీలను త్వరగా ఫంక్షన్ చేసేటట్లు వాటికి డబ్బు కేటాయింపులు జరిగేటట్లు వారు సరిఅయినటువంటి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— హనుమకొండ సొసైటీకి 20 లక్షలు ఇవ్వడం జరిగింది. ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వడం జరిగింది. సెకండు ఇన్‌స్టాల్‌మెంటు 10 లక్షలు కూడా ఇస్తున్నాను. తరువాత వర్ధన్నపేట ఎలక్ట్రిఫికేషన్ సంఘానికి 20 లక్షలు ఇవ్వడం జరుగుతుంది.

డా. వి. కేశన్న (గోరంట్ల):— హిందూపూర్ ప్రాంతాన్ని సొసైటీ క్రింద తీసుకన్నారు. ఆరు నెలల నుంచి దానికి నిధులు కేటాయింపు చేయలేదు. ఫంక్షన్ చేయడం లేదు. ఇటు సొసైటీవారు గాని అటు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ వారు గాని ఆరు నెలల నుంచి ఒక్క గ్రామానికి కూడా ఎలక్ట్రిఫికేషన్ చేయలేదు. మంత్రి గారి జవాబు ఏమిటి?

శ్రీ ఎన్. యతిరాజారావు:— కొత్తగా తీసుకున్న వాటిలో హిందూపూర్‌కి 20 లక్షల రూపాయలు ఇస్తున్నాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సొసైటీలు మొత్తం రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? ఏయే జిల్లాలలో ఉన్నాయి?

శ్రీ ఎన్. యతిరాజారావు:— మొదటి దశలో ప్రారంభించినవి అవి 9 ఉన్నాయి. తరువాత మరల ఐదు తీసుకోవడం జరిగింది. తరువాత ఆరు ప్రపోజల్సు పంపించడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:-- ఏయే జిల్లాలలో తీసుకున్నారో చెబుతారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:-- సిరిసిల్ల, కరీంనగర్ డిస్ట్రిక్టు, అనకాపల్లి విశాఖ పట్టణం డిస్ట్రిక్టు, చీపురుపల్లి విజయనగరం డిస్ట్రిక్టు, కుప్పం చిత్తూరు డిస్ట్రిక్టు రాయచోటి, కడప డిస్ట్రిక్టు, కదిరి, ఈస్టు అండ్ వెస్టు, అనంతపూర్ డిస్ట్రిక్టు, ఆత్మకూరు, నెల్లూరు డిస్ట్రిక్టు, జోగిపేట, మెదక్ డిస్ట్రిక్టు, తరువాత భాన్సువాడ సొసైటీ, నిజామాబాదు డిస్ట్రిక్టు, హనుమకొండ, వరంగల్లు డిస్ట్రిక్టు, వర్ధన్నపేట, వరంగల్లు డిస్ట్రిక్టు, రాజేంద్రనగర్, రంగారెడ్డి డిస్ట్రిక్టు, హిందూపూర్ అనంతపూర్ డిస్ట్రిక్టు, తరువాత ప్రపోజు చేసిన సొసైటీలు, తుని ఈస్టు గోదావరి డిస్ట్రిక్టు, తిరువూరు కృష్ణా డిస్ట్రిక్టు, మాచెర్ల గుంటూరు డిస్ట్రిక్టు, ఉప్పు గూడూరు ప్రకాశం డిస్ట్రిక్టు, భైంసా ఆదిలాబాదు డిస్ట్రిక్టు, తలార్ ఖమ్మం డిస్ట్రిక్టు.

శ్రీ బి. పండరి (జుక్కల్):— నిజామాబాదు జిల్లా భాన్సువాడ నియోజక వర్గంలో గ్రామీణ విద్యుత్ సహకార సొసైటీ స్థాపించాము. వాస్తవమే అని చెప్పారు. అయితే సొసైటీకి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. దానికి గల కారణాలు ఏమిటో చెబుతారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— నిజామాబాద్ బాన్సువాడకి 20 లక్షలు కేటాయించాము.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):— ఈ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సొసైటీలో కొంత పరిధికి పనికి వచ్చేటట్లే ఉన్నాయి. ఆ పరిధిలో డిస్ట్రిక్టుకి ఒకటి సొసైటీ అని మీరు చెప్పారు. సామాన్యంగా 9 జిల్లాలు 9 రావాలి. రిమోట్ కార్నర్‌లో ఇప్పుడుఎలక్ట్రిసిటీ వెనుకబడ్డ ప్రాంతానికి అసలు కరెంట్ అనేది ఉండటం లేదని తేలింది. ఇప్పుడు మీ దగ్గర ఉన్న లేటెస్టు సూత్రాలను బట్టి అన్ని రిమోట్ కార్నర్లకు ఎలక్ట్రిసిటీ ప్రతి గ్రామానికి వచ్చేటట్లు లేదు. అటువంటి ప్రాంతాలలో ఉదాహరణకు మహదేవపూర్, మంథెన ప్రాంతాలలో ఏదైనా అటువంటి ఎలక్ట్రిఫికేషన్ సొసైటీ పెట్టి రిమోట్ కార్నర్‌లో టోటల్ విలేజన్ ఎలక్ట్రిఫై చేసే ప్రయత్నం ఏదైనా చేస్తారా? తరువాత సొసైటీ పెట్టేందుకు గైడులైన్సు ఏమి ఉన్నాయి మీ దగ్గర? గైడ్‌లైన్సు ప్రకారం సొసైటీ ఎస్టాబ్లిష్ చేస్తే రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కి టోటల్ అయిపోతుంది. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ అని చెప్పి సిటిపిల్లులో పెట్టుడు సమంజసం కాదేమో అందుకని ఆ ప్రాంతంలోనే పెట్టేందుకు ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:—అది మీరు రాజేశ్వరరావు గారు సంప్రదించుకోండి. గైడ్‌లైన్సు ఉన్నాయి. ఎడిషనల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్, ఎలక్ట్రిసిటీ బోర్డు రిప్రజెంటేటివ్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్, న్యూఢిల్లీ వారి రిప్రజెంటేటివ్ ఈ ముగ్గురు కలిసి నిర్ణయిస్తారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు తరువాత ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి దానిపైన చర్యలు తీసుకుంటారు. ఆ విధంగా రాష్ట్రాలకు మంజూరు ఇచ్చేప్పుడు మన రాష్ట్రాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని చేశారు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— రాయచోటిలో రెస్కో ఉంది. మరి మీరు సొసైటీకి తక్కువ నిధులు ఎలాట్ చేస్తున్న మాట వాస్తవమా? ఇతర సొసైటీలకు ఇస్తున్న నిధులు ఎంత? ఈ సొసైటీలకు ఇస్తున్న నిధులు ఎంత? పెర్సంటేజి విలేజి ఎలక్ట్రిఫికేషన్ ఎ. పి. ఎస్. ఇ. బి. వారు చేస్తున్నది ఎంత? ఈ రెస్కోవారు చేస్తున్నది ఎంత ఉంది? తక్కువ ఉంటే దానిని కాంపెన్‌సేట్ చేసే దానికి ఏ విధమైన విధానం చేపడతారు?

శ్రీ ఎన్ యతిరాజారావు:—రాయచోటి అయినా మరి ఏ ప్రాంతం అయినా ఒక్కటే స్కేలు ఉంటుంది. ఒక్కొక్క సొసైటీకి ఆర్. ఇ. సి. వారు 175 లక్షల రూపాయలు యిస్తున్నారు. ఏ. పి. ఎస్. ఇ. బి. వారు 35 లక్షల రూపాయలు వారి డిపాజిట్సు నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. స్టేటు గవర్నమెంటు 30 లక్షలు లోనుగా యిస్తున్నది. ఈ విధంగా మొత్తం 240 లక్షలు రూపాయలు ఉంది. కొన్ని సందర్భాలలో వారి ఎస్టిమేట్సు వేరే అయితే కావచ్చును.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి:— ఏ సొసైటీకి ఎంత యిస్తున్నారు అనే వివరాలు మాకు కావాలి. అన్ని ప్రాంతాలకు సమానంగా యీ డబ్బు యిస్తున్నారా? లేదా?

శ్రీ ఎస్. యతిరాజారావు:— ఆ వివరాలు టేబుల్ మీద పెట్టడం జరుగుతుంది.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి:— ఇపుడు యీ సొసైటీల వారి ద్వారా ఎన్ని ఎలక్ట్రిఫికేషన్ అయినాయి. ఎ. పి. ఎస్. ఇ. బి. ద్వారా ఎన్ని విలేజెస్ ఎలక్ట్రిఫికేషన్ అయినవి. తేడాలు ఏమైనా ఉంటే దానిని ఎట్లాగు కాంపెన్సేట్ చేస్తారు?

శ్రీ ఎస్. యతిరాజారావు:— ఆ సమాచారం నావద్ద లేదు. కావాలంటే తరువాత సభ్యులకు ఫర్నిష్ చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):— ఈ రూరల్ ఎలక్ట్రిసిటీకి సంబంధించిన సొసైటీలు ఎ. పి. ఎస్. ఇ. బి. లో మెర్జ్ కాకున్నా కనీసం అజమాయిషి ఎలక్ట్రిసిటి బోర్డువారిది ఉంటే బాగుంటుంది. ఆ ప్రతిపాదన ఆలోచన చేస్తారా? 1987–88 సంవత్సరంలో కొత్తగా యీ రాష్ట్రంలో ఎన్ని సొసైటీలు పెడతారు? వరంగల్ జిల్లాలో ఎన్ని సొసైటీలు ఉన్నాయి?

శ్రీ ఎస్. యతిరాజారావు:- వరంగల్ జిల్లాలో యిపుడు రెండు సొసైటీలు ఉన్నాయి. కొత్తగా పెట్టే విషయంలో పరిశీలనలో లేదు. జాయింటు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ దీనికి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉంటారు. ఈ సొసైటీలను ఎలక్ట్రిసిటీ బోర్డుతో మెర్జి చేసే సమస్యలేదు. అజమాయిషి కోఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారానే ఉంటుంది. ఎందు కంటే యిది కంట్రోలైజ్డ్ పోలసీ. మన రాష్ట్రమునకు సంబంధించినది కాదు.

శ్రీ ఎ. నరేంద్ర:— ఈ రూరల్ ఎలెక్ట్రిఫికేషన్‌కు మన రాష్ట్రం నుంచి ప్రభుత్వం ఎంత ఎలాటు చేస్తున్నది. తరువాత ఎ. పి. ఎస్. ఇ. బి లో పని చేస్తున్న ఎంప్లాయీస్‌కు యీ సొసైటీలలో పనిచేసే ఎంప్లాయీస్‌కు వేతనాలలో తేడా ఉన్న మాట నిజమేనా?

శ్రీ ఎస్. యతిరాజారావు:— ఈ సొసైటీలకు షేర్ కాపిటల్‌గా స్టేటు గవర్నమెంటు 25 లక్షలు లోనుగా యిస్తున్నది. ఇది సెంట్రల్ గవర్నమెంటు వారు యిచ్చేలోను. ఇవి యీ సొసైటీలకు పాస్ ఆన్ చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర:— ఈ స్టేటు గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసుకున్న అప్పు రీపేమెంటు చేయడంలేదు. నేను యీ సొసైటీలకు అధ్యక్షుడను కనుక యీ విషయం నాకు తెలుసు. అందు వల్ల సెంట్రల్ గవర్నమెంటు నుంచి డబ్బు రావడంలేదు.

మిస్టర్ స్పీకర్:— ఎంప్లాయీస్ విషయంలో మంత్రిగారుచెప్పలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:— సొసైటీలకు ఎంప్లాయీస్‌ను డిప్యుటేషన్ మీద తీసుకోవడం జరుగుతుంది. ఒరిజినల్‌గా వారి డిపార్టుమెంటులో ఏ పే అండ్ ఎలవెన్సులు ఉన్నాయో అవే సొసైటీలలో కూడ అంతే జీతం యిస్తారు.

## BUSINESS OF THE HOUSE.

Mr. Speaker:—There is a Privilege Motion given notice of by M/s. Baga Reddy, Narsimha Reddy, Mohammed Jani, Samarasimha Reddy, Dharma Rao, Ch. Vidyasagar Rao and others. But this was received by me only at 8-24 a.m. today. I have to go through this and give my consent. This I will do in the course of the day.

Sri M. Baga Reddy:—Sir, in the matter of constituting a House Committee no decision has been taken.

Mr. Speaker:—As you know, yesterday, House Committee has not been agreed.

Sri Nallapureddy Sreenivasul Reddy:—In the matter of Privilege Motion, I may say that if it is against any Minister or Chief Minister we must be given copies. No copies have been given.

Speaker:—I have not taken any decision yet.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా,నిన్న దేచవరం ఇన్సిడెంటుకు సంబంధించిన 304 ఇన్‌కన్‌క్లూషన్‌గా ఉంది. ఈరోజు బాబుల్‌రెడ్డి గారి స్టేటుమెంటు కూడా పేపర్లలో వచ్చింది.

మిస్టర్ స్పీకర్:— దాని మీదనే ప్రివిలేజ్ మోషన్ యిచ్చినారు కదా?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ప్రివిలేజ్ మోషన్ యిచ్చింది వేరు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— ప్రివిలేజి మోషన్ మీద నోటీసు కాపీని మాకు పంపించాలి. మంత్రులమీద కాని, ముఖ్యమంత్రిగారి మీద గాని నోటీసు యిచ్చినపుడు ప్రివిలేజి మోషన్ కాపిలు మాకు పంపితే మా అభిప్రాయం కూడా చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:— ఆ ప్రివిలేజి మోషన్ విషయంలో ఏమీ డిసైడ్‌చేయలేదు

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— అధ్యక్షా, బాబుల్‌రెడ్డిగారు హవుస్ కమిటీని అడగడం మంచి సాంప్రదాయం కాదు. ఆయన యీ హవుస్ మెంబరు కాదు. ఆయన బయట స్టేటుమెంటు యిచ్చుకోవచ్చును.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈహవుస్‌లోముఖ్యమంత్రిగారు నిన్న బాబుల్‌రెడ్డి గారు సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీని అడిగారు కాబట్టి వేసామని ఆయన చెప్పవచ్చునా?

Mr. Speaker:—No doubt, a notice of Privilege Motion has been given. But it requires my consent. Unless I give my consent it cannot be moved. It was received by me at 8-24 this morning. I will go through it and then I may straightaway refer it to Privileges Committee or as the Members to give their views. I will go in the course of day and decide.

Sri A. Dharma Rao:—Yesterday, the discussion was incomplete. No decision could be taken on the Constitution of House Committee, as the House was adjourned before time.

Mr. Speaker:—That matter is over. Please refer to the rules and tell me how can it be continued the next day. That discussion and the matter is over. If you want anything more on the same issue, you may bring in any other form under the rules. You may give fresh break. I will not allow anything except what is on the Agenda. Please co-operate.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హౌస్ ఎడ్జోర్న్ అయింది దానిగురించి కాదు. ఇక్కడ కంట్రోల్ చేయలేక మీరు ఎడ్జోర్న్ చేసారు. అప్పటికి 1—30 కాలేదు, మీ ఇష్టం వచ్చినట్లు చెబుతూపోతే ఎట్లా?

Mr. Speaker:—The matter will not spill over to next day. That issue is over. I have closed it and it is closed.

(Interruptions.)

It is not a spill-over matter. You must come to my rescue. You must also give me the rules, quoting, etc. I am going according to the Rules. If you suddenly say something and if you want a discussion on it, I will not allow. You must show me rules as to whether I can, allow you. Firstly, you please persue Rule 304 and see the ambit of the same.

రూల్స్ ప్రకారమే నేను చేస్తున్నాను. దాని పరిధి ఎంత ఉందో దానిని మించి మనం మాట్లాడడం జరుగుతోంది, 15 నిమిషాలలో అయిపోయేది.

We have discussed for two hours. Whatelse you want? There is no question of conclusion of the same. Every Member was given an opportunity. The only thing left was as to whether a House Committee was to be constituted or not and at that stage it was concluded. So, everybody discussed thoroughly and all the Members were allowed to participate, whoever wanted.

డా॥ యం. వి. మైసూరారెడ్డి :— నేను సిగ్నేటరీని, నాకు సప్లిమెంటరీస్‌కుకూడా అవకాశం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్:— ఫ్లోర్‌లీడర్స్‌మాట్లాడాలనిమేము పాలసీమేటర్‌డిసైడ్‌చేసాం

The second point is, if I allow any supplementary, wherever I required any clarification, that was to my satisfaction. That is all and it will not be a spill-over matter. I am telling you that I will not allow. You please pursue other methods available in the Rules. Excepting that,

I am not going to allow you any discussion today on Dechavaram because rules do not permit and the Agenda did not disclose that it had to be discussed. If you suddenly say that you were going to discuss on a matter which had been already discussed, I will not allow it please. Let me go to other important matters also.

(Interruptions.)

Sri A. Dharma Rao:—Sir, the demand was for a House Committee but the matter was misrepresented and falsely represented in the House.

Mr. Speaker:—You are a Senior Member, Mr. Dhama Rao and you know all the details; legally or otherwise; rules; regulations; Constitution and everything. Now, you must also try to help me to come to just a decision, that today, as to whether I can take up a matter without being brought in the Agenda. Can I allow such a discussion to take place? No.

(Interruptions.) (Bell.)

You take those steps and I will not prevent you from doing anything but today, I will not allow you to discuss about Dechavaram. Now let us take up matter under Rule 304, please.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల):- నిన్న 1-30 గంటలవరకు సమావేశం జరగవలసి వుంటే 1-20 గంటలకే హౌస్‌ను ఎడ్జోర్న్ చేసారు. హౌస్‌ను ఎడ్జోరన్ చేసినంతమాత్రాన సభ్యులను ధరోగా డిస్మిస్ చేసామనుకొంటే అది సత్యం ప్రదాయం కాదు. గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ఏమి చెప్పారంటే ఆయన ఇక్కడ సభ్యుడు కాదు కాబట్టి ఆయన అడగడం ధర్మం కాదు, అది మంచి పద్ధతి కాదు అన్నారు. అయితే ఆయన వ్రాసిన లెటరుగురించి చెప్పారు, ఆయన చెప్పినదానిమీద సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేసామన్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అడగకూడదని అనలేదు. ఆయన ఇక్కడి సభ్యుడు కాదు కాబట్టి ఆయన లెటర్ వ్రాస్తే దానిపై ఇక్కడ చర్చ రావడం మంచిది కాదని మనవిచేసాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నిన్న ముఖ్యమంత్రిగారు చర్చ మొత్తం దాని మీదే చేసారు. వారు చెప్పినందువల్లే సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేసామన్నారు

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అది ప్రస్తావించి ఉండవచ్చు 304 అనేది డిబేట్ కాదు. It is not a debate and it is not a discussion. ఊరికే ప్రస్తావించాలి. అది అయిపోయింది. ఈరోజు అది కొనసాగడానికి లేదు.

Sri A. Dharma Rao:—The Chief Minister used the Letter of Mr. Babul Reddy and therefore we have got to pursue not for C.B., C.I.D. enquiry. That letter was used by the Chief Minister. He was taken shelter under that letter. Therefore the matter is relevant here.

Mr. Speaker:—Mr. Samarasimha Reddy and Mr. Dharma Rao, you have got other methods to pursue the same when any misrepresentation takes place. You are not precluded doing so. You have got all powers to do so. Please pursue other methods. Instead of that, you please don't allow me to do a thing, for which the Law does not permit me and the rules do not permit. I have to go according to the Agenda and I have got to go through other important matters. Yesterday we did not discuss about the Demands also. So, we wanted to discuss those things today and I want it should be completed.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇది డిఫరెంట్ ఇస్యూ కాబట్టి ప్రివిలేజి నోటీసు ఇచ్చాం. తాము కన్సిడర్ చేసామన్నారు.

Mr. Speaker:—Yes.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : దానిమీద కాదు. కాని తమరు డిస్కషన్ పూర్తి కాకముందే ఎడ్జోర్న్ చేసి అయిపోయింది అంటే ఎట్లా?

Mr. Speaker:—I have a very effective answer and once if I give that answer, in future, it will be difficult for you. The simple reason is that every matter under Rule 304 is meant only for 15 minutes time and within that fifteen minutes we have to complete it. One hour from 8-30 to 9-30 is meant for Question Hour. From 9-30 to 10-00 it is for Short Notice Questions. From 10-00 to 10-30 we have the notices of 304 and from 10-30 to 11-00 is meant for notices of Calling Attention. This is the time allocated by the Business Advisory Committee. Now, at times, some important questions/matters are coming up and depending upon their urgency we are taking up.

Sri N. Indrasena Reddy:—Sir, the Minutes of the Business Advisory Committee were not circulated to us.

Mr. Speaker:—No, they were given long back. Suddenly you cannot raise such question that you have not received it. If any such doubts are there, you please come to me and enquire about it but not here. I am telling you that these are the contents and matters of the B.A.C., Half an hour is meant for 304s and by 11-00 a.m., we must finish the Calling Attention Matters and it should be over. Now inspite of the fact and on account of the anxiety of the Members, depending on matters of importance, we have already given some latitude and we are also exceeding those time limits. Instead of 15 minutes, and half an hour, we have spent two hours. More than that two hours, whatelse you wanted?

Sri D. K. Samarasimha Reddy:—Sir, leaving aside the results, మన ప్రొసీడింగ్స్‌ను చూసి బయట ప్రజలు నవ్వుకొంటున్నారు అన్ని అబద్ధాలు, సత్యదూరమైన విషయాలు ఇక్కడ చెపుతుంటే మేము వినకుండా బయటకుపోవాలా, by sitting here.

Mr. Speaker:—Please listen to me if you want a correct explanation and reply or information from me. Now, you have also thought, it was an important question to raise that ten minutes earlier I had adjourned the House.

నేను చెప్పేది కొంచెం వినండి.

There must be some sort of enlightenment to any subject when the Member wants. Within that ten minutes, the Agenda could not have been completed, neither the Budget Demands discussions nor any other matter under Rule 304, etc., and so the House was adjourned. You cannot question the propriety of the Speaker, when he says and gives certain decisions. You abide by them and then, you pursue other remedies which are under Law. I will not preclude any Member from saying anything—whether it affects anybody or not. Certainly I will allow all the Members to pursue their remedies. Again, by these discussions, we are loosing valuable time.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, గ్యాస్ట్రో ఎంట్రైటిస్ విషయం ఏమైంది?

మిస్టర్ స్పీకర్ :—రోజూ అంటున్నాం, నిన్న డిస్కషన్ జరుగుతూనే వుండింది. టైం ఎక్కడ వుండింది?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఆ వ్యాధి ఎక్కువ ప్రాంతాలకు వ్యాపిస్తోంది.

Mr. Speaker:—The Report is being given. Yesterday also it was ready. Today also it is ready. వారు సమాధానం ఇవ్వడానికి రెడీగా వున్నారు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :–గోలకొండ విషయం ఏమైంది?

మిస్టర్ స్పీకర్ :— మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, మేము ప్రివిలేజి మోషన్ ఇచ్చాము ఇన్ ఎకార్డెన్సు విత్ రూల్స్ ఇచ్చాము. దాన్ని డూప్లికేట్ కాపీలు ఉన్నాయి. నిన్న చర్చ జరిగింది. బయట, ప్రతిపక్ష పార్టీల వల్ల, సజెషన్స్ వల్ల, హవుస్ కమిటీ రెఫ్యూజు అవుతుందని హవుస్ కమిటి వేశామనే అర్థం వచ్చింది. దీనికి చర్చ అనుమతిచ్చి డెసిషన్ తీసుకోవచ్చు. రూల్సు ప్రకారంగా ఇట్ ఈజు టు బి డిస్కస్డ్.

Mr. Speaker:—No further discussion on that. I will not allow anything on what I have already told my mind. Mr. Vidyasagar Rao, you are creating difficulties in running the House. Sorry to say that.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— పెండింగులో ఉన్నాయి. రూల్సు ప్రకారం చర్చ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— పెండింగులో ఏవీ లేదు. ఎక్కడ ఉందండి?....

It is not pending. It is only said "A Member, may, with the consent of the Speaker",...............Unless I give you the consent, you are not doing it,

Sri Ch. Vidyasagar Rao:—Sir, the consent need not in writing, Sir. దానికి ఏమి ప్రివెన్షన్ ఉంది సార్, దట్ కెన్ బి డిస్కస్డ్, It is fresh in our minds.

Mr. Speaker:—No.

Mr. Speaker:—Mr. Vidyasagar Rao, do you think that 'Here is a Speaker to consider anything" and he will allow you to talk whenever you wanted?

Shri Ch. Vidyasagar Rao:—Sir, absolutely not.

Mr. Speaker:—Then, why don't you allow me atleast to go through the contents as to what you have given me just at 8-24 a.m., to go through and take a decision.

Shri Ch. Vidyasagar Rao:—Sir, we are supposed to give that during that time only.

Mr. Speaker:—You may give at any time—but I must also go through the contents of the matter and see as to whether it is a fit case for directly sending it to the Privileges Committee or allow you by giving an opportunity to say something about it.

Shri Ch. Vidyasagar Rao:—Yes, Sir.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, నేను అడ్జర్నమెంటు మోషన్ విషయంలో మాట్లాడడంలేదు. ప్రివిలెజ్ మోషన్ విషయం మాట్లాడడం లేదు; నిన్న డిస్కషన్ కన్‌క్లూడ్ కాలేదనే విషయంలో మాత్రం ఒక సూచన తమరి దృష్టికి తేదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు ప్రతిసారి బాబుల్‌రెడ్డిగారి లెటరును కోట్ చేసి ఆ లెటరు మీద ఆధారపడనన్న నేను సి బి సి ఐ డి ఎంక్వయిరీ చేశామని చెప్పారు. బహుశా ముఖ్యమంత్రి గారికి ఆ సమయంలో బాబుల్‌రెడ్డి గారు రెండవ లెటరు రాలేదు అనుకుంటాను. అది జ్ఞాపకం ఉంటే ఆ మాట చెప్పేవారు కాదు. లేక జ్ఞాపకం ఉండి. గుర్తు ఉన్నా కూడా ఆ విషయం సప్రెస్ చేశారనే విషయం ఈరోజు బాబుల్‌రెడ్డిగారి స్టేటుమెంటు వల్ల తెలుస్తున్నది. దాన్ని బట్టి హౌసు కమిటీ వేసినప్పటికీ బాబుల్‌రెడ్డిగారి సూచన ఏమీ మధ్య రాదు. ఇట్ ఈజ్ ప్రివిలెజ్ ఆఫ్ ది హౌసు. ఇక్కడ శాసన సభ్యులు తమరు, ప్రభుత్వం తలచుకుంటే, హౌసు కమిటి వేయవచ్చు. వేసేస్తే ఇది సవివరంగా ఇటువంటి సంఘటనలు జరగకుండా సూచనలు సూచించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఇక ఇప్పటికైనా దానిని అంగీకరించాలని కోరుతున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : - అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో మహబూబాబాద్ పట్నంలో వరదరాజులు అనే కుర్రాన్ని...

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— లేదండి... జుడిషియల్ ఎంక్వయిరీ ఉంది. హౌస్ కమిటి అనవసరం.

శ్రీ ఎం. బాగారెడ్డి : —జుడిషియల్ ఎంక్వయిరీ వల్ల న్యాయం కలుగదని మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది. అందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డిగారితో సహా ఇతర కాంగ్రెసు సభ్యులందరూ సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ నాయని నర్సింహారెడ్డి :— అధ్యక్షా. వరంగల్లు జిల్లాలో మహబూబాబాదు పట్నంలో వరదరాజు అనే కుర్రాన్ని 21 వ తేదిన పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని ఇంతవరకు కూడా ఎక్కడ పెట్టి ఉంచారో తెలియదు. నిన్న శ్రీ జైపాల్‌రెడ్డిగారు (ఎం.పి.) ఎస్. పి. గారితో మాట్లాడితే వరంగల్లు జిల్లా నుంచి ఖమ్మం జిల్లాకు మార్చడం జరిగిందని చెప్పారు. బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఉంచారని, నిన్నటి నుంచి టార్చర్ చేస్తున్నారు, సీరియస్‌గా కొడుతున్నారు ఆ కుర్రాడిని చిత్రహింసలు పెడుతున్నారు. దయచేసి హోం మినిస్టరుగారు వెంటనే ఎంక్వయిరీ చేయించి కుర్ర వాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. (వరద రాజులు, ఎలియాస్ శంకరరాజు)

హోం శాఖ మంత్రి (శ్రీ కె. శివప్రసాదరావు):-అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పి నట్లుగా వారి వివరాలు ఇస్తే తప్పకుండా విచారణ చేసి చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి '— 304 తీసుకున్న తరువాత ఎప్పుడంటే అప్పుడు ఇప్పించారు. గోల్కొండ ఒక్కదానికే సంబంధించింది కాదు. ఇప్పుడు ఒక్క గోల్కొండకు సంబంధించిన స్టేటుమెంటు మాత్రమే ఉంది. విజయవాడ, మహబూబునగర్.. .

మిస్టర్ స్పీకర్ :— స్టేటుమెంటు రెడిగా ఉంది. మంత్రిగారు రెడిగా ఉన్నారు చెప్పడానికి ... ... ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— స్టేటుమెంటులో విజయవాడ, గోల్కొండ అని మాత్రమే ఉంది. అదికూడా అందరికి సప్లయి కాలేదు. మహబూబునగర్, వరంగల్ సిటీకికూడా వ్యాపించింది. దయచేసి సమగ్రంగా విచారించి పెడితే బాగుంటుందని సూచన.

మిస్టర్ స్పీకర్ :— రేపు స్టేట్‌మెంట్ సమగ్రంగా డిస్ట్రిక్టు ఫ్యాక్ట్సు ఇవ్వాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 60 మంది చనిపోయారు, రెండు వేలమందికి అటాక్ అయింది. చాలా సీరియస్ సమస్య, రాష్ట్రంలో వ్యాపిస్తున్నది. దానిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో దయచేసి సమగ్రంగా రిపోర్టు పెడితే బాగుంటుంది.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి (డా. డి. వెంకటేశ్వరరావు) :— క్లుప్తంగా చెప్పుతాను. తరువాత మళ్లి చెప్పుతాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఒక సబ్‌మిషన్ — స్టేటుమెంటు ఒక ప్రాంతానిది, వరంగల్లు, విజయవాడదో అని కాదు. రాష్ట్రం అంతటా దురభిప్రాయం తీలుగుతున్నది ప్రజలకు. రాష్ట్రవ్యాప్తమైన ఈ గ్యాస్ట్రో ఎంటిరిటీస్ గురించి వేరే చెప్పాలా ? ఇంత ప్రమాదమైంది ఎందుకు వచ్చింది ? నివారణా చర్యలు ఏమి తీసుకున్నారు ? దానిమీద సంపూర్ణమైన రిపోర్టు ఇవ్వండి ?

Matter Under Rule 304:
re: Fire Accidents at Indiranagar Colony, Guntur on 20th July 1987 and at Akashalakkavaram village, Santhabommali Mandal, Srikakulam district on 17th July 1987.

డా. డి. వెంకటేశ్వరరావు :— రాష్ట్రవ్యాప్తంగా కొన్ని సూచనలు పొందు పరచడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఫ్యాక్ట్సు కూడా కావాలి ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎటాక్స్ ఎక్కడెక్కడ వచ్చాయో, ఎంత మందికి వచ్చిందో ఎంత మంది చనిపోయారో, ఎంత మందికి ట్రీట్‌మెంటు చేయడం జరిగిందో ఇది అంతా కావాలి ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ప్రస్తుతం చాలా జిల్లాలలో ఈ వ్యాధి వస్తున్నది. నా నియోజకవర్గంలో కూడా ఇద్దరు చనిపోయారు. 10, 20 గ్రామాలలో సంపూర్ణంగా ఉన్నది. వారు రిపోర్టు తెప్పిస్తే బాగుంటుంది.

శ్రీ ధర్మారావుగారు :— స్పీకర్ సర్,

మిస్టర్ స్పీకర్ :— మీరు నా ఛాంబరులోకి వచ్చి తెలుసుకోవలసింది. ఇంక మీరు చెప్పేది ఏదీ రికార్డులోకి పోదు.

## MATTER UNDER RULE 304.

re: Fire Accidents at Indiranagar Colony, Guntur on 20th July 1987 and at Akashalakkavaram village, Santhabommali Mandal, Srikakulam district on 17th July 1987.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, గుంటూరు పట్నంలో 20 వ తేదీ సుమారు సా. 5–00 గంటలకు ఇందిరానగర్ కాలనీలో ఎక్కువ మంది పేదలు నివశిస్తున్నారు. ప్రమాదకరమైన అగ్నిప్రమాదం జరిగి 500 ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నష్టపోయారు. ఇద్దరు పిల్లలతో సహా, నలుగురు చనిపోయారు. ఇంకా అనేక మంది ఆసుపత్రుల పాలయ్యారు. ఈ సమయంలో అగ్ని ప్రమాదం అరికట్టడానికి అగ్నిమాపకదళం వచ్చి ఆపడానికి ప్రయత్నం చేసినప్పటికీ నష్టం జరిగింది. 3 అగ్నిమాపక యంత్రాలు ఉండడం వల్ల గట్టిగా ప్రయత్నం చేసి అదుపు చేయడం జరిగింది. అందువల్ల వందలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వారికి ఏ రకమైన ఆధారం లేకుండా ఉన్నారు. ఇందులో చాలామంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు ఉన్నారు. వీరికి మొదటి చర్యగా పక్కా గృహనిర్మాణం చేపట్టాలి. ఈ గృహనిర్మాణం అందుకు ఇచ్చే అనుమతులు చాలాచోట్ల ఇదివరకు అగ్నిప్రమాదం జరిగినచోట్ల వారికి ఇచ్చిన అనుమతులు చాలావరకు అమలు జరగకుండా ఉన్నాయి. కనీసం ఆచరణ సాధ్యమైన రూల్సు లేనందువల్ల అనేకచోట్ల అమలు జరగలేదు. ఉదా:— బాపట్లలో ఇంతకు ముందు ఈ విధంగానే అగ్నిప్రమాదం జరిగిన సందర్భంలో ఇళ్లు శాంక్షన్ చేసినటువంటివి నాలుగు సంవత్సరాలు అయినా అక్కడ ఇళ్లు నిర్మాణం కాలేదు. అక్కడికి ముఖ్యమంత్రిగారు వెళ్లారు. అనేక మంది వెళ్లారు. చాలా హామీలు పెద్ద ఎత్తున ఇచ్చారు. దీని కారణాలన్నిటిని కూడా పరిశీలించి ఇటువంటి

ప్రమాదం జరిగినప్పుడు ఇచ్చే హామీలు ఒక తీరుగా ఉంటాయి. భారీగా ఉంటాయి. ఉదారంగా ఉంటాయి. ఇవ్వాలని ఉద్దేశ్యం ఉండవచ్చు. కాని, వారు అమలు జరుప డానికి, ఆచరణలో వాగ్దానాలను, వాటిని ప్రజలు నమ్మడానికి వీలుగా ఉన్నాయా? అని మనవి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో గుంటూరుకు సంబంధించి ఇంటరెస్టు ఉన్నవారు మాట్లాడుతున్నారు. నిబంధనలు అడ్డం రాకుండా సడలించాలి. సంవత్సరాల తరబడి ఇళ్ళ నిర్మాణం జరగకుండా ఉండరాదు. తగలబడి చస్తున్నటువంటి వారికి నాలుగు సంవత్సరాలు అయినా ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలు అమలు జరగకపోతే, ప్రభుత్వం మీద, ప్రభుత్వం ఇచ్చే వాగ్దానాల మీద విశ్వాసం పోతుంది.

అందువల్ల తక్షణమే, ఆరు మాసాల లోపల వారికి పక్కా గృహాలను నిర్మించే బాధ్యతను ప్రభుత్వం వహించాలి. అప్పుడే ప్రభుత్వ వాగ్దానాలకు విలువ వుంటుంది. చేయాలనే వుద్దేశం వుంటే సరిపోదు. అందుకు అనుగుణంగా రూల్స్‌ను కూడా మార్చాలని మనవి చేస్తున్నాను. చనిపోయినవారి కుటుంబాలకు తగినంత ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. కాని కొద్ది మొత్తమే యిచ్చారు. గాయపడిన వారికి కూడా సరిపడినంత ఎక్స్‌గ్రేసియా యివ్వలేదు. ఏదయినా యాక్సిడెంట్ జరిగినప్పుడు దానివల్ల యిబ్బంది పడే వారికి ప్రకటించే సహాయం అమలు జరిగిందా, లేదా అనే విషయం పై నుండి చెకప్ వుండడం లేదు. నష్టపడిన వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడం కూడా అవసరం. శాశ్వత గృహవసతిని కల్పించడం రెండవ భాగం. వారిలో వృత్తులు చేసు కునే వారి పనిముట్లు ప్రమాదంలో నాశనమైతే అటువంటి వాటిని రిప్లేస్ చేయడానికి అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుని వారిని ఆదుకోవాలని తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ—అధ్యక్షా, 20 వ తారీకు నాడు నా నియోజకవర్గంలో, ఎక్కువగా బలహీనవర్గాలవారు వుంటున్న ఇందిరానగర్ కాలనీలో మారణహోమం జరిగింది. అప్పుడు నేను అసెంబ్లీలో వున్నాను. ఆ విషయం తెలియగానే అక్కడకు వెళ్లడం జరిగింది. అక్కడకు వెళ్లి చూస్తే సమస్తం నాశనమైనది. ఇళ్లు అనేవి కనబడలేదు. అంతా నేలమట్టంగా వుంది. ప్రజలు ఇళ్లు వదలి బజారులో పడిన సంఘటన యిది. ఈ విషయాన్ని గురించి సీరియస్‌గ ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. దాదాపుగా 600 ఇళ్లు కాలి, వెయ్యికి మించిన కుటుంబాలు వీధిన పడ్డాయని మనవి చేస్తున్నాను. దురదృష్టకరమైన విషయం ఏమంటే యిద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలను కోల్పోవడం జరిగింది. ఒక స్త్రీ గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో సీరియస్ కండిషన్‌లో వుంది. బంగారం అంతా కాలి చేతికి రాకుండా పోయింది. డబ్బు అంతా వంద రూపాయల నోట్లు, ఏబది రూపాయల నోట్లు, కాలిపోవడం జరిగింది. జనం కట్టుబట్టలతో రోడ్డునపడ్డ సంఘటన యిది. దాదాపు కోటి రూపాయలకు మించిన ఆస్తినష్టం జరిగింది. ఈ మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లొ ఎక్కడా ఇంతటి ఘోర అగ్నిప్రమాదానికి సంబంధించిన దుస్సంఘటన జరుగలేదు. ప్రభుత్వం ఎంతో వుదారంగా, రిహాబిలిటేషన్‌తో ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తు న్నాను. ఈ విషయంలో నేను ప్రభుత్వాన్ని ముఖ్యంగా ముఖ్యమంత్రి గారిని కోరేది

ఏమంటే, ముఖ్యమంత్రిగారు తమ సహాయనిధి నుండి ఉదారంగా సహాయం చేయాలని, దీన్ని ముఖ్యమంత్రిగారు సీరియస్ యిష్యూగా తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఈ సభలో వుంటారని ఆశించాను. ఆయన ఈ విషయంలో స్వయంగా చర్యలు తీసుకుంటారని భావించాను. నేను స్పందించిన విధంగానే వారు కూడా స్పందిస్తారని అనుకున్నాను. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడల్లా 'నేను స్తంభిస్తాను' అని ముఖ్యమంత్రిగారు చెబుతూ వుంటారు.

మిస్టర్ స్పీకర్ —స్తంభించడం కాదు, స్పందించడం.

( నవ్వులు )

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, నేను ముస్లింను కదా. నా మాతృభాష ఉర్దూ. అందువల్ల పొరబాటు దొర్లి వుండవచ్చు. ముఖ్యమంత్రిగారిని ఈ విషయంలో కూడా స్పందించవలసినదిగా కోరుతున్నాను. నేను నా కష్టాలు, నా ప్రజల కష్టాలను గురించి మాత్రమే చెబుతున్నాను. అప్పటికి అయినా ముఖ్యమంత్రిగారు సభలో లేదు కనుక, రెవిన్యూ మంత్రి శ్రీనివాసుల్‌రెడ్డిగారు అయినా స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేలు చొప్పున సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అభ్యర్థిస్తున్నాను. కాలనీలో ఒకప్రక్క పక్కాగృహ నిర్మాణం పథకం చేపడుతున్నారు. ఆ స్కీమును కాలనీ వాసులందరి కోసం ఎక్స్‌టెండ్ చేసేటట్లు ప్రభుత్వంవారు ఒక కార్యక్రమం తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఉదారంగా ఆలోచించండి. మానవతా దృక్పథంతో ఆలోచించండి. ప్రభుత్వ వనరులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని కదలించి, ఈ యొక్క బాధితులను ఆదుకోండి. జనం రోడ్ల మీదపడి, దిక్కుతోచని పరిస్థితిలో కన్నీరు పెడుతున్నారు. ఎవరు సహాయం చేసినప్పటికి తీరనటువంటి సంఘటన అక్కడ జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విటల్‌రెడ్డి:—అధ్యక్షా, ఊహించని విధంగా, గుంటూరులో ఇందిరానగర్ కాలనీలో 20 వ తేదీన 5 గంటలకు ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో 500 గృహాలు అగ్ని పాలయ్యాయి. సుమారు 25 లక్షల రూపాయల విలువగల వస్తువులన్నీ ధ్వంసం అయ్యాయి. 5000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అందులో అత్యధిక సంఖ్యాకులు కార్మికులు, పేదవారు. వారంతా నిరాశ్రయులు కావడం జరిగింది. అగ్నిప్రమాదంలో యిద్దరు అక్కడికక్కడే మరణించారు. చాలామంది గాయాలకు గురి కావడం జరిగింది. మరణించిన వారిలో ఒక చిన్నపిల్లవాడు, పేరు రామకృష్ణారావు, 60సంవత్సరాల వృద్ధుడు అయినట్టి వెంకటేశం అనే వ్యక్తి వున్నారు. ఎన్ని చట్టాలు వున్నప్పటికీ, రాష్ట్రప్రభుత్వం ఆ చట్టాలను కొంచెం పక్కకు పెట్టి కొంచెం సానుభూతితో అగ్నిప్రమాదానికి గురిఅయిన వారి గురించి తగు చర్యలను చేపట్టాలి. మానవతా దృక్పథంతో మన రెవిన్యూ మంత్రిగారు ఆలోచించి, వీరి సమస్యలను సానుభూతితో పరిశీలించి, ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. నేను ఈ సందర్భంగా మూడు, నాలుగు సూచనలు యిస్తున్నాను.

మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించవలసిన అవసరం ఉంది. అట్లాగే గాయపడిన వారికి కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలి. మనము వీరికి పక్కా గృహాలు నిర్మించేటందుకు గృహనిర్మాణ సంస్థ ఏదైతే ఉన్నదో దానికి అప్పగించాలి, సుమారు 500 ఇళ్ళు కట్టించేటందుకు పూనుకోవాలి, తరువాత మళ్లీ ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలు జరిగి నష్టపోకుండా ఉండేందుకు పక్కా ఇళ్ళు నిర్మించేటందుకు చర్యలు తీసుకోవాలి అక్కడ ఉన్న వారందరూ కార్మికులు, పేదవారు కాబట్టి వారికి గృహాలు నిర్మించి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం మానవతా దృక్పదంతో ఆలోచించి వారికి పక్కా ఇళ్ళు నిర్మించితే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారు. ఈ కార్మికులు, పేదవారికి వెంటనే ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని నేను తమద్వారా రెవిన్యూ శాఖ మంత్రి గారిని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. వారు మానవతా దృక్పదంతో నేను చేసిన సూచనలకు తగిన చర్యలు తీసుకుంటామని చెపుతారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను. 11-00 a.m.

శ్రీ వి. శ్రీరాములు:—17–7–87 జరిగిన ఫైర్ అక్సిడెంట్ వల్ల శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలములో 150, 200 ఇళ్ళు కాలిపోవడం జరిగింది ఈ సంతబొమ్మాళి మెయిన్‌రోడ్డుకు దాదాపు 25 కిలోమీటర్స్ దూరములో ఉంటుంది. పోయిన నవంబరు, డిశంబరు నెలల్లో నేను పోయి వచ్చాను. ఆ సంతబొమ్మాళిలో ఉన్నవారు ఎక్కువగా బీద చేనేత కార్మికులు ఇప్పుడు ఫైర్ ఆక్సిడెంట్ అయితే ఇంతకుముందు ఆ ప్రాంతములో ఫ్లడ్స్ వచ్చి వారి మగ్గాలు. ఇళ్ళు కొట్టుకుపోయిన విషయం అసెంబ్లీలో చెబితే అప్పటి చేనేత శాఖామాత్యులు కాశిరెడ్డిగారు ఆ పేద కార్మికులకు ప్రతి కుటుంబానికి సహాయం చేస్తామని చెప్పారు. నేను స్వయముగా పోయి వచ్చాను. సంతబొమ్మాళికి వెళ్లాలంటే దారి కోటబొమ్మాళి నుంచి 18 కిలోమీటర్స్ దూరము ఉంది. మూడు గంటలకు గాని సైకిలు, జీపు పోయే పరిస్థితి లేదు. అది అంత అధ్వాన్నమైన జిల్లా పరిషత్తు రోడ్డు రోడ్డు అలా వుండడం వల్ల ఫ్లడ్స్ వచ్చినా ఏ ఆఫీసరూ పోయేటటువంటి పరిస్థితి లేదు. నేను స్వయంగా అనేక మంది చేనేత కార్మికుల ఇళ్లకుపోయి పరామర్శించి రావడం జరిగింది. ఆ విధంగా ఆ గ్రామము ఒక మారుమూల ప్రాంతములో ఒరిస్సా బోర్డరులో ఉంది. ఇదివరకు ఫ్లడ్స్ ఇప్పుడు ఫైర్ ఆక్సిడెంటు జరిగింది. పాపం ఒకటి పోతే ఒకటి అన్నట్లుగా ఉంది. ఈ ఫైర్ ఆక్సిడెంటులో దాదాపు 150, 200 ఇళ్లు కాలిపోతే ఇంతవరకు ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదు. ఒరిస్సా బోర్డర్‌లో మారుమూల ప్రాంతములో అక్కడ ఫ్లడ్స్ వస్తే ప్రభుత్వం ఆదుకోలేదు. ఇపుడైనా ఈ ఫైర్ ఆక్సిడెంట్ వల్ల నష్టపోయిన చేనేత కార్మికులను ఆదుకోవాలి. ఇదివరలో ఫ్లడ్స్ వచ్చి వారు నష్టపోయినప్పుడు ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలమైందని చెపుతూ ఈ సభ ద్వారా విచారము తెలియజేస్తున్నాను కనీసం ఇప్పటికైనా రెవిన్యూ శాఖ మంత్రిగారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సంతబొమ్మాళి ఏరియాలో ఉన్నటువంటి రోడ్డును, కోటబొమ్మాళి నుంచి ఒక రోడ్డును సాంక్షన్ చేసి వేయాలి ఇప్పుడు

రోడ్డు ఉంది కానీ దాని మీద గుండ్లే ఉన్నాయి కంకర కూడా కాదు రోడ్డు వేస్తే ఏ అధికారి అయినా పోయి చూచే అవకాశం ఉంటుంది కనీసం ఇప్పటికైనా ఫైర్ ఆక్సిడెంట్‌లో వారికి జరిగిన నష్టాన్ని వెంటనే భర్తీ చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను శ్రీనివాసుల్ రెడ్డి గారు తప్పకుండా హ్యూమన్ టేరియన్ గ్రౌండ్స్ మీద ఈ విషయాన్ని అంగీకరిస్తారని నాకు నమ్మకం ఉంది.

Mr Deputy Speaker in the Chair

రెండవది 20-7-87 గుంటూరులో ఉన్నటువంటి ఇందిరానగర్‌లో ఫైర్ ఆక్సిడెంట్ జరిగి దాదాపు 600 ఇల్లు కాలిపోవడం జరిగింది. దానిలో ఒక పిల్లవాడు, ఒక వృద్ధుడు చనిపోయిన విషయం మీ అందరికి తెలుసు కాబట్టి ఈ విషయములో విటల్‌రెడ్డిగారు ఇచ్చిన సజషన్సే నేను కూడ ఇస్తున్నాను మృతి చెందిన పిల్లవాడు, వృద్ధుని కుటుంబాలకు రు, 10 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించవలసినందిగా కోరుతున్నాను. దాదాపు 600 700 ఇళ్ళు కాలిపోయి కార్మికులు, పేదలు అనాథలై రోడ్ల మీద ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది సిటీస్‌లో తీసుకొనే 9 వేల రూపాయల స్కీము ద్వారా ఎవరి ఇళ్ళు కాలిపోయాయో వారందరికి ఇళ్ళు నిర్మాణం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను పార్షియల్‌గా ఎవరికైతే ఇంజరీస్ అయినాయో వారికి వెయ్యి రూపాయలు చొప్పునఇస్తూ ఈ 600, 700 కుటుంబాలకు కనీసం ఇప్పుడు రెండు వేల రూపాయలు చొప్పున ఇస్తే వారు ఏదైనా పని చేసుకోడానికి, పనిముట్లు తెచ్చుకోడానికి వీలుగా ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం వారికి సహాయం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని, రెవిన్యూ మంత్రి శ్రీనివాసుల్‌రెడ్డిగారిని కోరుతూ నష్టపోయిన వారిని ఆదుకోవాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు:—శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలములో ఆకాశలక్కవరంలో జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో 270 వరకు ఇళ్ళు భస్మీపటలం అయిపోయి నలుగురు సజీవ దహనం అయిన సంగతి ప్రభుత్వానికి తెలుసు అయితే ఆ గ్రామానికి గత 35 సంవత్సరాల నుంచి ఎటువంటి రహదారులు లేనందువల్ల మరి టెక్కలి నుంచి అగ్నిమాపక యంత్రం- సోంపేట నుంచి అగ్నిమాపక యంత్రం ఆ గ్రామానికి చేరుకోలేక సకాలములో ఆదుకోలేకపోవడం వల్ల ఆ గ్రామం అంతా నాశనమయింది, అయితే ముఖ్యంగా ఆ గ్రామములో వైశ్య కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఒక ఇంటిలో ఉండి సజీవ దహనం అయ్యారు. మరి స్థానిక శాసన సభ్యులు వరద సరోజగారు, మంత్రిగారు మేమందరా కలిసి ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది మేము వెళ్ళిన రోజుకు ఆ కుటుంబాలకు ఎటువంటి సహాయం అందలేదు. ఇప్పుడు జిల్లా కలెక్టరుగారు ఏమైనా ఇచ్చారో లేదో తెలియదు. పూర్తిగా ఇళ్ళు కాలిపోయిన వారందరికి జిల్లా కలెక్టరు గారు 270 ఇళ్ళు నిర్మిస్తామని ఆ గ్రామములో వారికి హామీ ఇవ్వడం. మేము కూడా హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వారికి 270 ఇళ్ళు కట్టించడానికి చర్యలు తీసుకోవాలి. కనీసం ఆ గ్రామములో [illegible], గ్రామములో ఉన్నవారందరూ పేరిక కమ్యూనిటీకి చెందిన వా

వారు కూలీనాలీ చేసుకొని జీవిస్తున్నారు. అక్కడ సిమెంట్‌తో కట్టిన ఇల్లు ఒక్కటి కూడా లేదు. వారంతా చేతివృత్తులు చేసుకొని జీవిస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా వారికి లోన్స్ మంజూరు చేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పి మీద్వారా మనవి చేస్తున్నాను. ఆ గ్రామానికి రోడ్ల సౌకర్యాలు లేవు. ప్రభుత్వం కాలనీ కట్టాలన్నా రోడ్డు సౌకర్యాలు లేనిదే నాటు బండ్లు కూడా పోలేని పరిస్థితి ఉంది కనుక ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం కూడా కల్పించాలని మనవి చేస్తున్నాను. వర్షాకాలం వస్తున్నది. తలదాచు కొనడానికి కనీసం షెడ్స్ కూడా లేని పరిస్థితి ఉంది. ఇళ్ల నిర్మాణం చేపట్టే వరకు ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు ఆదేశాలిచ్చి కనీసం ఆరు లేదా ఏడు షెడ్లనయినా ఏర్పాటు చేయించకపోతే ఇబ్బంది కలుగుతుంది. వారి నుంచి టెలిగ్రాములు వస్తున్నాయి. షామియానాలు వేశారు. కాని వర్షం వస్తే వాటిలోకి నీరు వస్తుంది కనుక టెంపరరీగా ఇళ్ల నిర్మాణం అయ్యేవరకు షెడ్స్ వేయాలి. తాత్కాలికంగా వారు షెడ్స్ నిర్మించుకొనడానికిగాను కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుకి ఆదేశమిచ్చి, ప్రభుత్వ రేటు ప్రకారం వెదురు, చొప్ప సమకూర్చాలి. అందుకు గాను ప్రభుత్వం ద్వారా ఏ మేరకు సహాయం చేయాలో అంతా చేయాలని కోరుతున్నాను. చనిపోయిన కుటుంబాలు నాలుగు సజీవ దహనం అయినాయి ఉదారంగా ఆ కుటుంబాలకు కాంపెన్‌జేషన్ ఎక్కువగా ఇవ్వాలని కోరుతున్నాను. హాస్పటల్‌లో కాలిపోయిన ఇద్దరు గాయాలతో ఉన్నారు. కాంపెన్‌సేషన్ ఇచ్చి వారినిఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి: అధ్యక్షా, గుంటూరు పట్టణంలో నల్లచెరువు అనే చోటు ఉంది. ఇందిరానగర్ అంటారు. 20 వ తేదీ సాయంత్రం గం. 5.00 సమయంలో అగ్ని ప్రమాదం సంభవించినది, ఈ సంఘటన బండికట్ల పిచ్చయ్య గారి ఇంట కుంపటి నుంచి ఒక ఫ్లేం రావడం, తగలబడడం. మంట వ్యాప్తి చెందడం జరిగింది. శివన్నారాయణ కుమారుడు, పద్మశాలి వెనకబడిన కుటుంబమునకు చెందిన వాడు అక్కడికక్కడ మరణించాడు. 62 సంవత్సరాల పి. వెంకటేశ్వర్లు కూడా అక్కడికక్కడ మరణించాడు. అల్లా సాయిబ్ భార్య షేక్ బిబి—50 సంవత్సరాల వయసు గల ఆమె కాలగా గాయాలయి జనరల్ హాస్పటల్‌కు చేర్చబడింది. ప్రమాద కరమైన పరిస్థితిలో ఉంది. నారాయణ అనే టీ కొట్టు కలిగిన వ్యక్తికి తీవ్రమైన గాయాలు కాగా ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. ఈయనికి కూడా ప్రమాద పరిస్థితిలో ఉన్నాడు. రెండు బర్రెలు, దూడలు కూడా చనిపోయాయి. పి. వెంకటేశ్వర్లు గారి కుటుంబానికి రెండు వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియాగా కలెక్టరు చెల్లించారు. అదే విధంగా బాలుడు—మైనర్ మరణిస్తే వారి కుటుంబానికి ఏదైనా ఇచ్చే ప్రిసిడెంట్ లేకపోయినా మల్లిఖార్జునరావు అనే ఆ పిల్లవాడి తండ్రికి రు. 1000 వెంటనే ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వడం జరిగింది. గాయపడిన రెండు కుటుంబాలకు చెరొక రు. 1000 ఇచ్చారు. 335 ఇళ్లు కాలిపోయాయి. 830 కుటుంబాలకు నష్టం వాటిల్లింది. ఇదెట్లా జరిగిందంటే 335 ఇళ్లలో సుమారు 400 కు పైగా టెనెంట్స్ ఉన్నారు. దీని వల్ల ఆపదలో ఉండేటప్పుడు డిస్‌ప్యూట్ చేయడం మంచిది కాదని,

ఎన్యుమరేషన్ మంచిది కాదనే ఉద్దేశంతో వారు చెప్పిన ప్రకారం ఇచ్చాము. 830 కుటుంబాలలో 500 మంది అద్దెకున్నవారు. 335 మంది స్వంత కుటుంబాల వారు ఉన్నారు. స్వంత ఇళ్ళు గల వారిలో 307 మందికి అర్హత ఉందని ఒక్కొక్కరికి రు. 250 చెల్లించడం జరిగింది. టెనెంట్స్ అన్న వారికి 492 మందికి అర్హత ఉందని ఒక్కొక్కరికి రు. 75 మంజూరు చేశాము. రు. 50 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని అంచనా, 20, 21 వ తేదీలలో ఈ బాధిత కుటుంబాలకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశాము. ఉండడానికి ఏర్పాటయింది, స్వచ్ఛంద సంస్థలు గుంటూరులో ఎన్నో ముందుకు వచ్చాయి, వారిని ఆదుకోడానికి, స్టేడియం క్లబ్ వారు రు. 10 వేలు. వెజిటబుల్ వెండార్స్ అసోసియేషన్ వారు ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల బియ్యం ఇచ్చారు. ప్రభుత్వపరంగా 40 క్వింటాల్స్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుంచి తీసుకొని ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల చొప్పన కలెక్టరు పంచారు, జనతా చీరెలు, ధోవతులు ఇవ్వమని చెప్పడం జరిగింది. అర్హత గల వారందరికి వీకర్ సెక్షన్ హవుసింగ్ ప్రోగ్రాం క్రింద వెంటనే ఇళ్ల నిర్మాణం కార్యక్రమం ప్రారంభించాలని కలెక్టరుకు ఆదేశించాము. 10 ఫైర్ బ్రిగేడ్ టీంలు వచ్చి ఆదుకున్నాయి. గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, పొన్నూరు, మంగళగిరి నుండి తెప్పించడం జరిగింది. ఎక్విప్‌మెంట్ వచ్చి మంటలు ఆర్పడం జరిగింది. వాలంటరీగా సత్యసాయి సమితి, స్టేడియం వారు, వెజిటబుల్ వెండార్స్ అసోసియేషన్ వారు, క్రేన్ నట్ పౌడర్, కార్పొరేషన్ బ్యాంక్. హోటలియర్ అసోసియేషన్. ప్రసన్నాంజనేయస్వామి టెంపుల్ కమిటీ వారు ఆదుకున్నారు, కలెక్టరు జాయింట్ కలెక్టరు, డిస్ట్రిక్ట్ సప్లయి ఆఫీసర్, ఉండి చూసేందుకు తగు ఏర్పాట్లు చేశారు. స్పెషల్ టీంలు డెప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అందరూ టీంలుగా ఏర్పడిఅక్కడ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో తక్షణం సహాయం చేశారు.

సంతబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లాకు సంభంధించి, ఆకాశలక్కవరం గ్రామంలో 17–7–87 న అగ్ని ప్రమాదం సంభవించినది. నలుగురు వ్యక్తులు మరణించారు. అప్పన్న కుమారుడు 60 సంవత్సరాల తంగుడు సాంబమూర్తి, అతడి భార్య 50 ఏళ్ళ తంగుడు శశిరేఖ, 20 సంవత్సరాల తంగుడు ప్రేమకుమారి కుమార్తె కన్నయ్య భార్య 55 సంవత్సరాల జామి సావిత్రమ్మ మరణించారు, కాని గుంటూరు జిల్లా కలెక్టరు లాగా ఇక్కడి కలెక్టరు రెండు వేల రూపాయలు ఇవ్వకుండా, జి. వొ. ప్రకారం రు. 500 మాత్రం ఇచ్చారు. ఇది యూనిఫాంగా ఉండాలి. ఆ విషయం చివరకు ప్రస్తావిస్తాను. ఈ ప్రమాదంలో 270 ఇళ్ళు ముఖ్యంగా గుడిసెలు కాలిపోయాయి. రు. 8. 5 లక్షలు నష్టం వాటిల్లిందని, కలెక్టరు, పోలీస్ సూపరింటెండెంటు అక్కడికి వెళ్లి స్వయంగా స్థలాన్ని చూసి అగ్ని బాధితులకు కావలసిన ఏర్పాట్లు చేశారు. బాధితులకు ఆహార సరఫరా చేశారు. (లయన్స్ క్లబ్ వారు, రోటరీ క్లబ్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకి వచ్చి ఆదుకున్నాయి. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు ఆదుకున్నారు. అగ్ని బాధితులకు పునరావాసం కల్పించడానికి ఇప్పటికే వీకర్ సెక్షన్ హవుసింగ్)

ప్రోగ్రాం క్రింద కలెక్టరు ఆదేశాలు జారీ చేశారు. 21–7–87 న కమర్షియల్ టాక్స్ మంత్రిగారు కళా వెంకటరావుగారు ఈ గ్రామాన్ని చూసి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. స్థానిక శాసన సభ్యురాలు వరదా సరోజ, తదితర శాసన సభ్యులు కూడా ఆయన వెంట వెళ్ళి బాధితులను పరామర్శించారు. ఇప్పుడు షామియానాలు వేసి అగ్ని బాధితులు తలదాచుకొనడానికి ఏర్పాటు చేశారు. షామియానాలలో ఎంత కాలం వుండాలనేది వచ్చింది. ఇళ్ళు కట్టే వరకు కొనసాగించడం కష్టం కావచ్చు. ఇంకా ఎక్కడైనా షెల్టర్ చూపించాలని కలెక్టరుకు ఆదేశాలివ్వడం జరుగుతుంది. ప్రకృతి విపత్తులు వచ్చినపుడు మరణించిన వారి కుటుంబానికి ఎంత ఇవ్వాలనేది ఒక యూనిఫారమ్ పాలసీ ఉండాలి. ఇటీవల గోదావరి జిల్లాలు, ఖమ్మం మొదలైన చోట్ల వచ్చిన వరదలలో మరణించిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 వేలు యిచ్చినట్లు జ్ఞాపకం. రు. 500 లు యివ్వాలని జి. ఓ. వుంది. గుంటూరు కలెక్టరు రెవెన్యూ సెక్రటేరియట్ నుంచి సలహా తీసుకొని మృతులు మేజర్ అయితే వారి కుటుంబానికి 2 వేలు, మైనర్ యొక్క తండ్రికి రు. 1000 లు, గాయపడిన వారికి రు. 1000 లు ఇచ్చారు. మంచిదే, అభినందించాలి. ఇదే విధంగా శ్రీకాకుళం కలెక్టరు కూడ చేసి వుంటే బాగుండేది. వారు జి. ఓ ప్రకారం అమలు చేశారు. ఆయన ధైర్యం చేయాలనడం న్యాయం కాదు. శాశ్వత ప్రాతిపదిక మీద మనమే ఒక యూనిఫారమ్ పాలసీని ఏర్పాటు చేస్తే బాగుంటుందనుకొంటున్నాను. రు. 500 లు తక్కువ అనిపిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సహాయాన్ని పెంచడానికి ఉత్తర్వులు జారీ చేస్తాము. వరదల వల్ల కాని, తుఫాను వల్ల కాని, అగ్ని ప్రమాదాల వల్ల కాని మరణించిన వారి కుటుంబాలకు భవిష్యత్తులో ఏ విధంగా సహాయం చేయాలనేది యూనిఫారమ్ పాలసీని వారం రోజులలో నిర్ణయిస్తామని మనవిచేస్తున్నాను. గుంటూరు ఫైర్ యాక్సిడెంటులో గాని, శ్రీకాకుళం జిల్లా ఆకాశ లక్కవరం గ్రామంలోని స్వచ్ఛంధ సంస్థలు రామకృష్ణ మిషన్ వారు, లయన్స్ క్లబ్ వారు, రోటరీ క్లబ్ వారు కాని ముందుకు వచ్చి ఆదుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినది చేస్తుంది. ఈ రోజో, రేపో కలెక్టరుకు ఆదేశాలు వెళ్ళే ఏర్పాటు చేస్తాం.

శ్రీ సి. హెచ్. జయరాంబాబు:— 20 వ తేదీన గుంటూరు అగ్ని ప్రమాదం గురించి రెవెన్యూ మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. చనిపోయిన వారి కుటుంబాలకిచ్చే ఎక్స్ గ్రేషియాను 2 వేల నుంచి 5 వేలకు పెంచాలి. గుంటూరులో సంవత్సరానికి 9 నెలలు ఎండ కాలం వుంటుంది. ఇందిరానగర్‌లో గత 10 సంవత్సరాలలో 3, 4 సార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయి. పక్కా హవుసింగు కాలనీని ఏర్పాటు చేయడానికి ఆదేశాలివ్వాలి. ఎస్. సి., ఎస్. టి. వారికి సెంట్ పర్సెంటు సబ్సిడీ వస్తుంది. ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాస్ వారికి మార్జిన్ మనీ బ్యాంక్స్ ద్వారా ఏర్పాటు చేసేది చూడాలని కలెక్టరుకు ఆదేశాలివ్వాలి. నల్ల చెరువు 100 ఎకరాలలో లయింగ్ ఏరియా. తరచుగా నీటి ముంపుకు గురవుతూ వుంటుంది. లెవెల్ చేయ

డానికి, రోడ్ నిర్మాణం చేయడానికి విజయవాడ—గుంటూరు—తెనాలి అర్బన్ డెవలప్ మెంటు అథారిటీకి తగిన ఆదేశాలిచ్చి డెవలప్ చేయాలి. నల్లపాడు ప్రమాద సందర్భంలో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వారు 3 లక్షలు ఖర్చు పెట్టి రోడ్స్, డ్రెయినేజి నిర్మాణం చేశారు. వారి సొమ్ముతో కొంత బాగు చేసే విధంగా ఆదేశాలివ్వాలి. ఓనర్స్‌కి రు. 250 లు టెనెంట్స్‌కి రు. 75 లు యిచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. వరద కాలంలో టెనెంట్సుకు రు. 125 లు యిచ్చారు. గుంటూరులో రు. 75 లకు బదులు రు. 125 లు యివ్వాలని గుంటూరు కలెక్టరు ఆదేశాలివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— రు. 5000 లు మరణించిన వారి కుటుంబానికి యివ్వాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. గుంటూరు కలెక్టరు మేజర్ అయితే రు. 2000 లు మైనర్ కుటుంబానికి రు. 1000 లు యివ్వడం జరిగింది. ఈ మధ్య వచ్చిన వరదలలో మరణించిన వారి కుటుంబానికి 5 వేలు చొప్పున యివ్వడం జరిగింది. యూనిఫారమ్ పాలసీని పెట్టడానికి ప్రయత్నిస్తాం. ఏ విధంగా చేయాలనేది వారం రోజులలో నిర్ణయిస్తామని మనవి చేశాను. పక్కా హౌసెస్ విషయం ముందుగానే చెప్పాను. అర్హత వున్న అగ్ని బాధితులకు వీకర్ సెక్షన్స్ హవుసింగ్ ప్రోగ్రామ్ క్రింద వెంటనే పక్కా హవుసెస్ శాంక్షన్ చేయడం జరుగుతుంది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వెంటనే అనవున్స్ చేశారు. గుంటూరు కలెక్టరుకు ఆదేశాలిస్తాం. వెంటనే పక్కా హవుసెస్ శాంక్షన్ చేసి నిర్మాణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. సబ్‌మెర్జిబుల్ ఏరియాలో వీరున్నారని చెబుతున్నారు. లెవెల్ చేయాలన్నారు. అన్ అబ్జెక్షనబుల్ ఎన్‌క్రోచ్‌మెంటు అయితే సబ్‌మెర్జిబుల్ ఏరియా కాకపోతే లెవెల్ చేయవచ్చు. సబ్‌మెర్జిబుల్ ఏరియా ఫుల్ ట్యాంక్ లెవెల్‌కి వుంటే ఆల్టర్‌నేటివ్ ఏర్పాటు చేయడం సాంప్రదాయం. కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి వారున్న ఏరియాలోనే వారువుండాలనుకొంటే అన్‌అబ్జెక్షనబుల్ ఎన్‌క్రోచ్‌మెంటు అయితే ఉన్న ఏరియాను లెవెల్ చేయడానికి ప్రయత్నిస్తాం.

శ్రీ సి. హెచ్. జయరాంబాబు:— అన్ అబ్జెక్షనబుల్ ఏరియా. పట్టాలిచ్చి 10 సంవత్సరాలైనది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఇచ్చి వుంటే యిబ్బంది లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— 5 వేల వరకు యివ్వడానికి ఆదేశాలిస్తామన్నారు. సంతోషం.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— ఆలోచిస్తామన్నాను. వారం రోజులలో నిర్ణయిస్తామని చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఆచరణలోకి వచ్చే విధంగా చూడండి. తినడానికి పళ్లెం లేదు. త్రాగడానికి చెంబు లేదు. ఇవాళ జీవితం ప్రారంభించినట్లు వుంది.

400 పైన టెనెంట్స్ కుటుంబాల వారున్నారు. వీరారు ఇళ్ళు కట్టిస్తే ఓనర్స్‌కి కట్టిస్తారు. ఒక రూమ్ అయినా టెనెంట్స్‌కి యిచ్చే ప్రయత్నం చేయాలి. ఆర్. ఎల్. ఇ జి. పి. ప్రోగ్రామ్ క్రింద అయితే మొత్తం సబ్సిడీ వస్తుంది కాబట్టి ఆ విధంగా యివ్వండి. వారికి రు. 75 లు యిస్తే ఏమి వస్తుంది? వారి దగ్గర ఏమి ఆస్తి వుంది? కష్టము చేసుకొని ప్రతిఫలం పొందేవరకు వుండవలసి వస్తుంది. రు. 75 లతో బట్టలు ఏమి కొనుక్కొంటారు? తిండి ఏమి తెచ్చుకోగలుగుతారు? ఏవిధా ఆధారం లేని పరిస్థితి కనుక స్పెషల్ అసిస్టెన్సు క్రింద అదనంగా ఇవ్వడం అవసరమని మనవి చేస్తున్నాను. ప్రత్యేకమైన సహాయం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వి. సరోజ:— అధ్యక్షా, నా నియోజక వర్గంలోని ఆకాశలక్కవరం 11-30 a.m. గ్రామంలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మేము చూసి వచ్చాము. అక్కడ పక్కా గృహాలు లేవు. రెండు గదులు గల ఒక ఎలిమెంటరీ స్కూల్ వుంది. అక్కడ రెండు కుటుంబాలు మాత్రం వున్నాయి. మిగిలిన వారంతా చెట్ల క్రింద వుండి నానా బాధలూ పడుతున్నారు. ఆర్థిక సహాయం అందచేసినందుకు సంతోషం. ప్రస్తుతం వారు వుండటానికి నిలువ నీడలేదు. మిలటరీ ద్వారా అయినా వెంటనే వారికి గుడారాలు గాని, టెంపరరీ షెడ్స్ కాని ఏర్పాటు చేయాలి. వర్షానికి, గాలికి, స్త్రీలు. పిల్లలు చాలా కష్టాలు పడుతున్నారు. ఆ అగ్ని ప్రమాదంలో చెట్లు కూడా మాడిపోయాయి. రాళ్ళు బద్దలు అయ్యాయి. నలుగురు అక్కడికక్కడే మాడి మసి అయిపోయారు. ఒకరు పూర్తిగా కాలి హాస్పిటల్‌లో వున్నారు. వారి కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి. 500, 2000 రూపాయలో ఇచ్చామని కాకుండా ఇంకా అదనమైన సహాయం చేసి వారిని ఆదుకోవాలి. అక్కడకు రోడ్డు లేకపోవడం వల్ల అధికారులు వెళ్ళలేక పోతున్నారు. శాసన సభ్యులం మేము ఎలాగో నడిచి వెళ్లాము కాని అధికారులు వెళ్లాలంటే చాలా కష్టపడుతున్నారు. కనుక ఆ గ్రామానికి వెంటనే రోడ్డు వేయాలి. రెడ్‌క్రాస్ సంస్థ 10 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు, కలెక్టరు గారు ఆదుకున్నారు. అంతవరకూ వారికి కృతజ్ఞత తెలియచేస్తున్నాను. వారికి పనులు కల్పించాలి, అప్పులు ఇప్పించాలి, కావలసిన పనిముట్లు ఇప్పించాలి, ముందుగా వర్షాకాలం కనుక మిలటరీ ద్వారా గుడారాలు వెంటనే ఏర్పాటు చేయించాలి. వారికి రక్షణ కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అధ్యక్షా, రాఘవరెడ్డిగారు టెనెంట్స్‌కు ఇండ్లు కట్టించండి అని తెల్పారు. ఇప్పటికే చాలా ఉదారంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించింది, సోకాల్డ్ టెనెంట్స్ విషయంలో. అక్కడ గుడిసెల ఓనర్స్ 335 మంది వున్నారు. వారుకాక వారిఇండ్లలో 500 కుటుంబాలు అద్దెకు వుంటున్నాయి. 500 మంది వ్యక్తులు కారు. 500 కుటుంబాల వారు అద్దెకు వుంటున్నారు అని ఎన్యుమరేట్ చేశారు. మొత్తం అందరకూ ఒక్కొక్కరికి 70 రూపాయల చొప్పున

ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న స్థలం 335 మందికే సరిపోతుందా లేక టెనెంట్స్ అని చెప్పుకొనే వారికి అర్హత కల్గిన వారికి కూడా స్థలం వున్నదా, అసలు ఈ టెనెంట్స్ ఎవరు, స్థానికులు అవునా కాదా, తాత్కాలికంగా కంట్రాక్టు కోసమో, కూలి కోసమో ఇంకో గ్రామాల నుండి వచ్చిన వారా, వారి స్వస్థలానికి వెళ్లిపోయేవారా? అవన్నీ విచారించి ఎలిజిబుల్ అయి వుంటే, స్థానికులు అయితే, 335 కు పైన ఇండ్లు కట్టటానికి వీలు లేకపోతే వీకర్ సెక్షన్స్ హవుసింగ్ ప్రోగ్రాం క్రింద ఈ టెనెంట్స్‌కు ఎలిజిబిలిటీ వుంటే ఆల్టర్నేటివ్ సైట్స్ ఇప్పించి ఇండ్లు కట్టించటానికి ప్రయత్నిస్తాము. శ్రీమతి సరోజగారు మాట్లాడుతూ గుడారాలు వేసి అయినా టెంపరరి ఎకామడేషన్ ఏర్పాటు చేయండి అని కోరారు. కాలేజీలలో కాని, హైస్కూల్స్‌లో కాని, ప్రైవేటు భవనాలలో గాని ఎక్కడ ఎకామడేషన్ వున్నా, ఎక్కడ వీలు వుంటే అక్కడ ఎకామడేట్ చేయవలసిందని కలెక్టరుకు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుంది. ఆకాశలక్కవరంకు రోడ్డు సౌకర్యం కలుగచేయాలని ఆమె కోరారు. అక్కడ వున్న జిల్లా ప్రజాపరిషత్ చైర్‌మన్ ఆమె స్నేహితురాలే. రోడ్డు నిర్మించవలసింది జిల్లా ప్రజా పరిషత్. నేనొక సదుపాయం మనవి చేస్తున్నాను. ఇన్ యాంటిసిపేషన్ ఆఫ్ ది ఎప్రూవల్ ఆఫ్ జిల్లా ప్రజా పరిషత్ కలెక్టరు ఎడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్ ఇవ్వటానికి వీలు కలుగచేస్తాను. చైర్‌మన్ కలెక్టరుకు నోట్ ఫయిల్ పంపి ఆయన ఎడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్‌కు సంతకం తీసుకొంటే వారం రోజుల్లోనే రోడ్డు పూర్తి చేసుకోవచ్చు. దానికి రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరము లేదు. కలెక్టరుకు మేము చెపుతాము. ఎడిషినల్ సెక్రటరి రెవెన్యూ గారికి చెబుతాము. మీటింగ్ కొరకు ఎదురు చూడకుండా ఎడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్ ఇవ్వవలసిందని కలెక్టరుకు చెబుతాము. ఏ హెడ్ క్రింద అయినా సరే, దేని క్రింద వీలు అయితే ఆ హెడ్ క్రింద డబ్బు ఇవ్వవలసిందిగా కలెక్టరుకు చెబుతాము.

శ్రీ వి. శ్రీరాములు:— చైర్‌మన్ అంటే ఆలస్యం అవుతుందేమో మీరే డైరెక్టుగా కలెక్టరుకు చెప్పండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఫయిల్ చైర్‌మన్ ద్వారా కలెక్టరుకు వెళ్లాలి. కొంత మంది అగ్ని బాధితులకు పరికరాలు పోయాయి, పశువులు పోయాయి, పనిముట్లు పోయాయి, వాటిని రీప్లేస్ చేయాలి అని చెప్పారు. డి. ఆర్. డి. ఎ. క్రింద గాని, ఎస్. సి. బి. సి. కార్పొరేషన్ ద్వారా కాని సబ్సిడి, మార్జినల్ మనీ ఎంతవరకూ ఇవ్వటానికి వీలు వుంటే అంతవరకూ ఎలిజబిలిటి వున్న వారికి ఇవ్వవలసిందిగా కలెక్టరుకు చెప్పడం జరుగుతుంది. శ్రీకాకుళం కలెక్టరు, గుంటూరు కలెక్టరు బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి వారితో సంప్రదించి అగ్నిబాధితులకు కావలసిన రుణాలు, టూల్స్‌కు గాని, ఎక్విప్‌మెంట్‌కు గాని పశువుల కొరకు గాని రుణ సహాయం ఏర్పాటు చేయవలసిందని చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల చౌదరి:— వరద బాధితులకు సంబంధించి గాని, అగ్ని బాధితులకు సంబంధించి గాని ఒక యూనిఫారమ్ పాలసీ నిర్ణయిస్తామని మంత్రిగారు

చెప్పారు, చాలా సంతోషం. ఇప్పుడు ఇస్తున్న 250 రూపాయలను వేయి రూపాయలకు పెంచాలని కోరుతున్నాను. రిలీఫ్ మెజర్స్‌తో పాటు ప్రివెన్టివ్ మెజర్స్ గురించి కూడా చర్యలు తీసుకోవాలి. ఇప్పుడున్న ఫయిర్ ఇంజన్స్ పాతవి. ఎప్పుడో డిజైన్ చేయబడ్డవి. మోడరన్ ఎక్విప్‌మెంట్‌తో, మెషినరితో వస్తున్న ఫయిర్ ఇంజన్స్‌ను ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— నేను ఇందాక మాట్లాడుతూ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశాను. సమస్య చాలా తీవ్రమైనటువంటి ప్రమాదముతో కూడి వుంది. ముఖ్యమంత్రి గారి నిధి నుండి ఉదారముగా విక్టివ్స్‌కు సహాయం చేయుమని అడిగాను. దానికి జవాబు చెప్ప లేదు. అక్కడ నాలుగైదు లక్షల రూపాయల విలువ గల సోప్ ఫ్యాక్టరీ, బిల్డింగ్‌తో సహా పోయింది. అనేక పశువులు కాలిపోయినవి. మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్య మంత్రి గారి సహాయ నిధి నుండి ఏదైనా యివ్వడానికి సిద్ధముగా వున్నారా?

శ్రీ కె. ఎర్రంనాయుడు: - శ్రీకాకుళంజిల్లాలోని ఆకాశలక్కవరంలో జరిగిన ఫైర్ యాక్సిడెంటుకు గురైన వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయం చేస్తుందని శాసనసభలో మంత్రిగారు చెప్పడం సంతోషము. నేను స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి వచ్చాను. పూర్తిగా ఊరు కాలిపోయింది, నాగళ్లు, మిగతా అగ్రికల్చరల్ యింప్లిమెంట్సు పోయినవి. డి ఆర్ డి ఎ. ప్రాజక్టు డైరక్టరుకు చెప్పాము. ఎలిజిబుల్ వారికి లోన్స్ యిస్తామని వారు చెప్పారు. 50 సెంట్లు, ఎకరము భూమి వున్నవారు సాగు చేసుకోవాలంటే డబ్బు అవసరం. వారు పరికరాలు కొనుగోలు చేయడానికి మూడు నెలల తరువాత డబ్బుయిస్తే లాభం లేదు. ఇప్పుడు సీజను వుంది. డి ఆర్ డి ఎ. క్రింద యివ్వడానికి వారు అంగీకరించారు. గాబట్టి అతి త్వరలో మంజూరు చేస్తే ఆ డబ్బు వుపయోగపడుతురది. ఆ విధంగా కలక్టరుకు డైరక్షను యివ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా, రాంభూపాల్ చౌదరిగారు, ఇప్పుడు 250 రూపాయలు యిస్తున్నారు, పెంచే మార్గం చూడుమన్నారు. అది మనవి చేశాను. యూనిఫార్మ్ పాలసీ పెట్టబోతున్నాము. అది పాలసీ డిసిషను. నేను ఇప్పటికి ఇప్పుడే చెప్ప లేను. కేబినెటు చేయాలి. నా ద్వారా ముఖ్యమంత్రిగారికి ఫైలు పోవాలి. ఇప్పుడు ఎస్యూరెన్సు యిచ్చేదానికన్నా వారము లోపల ఏదైనా డిసిషను తీసుకునే పరిస్థితి కల్పిస్తాము. తప్పకుండా దాని గురించి తొందరగా నిర్ణయం చేయిస్తాము. యూనిఫార్మ్ పాలసీ అన్నప్పుడు—డిసీజ్డ్‌కు ఎంత యివ్వాలి, విక్టిమ్స్‌కు ఎంత యివ్వాలి, ఇండ్లు పడిపోయినవారికి ఎంత యివ్వాలి, కాలిపోయినవారికి ఎంత యివ్వాలి అనేది డిసైడ్ చేయడం జరుగుతుంది. పోతే మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఫైరు స్టేషన్సు ఎక్కువగా పెట్టడం జరుగుతోంది. మార్చి ఆఖరు వరకు సుమారు 17, 18 మంజూరు చేసినట్లు జ్ఞాపకము. ఈ సంవత్సరము మంజూరు చేస్తున్నాము. ప్రతి సంవత్సరము కూడ ఫైరు స్టేషన్సు కొత్తవి పెడుతున్నాము. ఫేజ్డు ప్రోగ్రామ్‌గా వీలు అయినన్ని ఫైరు స్టేషన్సు పెట్టడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— మోడర్నయిజేషను గురించి అడిగాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— వెహికల్స్ రిపేరులో వున్నప్పుడు రిపేరబుల్ అయితే రిపేరు చేయడం, యిర్రేపేరబుల్ అయితే రీప్లేస్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మోడర్నయిజేషను గురించి కూడ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇకపోతే ఈ ప్రభుత్వం పక్కా హవుసెస్ కట్టిస్తున్నది—నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు ప్రభుత్వం ముందుండి పని చేస్తున్నది—భారతదేశములోనే వీకర్ సెక్షన్సు హవుసింగు ప్రోగ్రాం క్రింద గట్టి యిండ్లు పక్కా యిండ్లు నిర్మాణం చేసిన వాటిలో మన రాష్ట్రమే నెంబరు వన్ వచ్చింది. 6 వేల యిండ్లను 8 వేలు చేసి కట్టించడం జరుగుతోంది. ఆర్ ఎల్ ఇ జి పి. క్రింద 9 వేలు వుంది, అర్బన్ హవుసింగు ప్రోగ్రాం అయితే 12 వేలు యిస్తున్నాము. అర్బన్ హవుసింగు క్రింద ఎన్ని నెంబరు కావాలంటే అన్ని నెంబరు యీా ప్రభుత్వము యివ్వడానికి సిద్ధంగా వుంది. రూరల్ హవుసింగు ప్రోగ్రాం క్రింద డిమాండు ఎక్కువగా వుంది. వీకర్ సెక్షన్సు హవుసింగు ప్రోగ్రాం క్రింద రూరల్ హవుసింగ్‌కు కావలసినంత డిమాండు వుంది గాబట్టి దానిని విూట్ కాకపోయినా, అర్బన్ హవుసింగు క్రింద లేఅవుట్, ప్లానులు ఎప్రూవ్ చేసుకొని వస్తే ఎన్ని అయినా అర్బన్ హవుసింగు క్రింద యివ్వడానికి యిబ్బంది లేదు. ఒక్కొక్క యింటికి 12వేలురూపాయలు యివ్వడానికి వీలువుంది. ఎన్ని హవుసెస్‌కు కావాలంటే అన్ని హవుసెస్‌కు అర్బన్ హవుసింగు క్రింద యివ్వడానికి వీలుంది. అయితే సైట్ వుండాలి, ప్లాను ఎప్రూవ్ కావాలి, లేఅవుట్ కావాలి. పోతే ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండు నుండి యివ్వాలని జానీసాహెబు అన్నారు. ఏ ఫండు నుండి అయితే ఏమి? మేము యివ్వడానికి సిద్ధంగా వున్నాను, ఏ హెడ్ అయితే ఏమి? రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి యిస్తామో, ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి యిస్తామో, దేని నుండి అయితే ఏమి విక్టిమ్స్‌కు యిస్తాము, ఏ హెడ్ అయితే విూకు ఎందుకు నాయనా? అగ్నిప్రమాద బాధితులను ఎన్ టి. ఆర్. ప్రభుత్వం బ్రహ్మాండంగా ఆదుకుందని తొందరలోనే వింటారు. అగ్రికల్చరల్ యింప్లిమెంట్సు కాలిపోయినవి అంటున్నారు, కాలిపోతే రీయింబర్స్ చేసినట్లు, రీప్లేస్ చేసినట్లు ప్రసిడెంటు వున్నట్లు నాకు జ్ఞాపకం లేదు. ఏమి చేయాలో చూస్తాము.

Mr. Deputy Speaker:—The Call Attention Matters are postponed. The House is now adjourned for Tea Break.

The House then adjourned at 11-46 a.m. for Tea.

(The House re-assembled at 12-03 p.m.)

(Mr. Deputy Speaker in the Chair.)

## PAPERS LAID ON THE TABLE.

Mr. Deputy Speaker:—All Papers that are to be laid and placed are deemed to have been laid and placed.***

***The following Papers were laid on the Table:—

Copies of the following notifications containing Amendments to the Andhra Pradesh Co-operative Societies Rules, 1964:

| | Published in Gazette. Dated. |
|---|---|
| 1. G.O. Ms. No. 116, Food and Agriculture (Co-op.-IV) Department, dated 9th March 1987 ... | 14-5-1987 |
| 2. G.O. Ms. No. 177, Food and Agriculture (Co-op.-IV) Department, dated 31st March 1987 ... | 6-4-1987 |
| 3. G.O. Ms. No. 205, Food and Agriculture (Co-op.-IV) Department, dated 15th April 1987 ... | 21-5-1987 |
| 4. G.O. Ms. No. 229, Food and Agriculture (Co-op.-IV) Department, dated 4th May 1987 ... | 21-5-1987 |
| 5. G.O. Ms. No. 232, Food and Agriculture (Co-op.-IV) Department, dated 5th May 1987 ... | 21-5-1987 |
| 6. G.O. Ms. No. 239, Food and Agriculture (Co-op.-IV) Department, dated 9th May 1987 ... | 21-5-1987 |
| 7. G.O. Ms. No. 247, Food and Agriculture (Co-op.-IV) Department, dated 14th May 1987 ... | 21-5-1987 |
| 8. G.O. Ms. No. 248, Food and Agriculture (Co-op.-IV) Department, dated 14th May 1987 ... | 21-5-1987 |
| 9. G.O. Ms. No. 252, Food and Agriculture (Co-op.-IV) Department, dated 15th May 1987 ... | 21-5-1987 |
| 10. G.O. Ms. No. 276, Food and Agriculture (Co-op.-IV) Department, dated 27th May 1987 ... | 2-6-1987 |
| 11. G.O. Ms. No. 287, Food and Agriculture (Co-op.-IV) Department, dated 3rd June 1987 ... | 8-6-1987 |

## PAPER PLACED ON THE TABLE.

***The following Paper was placed on the Table:—

Copy of the Report of the Committee constituted by the Government to suggest measures for revitalisation of Andhra Pradesh State Federation of Co-operative Sugar Factories in Andhra Pradesh in pursuance of an assurance given on 4th April 1987.

## V. GOVERNMENT BILL—

### THE ANDHRA PRADESH CO-OPERATIVE LAWS (SECOND AMENDMENT) BILL, 1987.

The Minister for Co-operation (Sri N. Yethiraja Rao):—Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Laws (Second Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Laws (Second Amendment) Bill, 1987."

(Pause.)

The Motion was adopted and the Bill was introduced.

## VI. ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1987-88—

### THIRD DAY OF THE VOTING OF DEMANDS FOR GRANTS FOR 1987-88.

Demand No. XV —Public Works,
Demand No. XLIV—Roads and Bridges,
Demand No. IX —Transport Department,
Demand No. XLIII—Minor Port Development.

Sri H B. Narase Gowd:—Sir, on behalf of the Minister for Roads and Buildings, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 59,34,70,000 under Demand No. XV—Public Works."

"That the Government be granted a sum not exceeding Rs. 118,53,41,000 under Demand No. XLIV—Roads and Bridges."

Minister for Transport (Sri M. Padmanabham):—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4,93,56,000 under Demand No. IX—Transport Department."

Minister for Ports, Commerce and Youth Service (Sri J. R. Pushpa Raju):—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3,91,82,000 under Demand No. XLIII—Minor Port Development."

Mr. Deputy Speaker:—Motions moved.

I now request the Members to move their Cut Motions.

DEMAND No. IX—TRANSPORT—Rs. 4,93,56,000

45. Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

సూర్యాపేటనుండి కలిమెల చెరువు రోడ్డు నిర్మాణం 7, 8 సంవత్సరాల క్రింద పూర్తి అయినప్పటికి, ఈ నాటికి బస్సువేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

పల్లె పల్లెకు బస్సుపేర నల్లగొండ జిల్లాలో కొప్పోలు, మంగళపల్లి, వట్టి మర్తి గ్రామాలకు వేసిన బస్సులను ఆపుచేసినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

మిర్యాలగూడెం బస్సు డిపో నిర్మాణం పూర్తిఅయి చాలాకాలమైనప్పటికి, యింతవరకు ప్రారంభించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

నార్కట్‌పల్లి, నకరేకల్ తదితర బస్సు స్టాండులలో కనీసం మంచినీళ్ల సౌకర్యం కూడా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి డిపోనుండి వేములవాడకు నడుపుచున్న బస్సు ఆపుచేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

నల్లగొండ నుండి హైదరాబాదు నడిచే బస్సులన్నింటిని నాన్‌స్టాప్ చేయడం వల్ల నాల్గు రోడ్లకూడలి, మండల కేంద్రం, మార్కెట్ కేంద్రంగా ఉన్న చిట్యాల ప్యాసింజర్స్‌కు కల్గుచున్న ఇబ్బందికి నిరసనగా

51. Sri Ch. Vidyasagar Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To discuss the need to make over atleast 75 per cent Vehicle Tax collections made in Municipal Corporations and Municipality areas to the respective Corporation and Municipalities for maintenance of Roads.

52. Sri Baddam Bal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To discuss the steep hike in Bus fares by A.P.S.R.T.C.

53. Sri A. Narendra:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To protest against enhancement of bus fares.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To protest against non-construction of Bus Shelters along the National High Way 7, from Hyderabad to Kurnool.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To protest against for not constructing Bus-Stations in Alampur, Raichur X Roads, Razoli, Manopad, Itikyal and Shantinagar.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To discuss the need to provide A.P.S.R.T.C. Bus Depots at Ibrahimpatnam and Shamshabad, in Ranga Reddy district.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To discuss the need to vest the Officers, A.P.S.R.T.C. to prosecute illegal private stage carriages cutting into the earnings of A.P.S.R.T.C.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

To protest against the Government's utter failure in preventing illegal private stage carriages running without permits.

59. Sri V. Jayapal:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

One hundred/for not operating the R.T.C. buses from Vemulawada to Anduqu Thanda (village) and from Vemulawada to Gorlawada villages in Chityaluru-Bhoopalpally Mandal in Warangal district.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

One hundred/for allowing two unlicensed bus services to run from Parkal to Huzurabad for the last 3 years.

61. Sri R. S. Vasu Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

రామాయంపేట మండలమునందు నిజాంపేట నుండి నసలిక గ్రామము సుమారు 5000 జనాభ కలిగి రాంపూర్, నందగోకుల్, నగరము శివారు గ్రామాలు కలిగి 5 కిలోమీటర్లు రోడ్డు నుండి లోపటికి ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యము కొరకు రా. కో. ర. సం. బస్సునడుపుటకు సిద్దిపేట డి. ఎం.ను స్వయముగా కలిసి వివరించినను ఇంతవరకు రూటు సర్వేగాని, బస్సును నడుపుటకు ఏలాంటి చర్యలు తీసుకోనందుకు ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుచున్నందుకు నిరసనగా

62. Sri A. Chittaranjan:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన మండల కేంద్రాలకు వెళ్ళటానికి ప్రజలకు సరియైన సదుపాయములు ఇంతవరకు కలుగజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట, పోటూరు, యెలమంచిలి మండలాలకు, మండల కేంద్రాలకు వెళ్లుటకు తగిన బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగా నర్సాపురం, భీమవరం డిపో అధికారులను కోరినప్పటికి ఇంతవరకు కనీస సౌకర్యము ఏర్పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, నర్సాపురం (పాలకొల్లు) ఏలూరు డిపో మేనేజర్లకి, జిల్లా మేనేజరు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కి పాలకొల్లు వీవర్స్ కాలనీ వద్ద రిక్వెస్ట్ స్టేజు వున్నప్పటికి బస్సులు ఆపనందున రిప్రజెంటేషన్ ఇచ్చినప్పటికి ఆపుతామని లిఖిత పూర్వకంగా సమాధానం పంపుటయేగాని ఆచరణలో పెట్టనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల అవసరానికి తగినన్ని బస్సులు, సిబ్బందిని పెంచనందుకు నిరసనగా.

66. Sri D. Chinna Mallaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

గ్రామాలలో ఆర్. టి. సి. స్టేజీలవద్ద ఎండకు, నీడకు కూర్చుండటానికి అదే విధంగా ప్రయాణికుల సౌకర్యముకై షెడ్ల నిర్మాణముచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

గన్నేరువరం నుండి, బెజ్జంకి మండలానికి ఆర్. టి. సి. బస్సు నడుపాలని కోరినా నా కోరికను మన్నించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

కండక్టర్ల ఉద్యోగ గ్యారంటీ కల్గించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

ఆర్. టి. సి. బస్సులపై చార్జీలు పెంచి రవాణా సౌకర్యములో ప్రజలకు ఇబ్బందులు కల్గించుచున్నందుకు నిరసనగా.

70. Sri V. Jayapal:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

For permitting the illicit Transport if passengers by private services and Tempos in Parkal Constituency.

71. Sri Baddam Bal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

రంగారెడ్డి జిల్లాలోని షంషాబాదులో మరియు ఇబ్రాహింపట్నంలో ఇంతవరకు బస్ డిపో, బస్ స్టేషన్ నిర్మించనందుకు నిరసన తెల్పుచున్నాము.

72. Sri Jakka Venkaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

జాతీయ, రాష్ట్రరహదార్లపై మోటారు వాహనాల ప్రయాణాన్ని క్రమబద్ధీకరించడంలోనూ, వేగాన్ని 60 కిలోమీటర్లకు పరిమితంచేసి, ప్రాణాపాయాలను నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనందుకుగాను.

73. Sri R. Changa Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,93,56,000 for Transport by Rs. 100.

Failure to nationalise the Transport throughout the State.

DEMAND No. XV—PUBLIC WORKS—Rs. 59,34,70,000.

74. Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

రోడ్లు, హాస్పిటల్స్, పాటశాల, కాలేజీ భవనాల నిర్వహణ సక్రమంగాలేకుండా వున్నదానికి నిరసనగా.

75. Sri C. Vittal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రము, భవనము రిపేరు చేయుటములో వైట్‌వాష్‌చేయుటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

మెదక్ జిల్లా కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో (ఉస్మానియా మెడికల్ కాలేజి ఎంపికచేసిన) డైనింగ్ హాల్ ఫవుండేషన్ వరకు నిర్మాణముచేసి, మిగతా భాగము నిర్మాణము సకాలములో పూర్తిచెయ్యనందుకు నిరసనగా.

77. Sri D. Chinna Mallaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

ఖగరం, హుస్నాబాదుల చెరువుల మరమ్మత్ పూర్తిచేసి పూర్తి జలపారకంకు అవకాశం కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

కరీంనగరం రోడ్ అల్లునూర్‌వద్ద కల బ్రిడ్జిని వెడల్పుచేయుటకు ఆర్థిక మంజూరిఇచ్చి, మినిష్టర్‌గారు పంవత్సరం క్రితమే శంఖుస్థాపన ఉత్సవం జరిపినారు. ఇంకా పనిపూర్తికానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

హుస్నాబాదునుండి కొత్తపల్లివరకు గల రోడ్‌ను పి. డబ్ల్యు. డి. కి హాండోవర్ చేసుకోవాలని సమితి తీర్మానించినా జిల్లా పరిషత్ అంగీకరించి రికమెండ్‌చేసినా, తీసుకో నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

ముల్కనూర్ కరీంనగరం జిల్లాలో ఐ. బి. బంగ్లా కూలిపోయే ప్రమాదస్థితిలో వుంది వెంటనే రిపేరు చేయించాలని కోరినా చేయించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

దేవకపల్లి నుండి గాగిల్లాపురం వరకు రోడ్ వైండింగ్ డాంబరు వేయుటలో జాప్యం జరుగుతున్నందుకు బస్మాపురం నుండి ముత్తారం వరకు రోడ్ రిపేరింగ్‌లో జాప్యం చేయుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

గ్రామ గ్రామానికి మంచినీటి సరఫరా మంజూరి అయిన పనులు అతి జాప్యంగా నడుస్తున్నందుకు నిరసనగా.

83. Sri A. Chittaranjan:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

ఆచంట నియోజక వర్గం, ఆచంట మండలం ఆచంట వేమవరం శివారు పడమటి పాలెం గ్రామంలో హరిజనులకు ఇండ్ల స్థలాలకు ప్రభుత్వం స్థలం సేకరించి గృహ నిర్మాణం కూడ చేపట్టినప్పటికి, స్థలము పూడ్చుటకు పేద హరిజనులు శ్రమదానంచేసి పూడికచేసినప్పటికి పూడికకు సంబంధించిన సొమ్ము రూ. 80,000/– ఇంతవరకు డి. ఎం. హౌసింగ్ గారికి కలెక్టర్‌గారికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు సొమ్ము ఇవ్వనందుకు నిరసనగా.

84. Sri Jakka Venkaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 59,34,70,000 for Public Works by Rs. 100.

నెల్లూరు జిల్లాకు తుఫాన్ రక్షణకొరకు, పక్కా గృహాలను 1987–88 సంవత్సరములకు కేటాయించనందుకు నిరసనగా.

## DEMAND No. XLIII—MINOR PORT DEVELOPMENT— Rs. 3,91,82,000.

85. Sri V. Jayapal:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,91,82,000 for Minor Port Development by Rs. 100.

For not allowing amount in the Budget for repair of Gandivagu in Kamalapur (village) in Bhoopalpally Mandal in Warangal district.

86. Sri Jakka Venkaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,91,82,000 for Minor Port Development by Rs. 100.

నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం ఓడరేవుకు అభివృద్ధిచేయుటలో తగినన్ని నిధులు 7 వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించుటలో విఫలమైనందుకుగాను.

DEMAND No. XLIV—ROADS AND BRIDGES—Rs. 118,53,41,000.

87. Sri A. Narendra:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

To discuss about the construction of Bridges on various vagus near Koildinne, Mandoddi, Boravelly, Pallepadu, Masamunagala, Chagapur, in Alampur Constituency.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

To discuss about the construction of approach roads in various villages in Itikyal, Manopad, Waddepally and Alampur Mandals of Alampur Constituency.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

To protest against non-transfer of roads to Roads and Buildings Department from Zilla Parishad Sector in Mahboobnagar district.

90. Sri V. Jayapal:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

For not allotting funds in the Budget for a B.T. road from Arepally (village) to Parkal (via) Damera, Puliekur that in Warangal district.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

For not allotting the amount in the Budget for construction of either a bridge or course required at stream between Shayampet Mandal and Gaturkonipally (village) in Warangal district.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

One hundred/for improper repairing of P.W.D. Road from Chennapur (village) to Regonda villages (2 K.M.) in Regonda Mandal in Warangal district.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

One hundred/for not taking up the widening in P.W.D. Road from Gudappadu to Parkal.

94. Sri R. S. Vasu Reddy:—Sir, I beg to mive:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

పోతన్‌షెట్టిపల్లి నుండి వెల్దుర్తినకు వెళ్ళు 24 కిలోమీటర్ల జిల్లాపరిషత్‌రోడ్డు, ఇంటర్ తాలూకా లింకు రోడ్డు, ఆర్ అండ్ బి. ఆధీనము కొరకు ఎన్నిమార్లు విజ్ఞప్తులు చేసినను ఇప్పటికి బదలాయించనందుకు నిరసనగా.

95. Sri B. Hanumanthu:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

ముదిగొండ మండలం వల్లభివద్ద సి. ఎ. డి. రోడ్డు అసంపూర్తిగా వేసి పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

కాకరవాయి, కూడలి గ్రామాలవద్ద పాలేరు నదిపై బ్రిడ్జినిర్మాణం చేపట్టినట్లయితే మూడు జిల్లాలకు రహదారులు ఏర్పడును. సదరు విషయము అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకొని వెళ్లినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

నేలకొండపల్లి దేవునిగుడివద్ద గల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టవలసిందిగా కోరినప్పటికి అధికారులు అలక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

98. Sri V. Jayapal:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

One hundred/for not allotting the amount in the Budget for construction of coues curoup across the river at Narlopur (village) in Mogullapally Mandal and across the river in Takumatla in Chityal Mandal in Warangal district.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

One hundred/for not allotting the amount in the Budget for B.T. road from Parkal to Mogullapally (village) and from Ragonda to Garimillapally (village).

100. Sri Jakka Venkaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

జాతీయ రహదార్లపై నేడు జరుగుతున్న ప్రమాదాలను నివారించుటలో రహదార్లను అభివృద్ధిచేయుటకు తగిన ప్రణాళిక రూపొందించి, కేంద్ర ప్రభుత్వ అనుమతిని పొంది, జాతీయ రహదార్లను అభివృద్ధి చేయడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

తరచు తుఫానులకు గురియౌతూ నెల్లూరు జిల్లాలో అల్లూరు మండలంలోని కుర్రుపట్టుపుపాలెమునకు బకింగుహామ్ కాలువపై వంతెన నిర్మించనందుకు నిరసనగా.

102. Sri K. Bojji:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

వియ్యాలపురం మండలం వెంకన్నగూడెం పూనువాగుపై బ్రిడ్జి నిర్మాణం ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా.

103. Sri A. Chittaranjan:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల కోడేరు రోడ్డులో మారేరు నుండి (వయా) (అబాట) కోడేరు వరకుగల రోడ్డు గత 7 సంవత్సరములనుండి పూర్తిగా పాడయి గత 1986 ఆగస్టు నెలలో సంబంధించిన వరదలలో వాహనాల రాకపోకలు నిలిచిపోయిన సంధర్భంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఇంతవరకు కనీస మరమ్మతులు చేయనందుకు నిరసనగా.

104. Sri B. Venkateswara Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118;53,41,000 for Roads and Bridges by Rs. 100.

ఖమ్మంనుంచి కొత్తగూడెం, రాజమండ్రి వెళ్ళు రహదారిలో వైరాపినపాకు మధ్యనున్న వైరానదికి మరియు ఖమ్మం, మదిర రోడ్డులోగల కోట గిరిపురం మధ్యనున్న వైరా నదిపై రెండుచోట్ల నిజాం ప్రభుత్వం నిర్మించిన కాజ ఎల్లలో మాత్రమే ఏ మాత్రం వర్షం కురిసినా వైరా నదికి పొంగి ప్రవహించడంవల్ల ఈ రెండు ప్రాంతాలలో వందలాది బస్సులు, లారీలు రోజులు తరబడి ఆగిపోవడం జరుగుచున్నవి. ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి ఈ రెండుచోట్ల బ్రిడ్జిలు నిర్మించడానికి చర్యలు తీసుకోని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

105. Sri Baddam Bal Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

హైదరాబాదులో ఫతేనగర్ లెవెల్ క్రాస్‌ను ఓవర్ బ్రిడ్జ్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుతున్నాను.

106. Sri V. Ram Bhupala Chowdary:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 118,53,41,000 for Roads and Bridges by Rs. 100.

Failure of the Government in providing good roads and non-payment of compensation for the land acquired for expansion of roads in twin cities.

Mr. Deputy Speaker:—Cut Motions moved.

6671-Q.—Sarvasri Ch. Vidyasagar Rao, A. Narendra, Baddam sives Substances Act and 304 (A), I.P.C. was registered at Annasagar pleased to state:

Demand No. XXVII—Women and Child Welfare.

Demand No. XXV —Tribal Welfare.

Demand No. XXVI —Tribal Sub-Plan.

Demand No. XXIV —Social Welfare.

—Continued.

శ్రీ సిహెచ్. లింగయ్య: (బూర్గంపహాడ్) అధ్యక్షా, దేశంలో కాని, ఈ రాష్ట్రంలో కాని సంక్షేమ శాఖ చాలా ప్రధానమైనది. ఈ సంక్షేమ శాఖను నాలుగు విభాగాలు చేసారు. హరిజన వెల్ఫేరు, ట్రయిబల్ వెల్ఫేరు, బి. సి వెల్ఫేరు, ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు అని విభజించి ఒక్కొక్క డిపార్టుమెంటుకు ఎలొకేషను చేసారు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షేమ శాఖకు ఎంతో అశ్రద్ధచేసి బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది. ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరుకు 11 కోట్లు పెట్టారు. ఇది ఎంతో ప్రధానమైనది. రాష్ట్రంలో అత్యధికులుగా ఉన్నట్లు బ్యాక్ వర్డు క్లాసెస్ వారి వెల్ఫేరుకు కేవలం 47 కోట్లు మాత్రమే ఈ బడ్జెటులో పొందుపరిచారు. హరిజన వెల్ఫేరుకు కూడ అంతే ఉంది: గిరిజన ఉప ప్రణాళిక గిరిజనులకు గిటురాయి. కాని ఈ ఉపప్రణాళిక కేవలం గిరిజజనులను మభ్యపెట్టే విధంగా ఉంది. గిరిజనులకు గుండుసున్న తప్ప వాస్తవంగా మేలు జరగిదని మనవి చేస్తున్నాను. గిరిజనులకు ప్రధానమైన వృత్తి వ్యవసాయం. అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండరి, ఆర్టికల్చర్ మొదలైన వాటి గురించి ఈ ప్రభుత్వం మరచిపోయింది. గిరిజనులు వ్యవసాయం చేయరనా? లేక వారివి అభివృద్ధిలోకి తీసుకోని రావడానికి విలులేదనా? ఇది చాలా శోచనీయమైన విధానం. వాస్తవంగా గిరిజన ఉపప్రణాళిక గురించి ఆలోచించినప్పుడు ఇది ప్రత్యేకించిన ప్రాంతానికి సంబధించినది. అదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న గిరిజనులకు కేటాయించినటువంటి బడ్జెటు. గిరిజనులు స్వేచ్ఛాజీవులుగా, బ్రతకడానికి ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం నుంచి రక్షణ కలిగించారు.

వీరికోసం ఎంతో మంది పోరాటం సలిపారు. బ్రిటిష్ వారి కాలంలో కూడా అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో స్వాతంత్ర పోరాటంలో పోరాడిన ఈ గిరిజనులకు రాజ్యాంగపరంగా రక్షణలు కల్పించారు. ఇటువంటి రక్షణలు కల్పించిన గిరిజన ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ శ్రద్ధ చూపించడం లేదు. 31.75 లక్షల ప్రజలు ఉన్న ఈ ప్రాంతంలో ఎన్నో చట్టాలు పెట్టారు. వీరిని ప్రత్యేకించి భారత రాజ్యాంగపరంగా, రాజ్యాంగ ప్రకారం రక్షించాలని, వీరిని ఆదుకోవాలి, అని వీరిలో ఉన్న అమాయకత్వాన్ని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలు పెట్టించింది. అటువంటి ఉపప్రణాళిక ప్రాంతంలో గిరిజనులను పట్టించుకునే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు. ప్రజా ప్రతినిధులు గాని, రాజకీయ పార్టీలు గాని, చివరకి మంత్రుల వారు కూడా ఈ గిరిజనులను పట్టించుకునే స్థితి లేదు. వారి జీవన స్థితి ఏమిటో ఎవరికి తెలియదు. గిరిజన ప్రాంతంలో—విశాఖపట్టణం ఏరియాల్లో ఈస్ట్ వెస్ట్

గోదావరీ జిల్లా ఏరియాల్లో, రంపచోడవరం, భద్రాచలం, ఆదిలాబాదు జిల్లాలో గిరిజనుల ఆసరా చూసుకుని, ఎక్స్ట్రిమిస్టులు, నక్సలైట్సు, రాడికల్స్ అనే పేరుతో భూస్వామ్యత్వం విూద పోరాటం జరుపుతున్నారు. ఈ అమాయక గిరిజనులను గురిచేస్తున్నారు —పోలీసు కాల్పుల్లో చనిపోతున్నారు. పోలీసులు స్వయంగా తగలబెట్టిన గ్రామాలు ఉన్నాయి. ఇటువంటి అలజడి ప్రాంతంగా సృష్టించి, ఈ ప్రాంతాన్ని రక్షించే పద్ధతి లేకుండా, ఈ ప్రభుత్వం ఘోరాతిఘోరమైన కార్యక్రమాలు తీసుకొంటున్నది. ఎల్. టి. ఆర్. ఏక్ట్ అని ఉంది. అల్లూరి సీతారామరాజుగారి టైములో బ్రిటిష్ ప్రభుత్వం ఈ చట్టం పెట్టింది. అది ప్రభుత్వం 1958 లో ఎమెండ్ చేసింది, 1963 లో ఎమెండ్ చేసింది, 1970 లో ఎమెండ్ చేసింది—వన్ ఆఫ్ 70 అని ఎమెండ్ చేసింది. ఇట్లా ఎమెండుమెంటులు చేస్తు ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు రక్షణ కల్పించాలని చూస్తుంటే—అది ఈనాడు కాగితాల విూదే కనిపిస్తుంది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దాని గురించి ఆలోచించడం కూడా లేదు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను ఎన్టీఆర్‌గారు క్రోడీకరించి చెప్పుతున్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో గిరిజనుల కోసం ఏమి చేశారో చెప్పాలి. మని లెండర్ ఏక్ట్ డెట్ రిలీఫ్ ఏక్ట్. బాండెడ్ లేబర్ ఏక్ట్లు ఉన్నాయి—అటువంటి చట్టాలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు అమలుపర్చలేదో ప్రభుత్వాన్ని ప్రశ్నించదలచుకున్నాను. వన్ ఆఫ్ 70 అని ఏక్ట్ ఉంది—దాని ప్రకారం గిరిజనుల భూములు కొనడానికి వీలులేదు వారు అమ్ముకుంటే గిరిజనులకే అమ్మకోవాలి. గిరిజనుల పై జరుగుతున్న దోపిడిని అరికట్టడానికి పెట్టిన చట్టాలతో కేవలం గిరిజనుల కళ్ల నీరు తుడుస్తున్నారు తప్ప ఏవిూ చేయడం లేదు. డెప్యూటి కలెక్టర్ హోదా ఉన్న వారిని ఈ చట్టం అమలు చేయడానికి ఏర్పాటు చేశారు. ఈ డెప్యూటి కలెక్టర్లు కేవలం గిరిజనులకు గిరిజనులకు విభేధాలు సృష్టించి గిరిజనులకు వ్యతిరేకమైన తీర్పులు ఇస్తున్నారు. గిరిజనులకు అనుకూలంగా ఏవిూ చేయడం లేదు. ఇరిగేషన్ విషయంలో ఆ ప్రాంతంలో ఏవిూ చేయడం లేదు. వ్యవసాయానికి 50 లక్షల రూపాయలు తొమ్మిది జిల్లాలలో ఉన్న గిరిజనులకు కేటాయించారు. అది ఉద్యోగుల జీతాలకు తప్ప గిరిజన ప్రాంతాంలో నీటి వసతి కల్పించడానికి కాదని మనవిచేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో ఒక గ్రామానికి, ఒక ఊరుకు చేరడానికి రోడ్లు లేవు. నా నియోజకవర్గంలో 120 కిలోవిూటర్లు చది కట్టుకునే ప్రయాణం చేసే అవసరం ఉంది. నేను శాసన సభ్యుడిని 40 కిలో విూటర్లు నడిచి రావాలి. ప్రభుత్వం ఏవిూ పట్టించుకోవడం లేదు. కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించినా దానివల్ల ఫలితం ఏమిటి? మధ్య దళారీలు కమీషనులు తీసుకోడానికి, దోపిడి చేయడానికి సరిపోతున్నది తప్ప గిరిజనులను అభివృద్ధి చేయడం అనేది ఎక్కడా కనిపించడం లేదు. విూడియమ్ ఇరిగేషన్ విషయంలో ముద్దిగట్టు, పెదవాగు, జల్లేరు మొదలైన ఇరిగేషన్ ప్రాజెక్టులు సబ్‌ప్లాన్ ప్రాంతంలో ఉన్నాయి. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి చేశారు. అక్కడ గిరిజనులకు సెంటు భూములు

కూడా లేవు. ఆ ప్రాజెక్ట్ల వెనక ఉన్న గ్రామాలకు చుక్క నీరు లేదు. అక్కడ ఉన్న భూస్వాములకు, పెత్తందారి వర్గానికి ఈ ప్రాజక్టులు ఉపయోగ పడుతున్నాయి తప్ప గిరిజనుల అనుభవానికి ఒక్క పైసా కూడా వారికి అందడం లేదు.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మధ్య దళారులు కాజేయడం తప్ప ఏమీ లేదు. రాష్ట్రంలో విద్యావంతుల సంఖ్య 28 శాతం ఉంది కానీ గిరిజనుల్లో 6 శాతం ఉంది. మాకు ఇచ్చిన రిజర్వేషను కూడా 6 పర్సెంటే. దానిని కనీసం 28 శాతానికి పెంచాలంటే రాడికల్ పద్ధతిలో చేయాలి. అక్కడక్కడ ఒకరిద్దరు చదువుకున్న వారున్నారు. ఆశ్రమ స్కూల్సు పెట్టారు వాటిలో అయిదవ తరగతి వరకే ఉన్నాయి. అది పాసైన తరువాత వారు ఎక్కడికి వెళ్ళాలి అర్థం కావడం లేదు. అక్కడ ఉన్న ఉపప్రణాళికలో దీనికి ఆరు శాతం మాత్రం ఉంది అంటున్నారు. జిల్లా కేంద్రానికి వెళ్ళి చదువుకోడానికి అవకాశం లేక వారు చదువులు మానేస్తున్నారు. ఎడ్యుకేషన్ విధానంలో లింక్ సిస్టం లేక వారు ఇటు చదువులు మానుకుని, అటు పనిపాటలు తెలియకుండా చివరికి నక్సలైట్లుగా మారిపోతున్నారు. అక్కడ ఉన్న నక్సలైట్లు వారిని తమ వైపు త్రిప్పుకుంటున్నారు. ఆశ్రమ స్కూల్సులో పై తరగతులు కూడా ఏర్పాటు చేసి గిరిజనులకు మేలు చేయాలి. ఆశ్రమ స్కూల్సు లేనిచోట్ల ఆశ్రమ స్కూల్సు ఏర్పాటు చేసి గిరిజనుల విద్యాభివృద్ధికి తోడ్పడాలి. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలుఎక్కువగా గిరిజనులకే ఇస్తామని చెప్పారు. ముఖ్య మంత్రి కూడా 1985 లో ప్రకటన చేశారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఫారెస్టు డిపార్టుమెంటులో గిరిజనులకు 50 శాతం కేటాయించాం అన్నారు. గిరిజన కార్పొరేషనులో పూర్తిగా గిరిజనులకే ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు, రికార్డు అసిస్టెంట్సు, పోలీసులు అంతా కూడా గిరిజనులకే ఇచ్చామన్నారు.

కాని యిక్కడ యే గిరిజనునికి ఉపాధి కల్పించినారో కూడా చిత్తశుద్ధితో ఆలోచించాలి. ఇవన్నీ పేపరు ప్రకటనలు తప్ప గిరిజనులను అమాయక ప్రజలను మోసం చేసే మాటలు తప్ప వాస్తవ విధానం కాదని మనవిచేస్తున్నాను. 1974 లో శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు యీ గిరిజన ప్రాంతానికి సబ్‌ప్లాన్ యేరియా డిక్లేర్ చేసి అక్కడ ఐ. టి; డి. ఏ లు కొన్ని సంస్థలు యేర్పాటు చేసి దానికి కలక్టరు హోదాలో ఐ. ఏ. ఎస్. ఆఫీసర్సును వేసి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గిరిజనులను పైకి తీసుకొని రావాలని ఆ సంస్థలు నడుస్తున్నాయి. ఆ సంస్థల యొక్క విధానం, అక్కడ జరిగే కార్యక్రమాలు గిరిజనులకు న్యాయం జరిగేటట్లుగా లేదు. దీనికి రివైజ్డ్ కమిటీలు కాని లేక చెకప్ చేయడానికి అక్కడ ఉండేటటువంటి శాసన సభ్యులను అందులో నియమించి అక్కడ యీ బడ్జెటును సక్రమంగా అందేటట్లు చేస్తేనే వారికి న్యాయం జరుగుతుందీ. అట్లాగే గిరిజనులకు విశాఖపట్టణంలో గిరిజన కార్పొరేషను ఉంది. అది గిరిజనుల కోసం పెట్టినామని అన్నారు. అక్కడ మారుమూల

ప్రాంతంలో 200 కిలోమీటర్ల దూరంలో ఉండేటటువంటి యీ గిరిజనులకు నిత్యావసరం వస్తువులు ఈ గిరిజన కార్పొరేషన్ ద్వారా సప్లయి చేస్తామని ఉన్నారు. వారు యెక్కడా ఓపేలు లేవు. నిజానికి గిరిజనులు దగ్గర ఈ కార్పొరేషను విధంగా దోచుకుంటున్నదంటే గిరిజనులు దగ్గర ఈ కార్పొరేషన్ చింతపండు కిలో రూ. 2 లు కొంటున్నది. కాని వీరు దానిని తిరిగి గిరిజనులకు సప్లయి చేసేటప్పుడు కిలో రూ. 12 లకు అమ్ముతున్నారు. అట్లాగే ఈ కార్పొరేషను కుంకుడుకాయలు రూ. 5 లకు కొని తిరిగి వీరికి సప్లయి చేసేటప్పుడు దీని రూ. 8 లకు అమ్ముతున్నారు. అంటే ఈ దోపిడి మధ్యదళారీల కంటే యెక్కువ దోపిడి యీ సంస్థ చేస్తోంది. దీనిమీద సరియైన చర్య తీసుకోవాలి. లేకపోతే అవసరం అయితే గిరిజనులు అందరూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావడానికి పూనుకుంటారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్షా, ఈ 1987—88 బడ్జెటు నుండి హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలకు, అట్లాగే ఈ శిశు సంక్షేమ శాఖకు ఈ నాడు కేటాయించిన కేటాయింపును మన బడ్జెటు నందు చాలా పెద్ద పెద్ద పదజాలంతో మన ఆర్థికశాఖామంత్రిగారు సంబంధిత శాఖామంత్రులు ఆ డిమాండ్స్ యందు పొందుపరచినారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామికస్వామ్య ప్రగతి సాధనకు అవసరమైన ఆర్థికాభ్యుదయం. సాంఘిక సమానత్వం సమ్మిళితం చేసి ఉపయోగపడేటట్లుగా కేటాయించినామని చెప్పినారు. కాని నేను ఈ కేటాయింపును గురించి మా పార్టీ పక్షాన చెప్పదలుచుకున్నదేమిటంటే ఎంగిలి మెతుకులు ఎంగిలి చేతితో కాకికి రెండు మెతుకులు పడవేసినట్లుగా వీరు పడవేసినారు తప్ప యిది హరిజనులు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు యొక్క రాష్ట్ర జనాభాలో వీరి జనాభా ఉన్న మేరకు ఆనాడు 1981 సెన్సెస్ ప్రకారంగా చేసిన జనాభా మీరు డిమాండ్స్‌లో చూపించినారు కనుక నేను ఈ మాట అంటున్నాను. ఆ విధంగా ఈ కేటాయింపు జరిగింది తప్ప జనాభాకు తగినట్లుగా కావి; ఈనాడు దౌర్భాగ్యపు పరిస్థితిలో ఉన్నటువంటి హరిజనులు, గిరిజనులు వెనుకబడిన తరగతులకు యే మాత్రం ఉపయోగపడేదిగా లేనట్లుగా భావిస్తూ ఈనాడు వృద్ధాప్యపు పెన్షన్ గురించి... .... ......

శ్రీ పి. మహేంద్రనాద్ :— గతం కంటే యెక్కువ కేటాయింపు చేసినారు.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— గతం కంటే యెక్కువ అని అంటే, జనాభా కూడా యెక్కువే. హరిజనులు భిక్షాటన చేస్తున్న విషయం కూడా మీకు తెలుసు. అసలు విషయం యేమిటంటే ఈ నాడు వృద్ధాప్యపు పెన్షన్ భూమి లేనటువంటి దౌర్భాగ్యులకు, అట్లాగే భూమి లేని వ్యవసాయకార్మికులకు వృద్ధులకు యిచ్చే పెన్షను భూమము పోపేది ముష్టి గింజలు రూ. 30. లు ఈ స్కీముకు 1985—86 లో

రెండు వేల ఒక వంద లక్షలు రూపాయలు ఆ నాడు 5 లక్షల 56 వేల మందికి కేటాయింపు జరిగితే 1986—87 లో అది 2100 లక్షలు యివ్వబడింది. కాని ఈ సంవత్సరం 1600 లక్షలు అంటే 500 లక్షలు గొరిగేసి పెంచడం జరిగిందని ఆర్థికశాఖమంత్రిగారు సెలవిస్తున్నారు. ఈ వృద్ధాప్యపు పెన్షన్‌కు తగ్గించి యివ్వడం వల్ల మొన్నటి దాకా పత్రికలలో వ్రాసిన దానిని బట్టి మనకు తెలిసిందేమిటంటే మనము వృద్ధులకు పెన్షన్ యివ్వక మహబూబ్‌నగర్ జిల్లాలో 14 మంది చస్తే ఆ నాడు ఆ జిల్లా మంత్రి ప్రస్తుత ఆర్థికశాఖామంత్రిగారు యిది నైజాం కాలం నుంచి వచ్చే చావులు క్రొత్తవి యేవీ కావని, ఆ నాడు ఆ జిల్లా ప్లానింగు బోర్డు యిన్‌చార్జ్ అయినటువంటి రామచంద్రారెడ్డిగారు యిది ఆకలి చావులు కానేకావని అన్నారు. ఆ విధంగా యావత్తు రాష్ట్రంలో హరిజనులు, గిరిజనులు ఆకలి చావులు చస్తూ ఉంటే వృద్ధాప్యపు పెన్షన్ మీరేవిధంగా కేటాయించినారు? రిక్షా లాగేవారికి మీరు యావజ్జీవితం రిక్షా త్రొక్కుకోండి అని స్వంత రిక్షాల కోసం రూ. 50 లక్షలు మాత్రమే ముష్టి గింజలు పడ వేసినారు. అనాథ శరణాలయాలని, బాలల భిక్షుక గృహాలని వీటికి 1986-87 లో రూ. 12 లక్షల 97 వేలు కేటాయించి ఈ బడ్జెటులో రూ. 11 లక్షల 14 వేలు మాత్రమే అని అంటే రూ. 1 లక్షా 78 వేలు అందులో తగ్గింపు జరిగింది......... ......

శ్రీ పి. మహేంద్రనాద్ :— మహబూబ్‌నగర్ జిల్లాలో దిక్కులేనివారుచస్తున్నారని వారిని ఆదుకోడానికి డెస్టిట్యూట్ పెన్షన్ పద్ధతి అసలు దేశంలో యిక్కడ మొదటిసారిగా ప్రవేశపెట్టినాము.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— మీరు పెట్టినారు. అసలు అది 9 నెలలకో 10 నెలలకో కాని ఈ రూ. 30 లు ముష్టిగింజలు పడవేసి వారి కొడుకులు హైదరాబాదుకో, యే పట్టణంకో రిక్షా తొక్కుకోవడానికి వెళ్లితే ఆ వృద్ధులు మంచం మీద పడి గిజగిజలాడుతూ చచ్చిపోతే మనము యిచ్చే ఈ ముష్టి గింజలు 9 నెలలకో; 10 నెలలకో ఒకటి యిస్తాము. పౌర హక్కుల రక్షణ చట్టం క్రింద 1985–86 లో రూ. 75 లక్షల 49000 యిచ్చినామని అన్నారు. ప్రతి సంవత్సరం కూడా అంతే. ఇక ఈ బడ్జెటులో రూ. 60. లక్షల 48000 లు మాత్రమే యిచ్చినారు. అంటే 18 లక్షల 1,000 దీనిలో నుంచి దిగజారే విధానం కాదా? తగ్గించడం కాదా అని అడుగుతున్నాను. ఇక అల్లర్లు మూలంగా నష్టపడిన వ్యక్తులకు సహాయానికి రూ 4 లక్షలు ఇచ్చినామని అన్నారు. ఈ నాడు అల్లర్లలో నష్టపడిన వారి విషయం సోషల్ వెల్‌ఫేర్ డిమాండు లో చెప్పినారు. అంటరానితనం, షెడ్యూల్డ్ కులాలపై జరిపే అత్యాచారాలకు సంబంధించిన పౌర హక్కుల రక్షణ చట్టం క్రింద విచారణ చేయడం జరుగుతుందని దీనికి రూ. 4 లక్షలు అన్నారు. ఈ నాడు హరిజనుల మీద గిరిజనుల మీద ఈ పౌర హక్కుల రక్షణ చట్టం క్రింద చర్యలు జరిగినాయన్నారు. ఎక్కడ జరుగుతున్నాయి, విన్న ఈ హవున్‌లో బ్రహ్మాండమైన పెంపరేచరు ఉండే కదా? ఆ నాడు కార్య

చేడు మొన్న నీరుకొండ, దేచవరం, యివన్నీ హరిజనులు మీద అగ్ర వర్ణాల వారి అత్యాచారాలు, గృహదహనాలు, హత్యలు జరిగిన నేటికి ఈ కేటాయింపు అని అడుగుతున్నాను. అట్లాగే పదిరి కుప్పంలో కూడ జరిగింది. ఈ విధంగా యెన్నో ఉన్నాయి. కాంగ్రెస్ వారి హయాంలో ఆ నాడు కంచికచ్చర్లలో గృహ దహనాలు పట్టపగలే జరిగినాయి. మీ హయాంలో కూడా అట్లాగే జరిగినాయి. ఈ విధంగా మొసలి కన్నీరు. కారుస్తూ యేదో పారవేసినారు తప్ప న్యాయం చేసేది కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ బంజరు
4-30 p.m. భూములున్నాయి. రెవిన్యూ డిపార్టుమెంటు వారు లాండు సీలింగు పంచిపెట్టినటువంటి భూములు మిగులు భూములు గిరిజనులకు, హరిజనులకు పంచి పెడ్తామన్నారు. దానికి సంబంధించి మాట్లాడవలసివచ్చినప్పుడు ఐ టి డి ఎ ప్రాంతాలలో కొన్ని లక్షలు కేటాయించి ఆ విధంగా పంచి పెట్టినారు. కాని మెట్ట ప్రాంతాలలో చూపినప్పుడు ఎక్కువ జనాభా గిరిజనులున్నటువంటి ప్రదేశాలలో గిరిజనులకు ఒక సెంటు భూమి కూడా పంచిపెట్టలేదు అని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. మెట్టప్రాంతాలలో గిరిజనుల జనాభా దాదాపు 20 లక్షల వరకు ఉంది. ఐ టి డి ఏ ఏరియాలలో అంటే కొండప్రాంతాలలో 10 లక్షల పైన గిరిజన జనాభా ఉంది. తత్సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. హరిజనులకు గిరిజనులకు రిజర్వేషన్సు కేటాయించారు. అడగని వారికి గత సంవత్సరము బి సి వారికి రిజర్వేషను హెచ్చిస్తే ఏమైనదో మనం చూశాము. నేను దాని వివరాలలోకి పోదలచుకోలేదు. యస్ సీలకు 14 పర్సెంటు నుంచి 16 పర్సెంటుకు, గిరిజనులకు 4 పర్సెంటు నుంచి 6 పర్సెంటుకు పెంచారు. నేను యస్ టి వెల్ఫేరు కమిటీలో సభ్యుడిని. నా తోటి సభ్యులతో ఆ కమిటీతో నిజాంబాదు, మహబూబునగరు, తూర్పు గోదావరి. పశ్చిమ గోదావరి, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు పర్యటించడం జరిగింది. ఆ యా జిల్లాలలో యస్ సీస్‌కు సంబందించి, యస్ టీ లకు సంబంధించి యస్ జి బి టి టీచర్స్ గాని, స్టెనోగ్రాఫర్సు, టైపిస్టులు గాని ఎవరూలేరు. ఆ పోస్టులు ఖాళిగా ఉన్నాయి. మూడు సంవత్సరాలు వరకు ఆ పోస్టులు పిలవ్ చేయకుండా అట్లాగనే ఉంచాలి. కాని మూడు సంవత్సరములు దాటిన ఆ పోస్టులు వేరే కాస్ట్ వారితో నింపడానికి అగ్రకులాల అధికారులు ప్రభుత్వము నుంచి పర్మిషను తీసుకుని అగ్రవర్ణముల వారితో నింపివేస్తున్నారు. యస్ టీ లలో కూడా దొంగ యస్ టీలు సర్టిఫికెట్స్ సంపాదించి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. కొండ రెడ్డులని సర్టిఫికెట్స్ తెచ్చి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. ఈ మధ్యన సస్పెండు అయ్యారు. కాబట్టి అటువంటి పోస్టులు అయిదు సంవత్సరముల వరకు నింపకుండా ఉండేటట్లు చూడాలని, ఆ విధంగా రూల్సు తీసుకుని రావాలని మంత్రిగారిని కోరుతున్నాను లేకపోతే వారికి క్వాలిఫికేషను సడలించాలని కోరుతున్నాను. రాష్ట్రములో ఆశ్రమ పాఠశాలలు క్రొత్తగా ప్రారంభిస్తున్నారు. చాలా సంతోషం. గౌరవ సభ్యులు అసిఫాబాదు నియోజకవర్గంలో ఆశ్రమ పాఠశాలలు గురించి ఒక విషయం చెప్పారు. అసిఫాబాదు హెడ్

క్వార్టర్సు గిరిజన బాలికల గురించి ఉన్నతపాఠశాల 10 వ తరగతి వరకు ఉండేటటు వంటి ఆశ్రమ పాఠశాల పెట్టారని, అందులో పాటాలు చెప్పడానికి అయిదుగురే టీచర్స్ ఉన్నారని నాతో వారు చెప్పారు. హాస్టల్సుకు సంబంధించి చూసినట్లయితే యస్ సీల బి సీల, యస్ టీల కు సంబంధించిన హాస్టల్సు చూసినట్లయితే కొన్ని వేల రూపాయలు అద్దె చెల్లించుకుంటూ కిరాయి బిల్డింగులలో ఉంటున్నారు. వీరికి వ్యవసాయము గురించి ఏదో చేస్తామని గిరిజన శాఖకు సంబంధించిన గిరిజన ఉప ప్రణాళిక అనే పుస్తకములో చాలా కొద్ది మొత్తము చూపించారు. ఐ టి డి ఏ ఏరియాలలో కేటాయింపులు కాగితాల మీద చూపించిన అంకెలు చూస్తే చాలా బహ్మాండంగా ఉన్నాయి. ఆ కేటాయింపు రూ. 38,54,44,000 లు. చింతపల్లి నియోజకవర్గములో నేను యస్ టీ కమిటీతో పర్యటించినప్పుడు అక్కడ ప్రయివేటు కంపెనీ చైతన్య భారతి ఏదో చెక్ డాము కట్టాము, మాకు 8 లక్షల రూపాయలు యివ్వాలని మా ముందు కలెక్టరు గారితో చెప్పారు. 38 కోట్ల రూపాయలు ఆ విధంగా అవినీతిపరులైన అధికారులు ఐ టి డి ఏ సంబంధించిన కేటాయింపు సొమ్ము 38 కోట్ల రూపాయలు తినేస్తున్నారు. 78 లక్షల 64 వేల రూపాయలు మెట్ట ప్రాంతాలలో ఉండే వారి గురించి గృహాల నిర్మాణము కొరకు కేటాయించారు. గృహ నిర్మాణము గురించి 1986–87 సంవత్సరము నకు 5000 గృహాలకు గాను 200 లక్షల రూపాయలు కేటాయించారు. అందులో 838 యిండ్లు మాత్రమే వీరికి కట్టించారు. మిగతా యిండ్లు ఎందుకు కట్టించ లేదో తెలియదు. ఈ సంవత్సరం బడ్జెటులో 40 లక్షల రూపాయలు ప్రణాళికలో అయిదు లక్షల రూపాయలు కలిపి 45 లక్షల రూపాయలు కేటాయించారు. క్రిందటి సంవత్సరం 5000 గృహాలు గురించి 200 లక్షల రూపాయలు కేటాయించగా యీ సంవత్సరం 45 లక్షల రూపాయలు గృహాలు గురించి కేటాయించారు. ఈ రాష్ట్ర ములో గిరిజనులు చచ్చారు అనుకున్నారా ? ఐ టి డి ఏ ప్రాంతములోని గిరిజనులకు, మెట్ట ప్రాంతములోని గిరిజనులకు యీ ప్రభుత్వము వచ్చిన దగ్గర నుంచి మంచి గృహాలు కట్టించారు. గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న కేటాయింపులు చూస్తే వారికి ఎంగిలి మెతుకులు వేసినట్లుగా ఉంది. యింకా ఎక్కువ మొత్తాలు వేరే శాఖల నుంచి డైవర్టు చేయాలని కోరుతున్నాను. ఈ మధ్యన తెలుగు గిరిజన సమారాధన మొదలుపెట్టారు. ట్రైబుల్ ఏరియాలకు ముఖ్యమంత్రిగారు వెళ్ళినప్పుడు చదువు రాని వారి గురించి ఉత్తర్వులు యివ్వడం జరిగింది. హరిజన సమారాధన గిరిజన సమారాధన అని ఏవేవి పేర్లు పెట్టండి. కాని శ్రీ యన్. టి. రామారావు గారి ఉత్తర్వులు కాలరాచి అగ్రవర్ణాల వారు ఆ భూస్వాములు స్వాధీనపరుచుకుంటున్నారు. మెట్టప్రాంతములలో నా నియోజకవర్గములో భూమి స్వాధీనము చేసి ఒక గిరిజనుడు కైనా ఒక సెంటు భూమి పంచిపెట్టలేదు. భూస్వాముల దగ్గర మిగుల భూమిని తీసుకోలేకపోతున్నారు. పోరంబోకు లాండు, ఫారెస్టు లాండు డీఫారెస్టు చేసి పంచ బడుతున్నది. బి సి వెల్ఫేరు రిజర్వేషను పెంచారు. కాని మరల తగ్గించారు. ఈ సంవత్సరము 61 కోట్ల రూపాయల పైచిల్లర కేటాయించారు. గత సంవత్సరము

49 కోట్ల రూపాయలు కేటాయింపు ఉంది. జస్ట్ కొద్దిగా పెంచడం జరిగింది. చాకలి వారికి సోడా సొడి గురించి, ఇస్త్రీ పెట్టెలు గురించి, వ్యవసాయ కూలీల గురించి, పనికరాలు గురించి 25 లక్షల రూపాయలు కేటాయించినారు. గ్రామాలలో ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలన్నారు. పట్టణ ప్రాంతాలలో దోబిఘాట్‌ల గురించి 60 లక్షల రూపాయలు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి 60 లక్షల రూపాయలు కేటాయించారు. దోబిఘాట్‌కు 50 వేల రూపాయలు నిర్మాణాను గురించి యిస్తున్నారు. కరెంటు గురించి చాకలి వారు ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వారిని కలిస్తే ఇండస్ట్రీస్‌కు యివ్వడానికి ఏ నిబంధనలున్నాయో దోబిఘాట్ కరెంటు కనెక్షను యివ్వడానికి ఆ నిబంధనలు ఫాలో అవ్వాలని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు చెబుతున్నారు. కాబట్టి వారికి ఆ నిబంధనలు ఏమీ లేకుండా ఫ్రీగా కరెంటు సప్లయి అయేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బి సి బాయిస్ గురించి హాస్టల్సు, రెసిడెన్షియల్ స్కూల్సు, స్కాలర్‌షిప్స్ యిస్తున్నారు. బి సి హాస్టల్సు అద్దె కొంపలలో ఉంటున్నాయి. అద్దెల రూపంలో కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. స్త్రీల గురించి బడ్జెటులో 9,53,22.000 రూపాయలు కేటాయించారు. మన రాష్ట్రంలో ఉన్న జనాభాలో తెలుగు ఆడపడచులు సగానికి పైగా ఉన్నటువంటి తెలుగు ఆడపడచుల గురించి కేటాయించిన మొత్తము చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. స్త్రీల గురించి కుటీర పరిశ్రమల గురించి, కుట్టు మిషన్ల గురించి యితర విధాలుగా స్త్రీలకు సహాయం చేయడానికి గాను: వ్యవసాయ కూలీల కుటుంబాలకు సంబంధించిన గర్భిని స్త్రీలకు ప్రసూతికి ఒక నెల ముందు, ప్రసూతి తరువాత ఒక నెల యిచ్చేందుకు కేటాయింపు 1,65,000 రూపాయలు చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. యింత తక్కువ కేటాయింపు ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. యింకా ఎక్కువగా కేటాయించాలని కోరుతున్నాను. చివరిగా ఒకటే చెబుతున్నాను. మీరు తెలిసియో, తెలియకయో ఈ బడ్జెటులో, ప్రజాస్వామ్య వారం మేము, ఈ ప్రజాస్వామ్యయంలో పేదల ఆర్థికాభ్యున్నతికి పునాదులు వేశాము అని అన్నారు. సామ్యవాదం ఏమో, ఆ విధానమే అది మీకు తెలిసిన పదం కాని ఇక్కడ చూస్తే రిక్షా త్రొక్కేవాడు జీవితాంతం వాడు రిక్షా త్రొక్కేవిధంగా ఇక్కడ బడ్జెటు కేటాయింపులు చేశారు. మిగులు బంజరాయి, పొరంబోకు భూములు హరిజన, గిరిజనులకు యివ్వడం చేపట్టాలని కోరుతున్నాను. అనేక చోట్ల గిరిజనులకు, వ్యవసాయానికి పనికివచ్చే పనిముట్ల కొరకు దరఖాస్తులు పెట్టుకుంటే వాటిని యివ్వలేదు. గౌరవ ముఖ్య మంత్రిగారు నాగార్జునసాగర్.........

శ్రీ ఎం. రాజయ్య (ఆందోల్) :— అధ్యక్షా, హరిజన, గిరిజన, బడుగు వర్గాల సంక్షేమం కోసం, వారిని పైకి తేవాలని అదేమాదిరిగా వెనుకబడిన తరగతుల వారిని సమాజంలో ఇతరులతో సమానంగా తేవాలని ఆర్థిక పరిస్థితిలో సాంఘికంగా: సాంఘికంగా వారిని పైకి తేవాలని, మొదటి నుంచి కృషి జరుగుతూనే వుంది. ఇది అందరికి తెలుసు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, ఎక్కువ కేటాయింపులు వేసిన

విషయం, ఈ ఫిగర్సు చూస్తే తెలుస్తుంది. సాంఘిక సంక్షేమం కొరకు 79-80లో రు. 4,799.15 లక్షల రూపాయలు కాగా, ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఎన్నో రెట్లు పెరిగి, ఈ సంవత్సరములో రు. 34,856.99 లక్షల రూపాయలకు పెరిగింది. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమం కొరకు ఎంతో డబ్బు కేటాయించడం, అందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. అదేవిధంగా భారత దేశం మొత్తం మీద చూస్తే, అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రము ఈ సాంఘిక సంక్షేమం కొరకు 7 వ పంచవర్ష ప్రణాళిక కేటాయింపును చూస్తే, ఈ ప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రిగారిని అభినందించక తప్పదు. అట్టడుగున వున్న ప్రజానీకాన్ని పైకి తేవడానికి, అందరిలో వారి మనుష్యులుగా గుర్తించడానికి, ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విషయం తమ దృష్టికి తెస్తున్నాను.

హౌసింగ్ స్కీములో, హౌస్ సైట్స్ చూస్తే, గడిచిన సంవత్సరములో 2,07,331 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కొరకు ఎలాట్ చేయడం జరిగింది. ఇదివరకటి దానికంటే ఎక్కువ. ఇందుకు ప్రభుత్వాన్ని, మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

పూరి గుడిసెలలో వుండేవారిని చూస్తే, గత ప్రభుత్వ హయాంలో రు. 400 లకు గాని, రు. 1000 లకు గాని వాళ్లకు గుడిసెలు వేసి యిచ్చారు. మనం గమనిస్తూనే వున్నాము. ఈనాడు ఆ గుడిసెలు ఎక్కడ వున్నాయి ? గాలి, వానకు పడి పోయినాయి. ఆ పేదలు ఏమి డబ్బు తీసుకున్నా, లాభము లేకపోగా, తిరిగి వాళ్ళు ఇండ్లు లేని వారయినారు. అంటే, ఆ ప్రభుత్వమునకు ఎంత చిత్తశుద్ధి వుండి సహాయం చేసిందో ఆలోచించండి.

ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, గుడిసెలను తీసివేసి, పక్కా గృహాలను పేదలకు కట్టించి ఇవ్వాలని ఆనాటి నుండి కృషి చేస్తున్నది. అదేమాదిరిగా, ఈ ప్రభుత్వము, 46 వేల ఇండ్లుండగా గత సంవత్సరం 7,66, 318 ఇండ్లకు 450 కోట్ల రూపాయలు ఖర్చుతో ఒక పథకాన్ని చేపట్టింది. దానిలో 6,42,607 ఇండ్లను పూర్తి చేశారు. దీన్నిబట్టి తమరు గమనించవచ్చు, ఎంత చురుకుగా గృహ నిర్మాణ కార్యక్రమం జరుగుతున్నదో ఆలోచించండి. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఒక సలహా ఇస్తున్నాను. హరిజన, గిరిజనులకు, బడుగు వర్గాల వారికి ఇండ్ల స్థలాలను కేటాయించడంలో ఊరికి దూరంగా ఉండేట్లు చూచి కేటాయిస్తున్నారు. ఈ విధానము చూస్తే, వాళ్లను డిస్క్రిమినేట్ చేసినట్లుగా కనబడుతున్నది. గ్రామానికి సమీపంలో, గ్రామాన్ని ఆనుకొని హౌస్ సైట్స్ సెలెక్టు చేస్తే బాగుంటుంది. గ్రామానికి దగ్గరలో ఖాళీ స్థలం వుంటే వారికి సెలెక్టు చేయండి. డిస్క్రిమినేషన్ తీసివేయాలని కోరుతున్నాను. వాళ్లకు ప్రత్యేకమైన ఐడెంటిటీ అనేది ఉండకూడదు. ఇంతకు ముందు గృహ నిర్మాణం జరిగినట్లుగా చేయాలి.

ఎన్నో హాస్టళ్ళు, పిల్లల ఎడ్యుకేషన్ కొరకు కడుతున్నారు. సంతోషము. 1985-86లో 3,319.99 లక్షల రూపాయలు ఖర్చు చేసి హాస్టళ్ళు ఓపన్ చేశారు. అంతేకాకుండా, ప్రస్తుతం 1987-88లో దాదాపు 3 455.89 లక్షం రూపాయలు ఖర్చు చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. దీనివల్ల ఎంతో మంది పిల్లలకు చాలా సౌకర్యాలు కలిగాయి. కానీ హాస్టళ్ళలో అప్పుడప్పుడు, అక్కడక్కడ కొన్ని అవక తవకలు జరుగుతూ వుండడం మనం చూస్తూనే వున్నాము. దీన్ని తీసివేయాలంటే, ఇది పోవాలంటే వార్డన్‌కు అక్కడే హాస్టలు పరిధిలోనే క్వార్టరును నిర్మించినట్లయితే, 24 గంటలూ వార్డన్‌కు హాస్టలు పిల్లలను సూపర్‌వైజ్ చేయటానికి వీలుంటుంది. హాస్టలు ఉద్దేశమూ నెరవేరుతుంది. పిల్లలకు బట్టలు, పుస్తకాలు ప్రభుత్వము వారిస్తున్నారు ఇందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాలి. ఒకటి రెండు తరగతుల పిల్లలకు బట్టల కొరకు రూ. 30 లు ఇస్తున్నారు. ఈ డబ్బులు దేనికీ పనికి రాదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. కనుక ఈ రు. 30 లను రు. 50 లు చేయాలని, రు. 45 లు ఇస్తున్నచోట రు. 75 లు చేయాలని, రు. 85 లు ఇస్తున్నచోట రు. 100 లు చేయాలని ఇందువల్ల మంచి బట్టలు కొనే వీలుంటుందని మనవి చేస్తున్నాను.

రీ ఇంబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు విషయంలో 198 లో ఒక జి. ఓ. ఇష్యూ చేశారు. జి. ఓ. ఎం. ఎస్. నం. 191. దాని ప్రకారం ప్రయివేటు స్కూల్సులో చదువుతున్న పిల్లలకు రీ ఇంబర్సుమెంటు లేకుండా పోతుంది. ఎడ్యుకేషన్ డిపార్టు మెంటువారు రికగ్నైజు చేసిన తరువాత సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు రికగ్నైజు చేయాలి అని అంటున్నారు. స్నేగ్రవుందు ఉంటేనే రికగ్నైజు చేస్తాము రికగ్నైజు చేస్తేనే ఇస్తాము అని ఉంది. ఆ. జి. ఓ, ని. కొంచెము మోడిఫై చేసి కొన్ని కండీషన్సు పెట్టి వేసినట్లయితే ఆ పిల్లలకు స్కూల్సులో చదువుకుని ఆల్ ఇండియా లెవల్ లో కాంపిటీషన్‌కి వెళ్లే సవుకర్యం ఉంటుంది. సోషల్ వెల్ఫేర్ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ వారు తలపెట్టే కార్యక్రమాలపైన మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జైపాల్ (పరకాల) :— అధ్యక్షా, షెడ్యూల్డు కాస్టుకు కేటాయించిన బడ్జెట్ ఆ జనాభా ప్రాతిపదిక మీద కేటాయిస్తే బాగుంటుంది, షెడ్యూల్డు కులాల వారి కొరకు స్థాపించిన హాస్టల్సు చాల అధ్వాన్నంగా ఉన్నాయి. హెడ్ క్వార్టర్సులో తప్ప ఎక్కడా హాస్టల్సుకి బిల్డింగ్సు లేవు. విద్యార్థులకు చదువుకోడానికి సౌకర్యంలేదు. కాబట్టి పాసెన్ పెర్సంటేజి కూడా చాల తక్కువగా ఉంటున్నది, హాస్టల్సుకి బిల్డింగ్సు కట్టించవలసిన అవసరం ఉంది. తరువాత ఆగష్టు 15 కి 26 జనవరికి వారికి ఒక్క రూపాయి ఇచ్చే అనవాయితి ఉంది. దానిని 5 రూపాయలకు పెంచమని కోరుతున్నాను. హాస్టల్సు పైన సరి అయిన సూపర్‌విజన్ ఉండడంలేదు. వార్డెనులు ఏదో పని మీద అంటే బిల్సు పాస్ చేయించుకోడానికో ఫుడ్ ప్రొవిజన్సుకో జిల్లా హెడ్‌క్వార్టర్సుకి పోవడంవల్ల సరి అయిన సూపర్‌విజన్ లేకుండా పోతోంది

తాలూకా లెవల్ లో ఎ. ఎస్. డబ్ల్యు. ఓ. లు ఉంటారు అది వారికి అప్పగిస్తే భాగుంటుందని కోరుతున్నాను. కాలేజి ఎడ్యుకేషన్‌కి వస్తే కాలేజి హాస్టల్సు పది సంవత్సరాల క్రితం ఎబాలిష్ చేశారు. వాటికి పేమెంటు చేయడం జరుగుతున్నది. స్టాఫ్ ఉన్నది. హాస్టల్సు బిల్డింగ్సు ఉన్నవి. కాబట్టి కాలేజి విద్యార్థులను కూడా హాస్టల్సులో పెట్టి మెంటెయిన్ చేస్తే బాగుంటుంది. ఈ రకంగా డబ్బు ఇస్తే వారు మిస్ యూజు చేస్తారు. సరిగా చదువుకోరు. కాలేజి విద్యార్థులలో అందుకనే పాసెస్ పెర్సంటేజి కూడా చాల తక్కువగా ఉంది. మీరు ఇచ్చిన బడ్జెట్ కాపీలో కాలేజీ విద్యార్థులలో ఎంత పెర్సంటేజి పాస్ అయ్యారో ఇవ్వలేదు. ఎం. బి. బి. ఎస్. లో ఎంత మంది, బి. ఇ. లో ఎంతమంది డిగ్రీలో ఎంతమంది అనేది ఇవ్వలేదు. దీనిని బట్టి చూస్తే పాసింగు పెర్సంటేజి చాల పూర్‌గా ఉంది అనిపిస్తుంది. ప్రొఫెషనల్ కాలేజస్‌లో ఇంజనీరింగు కాలేజిలలోగాని మెడికల్ కాలేజీలలో గాని దొంగ సర్టిఫికెట్సుతో ఎడ్మిషన్సు సంపాదిస్తున్నారు. అందువల్ల రియల్ ఎస్. సి. స్టూడెంట్సుకి రావడం లేదు. కాకతీయ మెడికల్ కాలేజీలో గత సంవత్సరం దాదాపు 34 మంది బోగస్ సర్టిఫికెట్సుతో ఎడ్మిషన్ పొందారు. ఈ విషయంలో కాలేజి ప్రిన్సిపాల్‌గారు ఎంక్వయిరీ చేసి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకి వ్రాశారు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు వారి మీద ఏమి ఏక్షన్ తీసుకుంటారో. ఎడ్మిషన్ రాని రియల్ ఎస్. సి, విద్యార్థుల ఎకడమిక్ ఇయర్ ఎట్లా సేవ్ చేస్తారో మంత్రిగారు చెప్పాలి. కాకతీయ యూనివర్సిటీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలేదు, ఎస్. సి. ఎంప్లాయీస్ యూనియన్ గవర్నరుగారికి ముఖ్యమంత్రిగారికి పెటిగ్రాముసు ఇచ్చి ప్రెస్ స్టేటుమెంటులు ఇచ్చినా అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలేదు. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలి. మేము ఎన్నికైన తరువాత దాదాపు పది మంది ఎం. ఎల్. ఏలము ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ లోపల 1972 నుంచి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలేదని మేము ప్రిన్సిపాల్ సెక్రటరీకి మేనేజింగు డైరెక్టరుకి మెమోరాండం ఇచ్చాము. ఆ విషయంలో ఇంతవరకు ఏక్షను తీసుకున్నది ఏమి చేస్తున్నది కూడా రిప్లయి రాలేదు. తరువాత హైకోర్టులో గవర్నమెంటు ప్లీడర్సులో 12 మందిలో ఒక్కరు కూడా ఎస్. సి. గాని ఎస్, టి. గాని లేరు, లేనందున లాండు ఎక్విజిషన్ కేసులు, బోగస్ సర్టిఫికెట్సు ఎగ్జామిన్ చేసి కేసులు పట్టుకోవడంలేదు. హరిజన గవర్నమెంటు ప్లీడరు ఉన్నట్లయితే బోగస్ సర్టిఫికెట్సు బాగా చూస్తారు. హరిజను లేనందున వాటిని సర్టిఫై చేయడం జరుగుతున్నది. లాండు ఎక్విజీషన్ లో కూడా భూస్వాములతో కుమ్మక్కు అయి కేసులు లూజు చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి గవర్నమెంటు ప్లీడరుగా ఎస్. సి. ని. గాని ఎస్. టి. ని. గాని ఎప్పాయింటు చేయవలసిన అవసరం ఉంది. ఇక హౌసింగు విషయానికి వస్తే ప్రతి ఎం. ఎల్. ఏ కు 500 ఇళ్ళు ప్రతి సంవత్సరం వారి కాన్‌స్టిట్యుయన్సీ లో కట్టించాలి అని ఉన్నది, కట్టించడానికి మంజూరు ఇవ్వడానికి ప్రభుత్వము సిద్ధముగానే ఉంది. కాని లాండు మాత్రము దొరకడంలేదు. మార్జినల్ ఫార్మరు స్మాల్ ఫార్మర్సు వారి భూములు తీసుకోడానికి వీలు లేదన్నారు.

పెద్ద భూస్వామి అయితే తప్ప తీసుకోడానికి వీలులేదు అన్నారు. మరి ఏ భూస్వామి ముందుకు రావడంలేదు. మా టార్గెట్ పూర్తి చేయలేకపోతున్నాము. కాబట్టి ఏదైనా ఒక క్లాజు పెట్టి తప్పకుండా భూమి ఇవ్వాలి అని పెట్టి మా టార్గెట్ పూర్తి అవడానికి లాండు తీసుకోవాలని కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్ లోను అగ్రికల్చరల్ యూనివర్సిటీ లోను కాలేజి విద్యార్థులకు ముఖ్యంగా ఎస్. సి. లకు నాన్ ఎస్. సి. లకు ఘర్షణ జరుగుతున్నది. ఒక వర్గంవారు ఘర్షణకి తట్టుకోలేక చాలమంది విద్యార్థులు విద్యను మాని పరీక్షలు వ్రాయకుండా వెళ్లి పోతున్నారు. ఈ ఘర్షణలు ఎందుకు జరుగుతున్నవి ఆలోచించి ప్రభుత్వం ఆ విద్యార్థి నాయకులను పిలిచి దానికి కారణాలు తెలుసుకుని కాలేజిలో ప్రశాంత వాతావరణం కల్పించాలని హరిజన విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. తరువాత సోషల్ వెల్ఫేర్ ఫండ్సు చాల మిస్‌యూజు అవుతున్నాయి. అనంతపురం డి. డి. ప్రొవిజన్సు పర్చేజి లోపల బట్టలు పర్చేజి లోపల హాస్టలు బిల్డింగు కట్టడం లోపల కొన్ని లక్షల రూపాయలు కాజేశాడని ప్రిన్సిపాల్ సెక్రటరిగారికి ప్రభుత్వానికి ఎన్నో పిటిషన్సు ఇచ్చారు. ఈ రోజు వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తప్పకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మొన్న టెలిగ్రామ్ ద్వారా ప్రతి డి. డి. కి ఒక మెస్సేజి పంపారట. ఇదివరకు ప్రభుత్వం 7 వ క్లాసు వరకు 45 రూపాయలు ఇచ్చేది, 8 నుంచి 10 వ క్లాసు వరకు 85 రూపాయలు ఇచ్చేది ఈ సంవత్సరం నుంచి ఆ ఎమవుంటు స్టాప్ అని ఆదేశాలు పంపారట. ఇది ఎస్. సి. లకు ఇన్‌సెంటివ్‌గా ఉండేది. దానిని స్టాప్ చేయడం బాగాలేదు. దానిని తప్పకుండా రివైవ్ చేసి ఇస్తారని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. సాంబయ్య (నేరేళ్ళ) :—అధ్యక్షా, హరిజనులు, వెనుకబడిన తరగతులు స్త్రీ సంక్షేమ పద్దులమీద కేవలం రెండు నిముషాలు మాత్రమే మాట్లాడమంటున్నారు.
1-00 P.m ఇటువంటి ముఖ్యమైనవాటికి యీ హవుస్‌లో ఎక్కువ సమయం కేటాయించాలి. మనకు రెవెన్యూ రిసీట్స్ 3,715 కోట్ల రూపాయలు కాగా అందులో 203 కోట్ల రూపాయలు మాత్రమే ఈ పద్దులకు కేటాయించారు. ఇది ఏడ్చేవాడి కళ్లనీరు తుడవడంమాదిరిగా చేసినట్లు ఉంది కాని ఈ సాంఘిక సంక్షేమంపై ప్రేమ చూపినట్లు లేదు. ఈ పద్దులకు పక్షపాతంతో డబ్బు కేటాయించారు. ఇపుడు జనాభాలో ఈ హరిజనులు, గిరిజనులు. బి. సి. ల నిష్పత్తి బట్టి చూసినా 15 శాతం ప్రకారంగా 546 కోట్ల రూపాయలు యీ బడ్జెటులో కేటాయించాలి. అట్లాగ చేయకపోవడంవల్ల ఈ రాష్ట్రంలో ఈ పేద ప్రజలపై ప్రభుత్వం ఎంత నిజాయితీతో కేటాయింపులు చేసినది తెలుస్తున్నది. ఈ మూడు జాతుల నిష్పత్తి రాష్ట్రంలో 49 శాతం ఉంది కాబట్టి అదే దామాషాన 16 మంది కాబినెట్ మంత్రులలో కనీసం 3గ్గురు మంత్రులైనా యి కాబినెట్‌లో ఉండాలి. అట్లాగే రాష్ట్ర కార్పొరేషన్స్ 45 ఉంటే వాటికి ఛైర్‌మెన్స్‌ను 5 గురుకి మాత్రమే ఈ మూడు

వర్గాలకు సంబంధించిన వారికి యిచ్చారు. అట్లాగే రాష్ట్రంలో ఎస్.సి. హాస్టల్స్ పెడుతున్నపుడు రెండు పాలిటెక్నిక్ కాలేజీలకు రాజమండ్రిలోనూ, మదనపల్లిలోనూ హాస్టల్సు శాంక్షన్ చేసారు. తెలంగాణాలో మాత్రం ఏ హాస్టలు ఓపెన్‌చేయలేదు. ఈ విధంగా తెలంగాణాకు ఈ కేటాయింపులలో అన్యాయం జరుగుతోంది. తరువాత యీ హరిజనులకు ఉద్యోగ అవకాశముల విషయంలో రిజర్వేషన్ పద్ధతిలో ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతోంది మాల, మాదిగ హరిజనులలో వారికి అన్యాయం జరుగుతోంది. 50 శాతం చదువుకోనివారు ఈ మాల మాదిగ కులాలలో ఉన్నారు. ఇపుడు వెనుకబడిన తరగతుల వారిలో ఉద్యోగనియామకాలకు ఎ. బి.సి డి. గ్రూపులకు రిజర్వేషన్స్ ఉన్నటు ఈ ఎస్. సి. లలో కూడా గ్రూపులను ఏర్పాటు చేసి ఎ. బి. సి. డి. క్రింద పెడితేనే ఈ మాల, మాదిగలకు న్యాయం జరుగుతుంది. కాబట్టి ఆ విధంగా చేయడానికి యీ ప్రభుత్వం ఆలోచన చేయాలి. తరువాత జిల్లాలలో మేము పర్యటించినపుడు రోష్టర్సును రిజర్వేషన్స్ తణిఖీలో పరిశీలించగా ఎక్కడా యీ రోష్టర్సు చాలమంది మైన్‌టైన్ చేయడం లేదు. జిల్లాలలో ఇంజనీరింగు, టైపిస్టు, డ్రయివర్సు, కనీసం అటెండర్సు పోస్టులలో, కూడా యీ ఎస్. సి. లను వేసుకోకుండా పోస్టులను ఖాళీలు పెడుతున్నారు. అట్లాగే గ్రామోద్యోగ స్కీముల క్రింద బ్యాంకుల వారు ముందుకు వచ్చి లోన్సు రిలీజు చేయడంలేదు. ప్రభుత్వం ఈ పేద ప్రజలకు గారంటీగా ఉండి లోన్సు యిప్పించాలని కోరుతున్నాను. తరువాత డి. ఆర్. డి. ఏ క్రింద యీ బంకులు యిస్తున్నారు. అవి నాశిరకం యివ్వడంవల్ల అవి కూలిపోతున్నాయి. అట్లాగే ఆవులు, గేదెలు యీ స్కీమ్సుక్రింద యిస్తున్నట్లు చెబుతున్నారు కాని అవి నాసిరకం కావడం వల్ల తరువాత చనిపోతున్నాయి. తరువాత లాండు సీలింగు క్రింద వచ్చిన భూములని చెప్పి ఈ హరిజనులకు రాళ్లలో, రప్పలలో భూములు యిస్తున్నారు. భూస్వాములు మాత్రం వేరే వెనుకబడిన తరగతులవారికి మంచి భూములకు పట్టాలు యిప్పిస్తున్నారు. రాష్ట్రంలో 25 లక్షలు మంది చర్మకారులు ఉన్నారు. దానికొరకు లిడ్‌కాప్‌ను పెట్టారు. లిడ్‌కాప్‌లో 16 మంది చైర్‌మెన్ మారారు. అది బాగుపడడానికి 80 లక్షల రూపాయలు కావాలి. 600 కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చే లిడ్‌కాప్ దెబ్బతినిపోవడంవల్ల రాష్ట్ర ఆదాయం దెబ్బతినడమే కాకుండా చర్మకారులు అనేక నష్టాలు పాలుఅయి కష్టాలు పడుతున్నారు. ఇపుడు ఫిషర్‌మెన్స్‌కు చెరువులు ఆక్షన్ ద్వారా యిప్పిస్తామన్నారు. కాని అది చేయడంలేదు. టాపర్స్‌కు సొసైటీల ద్వారా చెట్లు వారికి యిప్పిస్తామన్నారు. అది కూడా జరగలేదు. ఇపుడు ఆర్. ఎల్. ఇ. జి. ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రాముల క్రింద గ్రామాలలో పేదవారికి యిళ్లు కడుతున్నారు. కేరళ, మద్రాసు రాష్ట్రాలలో అయితే లోను కాంపోనెంటు లేకుండా యిళ్లు కట్టి యిస్తున్నారు. కాని మన రాష్ట్రంలో లోను కాంపోనెంటు ఉంది. ఇళ్లు కూడా నాశిరకం కర్రలతో కట్టడం వల్ల దర్వాజాలు, గుమ్మాలు పాడయిపోతున్నాయి. తుమ్మ కర్రలతో యిళ్లు కిటికీలు కట్టడంవల్ల అవి విరిగిపోతున్నాయి. ఇవన్నీ

సరిచేయాలని కోరుతున్నాను. తరువాత దోబీస్‌ని మన రాష్ట్రంలో హరిజనులలో కలపాలని నిర్ణయం తీసుకున్నారు. దానికి నేను విచారిస్తున్నాను. దానిని ఈ ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతున్నాను. తరువాత ఈ దోబీఘాట్‌లకు కరెంటు సప్లయి చేస్తున్నప్పుడు దానికి స్లాబ్ సిస్టమ్ పెట్టడంలేదు. అగ్రికల్చరల్‌లో యిస్తున్న ఫెసిలిటీలు కరెంటు విషయంలో ఈ రజకులకు దొరకడం లేదు. బడ్జెటు పెందు అత్యాచారాలు జరగడం ఆనవాయతీ అయిపోయింది. పాయింపారు మీటింగులయందు కారంచేడు సంఘటన జరిగింది. ఈ సారి ఈ హరిజనుల పై నీరుకొండలో అత్యాచారం జరిగింది. ఈ దాడులలో గురి అయిన వారికి 2,000 లేక 3,000 రూపాయలు యిస్తున్నారు. దానితో పాటు వారికి పెన్షన్స్ కూడా యిచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ హరిజనులు వారి హక్కులకొరకు పోరాడుతున్నప్పుడు వారిని ఈ భూస్వాములు గ్రామాలనుంచి నెట్టి వేస్తున్నారు. ఈ ఘర్షణలు ఈనాటితో పోయేవిగా కనపడడంలేదు. ఎవరు అయితే ఈ అత్యాచారాలు చేయిస్తున్నారో వారికి 10,000 రూపాయలు పారితోషికాలు ప్రకటిస్తూ శభాష్ అంటూ సర్టిఫికేట్లు యిస్తున్నారు. కాని విక్టిమ్స్‌కు ఏమీ డబ్బు రూపంలో యివ్వడంలేదు. గ్రామాలలో ట్రయిబల్స్‌కు రక్షణ లేదు. వడ్డెర జాతివారిని భూస్వాములు గ్రామాలలో కొడుతున్నారు. పోలీసు వారు కూడా ఈ తరుణంలో రక్షణ యివ్వడంలేదు. వారికి రక్షణ కల్పించాలని కోరుతూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ దుక్కులబుడు బరికి (శృంగవరపుకోట):— అధ్యక్షా, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల, శిశు సంక్షేమ శాఖల మంత్రులు ప్రతిపాదించిన పద్దులను బలపరుస్తున్నాను. 1986 వ సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గారు గిరిజన ప్రాంతాలలో పర్యటించి, వారి స్థితిగతులను స్వయంగా తెలుసుకొని గిరిజనుల అభివృద్ధి కొరకు 75.64 కోట్ల రూపాయలు కేటాయించారు. గిరిజన ప్రాంతాలలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలలో తగిన ఉన్నతాధికారులను నియమించి గిరిజనుల అభివృద్ధి కొరకు తగిన నిధులు మంజూరు చేసారు. అంతేకాకుండా గిరిజనుల అభివృద్ధి మరింతగా జరగాలన్న ఉద్దేశంతో అక్కడి అధికారులతో చర్చించి 38.488 కోట్లతో గిరిజన ఉపప్రణాళికను ఏర్పాటుచేసి 33 పథకాలను చేపట్టడం జరిగింది. ఐ. టి. డి. ఏ. పరిధిలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా విద్యా కార్యక్రమం. గిరిజనులలో అక్షరాస్యుల సంఖ్య కేవలం 7 శాతం మాత్రమే ఉంది. అందువల్ల గిరిజనులలో చైతన్యం రావాలంటే వారికి చదువు నేర్పించడం ముఖ్యం కాబట్టి పాఠశాలలులేని గ్రామాలలో ప్రతి గ్రామంలో చదువుకొన్న ఒక గిరిజన అభ్యర్థిని ఉపాధ్యాయుడుగా నియమించి 1, 2 తరగతుల విద్యార్థులకు చదువు చెప్పడం జరుగుతోంది. అట్లాగే రాష్ట్రంలో 2,900 ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించడం జరిగింది. ఇక గిరిజనులకు ఉపాధ్యాయులుగా శిక్షణ ఇవ్వడానికి విశాఖపట్టణం జిల్లాలోనూ, ఉట్నూరులోనూ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను ప్రారంభించడం జరిగింది.

2,900 పాఠశాలలో గిరిజన విద్యార్థులకు చదువు చెప్పడం జరుగుతోంది. కొత్త జి. ఓ. ప్రకారం చదువుకొన్న గిరిజనులందరికీ వాచ్ మెన్, ఎటెండర్, ఫారెస్ట్ గార్డ్ ఇలా ఏదో ఒక ఉద్యోగం ఇచ్చి ఉపాధిని కల్పించడం జరుగుతోంది. గిరిజన మాగాణ సమారాధన పేరిట గిరిజనులకు భూములను పంపిణీ చేయడానికి 20,654 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. ముమ్మరంగా సర్వేచేసి వారికి భూములను పంచ డానికి నిర్ణయం తీసుకొన్నారు. అదేవిధంగా గిరిజనులకు ఆశ్రమ పాఠశాలలను ఎక్కువగా ప్రారంభిస్తున్నారు. ఐ. టి. ఐ. లు, పాలిటెక్నిక్‌లు కూడా అక్కడక్కడా ఏర్పాటు చేసారు. ఈ విధంగా గిరిజనుల అభివృద్ధికి కృషి జరుగుతోంది. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ కూడా అనేక ప్రాంతాలలో గిరిజనుల సంక్షేమంకోసం చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించి కార్యక్రమాలు మరింత బాగా జరిగేట్టు చూడవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ముఖ్యంగా ఈ 33 పథకాలవల్ల గిరిజనులు బాగా అభివృద్ధి చెందుతున్నారని తమద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):— అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో గిరిజనుల సంక్షేమం కొరకు 75.64 కోట్ల రూపాయలు కేటాయించడం బాగానే ఉంది. అయితే కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చుపెట్టబడుతోందా లేదా అనేది పరిశీలించ వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అనేక పథకాల ద్వారా వారిని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికీ, వ్యవసాయ భూము లకు నీటి సరఫరాకు చిన్నతరహా, మధ్యతరహా నీటి పారుదల పథకాలకు కోట్లాది రూపా యలు కేటాయించినా ఫలితాలు వారికి అందడంలేదు. ఇక మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎస్. సీ. ఎస్, టి. హాస్టల్సు కొరకు పక్కా బిల్డింగ్స్ నిర్మించేందుకు డబ్బు కేటాయించినా ఆ కార్యక్రమం సరిగా అమలుకావడంలేదు. ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అక్కడి అధికారులు, కాంట్రాక్టర్లు ప్లాను ప్రకారం బిల్డింగ్స్ కట్టకుండా డబ్బును దుర్వినియోగం చేస్తుండడంవల్ల కట్టిన హాస్టల్ బిల్డింగ్స్ సంవత్సరంలోపలే కూలిపోవడం, మళ్లీ విద్యార్థులు చెట్ల క్రిందే నివసిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకొన్న ట్టుగా ప్రభుత్వం కోట్లాది రూపాయల డబ్బును కేటాయించినా అధికారుల్నూ, కాంట్రాక్టర్లూ కార్యక్రమాలను సరిగా అమలు జరపక గిరిజనులను ఉన్న స్థితిలోనే ఉంచుతున్నారు, ఇంకా వెనక్కు నెట్టివేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం కేటాయిం చిన డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టబడుతోందా లేదా అనేది చూడవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను. నేను ఎస్. టి. వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, తదితరజిల్లాలలో పర్యటించడం జరిగింది. ఇందాకా మా కమిటి చైర్మన్‌గారు చెప్పారు. మేము అనేక చోట్ల గిరిజనులకు కేటాయించిన మేరకు ఉద్యోగాలు ఇస్తున్నారో లేదో పరిశీలించినప్పుడు అనేక చోట్ల బోగస్ సర్టిఫికేట్ల పై ఇతరులు ఉద్యోగాలు పొందడం జరిగింది. కాని గిరిజనులకు ఉద్యోగాలు లేవు.

గిరిజనులు 10వ తరగతి వరకు చదువుకొన్నా ఈనాడు రిక్షా తొక్కి బ్రతుకుతున్నారు. మా గ్రామంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ క్లాస్‌లో పాసైన ఒక గిరిజన కుర్రవాడు కూలి పని చేసుకొంటూ, తనకు వున్న భూమిని దున్ని బ్రతుకుతున్నాడు. చెప్పాలంటే అనేకం ఉన్నాయి. హాస్టల్స్‌లో పరిస్థితి చూస్తే బాగాలేదు. మేము మన్ననూరు, తుని మొదలైన చోట్ల చూసాము. హాస్టల్స్‌లో విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు కేవలం 80 రూపాయల చొప్పున మాత్రమే ఇస్తున్నారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి. పని ముట్లు ఎక్కువ కేటాయించాలి. వారికి నూటికి 25 రూపాయలదాకా ఇస్తే, నెలకు ఈ హాస్టల్స్‌లో ఇంకా కొంచెం ఎక్కువ కూరగాయలుగాని వగైరా కొనుక్కోవడానికి వీలవుతుంది. కొంత మంది హాస్టల్స్‌లో వంట చేసేవారు కొంత కొట్టేస్తారు. ఇచ్చంపల్లి ఇవతల ఉన్న ఒక గ్రామంలో పేరు గుర్తు లేదు వార్డెన్ స్టాఫ్ అంతా చిక్కటి పప్పుతో తింటున్నారు. పిల్లలు ఏమో ఏమి తింటున్నారంటే పులుసు. గిరిజనులకు ఎక్కువ అన్యాయం జరుగుతున్నది. కోట్ల రూపాయలు కేటాయించినప్పటికి కూడా వారికి సక్రమంగా చేరడంలేదు. విద్యగాని, తిండి లోపంగాని ఉండకుండా చూడాలి. ఇంకొక విషయమేమిటంటే, బ్రధాచలం డివిజన్‌లో వరదలు వచ్చినప్పుడు బహుశ: ఆగస్టు 10–15 తేదీలలో వారి పుస్తకాలు కొట్టుకు పోయాయి. ఫర్నిచరు కొట్టుకుపోయింది. గవర్నమెంటు డబ్బు ఇచ్చి ఇంతకాలం అయినా కూడా విద్యార్థులకు పుస్తకాలు గాని, బట్టలు గాని, ఇవ్వలేదు. దీనిలో కొన్ని పొరపాట్లు జరుగుతాయి. నేను వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. బ్రధాచలం డివిజన్‌లో కొత్తపల్లి హాస్టల్‌లో 10వ తరగతి హాస్టలు ఉన్నది. అది పడిపోయింది. పడిపోయిన తరువాత చెట్ల క్రింద 10వ తరగతి చదువుకునే విద్యార్థులు నివశిస్తున్నారు. కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. మళ్లీ కొంతమందిని తెచ్చి పెట్టారు. అటువంటి హాస్టల్స్ కొన్ని ఉన్నాయి. చాలా ఏరియాలలో మేము తిరిగిన స్థలాలలో ఇలా కొన్ని ఇబ్బందులున్నాయి. అట్లా కాకుండా, వారిని కాస్త ముందుకు తీసుకు పోవడానికి వారికి కేటాయించిన డబ్బు పూర్తిగా వారి వస్తువులు, పుస్తకాలు, వసతుల కోసం వినియోగిస్తే బాగుంటుంది. ఖమ్మం జిల్లాలో ఎస్‌టి బాయిస్ హాస్టల్ ఉంది. ఆ హాస్టల్‌లో వారికి కొన్ని పనిముట్లు లేవు. వంట వండుకునే పని ముట్లులేవు. బయటకు వెళితే పందులు దూరుతాయి. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇవన్నీ కూడా మీ దృష్టికి ఎందుకు తెస్తున్నానంటే వారి డబ్బులు వారికి వినియోగించాలి. కొన్ని చోట్ల జబ్బులు వచ్చి కొన్ని మరణాలు కూడా జరుగుతున్నాయి. శిశు మరణాలు జరుగుతున్నాయి. శిశు మరణాలు ఏజెన్సీ ఏరియాలలో, మారుమూల గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్టిక ఆహారం లేక వారు ధనుర్వాతానికి లోనై మరణిస్తున్నారు. అటువంటివి జరుగకుండా, వైద్య కేంద్రాలను స్థాపించి మారుమూల ప్రాంతాలలో వైద్య సౌకర్యం అందించి వెనుకబడిన వర్గాల వారిని కొద్దో గొప్పో ముందుకు రావడానికి తోడ్పడాలి. ఇంకా కొంత డబ్బు కేటాయించి మంచి మంచి అవకాశాలు కల్పించి వారిని ముందుకు తీసుకుపోతే పేరూ, కీర్తి ఈ ప్రభుత్వానికి మిగులుతుంది.

విద్యార్థులు అక్కడక్కడ చదువుకున్నవారు, 10వ తరగతి గాని, 10వ తరగతి ఫెయిల్ అయినవారు గాని కొన్ని కొన్ని పోస్టులలో నియామకం గురించి జీవో ఇచ్చారు. దాని ప్రకారం వారికి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తే బాగుంటుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. గోవింద్ నాయక్ (ఖానాపూర్):— గత మూడు రోజులుగా మాద్వారా గౌరవ సభ్యులు సోషల్ వెల్ఫేర్, వుమెన్ వెల్‌ఫేర్ గురించి మాట్లాడారు. అవి గాక, వారు చెప్పినవి చెప్పినట్లుగాక నాకు తోచినవి కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వానికి చెపుతాను. అయితే, అధ్యక్షా, మంత్రిగారు మేము చెప్పినవి నోట్ చేసుకోవడం కనిపించడం లేదు. గిరిజనుల ఆవేదన, ఆందోళనను ఏ విధంగా తీరుస్తారో గాని—ఇవాళ మాట్లాడడానికి గిరిజనులకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు పోతే, మీ తెలుగు భాషలో మాట్లాడాలా? మాకు రాని భాష అది. అందుకు, గిరిజనులు ట్రైబల్ వెల్ఫేర్ మీద గిరిజన భాష మాట్లాడాలంటే, సోషల్‌వెల్‌ఫేర్ మీద తెలుగు భాషలో మాట్లాడాలంటారు. వుమెన్ వెల్‌ఫేర్ మీద స్త్రీ భాషలో మాట్లాడాలంటారా?

స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):— స్త్రీ భాష ఎట్లా ఉంటుంది అధ్యక్షా, స్త్రీ భాష అర్థం కాదు. మరో భాష మాట్లాడ కుండా తెలుగులో మాట్లాడితే బాగుంటుంది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. గోవిందనాయక్:— గౌరవనీయులు, గిరిజన శాఖామాత్యులు శ్రీ రామారావుగారు ప్రవేశపెట్టిన బడ్జెటును గత మూడు సంవత్సరాలుగా 1985–86 లో రు. 51 కోట్లు 1986–87లో 54 కోట్లు 1986–87లో 75 కోట్లు చిల్లర కేటాయించడం జరిగింది. అంతేకాకుండా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు సబ్–ప్లాన్‌ను కొత్తగా ఇంట్రడ్యూస్ చేయడం ఇవన్నీ చూస్తుంటే తెలుగుదేశం ప్రభుత్వానికి మా గిరిజనులపై ఎంత ప్రేమ, ఎంత శ్రద్ధ ఉందో మేము వేరే చెప్ప వసరం లేదు.

(ఇంటరప్షన్)

ప్రతి సంవత్సరం కేటాయించడమే కాకుండా, ఈ సంవత్సరం కూడా ఇంత పెద్ద కేటాయింపు చేసి మా గిరిజనుల తరపున కాకుండా ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఇండిపెండెంటు సభ్యుల తరపున చెప్పుకుంటూ......

(ఇంటరప్షన్)

నేను చెప్పేముందు తెలుగుదేశం ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తాను. ఇంతకు ముందు 30 సంవత్సరాల నుంచి గిరిజనులు కాంగ్రెసు ప్రభుత్వాలకు కంచుకోటగా ఉండేవారు. కాని, ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వానికి దగ్గర అవుతున్నారు. పూర్తిగా సన్నిహితులయ్యారు అనేదానికి నిదర్శనాలున్నాయి. అదిలాబాదు జిల్లాలోని

గిరిజనులు ఎంపీలను గెలిపించారు, దాదాపు అందరు ఎంఎల్ఏలను గెలిపించారు. 50 మండలాలలో 35 మండల ప్రెసిడెంట్లను గెలిపించారు. అంతేకాకుండా, మొన్న జరిగిన కోపరేటివ్ బ్యాంకు ఎన్నికలలో 85 వాటికి యునానిమస్‌గా గెలిపించారు. ఇంత శ్రద్ధతో యీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశించిన గిరిజనులకు మీరు అశ్రద్ధ చేయకూడదని మీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, మీకు తెలుసు మా గిరిజన ఏరియాలో స్పెషల్లీ రోడ్స్‌యీ 35 సంవత్సరాల నుంచి గిరిజన శాఖలో కేటాయింపులు జరుగుతున్నాయి. కోటాను కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెడుతున్నారు. కాని ఎక్కడ కూడా రోడ్డు కనిపించడం లేదు. ఈ రోజుల్లో ఎన్. టి. రామారావుగారు గిరిజనులపై దయతో ఊరూరా వెళ్తున్నారు. ఊరూరా గిరిజన ఏరియాలలో నడచి వెళ్తున్నారు. తరువాత సబ్-ప్లాన్ కూడా ఏర్పాటు చేశారు.

(ఇంటరప్షన్)

ఈ కేటాయింపుతో సరిపుచ్చుకుండా, ప్రభుత్వం వారిపై శ్రద్ధ వహించాలని కోరుచున్నాను. మిగతా ఏరియాలలో ట్రయిబల్స్ కొరకు జిల్లాపరిషత్తు నుండి కాని, సమితి

1-30 p.m. నుండికాని, ఐటిడిఎ నుండికాని ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ఒక్క ఉపాధ్యాయుడు కూడా మా గిరిజనులకు చెప్పడం లేదు. ఇదంతా ఆఫీసర్స్ నిర్లక్ష్యం అనే విషయం మీ ముందు వుంచుతున్నాను. ఆ ఏరియాలో పని చేసే ప్రతి ఒక్కరికి ఒక్కొక్కరికి రూ. 1000 కి బదులు రూ. 1500, ఆ విధముగా ఎక్కువ జీతాలను చెల్లించినప్పటికి, అక్కడ పని చేయడం లేదు. అందుకని ప్రభుత్వం దృష్టికి ఒక విషయం తీసుకు రాదలచుకొన్నాను. గిరిజనులను సరియగు బాటలో నడిపించే అధికారులను నియమించాలని నేను మాపార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri C. Ramachandra Reddy (Adilabad):—An eminent lawyer is in the Chair. He is well aware, as are we all that when an 'Independent Member' claims a Party as 'My Party', My Party', he attracts the provision of the Defection Act and stands to lose his seat.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :—అధ్యక్షా, ఈ మధ్య సభ్యులకు సరిగా వినపడడంలేదేమో, కావాలంటే రికార్డులను పరిశీలించవచ్చు. 'మన పార్టీ' అని సభ్యుడు చెప్పారు.

శ్రీ ఎ. గోవిందనాయక్ :—అధ్యక్షా, నాకు తెలుగు భాష సరిగా తెలియదు కనుకనే ఏ భాషలో మాట్లాడమంటారని అడిగాను. తెలుగులో మాట్లాడమని చెప్పారు. బహుశ భాషలో తేడా వచ్చి వుండవచ్చు. ప్రభుత్వం ఎంతో కష్టపడి గిరిజనులను బాగుచేయాలనే వుద్దేశంతో హాస్టల్స్‌ను నెలకొల్పారు. హాస్టల్స్‌లో వుండేవారికి ఏ రకమైన భోజనం పెడుతున్నారో మీ దృష్టికి తీసుకువస్తాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఎంఎల్ఏలు ఊరూరా తిరిగి ప్రతి హాస్టల్‌ను విజిట్ చేయడం కొత్తగా మొదలు పెట్టారు. అంతకు ముందు ఎవరూ విజిట్ చేసేవారుకాదు.

కాం(గెస్ (ప్రభుత్వంలో ఎంఎల్ఏలు వూరూరా తిరిగి హాస్టల్స్‌ను విజిట్ చేసే వారు కాదు. హాస్టల్స్‌కు వెళ్లిచూస్తే పుచ్చిపోయిన ఉల్లిపాయలు, కూరగాయలు, పురుగులు పట్టిన పప్పులు, బియ్యంతో వండి పెట్టడం జరుగుతుందని తెలుస్తున్నది. ఈ విధంగా నా నా చెడిపోయిన పదార్థములను పెడుతున్నారు. వంటమనిషిని, ఇదేంటమ్మ, అన్నీ పుచ్చిపోయినవి వండుతున్నావు అని అడిగితే మేము సరకులను వుద్దరకు తీసుకు వస్తాము. యిచ్చేవారు అలాంటివే యిస్తున్నారు, యిలాంటివి యిస్తున్నారు ఏమిటి అని అడిగితే డబ్బుయిచ్చి తీసుకవెళ్లమంటున్నారు, అని చెబుతున్నారు. ఐటిడిఏ మొదలగు (ప్రోగ్రామ్స్ క్రింద యిక్కడకు వచ్చి పని చేసే అధికారులు డెప్యుటేషన్ మీద వస్తారు. అందువల్ల ఉద్యోగి ఏదయినా తప్పు చేసినట్లయితే, ట్రాన్స్‌ఫర్ చేయడం తప్ప, మరేమీ చేయలేకపోతున్నారు. మంత్రిగారు హౌసింగ్‌స్కీమ్ గురించి ఎంతో చెప్పారు. చాలా సంతోషం. హౌసింగ్ స్కీమ్ చాలా బాగానే వుంది కానీ, మా గిరిజన ఏరియాలో రూ. 4000 సెమీ పర్మనెంట్ ఇళ్లు నిర్మిస్తున్నారు. రూ.4000 తెలుగుదేశం ప్రభుత్వం గృహనిర్మాణానికి గాను, కేటాయిస్తున్నది. కానీ ఆ ఇళ్ల విలువ రూ. 1500 కంటే ఎక్కువ వుండదని మనవి చేస్తున్నాను. హౌసింగ్ గురించి ఛాతి విరుచుకొని చెబుతున్న మంత్రిగారు, ఆ ఇళ్లు ఉపయోగపడే విధంగా స్కీమ్ చేస్తే బాగుండేది (ట్రయిబల్ ఏరియాలో నక్సలైట్స్ బెడద వుందని పోలీస్ కాపలా పెట్టారు. ఆ పోలీసులు........

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :—అధ్యక్షా, 1.30 దాటి పోయింది. సాయంత్రం సమావేశం జరగడం లేదా?

శ్రీ ఎ. గోవిందనాయక్ :—అధ్యక్షా, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Chairman :—The House stands adjourned to meet again at 4-00 p.m. today.

(The House then adjourned at 1-35 p.m.)

శాసనసభ తిరిగి సాయంత్రం 4—00 గంటలకు సమావేశమైంది.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎస్. ఓంకార్ :—అధ్యక్షా, మన బడ్జెట్ అతి తీవ్రమైన ఆర్థిక సంక్షోభములో ఉన్న ఫలితంగా సాంఘిక సంక్షేమ శాఖ తీవ్ర సంక్షోభములో పడుతుందని చెప్పడానికి విచారిస్తున్నాను. పోతే ఇప్పుడు ఉన్నటువంటి కొద్ది టైములో నేను ఉపన్యాసం కాకుండా సూచనలు మాత్రము చేస్తున్నాను. అస్పృశ్యత అనేది ఇంకా గ్రామ సీమల్లో యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నది. ఈ అస్పృశ్యతా నివారణ చాగితములు మీద ఉంటున్నది. లేక పోతే అప్పుడప్పుడు మన ఉపన్యాసాలలో ఉంటున్నది. ఆయా రాజకీయ పార్టీల కార్యకర్తలు ఎలక్షన్స్ వచ్చినప్పుడు మాత్రం అందరూ క్షే...

ఉంటారు. ఎలక్షన్స్ అయిన తెల్లారి ఎవడి జాగాకి వాడు పోతాడు. ఈ రకంగా గ్రామ సీమల్లో ఈ అస్పృశ్యతా అనేది మహామ్మారిగా కొనసాగుతూనే ఉంది. మానవజాతికి తీరని మచ్చ అది. చట్టం ఒకటే పరిష్కారం కాదు. అన్ని రాజకీయ పార్టీలు తమ తమ నిత్య కార్యక్రమాలలో దీనిని ప్రధాన అంశముగా పెట్టుకొని దాని కోసం ప్రత్యేక కృషి చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో అధికారులు కూడా మండలస్థాయి నుండి గ్రామానికి పోయినప్పుడు అల్లా ఏ పద్ధతిలో ఈ అస్పృశ్యత పాటించబడుతున్నదో దానికి వ్యతిరేకముగా కఠినమైన చర్యలు తీసుకునేటట్లు దీనిని నిత్య కార్యక్రమాలలో భాగంగా చూడాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని మీరు ఆదేశించవలసిన అవసరం ఉంటుంది. వృద్ధాప్యపు పెన్షన్స్ గురించి, విధవరాండ్ర పెన్షన్స్ గురించి నేను ఇదివరకు ఒక సూచన చేశాను. అది ఏమిటంటే ప్రతి సంవత్సరం దరఖాస్తులు పెట్టుకొనే పద్ధతి తీసివేయండి. ఎంతమందికి అయితే మీరు ఇస్తున్నారో వారికి ఇచ్చి మిగతా వారు ఎవరు అర్హులో వారి దరఖాస్తులు అలానే ఉంచి మీకు ఎప్పుడెప్పుడు డబ్బు వస్తుందో ఆ ప్రకారంగా సాంక్షన్ చేయండి. అదేవిధంగా ఉన్న వారికి ఆ తరువాత సంవత్సరాలలో సాంకన్ చేయండి. కాని ప్రతి సంవత్సరం దరఖాస్తులు పెట్టుకోవాలంటే ఈ ఫోటోలు తీసుకోవడం, వ్రాయించడం, డాక్టర్ సర్టిఫికేట్స్ అంటే వారికి డబ్బులతో పని అవుతున్నది. ముఖ్యంగా పైరవికారుల ఇబ్బంది ఎక్కువ అవుతుంది. అప్పుడు మంత్రిణిగారు హామీ ఇచ్చారు. కాని మేము తెలుసుకుంటే ఈ రోజు వరకు క్రింది లెవెల్‌కు ప్రభుత్వం ఇక్కడ ఇచ్చిన హామీ మేరకు ఆర్డర్స్ పోలేదు. దానిఫలితంగా కొత్త దరఖాస్తులు పెట్టుకోవలసిన పరిస్థితి వస్తోంది, పెట్టుకుంటున్నారు. దయచేసి దీనిని రద్దు చేయండి.

బాండెడ్ లేబర్ విషయంలో చెప్పాలంటే ఈ ప్రభుత్వ దృష్టిలో బాండెడ్ లేబర్ లేదనేటటువంటి తప్పుడు అవగాహన ఉంది. అది తప్పండి. ఇంకా బలంగా ఉంది. దానికోసం గాను కేటాయించిన మొత్తాలను సద్వినియోగం చేయాలి. అదే సమయములో నేను మీకు బాండెడ్ లేబర్ యొక్క ధనాన్ని గ్రామసీమల్లో ఉన్న పెత్తందార్లు స్థానిక అధికారులతో కుమ్మక్కయి ఏవిధంగా దుర్వినియోగం చేస్తున్నారో అనే దానికి ఒక ఉదాహరణ ఇస్తున్నాను. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలములో మూడు వేల మంది 1987 ఫిబ్రవరి—ఏప్రెల్ నెలల మధ్యలో దొంగ, బూటకపు బాండెడ్ లేబర్ అనేటటువంటి వారు బయటపడ్డారు. మొదట తడవ రూ. 500 చొప్పున ఇచ్చేశారు. 15 లక్షలు ఇప్పటివరకు ఖర్చు చేస్తే రూ. 5,750 చొప్పున ఇవ్వవలసినది రూ. 1·75 కోట్లు. ఇది చెల్లించవలసి ఉంది. అయితే వారు ఎవరండీ అంటే చదువుకుంటున్న విద్యార్థులు. విద్యార్థులకు చదువు చెబుతున్న బడిపంతుళ్ళు, దుకాణదారులు, అగ్రవర్ణాలకు చెందిన భూస్వాములు, చివరకు పేరులేని ఆకాశరామన్నలు కూడా ఎత్తుకున్నారు. అంతేకాదు, మీకు ఆశ్చర్యం వేస్తుంది కొన్ని పెద్ద పెద్ద భూస్వాములు కూడా తీసుకున్నారు. ఈ విషయాలన్ని కూడా ఏప్రెల్ 30

1987ა 18 మే, 1987 తేదీలలో అనేక పత్రికలలో వచ్చాయి. నేను పేరులతో సహా ఎవరెవరికి ఎంత డబ్బు ముట్టిందో, అడ్రసులు ఏమిటో ఇబ్రహింపట్నం తాలూకా వ్యవసాయ కూలీ సంఘం వారు నాకు ఇచ్చినటువంటి ఒక నోట్ మీకు అందిస్తున్నాను. దయచేసి దీనిమీద విచారణ జరిపించండి. చాలా తీవ్రమయిన విషయం. ఇది మూడు వేల మంది మోసం తీసుకున్నటువంటి దాదాపు రూ. 2కోట్లకు సంబంధించిన విషయం. హరిజనుల విషయం మిత్రులు సాంబయ్యగారు చెప్పినట్లుగా నా దగ్గరకు చాలామంది వచ్చారు. మాలో మాలలం ఉన్నాము, మాదిగలం వున్నాము, మాదిగలకు రావలసినవి దొరకడం లేదనే కంప్లయింట్ వచ్చింది. బి. సి. లలో ఏరకంగా ఎ. బి. సి. డి అనే కేటగిరీలు పెట్టారో అదేరకమైన కేటగిరీలు ఎస్. సీ లలో పెట్టడం తప్పనిసరి అవుతుంది. అది చేయాలని మీకు మనవి చేస్తున్నాను.

ఇక గిరిజనుల విషయం వచ్చేసరికి కమిటెడ్ ఆఫీసర్స్ ఉన్న దగ్గర చాలా న్యాయం జరుగుతున్నది. కాని అందరు ఆఫీసర్స్ ఆ రకంగా కమిట్‌మెంట్‌తో ఉంటారని చెప్పడానికి వీలులేదు. ఉదాహరణకు మా జిల్లాలో ఇప్పుడు కలెక్టర్‌గా ప్రమోట్ అయిన శర్మగారు ఉండేవారు. నిజం చెప్పాలంటే ట్రయిబల్స్‌లో లీనమయ్యాడు, ట్రయిబల్ బ్రతుకే తన బ్రతుకు అనుకున్నాడు. నిజంగా ఆదివాసులకు చెప్పడానికి వర్ణించడానికి, శ్లాఘించడానికి వీలులేనంతటి విధంగా గొప్పగా కార్యక్రమాలు నిర్వహించాడు. ఈ ఎంప్లాయిమెంట్ ఆఫీసులలో హరిజన, గిరిజన కాండిడేట్స్ లేరంటే ఆయన రెండు నెలల్లో ములుగు, నర్సంపేటలలో దాదాపు 200 ట్రయిబల్స్‌ను టీచర్స్‌గా, అలాగే వారికి ఇతర పోస్టులు ఇచ్చాడు. ఎక్కడ నుంచి వచ్చారు వీరందరు? ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో ఎస్.టి., ఎస్.సి. కాండిడేట్స్ దొరకరు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో మోసాలు జరుగుతున్నాయి. కాండిడేట్స్ ఉన్నప్పటికి పంపించరు. లంచము ఇచ్చిన వాడివనే అవుతుంది. అయితే కాండిడేట్స్ లేరని ఎస్.టి,. ఎస్.సి., బి.సి. రిజర్వ్‌డ్ పోస్టులు ఇతరులతోటి భర్తీ చేయడానికి మాత్రం వీలులేదని ఇదివరకు చెప్పాను. మళ్లా చెపుతున్నాను. ఇదివరకు ఎస్.టి., ఎస్.సి., బి.సి. వెల్‌ఫేర్ కమిటీలు కూడా ఈ రకంగా సిఫారసు చేశాయి. వాటి ప్రకారం ప్రభుత్వం నిలబడాలని మనవి చేస్తున్నాను. అసలు గిరిజనుల యొక్క సమస్యలు పరిష్కరించడానికి ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సరిపోవు. నిన్ననే మాకు ఈ హవుస్‌లో రూల్స్ ఇచ్చారు. జీ.వో. ఎమ్.ఎస్. నెం. 19 — దానిలో ఈ ఐ. టి. డి. ఏ ప్రాజక్టు ఆఫీసర్స్‌కి కొన్ని ప్రత్యేకమైన అధికారాలు, 11 రకాల అధికారాలు ఇచ్చారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రింద, తరువాత ఎంక్వయిరీ ఇన్‌టు ఎక్సెసెస్ ఆఫ్ టార్‌ట్యూర్ వగైరా క్రింద, షెడ్యూల్డ్ ఏరియాస్ లాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ మీద, అదే విధంగా మనీలెండర్స్ రెగ్యులేషన్ మీద అట్లాగే డెట్ రిలీఫ్ రెగ్యులేషన్ మీద, ఇలాంటి అనేక రకాలైన మొత్తం 11 చట్టాలలో ప్రత్యేకమైన అధికారములు ఇచ్చారు. కాని ఇవి కూడా వారికి సరిపోవు. దీనివల్ల ఉపయోగం లేదు. కమిటెడ్ ఆఫీసర్స్ ఉన్నచోట మాత్రమే ఇది జరుగుతుంది. ట్రయిబల్స్‌కి నిజంగా న్యాయం జరగాలి అంటే వారు

కోరుకుంటున్నట్లు, భద్రాచలాన్ని రాజధానిగా చేసుకొని షెడ్యూల్డ్ ఏరియాలనంతా ప్రాంతీయ స్వపరిపాలన క్రింద చేయవలసిన అవసరం ఉంది. అది రాష్ట్రపాలిత ప్రాంతంగా ఉంటుంది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉండదు. దాని స్వరూపము, లాభాలు చెప్పారు. దీనిలో చాలా వివరంగా ఉంది. మాజీ ఎం.ఎల్.ఎ. కామిడిముర్ల ఎర్రయరెడ్డి, కామ్రేడ్ సువర్ణపాక సుందరయ్యగారు ఆదిమ సేవా సంఘానికి కార్యదర్శిగా, అధ్యక్షులుగా ఉన్నారు. దానికి సంబంధించిన అధికారులకు చెప్పి, దీని ప్రకారంగా ఆదివాసులకు ప్రాంతీయ స్వపరిపాలన ఇస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. అందులో చాలా వివరంగా చెప్పారు.

(కాపీని అధ్యక్షుల వారికి అందచేస్తున్నాను.)

షెడ్యూల్డు ఏరియాలలో గిరిజనేతరులకు చాలా సమస్యగా ఉంది. గిరిజనులను బాగు చేయండి. వారికి భూములివ్వండి. కాని గిరిజనులను బాగుచేసే పేరుతో గిరిజనేతరులలో పేదలను బిక్షగాళ్లగా చేయడం సాంఘిక సంక్షేమ శాఖకు ఎంత వరకూ లాభం? క్షేమకరం? ఈ ప్రాంతీయ స్వపరిపాలన గురించి వ్రాసిన దానిలో చెప్పిందేమంటే నిర్దుష్టంగా, మనం గిరిజనేతరులను పంపాలి అంటే దశల వారిగా కార్యక్రమం తీసుకురండి. ఎంత భూమిని మనం తీసుకుంటామో అంత భూమిని వేరే చోట ఇవ్వండి లేదా మార్కెట్ ధర అయినా ఇవ్వండి. లేకపోతే 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట ఉన్న వారిని డిస్టర్బ్ చేయకండి. చెన్నారెడ్డి గారి హయాంలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. కొంత కాలం అమలయింది. హైకోర్టు కొట్టేసింది ఒకటి, ఒకటిన్నర ఎకరం గల గొల్లలను, గొండ్లను, హరిజనులను, పాయకలను పెద్దఎత్తున తొలగిస్తున్నారు. 'కాకులను కొట్టి గ్రద్దలకు వేసినట్లు 'అవుతుంది'. గిరిజనులను బాగుచేసే ఉద్దేశంతో పేదలను, అనేకమంది గిరిజనేతరులను బిక్షగాళ్లగా చేస్తున్నారు. ఈ చట్టం చేసేటప్పుడు, వారంతా వెళ్లిపోయింతరువాత ఎట్లా బ్రతుకుతారు. అనేది ఆలోచించలేదా? సాంఘిక సంక్షేమ శాఖ దృష్టిలో వారు మనుషులు కారా? నేను చాలా తీవ్రంగా చెప్పాను. దురదృష్టం ఏమంటే భూస్వాముల జోలికి పోరు. కాని నోటీసులివ్వడం, బెదిరించడం జరుగుతుంది. నిజాయితీ గల అధికార్లు అయితే వెనకా ముందూ చూడకుండా, చట్టం అమలు జరపాలనే సదుద్దేశంతో పోతున్నారు. ఆ సదుద్దేశంతో పోతే జరిగేదేమంటే మామూలు పేదలు నాశనం అవుతున్నారు. ఇప్పటికైనా ఆ వైఖరిని మార్చుకొని వారి భూములను బేదఖళ్లు కాకుండ చేయాలి. చేస్తే, ప్రత్యామ్నాయంగా భూములివ్వాలి లేదా మార్కెట్ ధర ఇచ్చి అయిన వెళ్ల గొట్టాలి. అంతే కాని ఏమీ లేకుండా వారి భూములను తీసుకొని పంపితే, ఇంతకన్నా పిండారితనం మరొకటి ఉండదు. చట్టం పేరుతో, ట్రయిబల్‌ని బాగుచేసే పేరుతో అనేకమంది పేదలను బిక్షగాళ్లగా చేసే పద్ధతి సాంఘిక సంక్షేమ శాఖకు ఏ మాత్రం పనికిరాదు. గిరిజనులు, లంబాడీలు, కోయలు, గోండ్లు, ఎరుకలు, యానాదులకు వారి అభివృద్ధికి గాను స్కీములు పెట్టండి. ట్రయిబల్స్‌గా చేర్చుకోండి, వద్దనడం

లేదు. కాని అసలు ఒరిజినల్‌గా ఉండే గోండ్లు, చెంచులు, కోయలు, కొండరెడ్లను కలగాపులగం చేసి వారికి రావలసిన హక్కును రాకుండా వారి నోట మన్ను కొట్టడం మంచిది కాదు. అవసరం అయితే వారి జనాభా లెక్కల ప్రకారం చేయండి. కోయల కింత, లంబాడీల కింత గోండ్లకింత అని పెట్టండి. కోయలను, లంబాడీలను ఒకే గాడికి కట్టివేయద్దు. సహజంగా ఉన్న ఎబార్జినల్స్ వారికి నష్టం చేసే పరిస్థితి మాత్రం. దయచేసి తేవద్దు. చాలా తీవ్రమైన నష్టం కలుగుతోంది. ట్రయిబల్ ఏరియాలు వేరు. అసలు ట్రయిబల్ ఎన్నిక కాదు. ఆ పేరుతో ఇతరులు ఎన్నిక అవుతారు. ఇదంతా చట్టంలో గల లోపం. దీనిని సవరించాలి.

(శ్రీ ఎం. రాజయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

బి.సి. ల విషయం: సుప్రీంకోర్టులో ఒక ప్రయివేటు పార్టీ వారు హైకోర్టు తీర్పుకి వ్యతిరేకంగా అప్పీలు దాఖలు చేశారు. సుప్రీం కోర్టు చెప్పిన ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటి కూడా చేయలేదు. ఎందుకు చేయలేదు? బి.సి. ల మీద ఉండే ప్రేమతోనా? రేపు ఏమవుతుందనేది ప్రక్కకు పెడతాము. కనీసం హైకోర్టు అబ్జర్వ్ చేసిన ప్రకారం 35 నుంచి 37 శాతం ఉంటుందన్న జనాభాలో కనీసం 30 శాతం రిజర్వేషన్ అయినా ఎందుకు చేయలేదు? ఎందుకు వెనక్కి పోతారు? అంటే దానిని బట్టే అర్థం అవుతోంది. స్పష్టంగా బి.సి. లకు మాటలలో చెబుతున్నారే కానీ చేతులలో చేయదచలేదు. మురళీధరరావు కమీషను కేవలం రిజర్వేషన్ల విషయం గురించే చెప్పలేదు. వారి ఆర్థిక కార్యక్రమాల గురించి స్వయం ఉపాధి కల్పనా పథకాల గురించి ఏమి నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది? స్వయం ఉపాధి కల్పనా పథకం క్రింద ఒక్క స్కీము కూడా చేపట్టడం లేదు. బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ అస్థి పంజరంలాగా ఉంది. దానిలో డబ్బు లేదు. స్కీమ్సు లేవు. జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను బి.సి. లతో కూడుకున్న అజమాయిషి సంఘాలను, విజిలెన్సు డైరెక్టరేట్‌ని ఏర్పాటు చేయాలని ఎన్నో సూచనలు చేశారు. వాటి గురించి ఆలోచించ కుండా మెదలకుండా ఎందుకు ఊరుకున్నారు? వాటికి కూడా హైకోర్టు తీర్పు అడ్డం వచ్చిందా? అది మంచిది కాదు. బి.సి. ల జనాభా లెక్కలు ఎప్పుడు సేకరిస్తారు? ఒక ఆఫీసర్‌ని పెడితే ఆరు నెలలలోగా వారు సేకరిస్తారు కదా? బి.సి.ల జనాభా లెక్కలు ఇప్పటికైనా సేకరించి, వారి ఉద్ధరణ కోసం ఏమి చేస్తారు? హాస్టల్స్ విష యంలో, మిగతా వాటి గురించి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ క్రింద మురళీధరరావు కమిషన్ తీర్పుని అమలు చేయలేదు. హాస్టల్స్ విషయంలో నా నియోజక వర్గపు అను భవం చూస్తే తెలుస్తుంది. రాష్ట్రమంతా అట్లాగే ఉంది. 100 మంది బి.సి.లు దరఖాస్తు పెట్టుకుంటే 10 మందికి కూడా సీట్లు ఇచ్చే పరిస్థితి లేదు. ఏమిటిది? ఎట్లా కావాలి? హరిజనులు, గిరిజనులకు సరిపోతాయి. కాని బి.సి. లకు 100 మందిలో 10 మందికి కూడా వారి అవసరాలు తీర్చలేని దుస్థితిలో ఉన్నాము. నిరుటికన్నా కనీసం రెట్టింపు చేయాలని మనవి చేస్తున్నాను. తక్షణం చేయాలి. అసలు

బి. సి. ల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కూడ డబ్బు ఇవ్వాలి. ఎస్. సి., ఎస్. టి. లకు ఇచ్చినట్లు ప్రత్యేకమైన కార్యక్రమాలను తీసుకొని బాగా గట్టిగా ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎక్కడా సరిగ్గా అమలు కావడం లేదు. జరగకపోగా నానా రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కాలేజీ సీట్లలో కాని, ఉద్యోగాలలో కానీ ఎక్కడ తీసుకున్నా అతి తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. కనుక రిజర్వేషన్ విధానం సరిగ్గా అమలు జరిగేలా చూడాలి.

వికలాంగుల విషయంలో చెప్పాలంటే వికలాంగుల సంక్షేమ శాఖ ఉంది. దానికి ఎం. డి. ని ఇంతవరకూ నియమించలేదు. దాని వల్ల న్యాయమేముంది? కనుక అందులో అనుభవం గల వ్యక్తిని, వారి ప్రయోజనాలు కాపాడగల వ్యక్తిని వెంటనే ఎం. డి గా వేయాలి. దీనితో పాటు మత్స్య పారిశ్రామికులకు గాను ఆంధ్ర ప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సహకార సంగాన్ని రిజిష్టర్ చేశారు. బాగుంది. కాని తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాలలో అంతకు ముందే వేరే వేరే సంఘాలున్నాయి. ఈ సంఘాలను అందులో చేర్చకుండా ఉండడం భావ్యం కాదు. దానిలో ఆ రెండూ చేర్చాలి.

కల్లు గీత సహకార సంఘాలను రద్దు చేసే ఆలోచన చాలా ప్రమాదకరమైనది. అది ఎక్కడా చేయరాదు చివరికి మునిసిపాలిటీలలో ఎక్కడయితే అవసరమో అక్కడ. సహకార సంఘాలు, గీచే వాడికి చెట్టు అమలు చేయాలి.

మహిళల విషయం: జనాభాలో వీరు సగానికి సగం ఉన్నారని చెప్పుకుంటాము కానీ వారి సంక్షేమం గురించి ఏమి చేస్తున్నాము? ఆస్తి హక్కు ఇవ్వాలని చట్టం తెచ్చాము. అది అమలు జరుగుతోందా? జరుగుతున్నదో లేదో చూసే నాథుడే లేడు. దాని వల్ల ప్రయోజనం ఉందా? రెవ్యూ ఉందా? కనీసం జనంలోకి వెళ్లి చెప్పినవాథు డున్నాడా? ఆచరణలో ఏమీ లేదు. ఖచ్చితంగా అమలు కావాలి. వరకట్న నిషేధ చట్టం ఉంది. మంత్రుల పిల్లలకు వరకట్నమే, ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్ అధికారుల పిల్లలకు వరకట్నమే. ఇక పట్టుకునే వారు, శిక్షించే వారు ఎవరు? డబ్బులు పోతున్నాయి. ఆడపిల్లలు బావిలో పడడం, చావడం, అత్త మామల వల్ల భర్త వల్ల బాధలు, వంటి మీద కిరసనాయిలు పోసుకొని చావడం, ఇదా? గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యు యేషన్ చదివి లక్షలు కట్నం ఇవ్వడం, చివరకు నాలుగు రోజులు కళ్లతో చూచి ఆనందించకుండా, సుఖాలు అనుభవించకుండా, భర్త, అత్త మామల వల్ల బాధలుపడి చనిపోవడం విస్తారంగా జరుగుతుంటే ఈ పిశాచాన్ని అరికట్టడానికి బలవత్తరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా కోర్టులను పెట్టారు. సంతోషమే దురదృష్టవశాత్తు వాటిని ఎగతాళి చేసే ధోరణి మంచిది కాదు. పురుషాధిక్యత గల సమాజం ప్యూడల్ అవశేషం. దానికి వ్యతిరేకంగా బలిష్టమైన చర్యలు తీసుకోవాలి. స్త్రీలను భర్తలు కొట్టే విధానం నిషేధించాలి. భార్యలను కొట్టే

భర్తలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఆ విషయములో చాలా పకడ్బందీగా చేయాలి. ముఖ్యంగా పేద కుటుంబాలలో, వ్యవసాయ కార్మిక కుటుంబాలలో ప్రొద్దస్తమానం భార్య మొగుడి కంటే ఎక్కువగా కష్ట పడుతుంది. ఇంట్లో పని చేసు కుంటుంది. బిడ్డలకు భర్తకు తిండి పెడుతుంది. మళ్లీ పొలంలో పని చేయాలి. ఇంటికి రావాలి, వడ్లు దంచాలి, వండాలి, పెట్టాలి, వారికి సరిపోకపోతే తాను ఉప వాసం ఉండాలి. మొగుడు దిట్టంగా తాగివచ్చి, ఆమెను విరగబాదితే పడి ఉండాలి. మొగాడి దురహంకారం, ఆదిపత్యం అదుపు చేయాలి. కొందరికి కోపం రావచ్చు, నేను కూడా మొగాడినే అని నాకూ పెళ్లాం ఉందనే విషయం వారు మరచిపోరాదు. ఏది ఏమైనా ఈ విధానం అదుపు చేయాలి. కారల్ మార్క్స్ ఒక మాట అన్నారు. కుటుంబంలో స్త్రీ కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. పురుషుడు బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. కనుక ఇంట్లో వర్గపోరాటం అనేది ఉంటుంది. కనుక స్త్రీల మీద దౌర్జన్యాలు భర్తలు కూడా చేయలేకుండా కట్టుదిట్టమైన విధానాలు అమలు చేయాలి.

శ్రీ ఎ. ధర్మారావు:—పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. వారు చెప్పే దాన్నిబట్టి చూస్తే భర్తలు భార్యను కొట్టే చట్టము వున్నట్లు అర్థము వస్తున్నది. దానిని నిషేధించవలసిన అవసరం వుందంటున్నారు. అసలు అటువంటి చట్టం వుందా?

శ్రీ ఎం. ఓంకార్:—దుర్మార్గమైన భర్తలను కొట్టగలిగిన సాహసమైన భార్య వుంటే చేయి ఎత్తి దండము పెడతాను. ఇక విడాకుల చట్టములో ఇప్పుడున్న ప్రొసీజరును సింప్లిఫై చేయాలి. దుర్మార్గమైన భర్తల నుంచి విముక్తి పొందడానికి సులభతరం చేయాలి. మహిళా కోర్టులకు యిస్తూ చట్టములో సవరణలు తీసుకు రావాలని మనవిచేస్తున్నాను. కుల, మత భేదాలు లేకుండా పోవాలని తీసుకునే చర్యలలో వర్ణాంత వివాహాలు ఒకటి. దీనికి ప్రభుత్వం వైపు నుంచి ప్రత్యేక ప్రోత్సాహం ఉండాలి. హరిజన పిల్లగాని, పిల్లవాడు కాని హరిజనేతరునిని పెళ్లి చేసుకొన్నపుడు వారికి ప్రభుత్వం ఉద్యోగం యివ్వాలి. బి. సి. వారు హరిజనులను గాని, ఎఫ్. సి. వారిని కాని వివాహమాడితే వారికి ఉద్యోగమివ్వాలి. ఎఫ్. సి. వారు హరిజనులను కాని, బి. సి. వారిని కాని వివాహమాడితే వారికి ఉద్యోగమివ్వాలి. ఉద్యోగ మనేదానిని ఒక ఇంసెన్టివ్‌గా పెట్టండి. ఎస్. సి. లకు, ఎస్. టి. లకు, వికలాంగు లకు, స్పోర్ట్స్‌మన్‌కి, ఎక్స్ సర్వీస్‌మన్‌కి రిజర్వేషన్ యిచ్చినట్లుగానే 2 శాతం వర్ణాంతర వివాహాలు చేసుకొన్నవారికి కూడ పెడితే 25 సంవత్సరాలలో ఎస్. సి. లకు, ఎస్. టి. లకు ప్రత్యేక రిజర్వేషన్స్ లేని పరిస్థితి ఏర్పడే అవకాశముంటుంది.

శ్రీమతి ఖజానా రమణి (విశాఖపట్టణం—2):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన డిమాండ్లను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. గత ప్రభుత్వా లతో పోల్చుకొంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటినుంచి సాంఘిక సంక్షేమ శాఖకు బడ్జెటులో ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో సమానంగా ప్రాధాన్యత యిస్తున్న విషయం అందరికి తెలిసినదే. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం మా నాయకులు నందమూరితారక

రామారావు నాయకత్వంలో హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల వారిని సమాజంలో ఇతర వర్గాలవారి స్థాయికి తీసుకురావడానికి అవిరామ కృషి చేస్తూ వారి ప్రగతికి కంకణం కట్టుకున్న విషయం తెలిసినదే. స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలను తీసుకుంటే అనేక మంచి పథకాలను చేపట్టడమైతే జరిగింది. విడో పెన్షన్స్ తీసుకున్నా, గర్భిణి స్త్రీలకు యిచ్చే సహాయం విషయం తీసుకున్నా చాలా సక్రమంగా అమలు జరుపబడుతున్నాయని చెప్పవలసివుంటుంది. స్త్రీ శిశు సంక్షేమ శాఖద్వారా యిచ్చే పథకాలన్నీ కూడా కేవలం గ్రామీణ స్త్రీలకు, శిశువులకు అందుబాటులో ఉంటున్నాయి. ఈ పథకాల కార్యక్రమాలేవి అర్బన్ ఏరియాలో వున్నవారికి అంతగా అందుబాటులో ఉండుటలేదు. దీనికి ముఖ్య కారణం జిల్లా ప్రజా పరిషత్తుల నుంచి కొంత ఆర్థిక సహాయం స్త్రీ శిశు సంక్షేమ శాఖకు యివ్వబడుతుంది. అర్బన్ కార్పొరేషన్ తీసుకుంటే మునిసిపల్ కార్పొరేషన్ ఏ విధంగా కూడా స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అటువంటి ఆర్థిక సహాయం అందచేయడం లేదు. ఆ కారణం వల్లనే ఈ పథకాలు ఏవీ అర్బన్ ఏరియాలోని వారికి అందుబాటులో లేవేమో అన్పిస్తోంది. మునిసిపల్ కార్పొరేషన్స్ నుంచి కూడా ఆర్థిక సహాయాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అందచేసి అర్బన్ ఏరియావారికి కూడా తగిన సదుపాయాలు అందచేయాలని మనవి చేస్తున్నాను. మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ముదావహం. ఈ కార్పొరేషన్స్‌ద్వారా లోన్స్ కోసము అప్లయి చేసినపుడు ఈ కార్పొరేషన్ ద్వారా వచ్చేది కానీ, స్త్రీ, శిశు సంక్షేమశాఖద్వారా యిచ్చే మార్జిన్ మనీని విడుదల చేస్తున్నారు కాని బ్యాంకులు ముందుకు వచ్చి లోన్స్ యివ్వడం లేదు. కాబట్టి దీనిలో ఏమైనా మార్పు తీసుకువచ్చి బ్యాంకుల ద్వారా సరియైన ఆర్థిక సహాయాన్ని అందచేసే ఏర్పాటు చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలకు ఓంకార్‌గారు చెప్పినట్లు ఆస్థిలో సమానమైన హక్కు యిచ్చారు. ప్రత్యేకమైన గుర్తింపు యిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ చూపిస్తున్నారు. కాని కొన్ని చోట్ల సక్రమంగా అమలు జరగడం లేదనే విషయం తెలియజేస్తూ, దీని విషయంలో తగిన శ్రద్ధ తీసుకొని సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలి. ఇక పోతే ఫిజికల్లీ హ్యాండీక్యాప్ వారికి డబ్బు సహాయం చేసే పథకం ఒకటి

11-50 P.m వుంది. అయితే దానిని మరోవిధంగా అధికారులు ఇంటర్‌ప్రెట్ చేస్తున్నారు. గ్రాంటుగా ఇచ్చే దానిని లోన్ అని అంటున్నారు కనుక అది గ్రాంటుగానే ఇచ్చే విధంగా జి. వో. పాస్ చేయాలని మనవిచేస్తున్నాను.

ఇక పక్కా గృహ నిర్మాణం విషయం పరిశీలిస్తే తెలుగుదేశప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నది. గతంలో కాంగ్రెసు ప్రభుత్వం గరీబీ హటావో అని చెప్పి ఇండ్లు కట్టిస్తామని చెప్పినా ఇంత కృషి చేయలేదని. ఈ ప్రభుత్వం లక్షలాది ఇండ్లు కట్టిస్తున్నదనిమనవిచేస్తున్నాను. ఈ ఇండ్ల నిర్మాణంలో బి. సి. లకు వున్న పర్సెంటేజిని పెంచాలని కనీసం వారికి 50 పర్సెంటు ఇండ్లు కేటాయించాలని కోరుతున్నాను. విశాఖపట్టణంలో స్టీల్‌ప్లాంట్ వల్ల నిర్వా

శ్రయులైన వారికి పక్కా ఇండ్లు కట్టించారు. కేవలం 8 వేల మందికి మాత్రమే కట్టించారు. 25 వేల మందికి పైగా నిరాశ్రయులు వున్నారు భూమి కోల్పోయిన వారు వున్నారు కనుక అందరకూ గృహ నిర్మాణ పథకం చేపట్టాలని మనవి చేస్తున్నాను. కొన్ని కాలనీలకు నీరు, విద్యుచ్ఛక్తి సవుకర్యాలు కలుగచేయడం లేదు కనుక కట్టిన కాలనీలకు సక్రమంగా నీరు, విద్యుచ్ఛక్తి సప్లయి చేయించాలని మనవి చేస్తున్నాను.

ఇక, హాస్టల్స్ విషయం చెప్పాలంటే తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తరువాత హాస్టల్స్ సంఖ్య పెరిగింది. అయితే స్వంత భవనాలు లేకపోవడం వల్ల అద్దె ఇండ్లలో వుండటం వల్ల ఎకామెడేషన్ చాలక ఒక్కొక్క గదిలో పది, పదిహేనుమంది వరకూ పిల్లలు వుండటం కష్టంగా వుంటున్నది. కనుక ఫేజ్డు ప్రోగ్రాంగా హాస్టల్స్‌కు స్వంత భవనాలు కట్టే కార్యక్రమం చేపట్టాలని మనవిచేస్తున్నాను. అలాగే ఎస్. సి. కార్పొరేషన్, ఇతర కార్యాలయాలు కూడా అద్దె భవనాల్లో వుంటున్నాయి. అవి ఆరు మాసాలకు ఒకసారి భవనాలను మార్చడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా వుంటున్నది. ఫోన్ షిఫ్ట్ చేయటానికి చాలా కాలం పడుతున్నది కనుక వాటికి కూడా స్వంత భవనాలు కట్టించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్టణం—1) :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ, స్త్రీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ లకు సంబంధించిన ఈ పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

గత కాంగ్రెసు హయాములో ఆ ప్రభుత్వం పాకలు కట్టిస్తే ఈనాడు ఈ తెలుగుదేశ ప్రభుత్వం పక్కా భవనాలను నిర్మిస్తున్నది. ఈనాడు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ డబ్బు కేటాయించడం జరిగింది. హరిజన, గిరిజన, ఇతర వెనుకబడిన తరగతుల వారికి శాశ్వత వసతి కలుగచేయాలనే ఉద్దేశ్యంతోనే పక్కా భవన నిర్మాణ కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత షుమారు వేయి రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించడం జరిగింది. ఇదివరలో డబ్బు వున్నవారికే అక్కడ సీటు దొరికేది. ఇప్పుడు ప్రతివారికి సీటు దొరకడమే గాక ఐ.పి.ఎస్., ఐ.ఏ.ఎస్. పరీక్షలకు వెళ్లే ఎస్. సి. ఎస్, టి., బి. సి. విద్యార్థులకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేయబడ్డాయి. అందు వల్ల ఎక్కువ మంది సెలక్టు అవుతున్నారని [illegible] మనవిచేస్తున్నారు. ఎంత మందికి శిక్షణ ఇస్తున్నామనేది కాక ఎంతమంది ఉత్తీర్ణులు అవుతున్నారనేది దృష్టిలో పెట్టుకొని అందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మహిళా సంక్షేమం చూస్తే జనాభాలో వారు సగం మంది వున్నా వారి సంక్షేమానికి కేటాయించిన డబ్బు చూస్తే తక్కువగా వుంది. శిశు సదనాలకు, స్త్రీ సంక్షేమ కేంద్రాలకు స్వంత

భవనాలు లేక పోవడం వల్ల అవి నామ్‌కే వాస్తేగా పని చేస్తున్నాయి. వాటికి స్వంత భవనాలుకట్టించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణ భవనాలు అయిదు జిల్లాలలో కట్టటానికి నిర్ణయం తీసుకున్నందుకు సంతోషం అయినా మిగిలిన జిల్లాలలో కూడా భవన నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాను. మహిళా సహకార ఆర్థిక సహాయ సంస్థకు కేటాయించిన డబ్బు తక్కువగా వుంది. అందువల్ల ఎక్కువమంది స్త్రీలకు ప్రయోజనం కలగడం లేదు కనుక ఆ మొత్తాన్ని పెంచి అందరు స్త్రీలకు సహాయం అందేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. గర్భిణి స్త్రీలకు పవుష్టికాహారం ఇచ్చే నిమిత్తం మనిషికి 50 రూపాయల చొప్పున ఇస్తున్న దానిని విశాఖపట్టణంలో మురికి వాడలలో వుంటున్న స్త్రీలకు వర్తింపచేస్తామని శ్రీమతి మణెమ్మగారు మంత్రిగా వుండగా చెప్పడం జరిగింది. దానిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హోమ్‌స్ ఫర్ ఏజ్డ్, వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ బాలవిహార్‌లు ప్రేవేటు వ్యక్తుల చేతుల్లో వుండటం వల్ల, అక్కడ సవుకర్యాలు బాగా వుండటం వల్ల అక్కడ వుండేవారి సంఖ్య ఎక్కువగా వుంటూ ప్రభుత్వం నడిపేవాటిల్లో తక్కువగా వుంటున్నది. కనుక వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం వుంది. మనము ఎన్ని పెట్టామనేది గాకుండా ఎంత మందికి ఉపయోగము జరుగుతున్నదనేది ఆలోచించాలి. సాంఘిక సంక్షేమం అనేది యీ రోజు పలురకాలుగా దేశానికే ఆదర్శప్రాయంగా యీ రాష్ట్రములో జరుగుతుందనేదానికి ఎటువంటి సంశయం అక్కరలేదు. ఎందుకంటే ఏ కార్యక్రమము తీసుకున్నా, విద్యలో గాని, గృహ నిర్మాణములో గాని శాశ్వత ప్రాతిపదిక మీాద జరుగుతున్నది. ఈనాడు వికలాంగులకు — అంధులకు, బధిరులకు — చక్కటి అవకాశాలు కల్పించారు. బ్రేలి గ్రంథాలయాలు ఏర్పాటు చేసి టేప్ రికార్డ్సును ఉచితంగా, యివ్వడం హర్షించదగ్గ విషయము. వారికి మానసికంగా సంతోషాన్ని కల్పిస్తున్నారు. వికలాంగులను సకలాంగులు పెరేజి చేసుకుంటే మూడు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం చాలా హర్షించదగ్గ విషయము. ఈనాడు మన ఆర్థిక వ్యవస్థ బడుగు వర్గాలు, వెనుకబడిన వర్గాల మీాద ఆధారపడి వుంది. అటువంటివారి గురించి ఎంత చేసినా యింకా చేయవలసింది ఎంతో వుంది. సాంఘిక సంక్షేమం పద్దు క్రింద స్త్రీల గురించి యింకా యితోధికంగా డబ్బును కేటాయించి వారి అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని కోరుతూన్నాను. స్త్రీలు ఎక్కడైతే పూజింపబడుతారో అక్కడ దేముడు వుంటాడు అంటారు. కాని మనం యిచ్చిన రిజర్వేషన్సు గాని కేటాయించిన డబ్బు గాని వారికి అందడం లేదు. 30 పర్సెంటు రిజర్వేషన్సు వున్నవి అంటే ఎన్ని ఆఫీసుల్లో సక్రమంగా అమలు జరుగుతున్నదో డాటా తెప్పించి, ఎందుకు అమలు చేయడం లేదనే దాని గురించి సంబంధిత అధికారులు, మంత్రులు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఈరోజు ప్రవేశపెట్టిన యీా పద్దును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జై హింద్ —

శ్రీ సి హెచ్. జయరాం బాబు :—అధ్యక్షా, జనాభాలో 50 పర్సెంటు పైన వున్నటువంటి హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం గురించి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెటు, వారి జనాభా దామాషా ప్రకారము వారి అభివృద్ధి కార్యక్రమాలకు సరిపోదు. ముఖ్యంగా మన రాష్ట్రములో గాని దేశములో గాని వున్న పరిస్థితులలో, ఏ ప్రజలైతే సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడి వున్నారో, వారే రాజకీయంగా కూడ వెనుకబడి వున్నారు. వారి అభివృద్ధి కొరకు యీ కేటాయింపులు నామమాత్రమే. చాల ఎక్కువగా కేటాయించాము అని చెప్పుకుంటున్న యీ ప్రభుత్వములో హరిజనుల పరిస్థితి రాష్ట్రములో ఎలా వుందో ప్రతి రోజు మనము పేపర్ల ద్వారా తెలుసుకుంటున్నాము. మానవుడికి అవసరమైన కూడు, గుడ్డ, నీడ వుండాలి. వారికి కావలసిన యిండ్ల స్థలాలకొరకు 18 కోట్లు, నిరాశ్రయులైన వారికి గృహాలు లేని వారికి 13 కోట్లు కేటాయించడం జరిగింది. కాని కలెక్టరు ఆఫీసుల్లో ల్యాండ్సు ఎసైన్ చేయడానికి నిధులు లేక ఫైళ్లు పేరుకుపోతున్నాయి. ఎంతో మంది హరిజనులు, బలహీనవర్గాల వారు కలెక్టర్ల యింటి చుట్టూ తిరుగుతున్నారు. కాని ఇంతవరకు సరైన ఫలితం రాలేదు అందుకని హరిజనుల యొక్క సాంఘిక పరిస్థితుల గురించి ఆలోచించాలి. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషివల్ల, మహాత్మాగాంధీగారి కృషి వల్ల యీ దేశంలో అంటరానితనము పూర్తిగా పోయినా పోకపోయినా, కొంతవరకు పోయింది. హరిజనులకు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల వారి పిల్లల కొరకు హాస్టళ్లు ఏర్పాటు చేసి వసతులు కల్పించడం జరుగుతోంది. కాని ఇవాళ హాస్టళ్ల కొరకు కేటాయించిన డబ్బు ఏ విధంగా వినియోగించడం జరుగుతున్నదనేది ఆలోచించాలి. ఇక్కడ కూర్చుని మనము నిర్ణయాలు చేస్తున్నాము. కాని అమలు చేసేది ప్రభుత్వ వుద్యోగులు. క్రింది స్థాయిలో వున్న ఉద్యోగుల చర్యల వల్ల కొన్ని చోట్ల నష్టాలు జరుగుతున్నాయి. ఇవాళ హాస్టల్ వార్డెన్సు చాల చోట్ల పిల్లల పట్ల యమ కింకరులు అయినారనే విషయం అందరకు తెలుసు. ఇంతకు పూర్వము హరిజన హాస్టళ్లు ప్రైవేటు వ్యక్తుల చేతిలో వుంటే న్యాయం జరుగదని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వపరంగా నడిపిస్తున్నప్పటికీ పిల్లలకు సరైనటువంటి న్యాయం జరుగడం లేదు. ట్యూషను ఫీజు విషయములో కూడ కొంతవరకు ప్రభుత్వం పిల్లలకు యివ్వడం జరుగుతోంది. ఆ హరిజన పిల్లలు ముందు డబ్బు కడితే తరువాత రీయింబర్సు చేస్తున్నారు. కాని ముందుగానే స్పెషలు ఫీజు, ట్యూషను ఫీజులకు సంబంధించిన డబ్బు కట్టాలంటే వారి వద్ద డబ్బు వుండదు. దాని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పోతే హరిజనుల కొరకు షెడ్యూల్డు కాస్ట్సు ఫైనాన్సు కార్పొరేషను వుంది. దాని ద్వారా హరిజనులు బ్యాంకు రుణాలు పొందడానికి కొంతవరకు మార్జిన్ మనీ యివ్వడం జరుగుతోంది. అయితే ఎస్. సి. కార్పొరేషను వారు బాలబాలికలకు, మహిళలకు ప్రైవేటు యినిస్టిట్యూషన్సు ద్వారా వర్సుల ట్రైనింగు యివ్వడం జరుగుతోంది. ప్రభుత్వ యిని

స్టిట్యూషన్స్ ద్వారా ఆ ట్రేనింగు యిప్పిస్తే బాగుంటుంది. ప్రైవేటు యినిస్టిట్యూషన్సులో వారికి సరైన మర్యాద వుండడం లేదు. ఆ విషయములో విచారణ జరిపించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. పోతే షెడ్యూల్డు కులాలవారి పైన అత్యాచారాలు జరిగినప్పుడు కఠినమైనటువంటి చర్య తీసుకుంటున్నాము, సంచార న్యాయస్థానాలను ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతోంది. దేశములోనే ఆ విషయానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కే మొదటి స్థానము లభిస్తుందని చెబుతున్నారు. బహుశః ఆంధ్రప్రదేశ్‌లో జరిగినన్ని అత్యాచారాలు మరెక్కడా జరుగలేదనేది ప్రభుత్వ అభిప్రాయము అయి వుండవచ్చు. ఎందుకంటే, నీరుకొండలో, కారంచేడులో హరిజనులపైన ఎటువంటి అత్యాచారాలు, అన్యాయాలు జరిగాయో మనందరకు తెలుసు. హరిజనులపైన అత్యాచారాలు జరిగితే పది వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరుగుతోంది. అంటే యివాళ హరిజనుల ప్రాణం పది వేల రూపాయలకు దిగజారిపోయింది. పోతే ఎన్నో చోట్ల ప్రభుత్వ బంజరు భూములు వున్నవి. వాటిని భూస్వాములు ఆక్రమించుకొని హరిజనులకు పట్టాలు ఇచ్చినా కూడ స్వాధీనము చేయకుండా యిప్పటికీ వారి చేతిలోనే వుంచుకోవడం జరుగుతుంది. బినామీ ట్రాన్సాక్షన్సు వున్నవి. వాటి గురించి తగు చర్య తీసుకోవాలి. ఇక ఎస్. సి. కార్పొరేషను ఫండ్సు ద్వారా షెడ్యూల్డు కులాలవారి కొరకు కమ్యూనిటి వెల్స్ త్రవ్వించడం జరుగుతోంది. అయితే గుంటూరు జిల్లాలో కొన్ని చోట్ల జియాలోజిస్ట్ మార్క్ చేయని చోట్లలో కూడ ఫండ్సును కేటాయించి ధన దుర్వినియోగం చేయడం జరిగింది. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం కాదు, సద్వినియోగం అయిందా లేదా అనే దాని గురించి చర్య తీసుకోవాలి. ఏడవ ప్రణాళికా కాలంలో విముక్తి కార్యక్రమాన్ని అన్ని మునిసిపాలిటీలకు వర్తింపజేయాలనడం సంతోషము. పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరిగిపోతున్నది. సరైన మరుగుదొడ్ల అవకాశం లేదు. అందుకని ఎక్కువ ఫండ్సును కేటాయించి పట్టణప్రాంతాలలో వున్న పురుషుల, మహిళల అవసరాలను ఆదుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ వద అంబేద్కర్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారని తెలియజేశారు. అటువంటిది గుంటూరులో ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద హాల్స్ కట్టి అంబేద్కర్ మహనీయుడు అని ఆయన పేరు పెడుతున్నారు. కాని జహీరాబాదులో అంబేద్కర్ స్టాట్యూను తెలుగుదేశం వారు పగలగొడితే యింతవరకు చర్య తీసుకోలేదు. అందుకని పేరు పెట్టినంత మాత్రానా కాదు, ప్రేమ వుండాలి. అటువంటివి పునరావృతం గాకుండా చర్య తీసుకోవాలి. ఇక వితంతువుల పెన్షన్స్ విషయము. ప్రస్తుతం 49 వేల మందికి యిస్తున్నారు. ఇప్పటికీ చాలా మందికి ఆ సహాయం అందక శాసన సభ్యుల చుట్టూ, మండలాధ్యక్షుల చుట్టూ, ఆర్ డి ఓ. ల ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. అవి సక్రమంగా అందేట్లు చూస్తూ, వీలైనంతవరకు కొత్త వారికి కూడ డబ్బు అందేట్లు చూడండి. దీనిలో విపరీతమైనటువంటి జాప్యం జరుగుతున్నది. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల వల్ల ప్రజలు ఆశపడి తాలూకా

ఆఫీసుల చుట్టూ మండల ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. వారి ఆశలు అడి యాశలు గాకుండా సరైన సహాయం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరు తున్నాను. అలాగే హరిజనులపైన అత్యాచారాలు జరిగినప్పుడు వాటికి సంబంధించిన కేసుల్లో వాదించడానికి హరిజనలా ఆఫీసర్ను వేయవలసిందిగా కోరుతున్నాను.

1987-88వ సంవత్సరంలో కొత్తగా 100 హాస్టల్సు తెరుస్తున్నట్లు చెబుతు న్నారు. ఒక్కొక్క హాస్టలులో 100 మంది బోర్డర్సు ఉంటారు. ఈనాడు 100 హాస్టల్సుకు కొత్తగా బిల్డింగ్సు కట్టే పరిస్థితులలో మీరు లేరు. మీరు హాస్టల్సు కోసం బిల్డింగ్సు అద్దెకు తీసుకొంటున్నారు. అద్దెకు తీసుకున్న బిల్డింగ్సులో ఎటువంటి వసతులు ఉంటాయో మనకందరికి తెలుసు. మీరు అద్దెకు తీసుకునే బిల్డింగ్సులో 100 మంది బోర్డర్సుకు సరిపోయేటటువంటి వసతి ఉండదు. 50 మంది పట్టే బిల్డింగులో 100 మందిని పెడితే వారు ఎటువంటి ఇబ్బందులకు గురి అవుతారో అందరికి తెలుసు. స్నానాలకు, మరుగు దొడ్లకు వసతి ఉండదు. అలాగే మంచినీటి వసతి ఉండదు. బయటనుంచి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంటుంది. ఇటువంటి విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి చాలామంది తీసుకొని రావడం జరిగింది. ఆంధ్ర జ్యోతి దినపత్రికలో మలక్‌పేట దగ్గర ఉన్న దిల్‌షుక్‌నగర్ హాస్టలు గురించి ఒక మ్యాన్ ఐటమ్ వచ్చింది. అక్కడ వార్డెన్ పిల్లలను ఎలాగ ఏడిపిస్తున్నాడో పూర్తి వివరాలతో వచ్చింది. అది అధ్యక్షులవారికి పంపిస్తాను.

ఈనాడు వ్యవసాయ కూలీలకు పెన్షను ఇస్తున్నారు. నెలకు 30 రు. లు ఇస్తున్నారు. ఈనాడు రోజురోజుకు కాస్ట్ ఆఫ్ లివింగు పెరుగుతున్నది. రోజుకు ఒక రూపాయి చొప్పున ఇస్తే వారు ఎలాగ మనుగడ సాగిస్తారో ఒకసారి ఆలోచించండి. కనుక దానిని ఎక్కువ చేయాలని మనవిచేస్తున్నాను.

వికలాంగులకు ఫైనాన్సు కార్పొరేషను ఒకటి ఏర్పాటు చేసారు. దానికి వికలాంగులనే చైర్మన్‌గా వేస్తే బాగుంటుంది. వికలాంగులకు ఉద్యోగాలలో కొంత రిజర్వేషను ఏర్పాటు చేశారు. కాని అది సరిగా అమలు జరగడం లేదు. దానిని సక్రమంగా అమలు జరిగేట్లు ప్రభుత్వం చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

రాష్ట్ర జనాభాలో దాదాపు 40 శాతం వున్నటువంటి బిసిల గురించి మురళీధర రావు కమిషను ఇచ్చిన రికమండేషన్సును అమలు చేస్తామని చెప్పి మన ముఖ్యమంత్రిగారు జి. ఓను ఇవ్వడం జరిగింది. దానిని కోర్టులో కొట్టి వేయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం దాని విషయంలో ముందుకు వెళ్లలేదు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లలేదు. ఇంకొక కమిషను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఇంతవరకు చేయలేదు. సహకార సంఘ ఎన్నికలలో ప్రెసిడెంటు పదవులకు బిసి లకు రిజర్వేషను ఇవ్వలేదు. వచ్చే పంచాయతీ ఎన్నికలలో, మిని మండలాలలో బ్యాక్‌వర్డు క్లాసెస్‌వారికి 40 శాతం రిజర్వేషను కలుగజేయాలని కోరుతూ అధ్యక్షులవారు టైము లేదంటూ ఉన్నందువల్ల సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. పండరి:— అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బడుగు వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేబట్టింది. 1983 నుంచి 1987 వరకు మన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు తెలుగుదేశ ప్రభుత్వానికి జరిగిన అన్ని ఎన్నికలలోను అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించారు. మన సమాజంలో బడుగు వర్గాలవారు 50 శాతం కన్నా ఎక్కువ మంది ఉన్నారు. ఆ విషయం తెలుగుదేశం ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని కిలో రెండు రూపాయల బియ్యం పథకం, జనతా బట్టల పథకం, ఇంకా వివిధరకాలైన పెన్షన్సు, ఇటువంటివి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఈ రోజున హరిజనులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. వీరిలో కొంతమంది ధన వంతులు ఉంటే ఉండి ఉండవచ్చు, నేను కాదనడం లేదు. ఆర్థికంగా వెనుకబడిన హరిజనులు ఏమైనా వ్యాపారం చేసుకోవాలని అనుకుంటే వారికి ఎస్. సి. ఫైనాన్సు కార్పొరేషను ద్వారా ఫైనాన్సు అసిస్టెన్సు ఈ ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఇటువంటి స్కీము ఇండియాలో ఎక్కడా లేదు. అలాగే హాస్టల్సులో ఉన్న ఎస్. సి. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించడం, ఎస్. సి. ఎస్. టి., బి. సి విద్యార్థులకు ఐఎఎస్ ఎగ్జామినేషన్సుకు కోచింగు ఇవ్వడం మొదలైనవి ఎన్నో చేయడం జరుగుతున్నది. నేను షెడ్యూల్డు కాస్ట్సు వెల్ఫేరు కమిటీలో మెంబరుగా ఉండి రాష్ట్రమంతటా పర్యటించాము. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలలో ప్రభుత్వంవారు ఎన్నో సిఐ వెల్సు త్రవ్వించారు. ఒక్కొక్క సిఐ వెల్‌కు 20, 30 వేల రు. లు పెట్టి త్రవ్వించారు. వాటిలో కొన్నింటికి ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదు. ఊరికి దూరంగా ఉన్నచోట బావి ఇస్తున్నారు. కనుక విద్యుచ్ఛక్తి లైను దూరంగా రావలసి ఉంటున్నది, అందుచేత విద్యుచ్ఛక్తి ఇవ్వలేకపోయారు. సిఐ వెల్సుకు విద్యుచ్ఛక్తి కలుగ జేయాలి. సౌత్ ఇండియాలో కొన్ని రాష్ట్రాలు చూసాము. అక్కడ ఇంటర్ కాస్టు వివాహాలు చేసుకుంటే ఎక్కువ డబ్బు ఇస్తున్నారు. కేరళలో ఇంటర్ కాస్టు వివాహం చేసుకుంటే 5 వేలు ఇస్తున్నారు, తమిళనాడులో 3 వేలు ఇస్తున్నారు, కర్నాటకలో 4 వేలు ఇస్తున్నారు, ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక వెయ్యిరూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అందుచేత ఇక్కడ కూడా కేరళ, కర్నాటక, తమిళనాడులలో ఇస్తున్నట్లుగా ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇంటర్ కాస్టు వివాహాలు చేసుకున్నవారు సమాజంలో అడుగడుగునా అవమానానికి గురి అవుతున్నారు. ఇంటర్ కాస్టు వివాహాలు చేసుకున్నవారికి కూడా ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జనరల్ ఫండ్సులో హరిజనులకోసం ఇస్తున్నట్టు వంటి డబ్బును జిల్లా ప్రజా పరిషత్‌లలో, మండలాలలో, మునిసిపాలిటీలలో ఖర్చు చేయడం లేదు. జనరల్ ఫండ్సులో 15% ఎస్. సిలకు ఖర్చు చేయకుండా అది జనరల్‌గా ఖర్చు చేస్తున్నారు. ఒంగోలులో ముస్లిమ్సు 'ఇతరులు ఉన్నచోట ఎస్. సి లకు ఖర్చు చేస్తారు.' పెట్టవలసిన డబ్బు ఖర్చు చేసారు.

అక్కడ హరిజనులు ఉన్నారని చెప్పారు – అక్కడికి వెళ్లి చూస్తే హరిజనులు ఎవరు లేరు. ఈ 15 శాతం నిధుల విషయంలో అధికారులకు తగినంత శిక్షణ ఇచ్చి ఆ డబ్బు సరిగా వసూలయేట్లు, సక్రమంగా వినియోగమయేట్లు చూడాలని కోరుతున్నాను. తమిళనాడులో హరిజనులు చనిపోయినప్పుడు 100 రూపాయలు ఫ్యూనరల్ చార్జెస్ అని ఇస్తున్నారు. మన దగ్గిర కూడా అలా ఇవ్వాలని కోరుతున్నాను. రిజర్వేషన్సు విషయంలో రోస్టరు అమలుపర్చడంలో హరిజనులకు చాలా అన్యాయం జరుగుతున్నది. వారికి రావలసిన పాయింట్లలో హరిజనులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు – ఏమంటే హరిజనులు లేరు, అందుకు ఇవ్వలేదంటున్నారు. ఒంగోలు, మహబూబునగర్, నిజామాబాదు జిల్లాలలో డ్రయివర్లు, డెప్యూటీ తాసిల్దార్లు. నర్సులు. కాంపౌండర్లు పోస్టులలో ఇలా జరిగింది. మంత్రిగారు ఈ విషయంలో తప్పకుండా చర్య తీసుకోవాలి. మునిసిపాలిటీల బడ్జెటులో హరిజనులకోసం ప్రత్యేకించిన డబ్బు వాడడం లేదు – హరిజనులకు ఉపయోగించడం లేదు. మహబూబునగర్, నిజామాబాదులలోని హరిజన వాడలు చూశాము. కమ్యూనిటీ హాల్స్ కట్టడం లేదు. డ్రయినేజి నిర్మించడం లేదు. మంత్రిగారు వీటి విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవాలి. బోగస్ సర్టిఫికేట్స్ విషయం ఉంది – నూటికి ఏ 30 మందికో లాభం జరుగుతున్నది. మిగతా 70 మంది దొంగ సర్టిఫికేట్లు తెస్తున్నారు. మా దృష్టికి వస్తే అధికారులకు వ్రాస్తున్నాము. కానీ ఏక్షను లేకుండా ఉంటున్నది. దొంగ సర్టిఫికేట్ల విషయం బయటపడగానే వారు పారిపోతున్నారు. కనుక ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలి. 5-00 p. m.

శ్రీ జి. నర్సయ్య (ఎల్లందు):– అధ్యక్షా, ఇంతకు ముందు ఈ గిరిజన సంక్షేమం, హరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం డిమాండుల మీద గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడటం జరిగింది. దీనిబట్టి చూస్తే గతం కంటే ఈ సారి ఎక్కువే కేటాయించాము ఈ సంక్షేమాలకు అని చెప్పారు. ఎంత ఎక్కువ బడ్జెటు కేటాయిస్తే అంత కాస్టు పెరుగుతుందనేది దృష్టిలో పెట్టుకోవాలి. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ఏ మేరకు ఈ విధానం ప్రజలకు అనుకూలంగా ఉంటుంది పరిశీలించాలి. గిరిజన డిమాండులో ఈ సంవత్సరం అంకెలలో మార్పు కనిపించినా, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అన్నట్లుగానే ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెసు పరిపాలన చేసినా, ఆ తర్వాత కొన్ని సంవత్సరాలుగా తెలుగు దేశం పరిపాలిస్తున్నా గిరిజనుల కోసం ఇది చేస్తున్నాం, అది చేస్తున్నాం అని చెప్పడం తప్ప వారికి మేలు ఏమీ జరగడం లేదు. జిల్లాలలోకి వెళ్లినప్పుడు – ఆ జిల్లాలలో ఉన్న ఆరోగ్య పరిస్థితి చూసినప్పుడు – గ్రామాలలో ఆరోగ్య పరిస్థితి చూసినప్పుడు – జిల్లాలలోనే సరైన సౌకర్యాలు లేవు – గ్రామాలలో అసలు లేవు. [illegible] హెడ్‌క్వార్టర్సులో

డాక్టర్సు వారి హక్కు కోసం అలజడి చేస్తూ తిరుగుతూంటారు తప్ప విధులకు సక్రమంగా హాజరవ్వరు. మా గుండాల మండలంలో ఆస్పత్రి తెరిచారు గానీ డాక్టర్సు ఎప్పుడు సమ్మె చేస్తూ ఉంటారు. వాళ్ళు అక్కడికి రావడానికి పోడానికి సౌకర్యాలు లేకపోవడంవల్ల వారు విధులకు రావడం లేదు. అక్కడ గిరిజనుల సంగతి ఏమిటి? ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలుగు దేశం కార్యకర్తలు, కాంగ్రెసు కార్యకర్తలు పనిచేస్తున్నారు. రెండు పార్టీల కార్యకర్తలు ఉండి వారి ఆరోగ్యం విషయం ఏమైనా పట్టించుకున్నారా? ఎవరైనా ఉంటే— సి. పి. ఐ. ఎమ్. ఎల్. నక్సలైట్ కార్యకర్తలు చేస్తున్నారు. గిరిజనులకు ఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా వారిని అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు — రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు. వారు ఈనాడు దోపిడీకి గురవుతున్నారు. గిరిజన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. ఐ. టి. డి. ఏ. ప్రత్యేకంగా గిరిజనుల కోసం ఉంది. అది ఎట్లా పనిచేస్తున్నది పరిశీలిస్తే — గిరిజనులకోసం కమ్యూనిటీ వెల్స్, స్కూల్సు ఏర్పాటు చేయాలని పథకాలు ఉన్నాయి. సత్తుపల్లి, ఇల్లెందు, అశ్వారావుపేట లాంటి మారుమూల గ్రామాలలో స్కూల్సు లేవు, ఉపాధ్యాయులు లేరు, ఉన్నా వారు హాజరు కారు. ఎందుకు రారంటే వారికి సరైన రవాణా సౌకర్యాలు లేవు. వారు తాలూకా, జిల్లా హెడ్‌క్వార్టర్సులో ఉంటూ జీతాలు తీసుకుంటున్నారు. గిరిజనులకోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఏమిటి? ఆ సౌకర్యాలు ఏ మేరకు తీరుతున్నాయి చూస్తే — గిరిజనులు అడవులలో పుట్టి, పెరిగి, అక్కడే నివసిస్తూ అడవి సంపదను అమ్ముకుని బ్రతుకుతున్నారు. గిరిజన కోపరేటివ్ సొసైటీలు తెరిచారు. ఆ అటవీ సంపదను — ఇప్పగింజలు, బంక, చీపుర్లు, సులక మొదలైన వాటిని వారికి అమ్ముతూ ఉంటారు. వారిని దళారుల కంటే ఎక్కువగా దోచుకుంటే ప్రభుత్వం ఇంతే ఇవ్వమంది అని కార్పొరేషన్ వారు అంటున్నారు.

ఆ ప్రకారం దళారీలు దోపిడీ చేస్తున్నారా? గవర్నమెంటు నిర్వహించిన సొసైటీలు దోపిడీ చేస్తున్నాయా? అంటే యిది గిరిజనులకు వ్యతిరేకం చేసే కార్యక్రమాలు తప్ప గిరిజనులను బాగు చేయడానికి చేసే ఒక మాట కూడా చెప్పడం లేదు. అందువల్ల గిరిజనులకు న్యాయం జరగాలి. వారి యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలి కనుక తీసుకొని వస్తున్నాను. ఇక హాస్టల్స్‌కు యెక్కువగానే కేటాయించినారు. బాగానే ఉంది. కాని హాస్టల్స్‌లో విద్యార్థులు చదువుకునే పరిస్థితి చూస్తే అక్కడెప్పుడూ టీచర్స్ గైరహాజరవుతారు. అక్కడ వార్డెను వండి పెట్టించడానికి ఉంటారు. ఆ వంట కూడా యెట్లా ఉంటుంది అంటే మన గౌరవ సభ్యులు శ్రీ బుజ్జిగారు చెప్పినట్లు పుచ్చుపోయిన సవ్వ వండిపెడుతూ దానిని అతిపలచగా చేసి ఆ విద్యార్థుల ముఖాన పడవేస్తారు. ఆ విధంగా హాస్టల్స్ కొనసాగుతున్నాయి. దీనిని నిర్దిష్టంగా పరిశీలన చేసి వారి మీద క్రమశిక్షణా చర్య తీసుకోవడానికి అధికారులను నియమించి వాటిని మంచి

పద్ధతిలో నడిపించేటట్లు చూడాలి. గిరిజనులకు పట్టాలు యివ్వాలని విజ్ఞప్తి చేసినాను. అసలు వారికి పట్టాలు యివ్వడం పోయి వారికి హక్కులు కల్పించకపోవడం పోయి అక్కడ టేకు చెట్లు, సర్వీచెట్లు, జమాయిల్ చెట్లు వేసుకోమని అంటున్నారు. గిరిజనులు వ్యవసాయం చేసుకోవడానికి వీలులేని పరిస్థితిలో వారు అడవులు పోడు పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. వారు అడవులలో ఉండి యిళ్లు కట్టుకోవడానికి, వ్యవసాయం చేసుకోవడానికి అడవిని సేద్యం చేసుకుంటే వారు అడవిని నాశనం చేస్తున్నారని నానా యిబ్బందులు పెడుతున్నారు. కాని ఆ విధంగా బాధలు పెట్టే అధికార్ల మీద యే విధమైన చర్యలు తీసుకోబోతున్నారో అర్థం కావడం లేదు. అట్లాగే వారికి సర్వీచెట్లు జమాయిల్ చెట్లు, పెట్టుకునే కార్యక్రమం కన్నా వారక్కడ పంటలు పండించుకోవడానికి లోన్ యిప్పించి వ్యవసాయం చేసుకొనే పద్ధతిని ప్రోత్సహించండి. అట్లాగే యీనాడు మరొక పరిస్థితి యేమిటంటే వారు గిరిజనులు నక్సలైట్స్‌కు ఆశ్రయం యిస్తున్నారనే పేరుతో వారి గ్రామాలు తగులబెడుతున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో, అట్లాగే మైదానులో లంబాడీలు కట్టుకున్న యిళ్లు వారి గ్రామాలు తగులబెట్టినారు. ఆ గిరిజనులు నక్సలైట్స్‌కు యెందుకు ఆశ్రయం యిస్తున్నారో, నక్సలైట్స్‌కు, గిరిజనులకు సంబంధం యేమి ఉందనేది దానిని పరిశీలన చేయవలసిన అవసరం లేదా? వారికి వీరికి ఉన్న లింక్స్‌ను విడదీయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది తప్ప వారి సమస్యలను తీర్చడానికి కృషి చేయడం లేదని, వారి సమస్యలను తీర్చడానికి కృషి చేయాలని కోరుతున్నాను. అట్లాగే యీనాడు ఉన్నటువంటి యీ భూసంస్కరణలు కచ్చితమైన పద్ధతులలో అమలు చేసి యీ గిరిజనులకు భూమి మీద హక్కు కల్పించాలి. ఇకపోతే యీనాడు ఉన్నటువంటి సీలింగ్ చట్టం మా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్నారు. అది గిరిజనులు దగ్గర ఉన్న భూమి అది యేనాటి నుంచియో పట్టేదారు దగ్గర ఉన్న భూమిని వెకేట్ చేయకుండా అట్లాగే ఉంది గవర్నమెంటు యీనాడు గిరిజనులు దగ్గర ఉన్న ఆ భూమిని సీలింగ్‌లో తీసుకొని వారికి యిబ్బంది కల్గించడం జరుగుతోంది. ఇదేమిటని అంటే మాకు గవర్నమెంటు ఆర్డరు వచ్చింది, పట్టేదార్ల భూమిని తీసుకుంటున్నాము, యీ భూమి అంతా ఫలానా పట్టేదార్లది అని చెబుతున్నారు. అయితే ఆ పట్టేదారి దగ్గర నుంచి ఉన్నటువంటి మిగులు భూమిని తీసుకోవడం పోయి గిరిజనులు సేద్యం చేసుకుంటున్న భూమిని తీసుకుంటున్నారు. వాస్తవానికి 20, 30 సంవత్సరముల నుంచి గిరిజనులు సేద్యం చేసుకుంటున్న భూమి ఆ పట్టేదారు పేరుతో యెందుకు ఉంది అంటే అప్పటి నుంచి యిప్పటిదాకా ప్రభుత్వం కాని, ఆ పట్టేదార్లు కాని అవలంబించేటటువంటి పద్ధతి యీనాడు యీ గిరిజనులకు హక్కులు లేకుండా సృష్టించి యివ్వడు దానిని సీలింగులో తీసుకోవడం యివన్నీ జాగ్రత్తగా పరిశీలించి ఆ గిరిజనులకు న్యాయం జరిగేటట్లు

చూడాలి. ఈ పట్టేదార్ల దగ్గర యింకా మిగులు భూములు ఉన్నాయి. అవన్నీ మీరా పేద ప్రజలకు పంచి యివన్నీ నిర్దుష్టమైన పద్ధతులలో జాగ్రత్తగా చూసి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :— చాలా సంతోషం. బి.సి.కి సంబంధించిన సంక్షేమ డిమాండు పైన కాని శిశు సంక్షేమానికి సంబంధించిన డిమాండుపైన కాని ఈ డిమాండ్స్‌పైన ట్రెజరీ బెంచెస్ నుంచి మాట్లాడుతూ చాలావరకు స్కీములు తెలుగు దేశం ప్రభుత్వ అమలు చేసింది అనకుండా చాలావరకు అమలు మొదలు పెట్టిందని కాని యేమీ అమలు జరగడం లేనందుకు అభినందిస్తున్నాను. స్కీములన్నీ పెట్టి ఒకటి కూడా అమలు కావడం లేదని అన్నందుకు యింతకన్నా సంతోషదాయకంకన్నా మరొకటి లేదు. ఈ స్కీములలో చాలావరకు చెప్పినారు. ఏ స్కీము ఈ 20 సూత్రాల పథకాన్ని అధిగమించి లేదు. ఒకటి క్రొత్తగా పెట్టింది లేదు. దీనిలో బి. సి. రిజర్వేషను ఒకటి. మండలాల ఎన్నికలలో వుమెన్‌కు రిజర్వేషను పెట్టినారు. దానిని అభినందిస్తున్నాను. కాని 1947 తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం 35 సంవత్సరముల తర్వాత యేమి చేసింది ? సాంఘిక సంక్షేమం మీద యేమి చేసిందని అన్నవారు జాగీర్ అడ్మినిస్ట్రేషన్, వతందారీ అడ్మినిస్ట్రేషన్, యివన్నీ అబాలిష్ చేసుకుంటూ వచ్చిన స్కీములలో, ఆ ప్రభుత్వం యేమి చేసిందని అంటున్నారు. వీరి సంతోషం యేమిటంటె విలేజి ఆఫీసర్స్‌ను తీసివేసినామని సంతోషం తప్ప వీరు రెండు స్కీములలో తమ ప్రభుత్వం దీనిలో ఈ రెండు సంవత్సరాలలో బాగా చేసిందని అంటున్నారు. దీనిలో కూడా వెనుకబడిన ప్రాంతాలలో హరిజనులకు, గిరిజనులకు యే సంక్షేమం అందుతున్నదని అడుగుతున్నాను. ఎన్.టి స్టేట్‌లెవెల్‌లో శ్రీకాకుళం, భద్రాచలంలో అట్లాగే కరీంనగర్ జిల్లాలో మంథెనలో మహదేవపూర్ గ్రామములో యెక్కువగా ఉన్నారు. ఆ ప్రాంతాలలో ట్రయిబల్స్ 1947 కు పూర్వం యెట్లా ఉన్నారో 1983 నుంచి 1987 వరకు మీరు వచ్చినారని కాదు యిప్పుడు కూడా అదే పద్ధతిలో ఉన్నారు. కారణం యేమిటంటె రోడ్లు సౌకర్యం యివ్వలేదు. ట్రయిబల్ ఏజన్సీ యేరియా కూడా డిక్లేర్ చేయడానికి కూడా సిద్ధంగా లేరు. మాడా స్కీములు ఆ ప్రభుత్వం పెట్టినా 4 పైసలు యెక్కువ చేయకుండా ఆ స్కీమ్స్ నడుపు తున్నందుకు కాంగ్రెసు ప్రభుత్వాన్ని అభినందించాలి. వెనుకబడిన ప్రాంతాల వరకు సహాయం జరగలేదని. అంటే యే పెద్దలయితే గిరిజనులలో, హరిజనులలో ఐ. ఏ. ఎస్ ఆఫీసర్స్‌గా లేక ఎం. ఎల్. ఏ లుగా వున్న పిల్లలకు సౌకర్యాలు తప్ప యెక్కడయినా వెనుకబడిన హరిజనులకు, గిరిజనుల పిల్లలకు సౌకర్యం జరగలేదు. వెనుకబడిన వారు వెనుకబడినవారుగానే ఉంటున్నారు. ఈ సాంఘిక సంక్షేమ శాఖలో యేదో ఓట్ల కోసం పెట్టినామనేది కాకుండా యిది అమలు జరుపుతున్నామని పదిపైసలు యిచ్చినా వారు సంతోషపడతారు. ఎంత బడ్జెటు కట్ చేసినారో చూడండి. వుమెన్ చైల్డ్ వెల్‌ఫేర్‌కు రూ. 39 కోట్లు యిస్తే కేంద్రప్రభుత్వం రూ. 18·05 కోట్లు యిచ్చింది. ఇంత

కుదింపు చేసిన బడ్జెటును పెట్టి, యింత పెద్ద సంక్షేమ స్కీము పెట్టినామని అంగన్ వాడి స్కీము స్త్రీ సంక్షేమంలో, చైల్డ్ వెల్ ఫేర్‌లో పెట్టుకొని దీనికి రూ. 39 కోట్లు పెట్టి రూ. 18 05 కోట్లు కేంద్రం నుంచి తెచ్చుకొని బాగా చేస్తున్నామని అంటు న్నారు. సగానికి సగం కేంద్రం యిస్తున్నది: మనము యెంతో చేస్తున్నామంటు న్నాము. ఏ స్కీము అయినా వెనుకబడిన ప్రాంతాలలో అక్కడ హరిజనులకు, గిరిజను లకు పేదవారికి సంక్షేమ కార్యక్రమం సరిగా జరుగుతోందా అని చూస్తే అంగనవాడీ యే స్కీము అయితే స్త్రీ సంక్షేమంలో ఉన్నదో అది వృధాగా జరుగుతున్నట్లు కనపడు తోంది. అట్లా జరగకుండా చూడాలి. వెనుకబడిన వర్గాల వారికి యీ సంక్షేమ పథకాలు అందుబాటులో ఉండాలని తగిన కృషి చేయాలని కోరుతూ సెలవు తీసుకుం టున్నాను.

Mrs. Marjorie M. Godfrey (Nominated):—Chairman, Sir, I just want to say a few words about the Government Hostels. The Government hostels in the State are in a deplorable condition. Buildings are very old and dilapidated. Other amenities like toilets are very bad. The food that is served in these hostels, I had an occasion to visit a few of them, is equivalent to the food the beggers are eating on the road. The grant that is being given is for 50 to 100 students, but we see scarcely 20 to 25 students there. I had an occasion to visit one hostel where we could not find a single boy in the hostel and they had to call the boys from the streets. This is the condition of the Government hostels and I do not know where the money is going. It is going through the drain or into the pocket of somebody alse and the poor children are not being benefitted.

Sir, the voluntary organisations are willing to serve, but they are deprived of the Government aid. Many of our voluntary organisations are doing very good work and the Boys Town Hostel in Falukhnama is one of them. They are catering primarily to the needs of S.C. and S.T. boys. Now they are not getting grant from three years. These poor boys are languishing there. Of course, the Brothers are trying to get money from all sources, but they are unable to admit many S.C. and S.T. students. I request the Government to go into the working of these hostels and find out which of them is really doing service to the children. I think these hostels should be brought up as an example to the other hostels so that they can understand where they are lagging behind. I suggest that a few hostels should be selected and they should be focussed. When I saw how these children are fed, there was really tears in my eyes. There are eight to ten boys. There was some rice and a little dal put in a leaf. I felt like crying and walked out. This is the way the Government hostels are treating our children. They are the children of our State and it is our duty to look after these children. I request the Government to take some action and see that the Government hostels are maintained well. I also request the Government to help other voluntary organisation who are working for this purpose.

Sir, the Government has brought out a new policy. We have many conversions from the S.Cs. and they do not get the same benefit as the Scheduled Castes. Conversion from one religion to the other is a matter

in between that man and the God and I don't think that takes away the stigma of caste. They belong to the same caste. I request the Government to give the same privileges at least for another ten years so that they can come up.

Now, I come to the schools. I don't think it comes under Social Welfare, but many of the school buildings are very old and in a bad condition. I request the Government to take some action and see that these buildings are also brought under the control of the Government. I have always been saying that the Government should construct buildings with its funds so that the children will be secure and have all amenities like toilets, water supply, electricity, etc. Thank you.

శ్రీ పి రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేరు కవరు అయిన అన్ని సంస్థలకు సంబంధించిన హాస్టల్సు విషయంలో అక్కడ జరిగే విద్యా సౌకర్యాలు, రిజల్ట్సు గురించి మాత్రమే నేను చెప్పదలచుకొన్నాను. ఈ మధ్యన శాసనసభ్యులతో కూడిన ఆర్. డి. ఒ. లెవలులో ఒక కమిటీ వేశారు. హాస్టలు ఎడ్మిషన్సు విషయంలో ఈ సంస్థ చూసినది. మెదక్ జిల్లాకు సంబంధించి రెండు సంవత్సరాల విషయంలో సమీక్ష జరిగినప్పుడు 80 శాతము హాస్టల్సులో జీరో రిజల్ట్సు వచ్చినవి. 20 శాతము హాస్టల్సు విషయములో 15% రిజల్ట్సు వున్నవి చాలామంది గౌరవసభ్యులు ఈ వ్యవస్థ ఫండ్సు గురించి చెప్పినారు. రిజల్ట్సు విషయంలో చూసినప్పుడు చాలామంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్న సంగతి వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వము గమనించాలని కోరుతున్నాను. మెరిట్ మీద ఎవరు పాసు కావడం లేదనే విషయం ప్రభుత్వము సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. గవర్నమెంటు మెషినరీ దీని విషయంలో ఫర్‌స్యూ చేసి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్సు మీద వీరి చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి అందుకొరకు మీరు ఏమి ఏర్పాట్లు చేస్తున్నారనే విషయం, రిజల్ట్సు బాగా రావడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకోబోతున్నదో మినిష్టర్సు తమ తమ రిప్లయిస్‌లో చెప్పితే బాగుంటుందని ఆ విధంగా చెప్పాలని కోరుతున్నాను. హైస్కూల్సులో పిల్లల ఎటెండెన్సు ఒక్కసారి రేండమ్ చెక్‌గా తీసుకొని చూసినాము. ఎటెండెన్సు విషయంలో చూసినట్లయితే బోర్డర్సు విషయంలో ప్రయిమరీ నుంచి 100 పర్సెంటు అటెండెన్సు ఉండగా హైస్కూలు కాలేజి స్థాయి వచ్చేసరికి అది 2 పర్సెంటు మాత్రమే ఎటెండెన్సు ఉంటున్నది. కాలేజీ స్థాయి వరకు చూసేటప్పటికి 2 పర్సెంటు మాత్రమే ఎటెండెన్సు ఉంటుంది. యిది చాలా శోచనీయం. హాస్టల్సులో ఫెసిలిటీస్ ఉన్నప్పుడు ఆ విధముగా డ్రాప్ అవుట్స్ ఉండడానికి వీలు లేదు. మీరు చేశారా, మేము చేస్తున్నామా అనే తగాదా వదలిపెట్టండి. వారి గురించి చాలా ప్రజా ధనము ఖర్చు పెడుతున్నాము. ప్రజా ధనము నుంచి చాలా మంచి పర్సెంటేజి ఖర్చు పెడుతున్నాము. పూర్తిగా దీని పట్ల ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీని విషయంలో ఏ పార్టీకి బేదాభిప్రాయము ఉండడానికి వీలు లేదు. అది జరగడం లేదని మనవి చేస్తున్నాను. ఒక మినిష్టరు ఉండే ఈ శాఖకు నలుగురు మంత్రులు

తయారయ్యారు. చాలా ఎనర్జిటిక్‌గా మినిష్టర్సు కనపడుతున్నారు. హాస్టల్సు విషయంలో అక్కడ జరిగే విషయాలు చూసి ఆన్ ది స్పాట్ చెక్‌చేసి అక్కడ జరుగు తున్న విషయాలు మాకు చెప్పండి. మేముస్టార్టుచే శాఖ మీరు వాటి పునాదులు పెంచ డానికి ప్రయత్నం చేయండి. విమర్శలు చేయకుండా అక్కడ పరిస్థితులు చక్క బరచాలి రిజల్ట్సు పర్సంటేజి పెంచే అవకాశం కల్పించాలి అని చెప్పక తప్పదు. యిటువంటి సౌకర్యాలు ముందు ముందు ఆపవలసి వస్తుంది ఆర్థిక పరిస్థితినిబట్టి వారి సరిస్థితి బాగు అయితే ఆపవలసి వస్తుంది. దానిని ఇంప్రూవ్ చేయండి. సౌకర్యాలు ఉంటున్నవి. స్పీడు చాలా అవసరం. క్రిస్టియన్ మెషినరీ స్కూల్సులో విద్యార్థుల మీద ఏమీ ఖర్చు పెట్టరు. బియ్యం బదులు గంజి, రొట్టె బదులు అంబలి యిస్తారు. అక్కడ పిల్లలు బాగా చదువుకుని పరిజ్ఞానం సంపాదించుకుని బాగా మెరిట్ మార్కులతో పాసు అవుతారు, క్రీడారంగములో కూడా వారు ముందు ఉంటారు. విద్యారంగములో వారితోను మన హాస్టల్సులో ఉన్న విద్యార్థులతో పోల్చినప్పుడు చాలా వ్యత్యాసము కనపడు తున్నది. యిది చాలా విచారకరమైన బాధకరమైన విషయం అని నేను మనవి చేస్తున్నాను. ఇంప్రూవ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నదో రిజల్ట్సు పెంచడానికి మంత్రి గారు తమ సమాధానములో చెప్పవలసిందిగా కోరుతున్నాను. డ్రాపవుట్స్, ఫెయిల్యూర్ శాతం మీ దగ్గర సమాచారముంటే పోయిన సంవత్సరం జూన్ రిజల్టు శాతం చెబితే దానికి సరియైన మార్గం చెబుతాము. తమరికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ రెండు విషయాలు చాలా సీరియస్‌గా చెప్పాను. దీనిపై కాన్‌సెంట్రేట్ చేసి, దీన్ని అభివృద్ధి చేయాలని నేను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:—అధ్యక్షా, ఈ సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్సు గత రెండు రోజులుగా మాట్లాడుతున్నారు. ప్రసాదంలా పంచి పెట్టిన ఈ లెక్కలు మరల మరల చెప్పకుండా, ముఖ్యంగా మన బి. సి. వెల్‌ఫేర్, రిజర్వేషన్ గురించి కొన్ని మనవి చేస్తున్నాను. ఈ స్టేట్‌లో బి. సి రిజర్వేషన్ పేరు వింటేనే అది అవహేళన చేసినట్లుగా ఉంది. మురళీధరరావు గారి సిఫారసులను సభ ముందు పెట్టి రెండు గంటలో నాలుగు గంటలో చర్చిస్తారని అనుకొన్నాము. ఆ సిఫారసులను ఇంప్లిమెంట్ చేస్తామని ఎంతో పబ్లిసిటీ యిచ్చి, చివరకు డిస్కషన్ కూడా చేయకుండానే. వెంటనే 40 శాతం ఏదో రిజర్వేషన్ అనిచెప్పి మీరు ప్రకటించారు. కోర్టుకు సరియైన స్టాటిస్టిక్స్ యివ్వకుండా కోర్టు అడిషనల్ జనరల్‌కు సరిగ్గా అతన్ని మాట్లాడనియ్యకుండా, ఈ ప్రభుత్వము అతనిపై ఒత్తిడి తీసుకొని వచ్చింది. అందువల్లనే కోర్టు కొట్టివేసిన సంగతి మనకందరకు తెలుసు. నిజంగా ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే, సరియైన స్టాటిస్టిక్స్ హైకోర్టుకు వెళ్లేవి. మద్రాసులో 10 సంవత్సరాల నుండి అక్కడ 45–50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. సుప్రీం కోర్టుకు పోయినా, ఇంతవరకు స్టే దొరకలేదు. దురదృష్టవశాత్తు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వము వారు చూపిన నాయకులే యాంటీ రిజర్వేషన్

5-30 p. m.

ప్రోత్సహించగా, మరి కొందరు పో రిజర్వేషన్‌ను ప్రోత్సహించారు. దీనివల్ల తగాదా తీసుకొని వచ్చారుతప్ప, పరిష్కార మార్గం గురించి తీసుకొని రాలేదు. ఇకపోతే హైకోర్టు కొట్టి వేసిన తరువాత బి. సి. రిజర్వేషన్ సరిగ్గా అమలు చేస్తామని, సుప్రీం కోర్టుకు ఎపీలుకు వెళ్లేవారు. ఆ కార్యక్రమం కూడా చేయలేదు. ప్రకటించారు కూడా. మరల కొత్త కమీషన్ వస్తుందని చెప్పి మూలకు పెట్టి పూర్తిగా బి. సి. అనే పదాన్ని వెనక్కి పెట్టడంవల్ల మాకు తలఒంపులు తెచ్చిందని నా ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. మండల్ ఎలెక్షన్స్‌లో రిజర్వేషన్ బాగానే చేశారు. కోపరేటివ్స్‌కు వచ్చే సరికి, రిజర్వేషన్ పెట్టలేదు. గత ప్రభుత్వంలో వున్న ముఖ్యమంత్రిగాని వారు ఏ కులం వారయినాగాని మేము బి. సి. రిజర్వేషన్ కొరకు కొట్లాడే వాళ్లము. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అక్కడ బి. సి. కాన్ఫరెన్స్ జరిపి, జిల్లాలో వున్న అక్కడి వారియొక్క బాధలు తెలుసుకొని అందరికి డెలిగేషన్ జరిపి. సమస్యలను సభ ముందు పెట్టడానికి ప్రయత్నం చేశాము. కనీసం ఆ ప్రభుత్వాలు మాకు భయపడియో, లేక అపవాదాలకు భయపడో కొంత ఇంపార్టెన్స్ యిచ్చేవారు. ఈ ప్రభుత్వము చూస్తూ వుంటే, ఇక్కడ బి. సి. వారు ఆ బెంచేస్‌లో తక్కువగా వున్నట్లు కనిపిస్తుంది. వున్నవారు కూడా మాట్లాడలేకపోతున్నట్లు కనిపిస్తున్నది. నేను ఈ ప్రభుత్వాన్ని క్రిటిసయిజు చేయటం లేదు. క్యాబినెట్‌లో 16 లో ఒకరు మాత్రమే వున్నారు. వారిని కూడా ఎపుడు తీసుకొన్నారో తెలియదు. కార్పొరేషన్స్‌లో 40–50 వరకుంటే, ఎంతవరకు బి. సి. ఆఫీసర్లున్నారో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎంతసేపూ చాకలి వారికి బట్టలు మంగలి వారికి దుకాణాలు, మరొకరికి గొర్లు, బర్రెలు ఇవన్ని కాకుండా, మాకు కూడా సోషల్ స్టేటస్ పెంచాలి, ఈ సమాజంలో ఒక స్థానం వుంది అనే ఆలోచన చేయవలసిన అవసరం మనకుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో కూడా మేమందరం ఈ విధంగానే పోరాటం సలిపాము. ఇప్పటికీ అదే చేస్తున్నాను.

ఈ రాష్ట్రములో బి. సి. ఆఫీసర్లు, ఐ. ఎ. ఏస్., ఐ. పి. ఎస్. కాడర్లోనివారు చాలాతక్కువగా వున్నారు. వున్నతమైన పదవులలో తక్కువ మంది వున్నారు. ఎంత మంది వైస్ ఛాన్సెలర్స్ వున్నారు? బి. సి. లు ఎంత వెనక్కి పోయారో మనకు తెలుసు.

ఎ. సి. బి. రైడ్స్ చూస్తే, గత నాలుగు సంవత్సరాల కాలంలో 80 శాతం వీకర్ సెక్షన్ ఆఫీసర్ల మీదనే జరిగాయి. ప్రమోషన్‌కు దగ్గరగా వున్నవారిపైననె రైడ్స్ జరిగాయి. తక్కువ శాతంలో 10–20 శాతంలో ఫార్వర్డ్ కులాల వారిపై ఎ. సి బి. రైడ్స్ జరిగాయి. అయితే వారు తిరిగి రీయిన్‌స్టేట్ అయ్యాటు. వీళ్ళు కాలేదు. ముఖ్యంగా మహబూబునగరు జిల్లాలో 10 మంది పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్లు హరిజన బి. సి. లు మాత్రమే సస్పెండు అయ్యారు. ఒక స్మగ్లర్‌ను, బ్లాక్‌మెయిల్‌ను ఎవరో ఇచ్చిన కంప్లయింట్ మీదనే సస్పెండు చేశారు. ఇది పెద్ద [illegible] కాదు.

ఎడ్యుకేషన్ విషయం చూస్తే, గత అనేక సంవత్సరాలనుండి కోట్లాది రూపాయలను ఈ ప్రభుత్వము హరిజనులకు, బి. సి. లకు ఖర్చు చేస్తున్నది. ఎంతవరకు విద్యను మనం పెంచగలిగాము? గ్రామాల్లో హరిజన హాస్టళ్లకుగాని, స్కూళ్లకుగాని పోతే, వెంటనే కనబడేది, వీరు హరిజనులు, వీరు గిరిజనులు, వీరు బి. సి. లు అన్నట్లుగా కనబడుతున్నది. మెయింటెనెన్స్ ఏమీ బాగులేదు. గ్రామాల్లో టీచర్లు విద్యార్థుల చదువుపై ఏమీ శ్రద్ధ చూపడం లేదు. అక్కడ వ్యవసాయాన్ని చేసుకొంటూ పూర్తిగా విద్యా వ్యవస్థను పాడు చేస్తున్నారు. స్కూల్సు విషయం చూస్తే, ఉదాహరణకు—మిషనరీ స్కూలుకుగాని, కాన్వెంట్ స్కూలుకు గాని పోండి. అక్కడి విద్యార్థులు క్రమశిక్షణ ఏమి? ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ ఏమి? వారు ఏ విధంగా చదువు నేర్చుకొంటున్నారు? వారి ఫండ్సు ఎంత? మన ఫండ్సు ఎంత? రెండింటికి తేడా పెద్దగా లేదు. మన హాస్టల్సుకు పోతే అక్కడి క్రమశిక్షణ లేకుండా హరిజనుల మాదిరి, పూర్తిగా వాళ్ల పరిస్థితి చాలా అన్యాయంగా వుంది. దీనాతిదీనంగా వుంది. వాళ్లకు వచ్చే ఫండ్సు అక్కడి కుక్స్, ప్యూన్స్, వార్డన్స్, సోషల్ వెల్‌ఫేర్ అసిస్టెంట్స్, ఆఫీసర్సు తింటున్నారు. ఆ కరప్షన్‌ను ఆపాలి. దాన్ని మార్చకపోతే, బలహీనవర్గాల కోసం ఖర్చుచేసే కోట్లాది రూపాయలు వేస్టే అవుతుంది. వాళ్లకు చదువు చెప్పించలేము. హాస్టళ్లను తగ్గించి, రెసిడెన్షియల్ స్కూళ్లను ఎక్కువ చేస్తే పిల్లలలో విద్య పెరుగుతుంది. తత్ఫలితంగా క్రమశిక్షణ పెరుగుతుంది. హాస్టల్సులో సీట్లు పెంచాలి. ఈ మధ్య నేను హాస్టల్ సెలక్షన్ కమిటీలో చూశాను. హాస్టలులో పది సీట్లు ఉంటే 200 అప్లికేషన్సు ఉన్నాయి. చాలామందికి దొరకడం లేదు. కాబట్టి హాస్టలు సీట్లు రెండింతలుగా పెంచాలి. ఇక అన్ ఎంప్లాయిమెంటు విషయం చూస్తే కొన్ని లక్షలమంది ఈ రోజు బ్యాక్‌వర్డ్ క్లాసువారు ఎంప్లాయిమెంటు లేక రోడ్లపై తిరుగుతున్నారు. వాళ్లందరకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని నేను అనుకోవడం లేదు. రోజు రోజుకి ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో పేర్లు ఎన్‌రోల్ అవుతాయి తప్ప ఎంతమందికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి అని మనం ఆలోచన చేస్తే పర్సంటేజి చాలా తక్కువగా ఉంది. కనీసం వారికి స్వయం ఉపాధి పథకాల క్రింద ఏదైనా ఏర్పాటు చేస్తారా అంటే వాళ్లకు 20, 25 వేలు రూపాయలు ఈ మధ్య ఇస్తున్నారు. కాని అది చాలదు. నేను ఈ మధ్య హవుస్ కమిటీలో వైజాగు పోయినప్పుడు అక్కడ ప్రాజెక్టు ఆఫీసరు ఒక పథకం చెప్పాడు. ఎస్. ఎస్. సి. పాస్ అయిన స్టూడెంట్సుకి ట్రయినింగు ఇచ్చి వారికి 4 వేల రూపాయలు లోను ఇస్తున్నాము అన్నారు. అదికూడా సెక్యూరిటీపైన. అధ్యక్షా, మీరు ఆలోచన చేయండి నాలుగు వేలు తీసుకుని ఏమి చేస్తాడు? పాన్ డబ్బానా, లేక రిక్షా త్రొక్కుకోవాలా. లేకపోతే వారు ఇంకా అన్యాయమైన పరిస్థితిలో బ్రతకాలనా? కనీసం ఒక గ్రాడ్యుయేటుకి ఒక లక్ష రూపాయలు అయినా ఏ సెక్యూరిటీ లేకుండా ఇచ్చి ఒక ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తే బ్యాంకుద్వారా గాని ఫైనాన్సు కార్పోరేషన్ ద్వారా గాని ఎరేంజి చేస్తే తప్ప కొంత అయినా [illegible] బాగుపడగు అన్న విషయాన్ని

మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మార్జిన్ మనీ ఐదు వేలు ఇస్తున్నారు 20 వేలకు. 20 వేల రూపాయలతో ఏమిచేస్తాడు? ఎన్ని సంవత్సరాలకు పైకి వస్తాడు? అన్ ఎంప్లాయిమెంటు ప్రొబ్లెమ్ పోగొట్టాలి అంటే వారికి ఏ సెక్యూరిటీ లేకుండా సర్టిఫికేట్ బేస్ చేసుకుని లక్షకుపైన ఇవ్వడానికి తప్పనిసరిగా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. లేకపోతే పేదవారు మరీ పేదవారు అయిపోతారని విజ్ఞప్తి చేస్తున్నాను. టెక్నికల్ స్కూల్సు ఎక్కువగా పెట్టి ఏర్పాటు చేయాలి. టెక్నికల్‌గా మనం ఎక్కువగా ఎన్‌కరేజి చేయవలసిన అవసరం ఉంది. అగ్రికల్చరును ఒకసారి చూస్తే నామినల్‌గా లోన్సు ఇస్తున్నారు. సబ్సిడీలు ఇస్తున్నారు. కాని వెనకాల మనం అవి ఎంతవరకు అమలు అయ్యాయి అని సమీక్షించడంలేదు. ఫాలో అప్ ఏక్షన్ లేదు. ఎంత దుర్వినియోగం అవుతున్నది ఎంత సద్వినియోగం అవుతున్నది ఆలోచన చేసే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. అది కూడా ఆలోచన చేయాలి. నేను ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. నా కాన్‌స్టిట్యుయన్సీలో కొన్ని వాలంటరీ ఆర్గనైజేషన్సు పని చేస్తున్నాయి. వాటిలో ఎవేర్ అని ఒకటి. ఆ మధ్యన దీని విషయం ఎసంబ్లీలో కూడా వచ్చింది. వారు కొన్ని కోట్ల రూపాయలు మా కాన్‌స్టిట్యుయన్సీలో ఇచ్చారు. హరిజనులకు గిరిజనులకు ఎడ్యుకేషన్‌కి ఎన్‌కరేజి చేస్తున్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. బావులు అవి ఇచ్చిన తరువాత వెంటబడి వారు ఏ విధంగా పని చేస్తున్నారు అని చూస్తూ ఆర్థికంగా వాళ్లను డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మరి మనం ఈ రోజున ఎంత మంది ఆఫీసర్లను ప్రభుత్వం అప్పాయింటు చేసినా ఆ విధంగా చూడడం లేదు. ఎంత మంది ఆఫీసర్లు నిష్పక్షపాతంగా పని చేస్తున్నారు అని చూస్తే నూటికి - 80 మంది ఆఫీసర్లకు వేస్టుగా ఈ ప్రభుత్వం జీతం ఇస్తున్నది అనుకోవచ్చు. డబ్బు సద్వినియోగం కావడంలేదు. ఇన్ని కోట్ల రూపాయలు మనం ఖర్చుపెడుతున్నాము ఏ విధంగా ఈ పేద రైతులను పైకి తీసుకురావాలి అనేది ఆలోచన చేయాలి అదేవిధంగా ఈ రాష్ట్రంలో దాదాపు 7, 8 లక్షలు గొర్రెలు మేకలమీద ఆధారపడే వారు ఉన్నారు. చాలామంది వాటిపై ఆధారపడి బ్రతికే వారు ఉన్నారు నాకు ఊలు డెవలప్‌మెంటు బోర్డు మాత్రం లేదు. ఇక్కడ ఉన్నటువంటి ఊలుఅంతా మనం హర్యానాకు పంజాబుకు ఎక్స్‌పోర్టు చేసిఅక్కడి ఫినిష్డ్ గూడ్సు ఇక్కడికి తెస్తున్నాం. గతంలో కూడా చెప్పడం జరిగింది. ఇది అక్కడికి పంపించేబదులు ఇక్కడ మనం ఊలు డెవలప్‌మెంటు బోర్డుని ఏర్పాటు చేసి ఇక్కడ కాటేజి ఇండస్ట్రీ డెవలప్ చేస్తే వాళ్లని ఎన్‌కరేజి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. హర్యానా చూస్తే బాగా చదువుకున్నవాళ్ల ఇంట్లో లేడిస్ ఈ ఇండస్ట్రీ ఊలు ఇండస్ట్రీ వారు స్వంతగా నడుపుకుంటున్నారు. మనం కూడా దానిని కాటేజి ఇండస్ట్రీగా చేస్తే అన్‌ఎంప్లాయిమెంటు ప్రొబ్లెమ్ సాల్వు అవుతుంది. ఇక హవుసింగు ప్రొబ్లెమ్. మనం ఈ రాష్ట్రంలో హవుసుసైట్సు ఇచ్చాము. ఎంత మందికి ఇచ్చాము ఎన్ని ఇళ్లు కట్టించాము అని ఆలోచన చేస్తే కనీసం 5 పర్సెంటుకి కూడా ఇవ్వలేదు. దీనిని మీరు గుర్తుంచుకోవాలి.

వీటిని ఏదో ప్రసాదంగా ఇచ్చే బదులు మాన్‌గా కొంత స్కీము అని పెట్టి దీనిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వీవర్స్ విషయంలో మాస్టర్ వీవర్స్ ధనవంతులు మాత్రమే బాగు పడుతున్నారు. వీవర్స్ కూలీలుగా ఉపయోగించుకుంటున్నారు, వీళ్లకు ఫ్రీగా కలర్స్, కాటన్ పరికరాలు చీప్‌గా ఇచ్చే ఏర్పాటు చేయాలి. ఇక విడో పెన్షన్ గురించి మేము ఇచ్చాము అని చాలా మంది చెబుతున్నారు. కాశ్మీరులో 1970 నుంచి విడో పెన్షన్ ఇస్తున్నారు. 80 రూపాయలు ఇస్తున్నారు. చిల్డ్రన్‌కి 120 రూపాయలు ఇస్తున్నారు. ఇది వీరు ఏదో కొంతమందికి ఇస్తున్నారు. ఈ పెన్షన్ ఇంకా చాల మందికి ముట్టడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి. దీనిని ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేయాలి. బోగస్ సర్టిఫికెట్స్ చాలావరకు ఉన్నాయి. ఈ విషయం ఎంతోమంది సభ్యులు సీరియస్‌గా చెప్పినప్పటికి దీనిని పట్టించుకోవడంలేదు. దీనిని అదుపు చేయాలి. బోగస్ సర్టిఫికెట్స్ విషయంలో ఇచ్చినవారిని తీసుకున్న వారిని కూడా కఠినంగా శిక్షిస్తే తప్ప ఆ విధానం ఆగదు. ఫిజికల్లీ హేండికేపుడు వాళ్లకు రిజర్వేషన్స్ చాల ప్రోబ్లెమ్స్ వచ్చాయి. ఈ విషయంలో కూడా వీరు శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గీత కార్మిక కోపరేటివ్ సొసైటీలు రద్దు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. బోగస్ సొసైటీలను తప్పితే సాధ్యమైనంత వరకు రద్దు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. మున్సిపల్ ఏరియాలో గూడా టాపర్స్ గురించి రద్దు చేయకుండా ఎన్‌కరేజి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హరిజన వెల్ఫేరుకి వస్తే హరిజనులపై ఎట్రాసిటీస్ ఎక్కువ అయినాయి, పెద్దలు చెప్పినట్లుగా ఏ ప్రభుత్వం వచ్చినా అధికారులు ఎడ్జస్టు అయిపోయి అత్యాచారాలను అరికట్టడంలేదు. పేదవారిపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. చాలా మటుకు ప్రభుత్వ అధికారులు అండదండలతో పోలీసుల అండదండలతో అత్యాచారాలు జరుగుతున్నాయి. దీనికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోతే లాభం లేదు. పదిరి కుప్పంలో జరిగాయి, కారంచేడులో జరిగాయి. కమిషన్స్ ఏర్పాటు చేశారు. ఎవరికైనా శిక్షపడిందా ? చార్జిషీటులో చాలా మందికి తప్పి పోతుంది. పెద్ద పెద్ద కేసులకు విట్‌నెస్‌లు ఎక్కడా దొరకవు. అన్ని కేసులు కొట్టి వేయబడుతున్నాయి కాబట్టి ప్రత్యేకమైన చట్టాన్ని ఏర్పాటు చేసి లీగల్ ఎయిడ్స్ కూడా కల్పిస్తే తప్ప ఇవి ఆగిపోవు. దీనిని ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో దాదాపు 30 లక్షలు చర్మకారులు ఉన్నారు. చర్మాలను ఇక్కడ నుంచి మద్రాసు వారు కొనుక్కుపోతున్నారు. వాటిని ఎక్స్‌పోర్టు చేసి 7, 8 కోట్ల రూపాయలు మన ఆంధ్రప్రదేశ్ నుంచి సంపాదిస్తున్నారు. మనకు ఇక్కడ ఉన్నది లిడ్‌కాప్ ఒకటి. ఇది నష్టాలతో ఉందని దానిని మనం క్లోజు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైండప్ చేయాలని చూస్తున్నామని తెలిసింది. డాక్టర్ శాంతప్పగారిని ఎంక్వయిరీకి వేశారు. ఆయన రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది. వారు అనేక సంవత్సరాలు లిడ్‌కాప్ అధికారిగా ఉన్నారు. ఇప్పుడు వారు మద్రాసులో ఈ ఇండస్ట్రీలో సైంటిస్టుగా ఉన్నారు. మద్రాసు ఇండస్ట్రీయొక్క ఒత్తిడితో

వారు ఆ విధంగా రిపోర్ట్సు ఇచ్చారేమో. దానిని క్లోజు చేస్తే మనకు లాభంలేదు. 30 లక్షల మంది డిపెండు అయి ఉన్నారు. దీనిని ఓపెన్ చేసే ఏర్పాటు చేయాలి. దీనిని క్లోజు చేయకుండా సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకి డైవర్టు చేసి 80 లక్షల రూపాయలు ఈ లిడ్‌కాప్ కి ఇస్తే టానింగు కొరకు మంచి జరుగుతుందని దాదాపు 400 కోట్లు రూపాయలు మనం ఫారిన్ ఎక్స్‌చేంజి తెచ్చుకునే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇపుడు హరిజనులకొరకు సి.ఐ. వెల్సు త్రవ్వడం జరుగుతున్నది. హరిజనులు బ్యాంకులనుంచి లోన్సు తీసుకుంటున్నారు. ఎంతో కష్టపడి తీసుకున్న అప్పులు తీరుస్తున్నపుడు 4 సంవత్సరాలు అయినా కాని ఆ బావులకు పంపుసెట్లకు కరెంటు యివ్వడంలేదు. కాబట్టి హరిజనులు గిరిజనులకు సంబంధించిన బావులకైనా వెంటనే కరెంటు సప్లయి చేయించాలని కోరుతున్నాను. లేకపోతే వారు ఆర్థికంగా చాలా నష్టపడతారు. ఎస్.సి.లకు సంబంధించి బోగస్ సర్టిఫికేట్లు చాలా ఎక్కువగా వస్తున్నాయి. వాటి విషయం పరిశీలించాలి. ప్రతి గ్రామంలో ఈ హరిజనులకు లాట్రిన్స్ కట్టే ఏర్పాట్లు ఈ ప్రభుత్వం చేయించాలి. ఇక వుమెన్స్ హాస్టల్సు ఎక్కువగా ఏర్పాటు చేయాలి. స్త్రీ సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం కేటాయించిన డబ్బు 3.98 లక్షలు చాలా తక్కువ మొత్తంగా మనవిచేస్తున్నాను. స్త్రీలు ఎక్కువగా చదువుకునే అవకాశం ఈ ప్రభుత్వం కలుగచేయాలి. ఎక్కువగా వుమెన్స్ హాస్టల్సు పెట్టాలి. ఈ రోజువరకూ కూడా సాంఘిక దురాచారాలు పోలేదు. ఇమీడియట్‌గా ఈ సమస్యను పరిష్కరించాలి. ఇక ఆస్తి హక్కు స్త్రీలకు యిచ్చామంటున్నారు. కాని నిరుపేదలైన కుటుంబాలలో ఉన్న స్త్రీలకు ఆస్తి హక్కు యిచ్చినా ఏమీ ప్రయోజనం ఉండదు. ఇక ట్రయిబల్స్ అభివృద్ధి కొరకు వారికి స్థలాలు యిస్తున్నపుడు రోడ్ సైడ్‌న ఉన్నవారికి ట్రయిబల్స్‌కు సహాయం అందుతున్నది కాని ఇంటీరియర్‌గా ఉన్నవారికి సహాయం అందడంలేదు. అందువల్ల చాలామంది ట్రయిబల్స్ నక్సలైట్స్‌గా తయారు అవుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించుకొని ట్రయిబల్స్‌కు తగిన వసతులు కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టినా బీద ప్రజలు బీదవారుగానే ఉంటున్నారు. వారిని పైకి తీసుకురావాలంటే ముఖ్యంగా ఈ ప్రభుత్వం మధ్యపాన నిషేధాన్ని అమలు పరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):— అధ్యక్షా,** మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలు, ఫిజికల్లీ హాండీకాప్డ్ వర్గాలకు సంబంధించి నేను సమాధానం యిస్తున్నాను. ఇపుడు రాష్ట్రంలో యీ శిశు సంక్షేమం మహిళా విభాగం కొరకు ప్రత్యేక డిపార్టుమెంటు ఏర్పడింది. రాష్ట్రంలో యిప్పటి వరకూ స్త్రీ సదనాలు 5 ఉన్నాయి. ఈ సదనాలలో 15–35 సంవత్సరాల వయస్సు వారికి స్త్రీలకు యిందులో ప్రవేశం ఉంటుంది. 3 సంవత్సరాలు అందులో ఉండవచ్చును. వారి కాళ్లపై వారు నిలబడడానికి గాను ట్రయినింగు కూడా వృత్తి విద్యలో యివ్వబడుతున్నది. ఈ హాస్టల్సులో ఉచితంగా భోజనం దుస్తులు వసతి

సౌకర్యం కలుగజేయడం జరుగుతోంది. భోజనం కొరకు 135 రూపాయలు,యితర ఖర్చులకు 10 రూపాయలు ఖర్చుచేయడం జరుగుతోంది. అంతేకాకుండా స్త్రీ సేవా సదనాలు 6 రాష్ట్రంలో ఉన్నాయి. ఇందులో అనాధలు, వితంతువులు, డిస్టిట్యూట్ లేడీస్ 18 నుంచి 35 సంవత్సరాలు ఉన్నవారు ప్రవేశానికి అరుహులు. ఇందులో వారు 3 సంవత్సరాలు ఉంటారు. ఎస్. సి. ట్రయిబల్స్‌కు సంబంధించిన స్త్రీలు అయితే 5 సంవత్సరాలు ఉండవచ్చును. తరువాత రాష్ట్రంలో వృద్ధ సదనాలు రెండు హైదరాబాదు, చిత్తూరులలో ఉన్నాయి. 60 సంవత్సరాలపైన ఉన్న వృద్ధులు యిందులో ప్రవేశానికి అరుహులు. వారికి 135 రూపాయలు భోజనం ఖర్చులకు, దుస్తులు ఉచితంగానూ యివ్వడం జరుగుతోంది. ఈ హోమ్‌లో వృద్ధులైనవారు చనిపోతే వారి ఆచార వ్యవహారాలతో దహన సంస్కారాలు జరుగుతాయి. ఈ వృద్ధ సదనాన్ని యీ సంవత్సరం ఒకటి కొత్తగా ఏర్పాటు చేస్తాము. మన రాష్ట్రంలో వృత్తి శిక్షణా కేంద్రాలు 7 ఉన్నాయి. 10 వ తరగతి ప్యాసు అయినవారు సామాజికంగా వెనుకబడిన వారు 16 నుంచి 20 సంవత్సరముల లోపు గలవారికి ఇందులో ప్రవేశం ఉంటుంది. ఇందులో నర్స్ ట్రయినింగు కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా స్త్రీ సంక్షేమం కొరకు రాష్ట్రంలో స్త్రీ సంక్షేమ కేంద్రాలు 96 ఉన్నాయి. 15 సంవత్సరాలనుంచి 45 సంవత్సరాలు, 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల వారికి అడల్ట్ ఎడ్యుకేషన్, ప్రీ స్కూలు ఎడ్యుకేషన్ చేతి పనుల కొరకు, కుట్టు పనులకొరకు యీ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. అంతేకాకుండా రాష్ట్రంలో వర్కింగు వుమెన్స్ హాస్టల్స్ 19 ఏర్పాటు చేసాము. అందులో 18 రన్ అవుతున్నాయి. అందులో 1000 రూపాయలు జీతము లోపల ఉన్న వృత్తి చేసుకునే మహిళలకు ఎకామడేషన్ ఉంటుంది. ఇక శిశు సంక్షేమం విషయంలో మొబైల్ క్రెషెస్ ఏర్పాటు చేశాము. క్వారి, నిర్మాణం పనులు జరిగినపుడు పనిచేయుని పిల్లలకు యీ కేంద్రాలలో చేర్చుకోవడం జరిగింది. ఇందులో 50 మంది పిల్లలకు ప్రవేశం ఉంటుంది. ఈ క్రెషెస్ సెంటర్‌లో ఒక టీచరు, ఒక ఆయ కూడా ఉంటారు. ప్రతి పిల్లకు, పిల్లవాడికి 50 రూపాయల చొప్పున ఖర్చుచేయడం జరుగుతుంది. రాష్ట్రంలో శిశు సంక్షేమ సదనాలు 79 ఉన్నాయి. ఇందులో 6 నుంచి 10 సంవత్సరాలు కలిగిన పిల్లలు చేరడానికి అరుహులుగా ఉంటారు. నెలకు 85 రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి భోజన ఖర్చుకు కాస్మాటిక్స్ కొరకు 5 రూపాయలు యివ్వడం జరుగుతుంది. ఈ హోమ్‌లో 60 మంది విద్యార్థులు ఉంటారని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇక కాలేజీకి వెళ్లే పిల్లలకు రాష్ట్రంలో 6 సదనాలు ఏర్పాటు చేయబడినాయి. ఇవి హైదరాబాదులోను, కాకినాడ, తిరుపతి, గుంటూరు, వరంగల్, విజయవాడలలో ఉన్నాయి. వీరికి భోజనానికి 135 రూపాయలు, కాస్మటిక్ చార్జెస్ క్రింద 10 రూపాయల చొప్పున వెచ్చించడం జరుగుతోంది. వారు 5 సంవత్సరాలపాటు ఈ సదనాలలో ఉండవచ్చు. ఇక 10 వృత్తి శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. 10వ తరగతి

పాసైన పేద మహిళలకు ఉపాధికల్పించేందుకు టైప్‌రైటింగ్, షార్ట్‌హాండ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఇందుకు ఈ సంవత్సరం ప్లాన్ క్రింద 8.50 లక్షలు, ప్రణాళికేతరం క్రింద 13.20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇక రాష్ట్రంలో మొత్తం 99 ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్ట్సు 99 ఉన్నాయి. అవి కాక ఈ సంవత్సరం 10 ప్రాజెక్ట్సు ఏర్పాటుకొరకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపించడం జరిగింది. బాలింతలకు ఆర్థిక సహాయం చేసే స్కీమును 1985 లో ప్రారంభించడం జరిగింది. ఆ సంవత్సరంలో ఈ స్కీము క్రింద 174.30 లక్షలు, 1986–87 లో 175 లక్షలు, 1987–88 వ సంవత్సరంలో 79 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటిదాకా ఈ స్కీము క్రింద 1 లక్షా 51 వేల 83 మంది ప్రయోజనం పొందారు. ఇక ఉమెన్ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు ఈ సంవత్సరం 50 లక్షల రూపాయలు మార్జిన్ మనీ క్రింద, 10 లక్షల రూపాయలు మేనేజిరియల్ సబ్సిడీ క్రింద మంజూరు చేసామని మనవిచేస్తున్నాను. హైదరాబాదులో 1985 నవంబరు 14వ తేదీన దీపికా షోరూం ను ఏర్పాటుచేయడం జరిగింది. స్త్రీ సదనాలలో తయారయ్యే వస్తువులను, కార్పొరేషన్‌వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసుకొన్న సంస్థలలో తయారయ్యే వస్తువులను, మహిళా మండలులలో తయారయ్యే వస్తువులను ఈ షోరూం ద్వారా విక్రయించడం జరుగుతుంది. ఇక బాల మహిళా ప్రగతి ప్రాంగణాన్ని 1986–87 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. మొట్టమొదట 8 యూనిట్స్ నిర్మాణం అనంతపురం, ఆదిలాబాదు, నిజామాబాదు, వెస్ట్ గోదావరి, గుంటూరు, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాలలో ప్రారంభించడం జరిగింది. వీటిల్లో అనాథలు, భర్తలచే వదిలివేయబడిన వారు 100 మంది దాకా వారి పిల్లలతో సహా ఉండడం జరుగుతోంది. వారికి భోజనం తదితర సౌకర్యాలను ఏర్పాటుచేయడం జరుగుతోంది. వారు చిన్న చిన్న చేతివృత్తులు చేసుకొనేందుకు పరిశ్రమలు స్థాపించుకొనడానికి, ఉదాహరణకు కుట్టు, నోట్‌బుక్స్ తయారుచేయడం, బేకరి–మొదలైన వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. అంతేకాక ఈ ప్రాంగణంలో తయారయ్యే ఉత్పత్తులను సదనాలకు, వసతి గృహాలకు అమ్మడం జరుగుతోంది. కనీసం 10వ తరగతి పాసైన వారికి, అంతకన్నా పై చదువులు చదువుకొన్నవారికి టైప్‌రైటింగ్, షార్ట్‌హాండ్, రేడియో, టి. వి. సర్వీసింగ్, ఎలక్ట్రికల్ రిపేర్స్, ఎకౌంటింగ్, ఆడిటింగ్–ఇలాంటి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు నిర్మాణం ప్రారంభించిన ఈ 8 సెంటర్స్‌కు–ఒక్కొక్కదానికి 55 లక్షలు వెచ్చించడం జరుగుతోంది. వీటిలో మిషనరీ, తదితర పరికరాలు–మొదలైన వాటన్నింటికీ కలుపుకొని 5 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరుగుతోంది. ఇవి 87 అక్టోబరు నాటికి పూర్తి అవుతాయి. ఈ సంవత్సరానికి 5 యూనిట్స్ తీసుకోవడం జరుగుతుంది. వీటిని కృష్ణా, నల్లగొండ, కరీంనగర్, తూర్పు గోదావరి, కడప జిల్లాలలో టేకప్ చేస్తామని మనవిచేస్తున్నాను. అట్లాగే వికలాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వికలాంగుల సంక్షేమం కొరకు మొట్ట

మొదట 1983 ఫిబ్రవరి నెలలో ప్రత్యేకంగా డైరెక్టరేట్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ డైరెక్టరేట్‌యొక్క ముఖ్య ఉద్దేశం వికలాంగుల సంక్షేమం కొరకు ఉద్దేశింపబడిన పథకాలు సక్రమంగా అమలు చేయడానికి కృషిచేయడం. రాష్ట్రంలో సదనాలు గానీ, వసతి గృహాలుగానీ మొత్తం 27 ఉన్నాయి. వీటిలో ఉండేవారికి ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించడమేకాక బట్టలుకూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది. భోజన ఖర్చులకు గాను ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున వెచ్చించడం జరుగుతోంది. అదేవిధంగా కాస్మొటిక్ చార్జెస్ మగవారికి 8 రూపాయల చొప్పున, ఆడవారికి 15 రూపాయల చొప్పున వెచ్చించడం జరుగతోంది. అట్లాగే దుస్తులకొరకు వంద రూపాయల చొప్పున మంజూరు చేస్తాము. ఈ అన్ని ఖర్చులకు గాను ఈ సంవత్సరం ప్రణాళిక క్రింద 21 లక్షల రూపాయలు, ప్రణాళికేతర ఖర్చు క్రింద 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అట్లాగే ఎడ్యుకేషన్ గురించి చెప్పుకొంటే రాష్ట్రంలో 16 పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 6 ప్రభుత్వ యాజమాన్యంలోనూ, 10 ప్రైవేటు యాజమాన్యంలోనూ నడుస్తున్నాయి. వికలాంగులకు—1 నుంచి 5వ తరగతులవారికి నెలకు 25 రూపాయల చొప్పునా, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు నెలకు 35 రూపాయల చొప్పునా ఉపకార వేతనాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ కార్యక్రమం క్రింద 5 వేల మంది ప్రయోజనం పొందుతున్నారు. అట్లాగే మెట్రిక్యులేషన్ వరకూ చదువుకొనే వికలాంగులైన విద్యార్థులకు ఒక్కొక్కరికీ సంవత్సరానికి 50 రూపాయలకు మించకుండా పాఠ్య పుస్తకాలు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. తద్వారా 3 వేలమంది ప్రయోజనం పొందుతున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు బీదవారు కాబట్టి, వారికి పుస్తకాలు కొనుక్కొనే స్థోమత ఉండదు కాబట్టి మెట్రిక్ పై చదువులు చదివే వారికి బుక్ బ్యాంక్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇందుకుగాను 50 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఇక విహారయాత్రల విషయం తీసుకుంటే సదనాలలోనూ, వసతి గృహాలలోనూ ఉండే విద్యార్థులు పేదవారు కాబట్టి, వారు ఇతర ప్రదేశాలను చూసేఅవకాశం వుండదు కాబట్టి అలాంటి వారికి విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేయడం జరిగింది. అందుకొరకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా రెండు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇక హాస్టల్ విద్యార్థులకు నోట్‌బుక్స్ ఇవ్వడం జరుగుతోంది. ఈ సంవత్సరం ఫిజికలీ హేండీకేప్డ్ స్టూడెంట్స్‌కు నోట్‌బుక్స్, బ్లయిండ్ స్టూడెంట్స్‌కు బ్రెయిలీ పేపర్స్ ఉచితంగా యివ్వడం జరుగుతుంది. అందుకు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. ఇక మెంటల్లీ రిటార్డెడ్ చిల్డ్రన్‌ను ప్రత్యేకమైన స్కూల్స్‌కు పంపించవలసిన అవసరం ఉంది. అందుకు ఒక్కొక్క పేరెంట్‌కు కనీసం ఎంతలేదన్న సంవత్సరానికి 1500 రూపాయలదాకా ఖర్చు అవుతోంది. అందువల్ల ఇలాంటి పిల్లలకు చదువుచెప్పించే తల్లిదండ్రులకు ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను, ఇందుకుగాను ఈ సంవత్సరం రెండు లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగింది. అదేవిధంగా రీసెర్చ్ స్కాలర్స్‌కు ఉపకారవేతనాలు

ఇచ్చేందుకు ఈ సంవత్సరం 50 వేల రూపాయలు మంజూరుచేయడం జరిగింది. ఐ. టి. ఐ., పాలిటెక్నిక్ కోర్సుల బుక్స్, పరికరాల కొరకు ఒక లక్ష రూపాయలు మంజూరుచేయడం జరిగింది. షెడ్యూల్డ్ కాస్ట్స్ అభ్యర్థులు, తదితరులు న్యాయ వాద వృత్తిని ప్రారంభించేవారికి ఏ విధంగా ఆర్థిక సహాయంచేస్తున్నారో అదే విధంగా న్యాయవాదులుగా ఎన్‌రోల్‌చేసుకొన్న వికలాంగులకు ఎన్‌రోల్ ఫీజుకొరకు 700 రూపాయలు బుక్స్‌కొరకు వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. ఇక వికలాంగులైన వారిని సకలాంగులు వివాహంచేసుకొంటే వారికి మూడు వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతోంది. ఇందుకొరకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలను వెచ్చిస్తోంది. ఇక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులకు— సంవత్సరాదాయం 6 వేలకు మించనివారికి మూడు వేల రూపాయలు ఉచితంగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోంది. ఇందుకొరకు ప్లాన్‌లో 20 ల ల రూపాయలు, నాన్—ప్లాన్ క్రింద 35 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసింది. ఇక అన్—ఎంప్లాయిమెంట్ ఎలవెన్సు విషయం తీసుకొంటే పూర్తి గుడ్డివారికి, రెండు కాళ్ళుగాని, రెండు చేతులుగాని లేనివారికి, అట్లాగే మూగవారికి, చెవిటివారికి—వారు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజిలలో పేరు నమోదుచేసుకొని ఉంటే ఒక్కొక్కరికి నెలకు 50 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. వికలాంగుల కార్పొరేషన్‌కు యీ సంవత్సరం ప్లాను క్రింద రు. 131 లక్షలు, నాన్ ప్లాను క్రింద 3.7 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. అంధుల కొరకు ప్రత్యేకంగా ఐ. టి. ఐ. ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ కులీకుతుబ్‌షా అర్బన్‌డెవలప్‌మెంటు అధారిటీ సహాయంతో ప్రత్యేక ఐటిఐ ని నెలకొల్పే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలియచేస్తున్నాను. ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 3 వ తేదీ ఆదివారం జరుగుతుంది. ఆటపోటీలు ప్రతి సంవత్సరం జరుగుతాయి. ఈ కార్యక్రమం ఒక్కొక్క జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం కర్నూలు జిల్లాలో నిర్వహించామని తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమం కొరకు ఈసంవత్సరం కూడా 3 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలియచేస్తున్నాను, టైపురైటింగు ట్రయినింగు, కోచింగు ఫీజు కూడా ఇస్తూ వారికి కోచింగు ఇవ్వడం కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమం కొరకు ప్రభుత్వం 2 కోట్ల 2 లక్షల రూపాయలు మంజూరు చేసింది. నిన్న, మొన్న, ఈ రోజు కూడా ఇప్పటి వరకూ జరిగిన డిస్కషన్‌లో గౌరవసభ్యులు అనేక సూచనలు చేయడం జరిగింది. శ్రీ రాంభూపాల్ చౌదరిగారు మాట్లాడుతూ బడ్జెట్ చాలా తక్కువగా వుమెన్‌కు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో సెంట్రల్ గవర్నమెంటు రు. 18 కోట్లు ఇవ్వగా స్టేటు గవర్నమెంటు 20 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. కాని అది వాస్తవమైన విషయమే. కాని 1983 లో బడ్జెట్ చూసినట్లయితే కేవలం 7.30 లక్షలు మాత్రమే వెచ్చించడం జరిగింది. ఈ రోజు చూస్తే 39 కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగిందని తెలియచేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం కూడా 1983—84 లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత

[illegible]

ఇన్‌క్రీజు చేసుకుంటూనే వెళ్తున్నది. ఒక్కొ సంవత్సరం–1983–84 లో 13 కోట్లు 1984–4–85 లో 10 కోట్లు 1985–86 లో 24 కోట్ల 40 లక్షలు 1986–87 లో 30 కోట్లు ఈ సంవత్సరం 39.57 కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగిందని నేను మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను కార్పొరేషన్‌కు 50 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా, బాల మహిళా ప్రగతి ప్రాంగణానికి కన్‌స్ట్రక్షన్ ప్రారంభిస్తాము. ఒక్కొ మహిళా ప్రాంగణానికి మొత్తం అన్నిటి నిర్మాణానికి రు. 5 కోట్లు వెచ్చిస్తున్న సంగతి తెలియచేస్తున్నాను. శ్రీ మాధవరెడ్డిగారు శ్రీ సూర్యారావుగారు చక్కటి సూచనలుఇవ్వడం జరిగింది. వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అదే విధంగా, రామయ్యగారు మాట్లాడుతూ మురుగుదొడ్డి విషయం తెలియచేశారు. ఇది చాలా విచారకర విషయమని నేనుకూడా వారితో ఏకీభవిస్తున్నాను. వీటి గురించి అనేక రకముల స్కీమ్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. ఈ విషయం సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

ప్రిగ్నెంట్ లేడిస్‌కు ఆర్థిక సహాయం అందచేస్తున్నారు గాని ఇంకా ఎక్కువ ఇవ్వాలన్నారు. 7,8 నెలలకు, డెలివరి తరువాత నెలకు ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పటికే దీనిపై చాలా ఖర్చు చేయడం జరుగుతున్నది. ఇంకా ఎక్కువ ఇవ్వడం అనేది జరగదని నేను తెలియచేస్తున్నాను. శ్రీ లింగయ్యగారు బడ్జెట్ 13.11 లక్షల రూపాయలు అన్నారు. అది సత్యదూరం ఇంతకు ముందే తెలియచేశాను, 39,53 లక్షలు అని చౌహాన్‌గారు మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు ప్రసూతి స్త్రీలకు ఇవ్వడం జరిగిందన్నారు, అది కూడా సత్యదూరమే. 79 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇంతవరకు ఒక లక్ష 65 వేల మందికి బెనిఫిషరీస్‌కు ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను. శ్రీ రాజయ్యగారు, సాంబయ్యగారు సలహాలు ఇవ్వడం జరిగింది. వారికి ధన్యవాదాలు. శ్రీ బొజ్జి శ్రీ దుక్కుగారు మాట్లాడుతూ స్త్రీలకు వైద్య సౌకర్యం అందించాలన్నారు. ఇంకా సక్రమంగా, అధికంగా మెడికల్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేసి తప్పకుండా కృషి చేస్తామని తెలియచేస్తున్నాను. శ్రీ గోవింద్ నాయక్‌గారు మాట్లాడుతూ వారియొక్క సలహాలు ఇవ్వడం జరిగింది. ఓంకార్‌గారు మాట్లాడుతూ ఫిజికల్లీ హాండికాప్డ్ కార్పొరేషన్ ఎం.డి పోస్టు గురించి అడిగారు. ఈ పోస్టు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ ఇన్‌చార్జిగా ఉన్నారు. వెంటనే ఖాళీని ఫిలప్ చేస్తామని తెలియచేస్తున్నాను. ఆస్తిలో సమాన హక్కు వెంటనే అమలు జరపదలచాలన్నారు. చట్టాలు తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వానిది, ఆ హక్కులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ఆస్త్రీలపైన ఉంటుందని తెలియచేస్తున్నాను. ఎవరు కూడా నాకు ఎందుకు అనేటటువంటి ఆలోచన లేకుండా ఎవరి హక్కులను వారే పరిరక్షించుకుంటే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

డోరీ తీసుకోకుండా చూడాలన్నారు. ఎవరికి వారు అనుకుంటే బాగుంటుంది. నావరకు నాకు తీసుకోవడం తోటివారు తీసుకోకుండా ఉంటే బాగుంటుందని అనుకునంత వరకు సంఘంలో మార్పు రాదని తెలియచేస్తున్నాను. మరి భార్యలను భర్తలు కొట్టేటటువంటి పద్ధతిని నిషేధించాలని అన్నారు. కాని ప్రత్యేకంగా ఇది ఇక్కడదో చట్టాలు తీసుకువస్తే మారుతుందనేటటువంటి పద్ధతి ఉండకూడదు.

శ్రీమతి రాజాన రమణి మాట్లాడుతూ వెల్ఫేర్ స్కీమ్స్ రూరల్ ఏరియాల్లో జరగడం లేదని చెప్పి, యీ ప్రిగ్నెంట్ లేడీస్ స్కీమ్స్ గురించి తెలియచేశారు. ప్రిగ్నెంట్ లేడీస్‌కు ఎసిస్టెన్స్ ఇవ్వడం జరుగుతున్నది. ఇది చాలా వరకు రూరల్ ఏరియాలలో జరుగుతుంటాయని తెలియచేస్తున్నాను. కార్పొరేషన్ ద్వారా మార్జిన్ మనీ ఇస్తున్నారు కాని బ్యాంకు వారి ప్రాబ్లమ్ ఉందని అన్నారు. బ్యాంకు వారి ప్రాబ్లమ్ ఉండవచ్చు. ఈ విషయంలో తప్పకుండా శ్రద్ధ తీసుకుని, కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. కలెక్టర్లకు చెప్పి బ్యాంకు వారితో మాట్లాడాలని చెప్పడంజరుగుతుంది. ఫిజికల్లీ హ్యాండికాప్డ్ కార్పొరేషన్ వారు లోన్ రూపేణా ఇస్తామన్నారు. లోన్ రూపేణా ఇవ్వడం లేదు. 3 వేల రూపాయలు గ్రాంటు ఇస్తున్నారు కాని లోన్ రూపేణా ఇవ్వడం లేదు. అటువంటిది ఏదైనా కంప్లయింట్ ఉంటే దయచేసి ఇస్తే ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. భవన నిర్మాణానికి సంబంధించి శ్రద్ధ తీసుకోవాలని చెప్పి అన్నారు. చిల్డ్రన్ హోమ్స్ కూడా కన్‌స్ట్రక్టు చేస్తున్నాము. బాలమహిళా ప్రగతి ప్రాంగణాలను పేజ్డ్ మ్యానర్‌లో జరగాలి. 7 వ ప్లాన్‌ల మొత్తం అన్ని పూర్తి చేస్తామని తెలియచేస్తున్నాను. ఇంతవరకు 8 పూర్తి అవుతున్నాయి, ఇంకా యీ సంవత్సరం టేకప్ చేస్తాము, సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తామని మేము అనుకొంటున్నాము. అదే విధంగా కార్పొరేషన్ విశాఖపట్నంలో ఇచ్చిన డబ్బు ఖర్చు కాలేదని తెలియచేశారు. డబ్బు ఖర్చు కాలేదనేటటువంటి సమస్య ఉండదు. ఎందుకంటే, ఇచ్చిన డబ్బు పూర్తిగా ఖర్చు చేస్తున్నారు. ఎక్కడయినా ఇటువంటిది ఉంటే నాకు తెలిపితే ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ప్రభుత్వ ఆదీనంలో ఉన్న హోమ్స్ అన్ని కూడా సక్రమంగా జరగనటువంటి విషయంవారు తెలియచేశారు. ఈ విషయంలో తప్పకుండా శాసనసభ్యులు కూడా వారి సహాయ సహకారాలు అందించాలని, విజిట్ చేయాలని, మీ రిపోర్ట్సును పంపించాలని కోరుతున్నాను. వాటిపై తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాము మేము కూడా ఇన్‌స్పెక్టు చేయడం జరుగుతుంది. అధికారులను పంపి ఇన్‌స్పెక్టు చేయించడం జరుగుతుంది. 30 శాతం రిజర్వేషన్ సక్రమంగా జరిగేటట్లు చూడాలని చెప్పారు. ఈ విషయంలో కూడా తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా జయరామ్‌బాబుగారు రిజర్వేషన్ సక్రమంగా జరిగేటట్లు చూడాలని అన్నారు. ఫిజికల్ హ్యాండికాప్డ్ గురించి కూడా రిజర్వేషన్ సక్రమంగా అమలు జరగాలని అన్నారు. తప్పకుండా శ్రద్ధ తీసుకుంటామని తెలియచేస్తున్నాను. శ్రీ పండరి, శ్రీ గుమ్మడి నర్సయ్యగారు చక్కటి సలహాలు ఇచ్చారు. శ్రీ పాపరావుగారు, శ్రీమతి గాడ్‌ఫ్రేగారు, శ్రీ రామచంద్రారెడ్డిగారు, చిత్తరంజన్‌గారు వీరందరూ కూడా చక్కటి సలహాలు ఇచ్చారు. వారికి నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారు ఇచ్చినటువంటి కట్‌మోషన్స్ కూడా ఉపసంహరించుకోవాలని నేను ప్రవేశపెట్టిన స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన పద్దులను ఏకగ్రీవంగా [illegible]ంచాలని గౌరవసభ్యులందరిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. సాంబయ్య:—అధ్యక్షా, మంత్రిగారిస్పీడ్‌నుమేముతట్టుకోలేకపోయాము. విందుకంటే, మధ్య అభ్యంతరం చెప్పితే బాగుండదనే ఉద్దేశంతో ఉన్నాము. మంత్రి గారు స్పీడ్‌గా చెప్పారు సంతోషమే. వారు చెప్పుకుంటూ, విముక్తి ప్రోగ్రామ్ తరపున సహకరించాలి, ప్రతిపక్షాల వారు మాట్లాడారు, నేను కూడా భాగస్వామినే అనుకుంటూ ఈ విముక్తి కార్యక్రమం లోపాలను సంభంధిత మంత్రిగారికి ఆదేశిస్తామని లేక పంపిస్తామని అన్నారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఆదేశిస్తామనలేదు అధ్యక్షా తెలియచేస్తామని అన్నాను.

శ్రీ యు. సాంబయ్య:—ఈ నురుగు దొడ్ల మంత్రి ఎవరో మాకు తెలియదు. అది వారు......

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—వారు పంచాయితీ శాఖామాత్యులు.

శ్రీ ఎం. బి. చౌహాన్:—నేను, ఉదయం మాట్లాడాను. దాంట్లో మహిళలకు ఉపయోగపడే కుటీర పరిశ్రమలు, కుట్టు మిషన్లు వృత్తిపరమైన దాని గురించి నిధులు కేటాయించలేదని చెప్పాను. మంత్రిగారు జవాబులో అది లేదు కాని, ఏదో ఒక లక్ష 65 వేలు బెనిఫిషరీస్ అని చెప్పారు. అది వాస్తవమే. కాని నేను అడిగిన దానికి మీరు జవాబు ఇవ్వలేదు. ఇప్పటికైనా మంత్రిగారితో జవాబు ఇప్పిస్తారా? ఇవాళ, మీరు శిక్షణా కేంద్రాలు పెట్టారు. కుట్టుపని కేంద్రాలు పెట్టారు. యీ కేంద్రాలలో పెట్టి ఏదో ఇద్దరికి ట్రయినింగు ఇస్తున్నారు. దాని వల్ల వారికి ఉపయోగకరంగా ఉండదు. దరిద్రులైనటువంటి వారు దరఖాస్తులు పెట్టుకున్న వారికి కుట్టు మిషన్లు వృత్తిపరంగా ఉన్నవారు ఎరుకలు తట్టలు అలుకోడానికి పని ముట్లు అలాంటివి ఇప్పించడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అధ్యక్షా, యీ మహిళ, బాల సంక్షేమం కొరకే బాల మహిళ ప్రగతి ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి: ఈ శిశు సంక్షేమం, స్త్రీ సంక్షేమం ఆ డిపార్టు మెంటులో స్టాగ్నేషన్ స్టేజికి వచ్చింది. స్వియింగు ట్రయినింగు సెంటర్సు యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఏర్పాటు చేస్తున్నప్పుడు వారికి ఉపాధి కల్పించాలి. డ్రెస్‌లకొరకు సోషల్ వెల్‌ఫేర్ వారు టెండర్లు పిలిస్తే మెదక్ జిల్లా వారిని రాజమండ్రికి, కాకినాడ వారిని మహబూబ్‌నగర్ ప్రాంతాలలో వారికి కాంట్రాక్టులు యిస్తున్నారు. అట్లాకాకుండా యివన్నీ లింక్ చేసి యీ స్వియింగు సెంటర్స్‌లో ట్రయినింగు అయినవారిని కోఆపరేటివ్ క్రింద పెట్టి యీ కుట్టుపని కార్యక్రమాలు ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద వాటిని టాగ్ ఆన్ చేసి మార్కెటింగు ఫెసిలిటీ కల్పిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఇప్పటివరకూ 1, 2, 3 తరగతులవారికి డ్రెస్‌లు వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వారి ద్వారా కుట్టించడం జరుగుతోంది. హాస్టల్సుకు సంబంధించి ఆ శాఖకు సంబంధించిన మంత్రి జవాబు చెబితే బాగుంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు: ఈ పౌష్టిక ఆహారం విషయంలో హైదరాబాదు నుంచి నేరుగా ఏదో ప్రభుత్వం అనుకున్న చోటునుంచి కొని పంపిస్తున్నారు. అందు వల్ల ఫ్రాడ్ జరుగుతుంది. అట్లాగ కాకుండా స్థానికంగా కొనుగోలు ఏర్పాట్లు చేస్తారా? అదే విధంగా అచ్చు పుస్తకాలు యిచ్చినవి పనికిరానివిగా ఉంటున్నాయి. అవి మంచి పుస్తకాలు యిచ్చే ఏర్పాట్లు చేస్తారా? తరువాత ఆయా హాస్టల్సులో పిల్లలకు భోజనాలు పెట్టే సందర్భంలో వార్డెన్సు ఎవరూ ఉండరు. అక్కడ అధ్వాన్నమైన తిండి పెడుతున్నారు. ఇవన్నీ సరిదిద్దడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— ఈ న్యూట్రిషన్ ప్రోగ్రాముకు ఫుడ్ సప్లయి విషయంలో సభ్యులు చెప్పింది పరిశీలన చేస్తాము. బుక్స్ సప్లయి విషయంలో అందరికి బయట అమ్ముతున్న బుక్కులనే యివ్వడం జరుగుతున్నది. వేరే విధంగా ఉంటే గౌరవ సభ్యులకు తెలిసినవి నాకు తెలియజేస్తే యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ బి. పండరి: మంత్రిగారు చాలా స్కీమ్సు గురించి చెప్పినారు. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సుకు దగ్గర ఉండే మండల్ క్వార్టర్స్ లోనే ఆయా స్కీములు చేస్తున్నారు కాని మారు మూల గ్రామాలలో అమలు జరగడంలేదు. మంత్రిగారు చెప్పిన స్కీమ్సు ఉన్నాయా అనేది నాకే ఆశ్చర్యంగా ఉంది. ఆ స్కీమ్సు విషయంలో దండోరా వేయిస్తే ప్రజలకు తెలుస్తుంది. గ్రామాలలో ఆయా వుమెన్స్ వెల్‌ఫేర్ శాఖకు సంబంధించిన సూపర్‌వైజర్స్ పోస్టులు నిజామాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎపుడు భర్తీ చేస్తారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి: ఏ నియోజకవర్గంలో అయినా వాటికి సంబంధించిన ఎం. ఎల్. ఏ లు ఏ పనులు జరుగుతున్నాయో తెలుసుకోవలసిన బాధ్యత వారికి ఉన్నది. రూరల్ ఏరియాస్‌లో ఆయా వుమెన్స్‌కు సంబంధించిన స్కీమ్సు అమలు జరపడంలేదని అంటున్నారు. అది సత్యదూరమని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్ విద్యాసాగరరావు: ఈ పోషక ఆహారం కొనుగోలు పంపిణీలో లక్షల రూపాయలు దుర్వినియోగం జరుగుతోంది. గత ఎసంబ్లీ సమావేశంలో 25 జూలై 1986 తేదీనాడు డి. చినమల్లయ్యగారు క్వశ్చన్ వేసారు. అపుడు మంత్రిగా శ్రీమతి ప్రత్తి మణెమ్మగారు ఉన్నారు. ఈ పోషక ఆహారంకు సప్లయి సంబంధించి ఒక ఆఫీసర్‌ను ముఖ్యమంత్రిగారు సస్పెండు చేసారు. తరువాత సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేస్తామన్నారు. అది మరచిపోయారా? రెండవది ముఖ్యమంత్రిగారు ఆయా ఎసంబ్లీలో అవకతవకలు పోషక ఆహారం సప్లయిలో జరగవని ఎస్యూరెన్సు యిచ్చినా తరువాత అధికారులు ఒక టెండరు యిచ్చారు. ఈ టెండరు 14-4-1986

నాడు ఆంధ్రజ్యోతి పేపర్లో పోషక ఆహారం సప్లయి వాటి కొనుగోలుకు సంబంధించి 132. 50 లక్షలకు సంబంధించిన మొత్తానికి పిలిచారు. ఈ టెండరు పేపర్లలో వేసింది 14–4–1987 నాడు సమయం యిచ్చింది 15–4–1987. కేవలం 24 గంటలు టైము కూడా టెండరు సబ్మిట్ చేయడానికి యివ్వలేదు. 15–4–1987 మధ్యాహ్నం 2 గంటలకు ముగింపు తెరవడం అదేరోజు సాయంత్రం 5 గంటలకు. దీనివల్ల ఏ విధంగా దీనికి డబ్బు దుర్వినియోగం అవుతున్నదో తెలుస్తున్నది. అధికారులకు సంబంధించిన వారికి కొన్ని లక్షలు ముట్ట చెప్పాలని యీ టెండర్లు యీ విధంగా పిలిచారు. ఇటువంటి టెండర్లు జరగవు. వాటిని కాన్సిల్ చేయండి. దీని మీద యాక్షన్ తీసుకోండి. లేకపోతే మంత్రిగారు యీ సభలో ఎన్ని ఎస్యూరెన్సులు యిచ్చినా ఏమీ లాభం ఉండదు. దీనిమీద పూర్తి ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి: దుర్వినియోగం ఎక్కడయినా జరిగితే అలక్ష్యం చేయడం జరుగదు. అందుకు బాధ్యులైనవారిమీద కఠిన చర్యలు తీసుకుంటాము. ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చారన్నారు వారి ఎస్యూరెన్సు ప్రకారం అధికారిని సస్పెండు చేసారంటే యాక్షన్ తీసుకున్నారన్నమాట. గౌరవ సభ్యులు చెప్పిన దానిమీద వెంటనే ఎంక్వయిరీ జరిపిస్తాము. అక్కడ ఫ్రాడ్ జరిగితే వెంటనే టెండరును కాన్సిల్ చేయడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావు: ముందు టెండరును కాన్సిల్ చేస్తామని మంత్రిగారు హామీ యివ్వడంలేదు. సభ్యులు ఒక పేపర్ కటింగును మంత్రిణి గారికి అందజేసారు.

శ్రీ జి. మల్లేష్: గర్భిణి స్త్రీలకు యిచ్చే ఎలవెన్సు వారికి దొరకని మాట వాస్తవమా? అదే విధంగా పాఠశాలలో విద్యార్థులకు పసుపు రంగు చొక్కాలు,గౌనులు సప్లయి చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందా? 30 శాతం రిజర్వేషన్ను పాటిస్తున్నారా? స్త్రీలకు ఎన్నో అవకాశాలు యిస్తామని యీ ప్రభుత్వం అంటూ ఒకరే మహిళామంత్రి ఉన్నారు. వేరొక మహిళా మంత్రిణిని వేసే అవకాశం ఉందా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—30 శాతం రిజర్వేషన్ సక్రమంగా అమలుచేసే దానికి కృషి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రెగ్నెన్సీ లేడీస్‌కి అలవెన్సు ఇస్తున్నామన్న విషయం ఇంతకుముందే గౌరవ సభ్యులకు తెలియజేశాను. ఎలాట్ చేసిన డబ్బు అంతా పూర్తిగా స్పెండ్ చేయడం జరిగింది. తద్వారా 1.60 లక్షల మంది బెనిఫిట్ పొందారు. 6–30 PM

శ్రీ జి. మల్లేష్:—పసుపు రంగుల గుడ్డల గురించి అడిగాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అది ఎడ్యుకేషన్ డిమాండు టైములో ప్రస్తావించండి.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):—ఈ బలహీన వర్గాల గర్భిణి స్త్రీలకు మన ప్రక్క రాష్ట్రమైన కర్నాటకలో నెలకు రు. 150 ఇస్తున్నారు. ప్రసవమయినాక కూడా ఇస్తున్నారు ఈ ప్రసూతి అలవెన్సు. రెండు కాళ్లు లేని వారికి అంధులకు వికలాంగులకు ఇచ్చే అలవెన్సు ఎంత?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—యాభై రూపాయలు.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:—దానిని రు. 100 పెంచే ఆలోచన ఉందా? మీరు వికలాంగులయిన పిల్లల తల్లిదండ్రులకు రు. 3 వేలు ఉచితముగా వ్యాపారానికి ఇస్తున్నాము అన్నారు. అది వాస్తవముగా జరగడం లేదు. దానిని అమలు జరపడానికి సరయిన చర్యలు తీసుకుంటారా? ఈ గర్భిణి స్త్రీల విషయం.........

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఏడు, ఎనిమిదవ నెలల్లోను డెలివరి అయిన తరువాత ఒక నెల, నెలకు రు. 40 చొప్పున రు. 120 ఏ నెలకు ఆ నెల ఇవ్వడం జరుగుతోంది. కర్నాటకలో ఇవ్వవచ్చు. ఈ రాష్ట్రములో రు. 120 ఇవ్వడం జరుగుతోంది. టోటల్లీ బ్లయిండ్, రెండు కాళ్లు, చేతులు లేనివారు, మూగవారు, చెవిటివారు వీరికి రు. 50 అనెంప్లాయిమెంట్ అలవెన్సు ఇస్తున్నాము. రు. 3 వేల గురించి చెప్పారు. అది సక్రమంగా జరుగుతోంది. ఎక్కడయినా జరగకుండా ఉంటే కంప్లయింట్ ఇస్తే మేము ఏక్షన్ తీసుకుంటాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:— ప్రక్కన ఉన్న కర్నాటకలో ప్రసూతి అలవెన్సు రు. 150 నెలకు చొప్పున మూడు నెలలకు ఒకేసారి ఇస్తున్నారు. మీరు తిప్పి తిప్పి ప్రతి నెల రు. 40 ఇస్తున్నారు. దీనివల్ల గర్భిణి స్రీలకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఒకేసారి ఇచ్చేదానికి ఆలోచిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఇప్పటికి నెలనెలా ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు (గూడూరు):—ఈ డిస్ట్రిక్ట్ ఉమన్ వెల్ఫే ఆఫీసర్ డివిజన్ లెవెల్లో ఉండే ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్టు ఆఫీసర్ ఒక కేటగిరి వారు ఉండడం వల్ల డిస్ట్రిక్ట్ ఉమన్ వెల్ అఫీసర్‌కు వారి మీద కంట్రోలు లేకుండా పోయింది. పై పెచ్చు యూనిఫామ్సు కట్టేదానికి ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ కంట్రాక్టర్సుకి ఇచ్చారు. ఎన్నో మహిళా మండలులు ఎంతో ప్రభుత్వం సహాయం పొందినవి ఉన్నాయి. మహిళా మండలులకు వీటిని ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెడుతున్న విషయం వాస్తవమా? ఈ విధంగా జరగడానికి కారణం ఏమిటి? ఈ డిస్ట్రిక్ట్ ఉమన్ వెల్ ఫేర్ ఆఫీసరుకు ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్టు ఆఫీసర్ మీద కంట్రోలు లేకపోవడం వల్ల ఈ కంట్రాక్టు బిజినెస్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. వీటి గురించి చెపుతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—స్పెసిఫిక్ ఎలిగేషన్ ఏదైనా ఉంటే తెలిపితే దాని పైన చర్య తీసుకుంటాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):—గౌరవనీయ సభ్యులు విద్యాసాగరరావు గారు ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చారు. అది పౌష్టిక ఆహారంలో జరుగుతున్నటు వంటి గూడుపుటానికి సంబంధించిన నా క్వశ్చన్ పైన ముఖ్యమంత్రిగారు సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేస్తామని చెప్పారు. ఆ సి. బి. సి. ఐ. డి. ఈ నాటికి ఏమి జరిగింది. దాని వివరాలు ఈ మంత్రిగారికి తెలుసా? తెలిస్తే ఈ సభలో చెపితే బాగా ఉంటుంది. ప్రతి మండలములోను మహిళా హాస్టల్స్ నిర్మాణం జరపాలన్నది ప్రభుత్వం యొక్క ఉద్దేశం. కాని ఈనాడు అనేక మండలాలలో మహిళా హాస్టల్స్ నిర్మాణం లేదు. వీటికి ఈ బడ్జెట్‌లో చూపెట్టారన్న విశ్వాసం కనపడడం లేదు. దీని మీద ఏమైనా చెపుతారా? విధవరాండ్రకు పెన్షన్స్ అని గ్రామానికి ఒకరిద్దరికి ఇచ్చి సంతృప్తికరంగా ఈ ప్రభుత్వం చేస్తున్నాము అనుకుంటోంది. అనేక మంది విధవరాండ్రు ఉన్నారు. అప్లికేషన్స్ పెట్టుకున్నా వారికి ఇవ్వడం లేదు. అటువంటి వారందరికి ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? వృద్ధ సదనాలు ఈ రాష్ట్రంలో రెండే రెండు హైదరాబాదులోను, చిత్తూరులోను ఉన్నాయని చెప్పారు, 23 జిల్లాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రెండు వృద్ధ సదనాలు అంటే వృద్ధులందరిని ఈ రెండు సదనాలలో పెట్టడానికి అవకాశం ఉండదు. కాబట్టి, ఈ సదనాలు ఎక్కువ చేసేటందుకు డివిజన్ వారీగా ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—ఈ సంవత్సరం ఒక సదనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. నిజామాబాదులో, సి. బి, సి. ఐ. డి. ఎంక్వయిరీ జరుగుతుంది. విధవరాండ్ర పెన్షన్స్ గురించి వేరే మంత్రిగారు చెపుతారు.

డాక్టర్ ఎన్. వేణుగోపాలాచారి (నిర్మల్):—ఈ తెలుగు బాల మహిళా ప్రాంగణాలకు 100 మందిని సెలక్ట్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. నార్మ్స్ ఏమిటి? సెలక్ట్ చేసే సభ్యులు ఎవరు? జిల్లాలో పౌష్టిక ఆహారం ఇస్తున్నారు. పల్లి విత్తనాలు, బెల్లము కలిపి ఇస్తున్నారు. దీని కొరకు జిల్లాలలో లక్షలు ఖర్చు చేస్తున్నారు. దుర్వినియోగం చాలా అవుతోంది. దీనిని మెరుగు చేసే అవకాశాలు ఉన్నాయి. దీనిని మాడిఫై చేసి ఇస్తే బాగా ఉంటుంది. మంత్రిగారిని ఈ విషయాల గురించి చెప్పమని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—పరిశీలిస్తాము.

శ్రీ పి. రామయ్య:—నేనేమీ కోట్లు అడగలేదు. గ్రామసీమల్లో పోలియో మందు గురించి అడిగాను. ఆ విషయం ఏమీ చెప్పలేదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—పోలియో డ్రాప్స్ సప్లయి చేయడం జరిగింది. అయితే ఇంకా చురుకుగా సాగే దానికి కృషి చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ:—మంత్రిణి గారు మాట్లాడుతూ వరకట్న నిషేధం గురించి ఎవరికి వారే ఆలోచించమని చెప్పారు. ఈనాడు ఎంతో మంది స్త్రీలు ఈ వరకట్నానికి బలయి పోతున్నారు. ఈ విషయం అందరికి తెలుసు దీనికి ప్రభుత్వ

పరంగా మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఈ వరకట్న నిషేధ చట్టం కటినంగా అమలుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? లేకపోతే ఎవరికి వారినే ఆలోచించమంటే ఎవరికి వారే యమునా తీరే అనే పరిస్థితి ఉంటుంది. వరకట్న నిషేధ చట్టాన్ని పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—వరకట్న చట్టం పటిష్టం చేయడం విషయంలో తప్పకుండా కృషి చేయడం జరుగుతుంది. కృషి చేసేటప్పుడు అందరియొక్క సహాయ సహకారాలు కావాలి. గౌరవసభ్యులు వారి యొక్క సహాయసహకారాలు అందిస్తే చాలా సంతోషం.

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. రామారావు):—అధ్యక్షా, గిరిజన ఉప ప్రణాళిక నిధులను వేరే 1987–88 నుంచి ఒక డిమాండ్ క్రింద చూడాలని గౌరవ నీయులైన ముఖ్యమంత్రి గారు అతి ముఖ్యమైన నిర్ణయాన్ని గిరిజన ఉప ప్రణాళిక ఉద్దేశాన్ని ఆచరణలో పెట్టడం మహత్తర చర్య అని మీకు తెలుసు. ఈ చర్య గిరిజన సంక్షేమానికి ఒక మైలురాయి.

ఈ సంవత్సరం గిరిజన సంక్షేమం కోసం రు. 75.64 కోట్ల ఉపప్రణాళికకు రు. 38.48 కోట్లు రెండు పద్దులను ప్రవేశపెట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు 1986 వ సంవత్సరంలో మే, జూన్ నెలల్లో గిరిజన ప్రాంతాలన్నీ పర్యటించి వారి స్థితి గతులను, వారెదుర్కొంటున్న సమస్యలను, వివిధ విషయాలను అధికారులు, అనధికారులతో చర్చించి 14.6.86 న నూతన విధానాన్ని ప్రకటించిన సంగతి తెలిసినదే. విద్య, నీటిపారుదల, గిరిజన గ్రామాలలో విద్యుదీకరణ, సర్వే సెటిల్‌మెంట్, అడవులు, గృహనిర్మాణం, ఆరోగ్యం, గిరిజన ప్రాంతాలలో సవుర సరఫరా, గిరిజనాభివృద్ధికి అవసరమయ్యే కార్యక్రమాలకు గాను 1986–87 వ సంవత్సరంలో రు. 6 కోట్ల 6 లక్షల 85 వేలను అదనంగా ఇచ్చిన సంగతి గౌరవసభ్యులకు తెలిసిన విషయమే. గిరిజన ప్రాంతాలలో గిరిజనులందరికి విద్యావకాశాలు నెలకొల్పడానికి సౌకర్యాలు కల్పించాము. నిధుల కేటాయింపులో గిరిజనాభివృద్ధికి గత 5 సంవత్సరాలలో ఏడు రెట్లు పెరిగింది. 1982–83 వ సంవత్సరంలో రు. 4.50 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు. 30 కోట్లకు నిధులను పెంచడం జరిగింది. గిరిజనుల అభివృద్ధికి చేపట్టిన పథకాలు గిరిజన సంక్షేమం క్రింద గిరిజన ఉపప్రణాళికల పద్దులో చెప్పడం జరిగింది. అందుచేత వాటిని గురించి వివరించనవసరం లేదని భావిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం తీసుకొన్న నిర్ణయంలో భాగంగా రాజ్యాంగంలోని 5 వ షెడ్యూలు ప్రకారం గిరిజన ప్రాంతాలలో ఉన్న 9 రకాల ఉద్యోగాలకు గిరిజన యువకులకే పూర్తిగా కేటాయించడం జరిగింది. గ్రామ సహాయకులు, రికార్డ్ అసిస్టెంట్లు, టీచర్లు, అసిస్టెంట్లు, అటెండర్లు, డెప్యూటీ సర్వేయర్ ఫారెస్ట్

గార్డ్, 50 శాతం ఫారెస్టర్స్, ఎక్సైజు కానిస్టేబుల్స్ పోస్టులను రిజర్వ్ చేయడం జరిగింది. ఇది ఏ రాష్ట్రంలో లేని నిర్ణయం, మన తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం ఆదర్శవంతమైనదని చెప్పక తప్పదు. పై చర్య వల్ల గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు ఉపాధి కల్పనా అవకాశాలు కల్పించడమే కాకుండా వారు కూడా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఉంటున్నారు పైన చెప్పిన కార్యక్రమాలే కాకుండా ప్రధానంగా నీటిపారుదల, విద్యుత్, నీటి సరఫరా, రోడ్లు, విద్య తదితర సౌకర్యాలను గిరిజన ఉప ప్రణాళిక ద్వారా సమకూర్చు కుంటున్నాం గౌరవనీయులైన సభ్యులు సర్వశ్రీ రాంభూపాల్ చౌదరి, మాధవ రెడ్డి, సూర్యారావు చౌహాన్, లింగయ్య దుక్కు జయరాం, బొజ్జి, ఓంకార్ గారు ఎన్నో సలహాలు ఇచ్చారు. వారి సలహాలలో చాలా వరకూ సంబంధిత సమాచారాన్ని బడ్జెట్ ప్రతులలో పొందుపరచడం జరిగింది. అందులో లేని సూచనలను పరి శీలించి తగుచర్య తీసుకోవడం జరుగుతుంది. గోదావరి వరదల వల్ల హాస్టల్‌లో గల విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వలేదన్నారు. రు. 4 లక్షలు అందుకోసం ఉభయ గోదావరి జిల్లాలకు అదిలాబాదు, ఖమ్మం జిల్లాలకు ఇచ్చాము. లింగయ్య గారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలలో గిరిజనులకు రిజర్వు చేసిన పోస్టులలో ఒక్కటి కూడా భర్తీ చేయలేదన్నారు. సమాధానంగా ఓంకార్ గారు తమ ప్రసంగంలో చెప్పారు. శర్మగారు అధికారిగా ఉండగా రెండు వందల మంది ట్రయిబల్స్‌కి ఉపాధి కల్పన చేశారని వారన్నారు. మేము కూడా గత సంవత్సరం 1000 ట్రయిబల్ టీచర్స్ పోస్టులను వారితోనే భర్తీ చేశాము. 270 మందికి సేల్స్‌మెన్‌గా నియామకం ఇచ్చాము. 1090 మంది టీచర్లని వేయబోతున్నాము అని తెలియచేస్తున్నాను. కనుక కోత తీర్మానాలను త్రోసిపుచ్చి, గిరిజనాభివృద్ధికి చెందిన డిమాండు కనుక దీనిని యధాతధంగా ఆమోదించాలని తమరిని కోరుతున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ ఎం. బి. చౌహాన్ :అధ్యక్షా, మంత్రిగారు నేను అడగబోయే ప్రశ్నలకు సమాధానం వెంటనే చెప్పనక్కరలేదు. నా ప్రశ్నలు రికార్డు అయితాయి కనుక తాఫీగా వాటిని చదువుకుని అమలు చేయాలని కోరుతున్నాను.

1. డి. టి. డబ్ల్యు కార్యాలయాలలో గురించి కర్ణాటక బార్డరులో ఉన్న వారంతా మన్ననూరు వెళ్లాలి. జిల్లా కేంద్రమయిన మహబూబ్‌నగర్‌లో లేకుండా చేశారు. మన్ననూరులో పెట్టారు. కనుక జిల్లా హెడ్‌క్వార్టర్సులో సబ్ ఆఫీ సయినా పెడతారా?

2. జనగాం, చేర్యాల వారు ఏటూరు నాగారం వెళ్లాలి. కను: వరంగల్ లో సబ్ ఆఫీసు పెడితే బాగుంటుంది.

3. ఖమ్మం మెట్ట ప్రాంతం వారు పాల్వంచ వెళ్లాలి. జిల్లా కేంద్రాన్ని మారుస్తారా లేక సబ్ ఆఫీసు పెడతారా? కనీసం దరఖాస్తు కూడా పెట్టుకొనే అవకాశం లేకుండా ఉంది.

4. డి. టి. డబ్ల్యులలో ఐ. టి. డి. ఎ. లో ప్రాజెక్టు ఆఫీసర్లుగా రెవెన్యూలో గల ఆర్. డి. వో. లను ఇస్తారు కానీ ట్రయిబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ లలో గల ఎస్. సి. ఎస్. టి. లకు ఎందుకు ఆ ప్రమోషన్ ఇవ్వరు? పరిశీలిస్తారా?

5. గత సంవత్సరం గృహ నిర్మాణ సంస్థకు ర. 200 లక్షలు ఇస్తే, ఈ సంవత్సరం రు. 50 లక్షలే ఇచ్చారు. ఈ ప్రశ్నలకు తాపీగా వారు సమాధానం చెప్పాలని మనవి.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎం. నర్సింహులు) :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, హరిజన సంక్షేమం గురించి సమాధానం చెప్పబోయే ముందు, వీటి గురించి ఒక విషయం మనవి చేస్తాను. హరిజన సంక్షేమం అంటే దేశ సంక్షేమమని అర్థం. ఈనాడు స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలయినా హరిజనుల కోసం ప్రత్యేకమైన విధానం లేక, పూటకి గతిలేని హరిజనులను తాటాకు గుడిసెలలో పెట్టి కేవలం వాగ్దానాలతో కడుపులు నింపి, మాటలతో కాలాన్ని గడిపిన సంగతి 35 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో అయితేనేమి, 40 సంవత్సరాలుగా దేశంలో అయితేనేమి ఉంది. ముఖ్యంగా ఈ దేశంలో హరిజనులకు......

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు :— ఒక క్లారిఫికేషన్. 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో హరిజనులకు ఏమీ జరగలేదన్నట్లు మాట్లాడుతున్నారు మంత్రిగారు, అందుకే వారు పెరిగి, చొక్కా వేసుకుని, చదువుకున్నారు అంటే 35 సంవత్సరాలలో వారున్నట్లే ఆ 35 సంవత్సరాలే వారిని నిలబెట్టింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నర్సింహులు :బాపిరాజుగారికి సమాధానం వెంటనే చెప్పడానికి ప్రయత్నిస్తాను. ఈ హరిజనుల పట్ల 35 సంవత్సరాలలో జరిగిన అన్యాయాలు, పేద ప్రజానీకాన్ని దోచుకున్న ప్రభుత్వం ఉన్న పరిస్థితులలో ఈ దేశంలో, రాష్ట్రంలో ఎన్నో త్యాగాలు చేసి, ఎన్నో శ్రమలకు ఓర్చి చేసిన కష్టానికి సరైన ఫలితం పొందలేక అనేక బాధలకు గురి అయి అనుభవిస్తున్న హరిజనులున్నారు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో 1982–83 బడ్జెటుని ఒక్కసారి తమ దృష్టికి తెస్తున్నాను.

1982–83 లో రు. 77 కోట్ల 97 లక్షల, 85 వేల 900. 1987-88 లో 203 కోట్లు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— 1982–83 రాష్ట్ర బడ్జెటు ఎంత? ఇవ్వాడు బడ్జెటు ఎంత?

శ్రీ ఎం. నర్సింహులు :—అది వారి ఇన్‌ఎఫిషియెన్సీకి కారణం. నాయకత్వ లోపము. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:— ఇది పబ్లిక్ స్పీచా?

శ్రీ ఎం. నర్సింహులు:— హరిజనులపట్ల ప్రేమ వున్నట్లు నటిస్తే సరిపోదు వాస్తవముగా పేదవారికి అందవలసినది అందకుండా చేసిన విషయాన్ని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— కాంగ్రెస్ చేసిన కృషి వల్లనే వారు మంచి స్థానాలకు రాగలిగారు.

శ్రీ ఎం. నర్సింహులు:— బాపిరాజుగారు చాలా మంచివారు. వారికి హరిజను లంటే ఇంతో అంతో అభిమానం వుండవచ్చు.

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— ఏమైనా వుంటే బయటకు వెళ్లి మాట్లాడవచ్చు.

శ్రీ ఎం. నర్సింహులు :— వాస్తవ పరిస్థితిని గమనించాలి.

శ్రీ కె. బాపిరాజు :— మంత్రిగారు చదుకొన్న వ్యక్తి. మంచి భాష వుంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చెప్పాలి. మంత్రిగారు ఉత్సాహంగా సభను వారితో తీసుకువెళ్లి ఓటు చేయించుకునే ప్రయత్నం చేయాలి.

శ్రీ ఎం. నర్సింహులు :— బడ్జెటు విషయానికి వస్తే తెలుగుదేశం ప్రభుత్వం ఎన్. టి. రామారావుగారి నాయకత్వంలో హరిజనులకోసం, పేదవారి కోసం, దిక్కులేని వారికోసం, తిండిలేనివారికోసం శాశ్వతంగా వుండే విధానములో అనేక కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతున్న పరిస్థితులు వున్నాయి. లాండ్ అక్విజిషన్ విషయంలో ఈ 4 సంవత్సరాలలో 60 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. గతంలో కేవలం రు. 44 కోట్లు అని తమద్వారా మనవిచేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం పేదవారికోసం, హరిజనులకోసం బలహీన వర్గాల వారి కోసం ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు సాగుతున్న విషయం అందరికి తెలిసినదే. దీనికి రు. 13 కోట్లు కేటాయించాము. హరిజనులకు యిళ్లు కట్టిన చోట వర్షం వచ్చినా, తుఫాను వచ్చినా, లేక పండుగ సందర్భాలలోను ఉపయోగించు కొనడానికి వీలుగా పెద్ద మొత్తములో కమ్యూనిటీ హాల్స్‌ని కట్టిస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో కేవలం 20 కమ్యూనిటీ హాల్సును కట్టిస్తే 214 కమ్యూనిటీ హాల్స్‌ని హరిజనులకోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టిస్తున్న విషయాన్ని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. విద్య సాంఘిక అసమానత్వం తొలగాలన్నపుడు హరిజనులు వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నా విద్య ముఖ్యం. టెక్నికల్ కోర్సులు అవసరం. ఉన్నవారికి రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి హరిజనులకు కూడా ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాలనే ఉద్దేశ్యములో పెట్టాము. భారతదేశములో ఎవరూ చేయని ఆదర్శవంతమైన విధానమని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో 68 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెట్టడం జరిగింది. 7-00 p. m.
దానికి 17,98,61,000 రూపాయలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా రెసిడెన్షియల్ ఐ. టి. ఐ. లు. పాలిటెక్నిక్స్ కోసం కోటి 50 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ రాష్ట్రంలో 2210 గవర్నమెంటు హాస్టల్స్

వున్నాయి. వాటిలో 2 లక్షల 26 వేల 390 మంది వుంటున్నారు. వాటి మెయిన్‌టెనెన్స్ కోసం తెలుగుదేశ ప్రభుత్వం 34 కోట్ల రూపాయలను కేటాయించిందని మనవిచేస్తున్నాను. అనేక సంవత్సరాల నుండి హాస్టల్స్‌లో రద్దీ పెరిగి వాటిలో వుండే విద్యార్థులకు చదువుకొనే వీలు లేకుండా వుంది. అందువల్ల ఎక్కువ రిజల్ట్స్ రాలేకపోతున్నాయి. ఆ రద్దీని తగ్గించడానికి 208 హాస్టల్స్‌ను శాంక్షన్ చేసింది ఈ తెలుగుదేశ ప్రభుత్వం అనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం వంద హాస్టల్స్‌ను కూడా శాంక్షన్ చేస్తున్నదని మనవిచేస్తున్నాను. వీటికి ప్రత్యేకంగా స్వంత భవనాలు కట్టటానికి 11 కోట్ల 15 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని కూడా మనవిచేస్తున్నాను. గరల్స్‌కు ప్రత్యేకంగా స్వంత హాస్టల్ భవనాలు వుంటే వారికి సౌకర్యంగా వుంటుందని ఎన్. టి. రామారావుగారి నాయకత్వం క్రింద వున్న తెలుగుదేశ ప్రభుత్వం భవన నిర్మాణం కొరకు కోటి 15 లక్షలు కేటాయించడం జరిగింది. దీనికి మ్యాచింగ్ గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం వుంది. పోయిన సంవత్సరం రావలసిన డబ్బు ఇంతవరకు రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన మ్యాచింగ్ గ్రాంటు 7 కోట్ల రూపాయలు వెంటనే రిలీజ్ చెయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. ఎన్. టి. రామారావుగారు, మన ముఖ్యమంత్రిగారు కూడా అనేకసార్లు ఉత్తరాలు వ్రాశారు, ఇక అనాథ శరణాలయాలు నాలుగు వున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 46 ను పెట్టడం జరిగింది. వాటికి ఒక కోటి 35 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఓల్డేజి పెన్షన్స్ నిమిత్తం 8 కోట్ల 66 లక్షలు కేటాయించడం జరిగింది. మన రాష్ట్రంలో వున్న 2 లక్షల 38 వేల 208 మంది వృద్ధులకు పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నది. లాండ్ లెస్ ఎగ్రికల్చరల్ లేబర్‌కు 5 లక్షల 64 వేల 400 మందికి సహాయం చేయటానికి 16 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. విడో పెన్షన్స్ 4900 మందికి ఇవ్వడం జరుగుతున్నది. ఈ సంవత్సరం 5 వేల మందికి ఇవ్వదలచుకున్నాము. దానికి 3 కోట్ల 37 లక్షలు కేటాయించడం జరిగింది. బాండెడ్ లేబర్ మన రాష్ట్రంలో 28,428 మంది వుంటే వారిలో కేవలం 20801 మందిని రిహాబిలిటేట్ చేయడం జరిగింది. మిగిలినవారి కోసం కోటి 50 లక్షలు కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను. జోగినుల కోసం, వారిని ఆదుకోటానికి, వారి పరిస్థితులను చక్కదిద్దటానికి తెలుగుదేశ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ వారి కొరకు ప్రత్యేకంగా 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను, వారు మంచిమార్గంలో బ్రతకటానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా బెగ్గర్ హోమ్స్ కొరకు 11 లక్షలు కేటాయించడం జరిగింది. హోమ్స్ ఫర్ ఏజ్డ్‌కు 4 లక్షలు కేటాయించడం జరిగింది. వాటిలో 375 మంది వుంటున్నారు. వారికి ఫ్రీ ఫుడ్, ఫ్రీ మెడికల్ ఎయిడ్ ఇవ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ రోజు అంటరానితనం ప్రతిచోటా కనపడుతున్నది., రోజు రోజుకూ పెరుగుతున్నది అని ప్రతివారు చెబుతున్నారు. దాని నివారణకు తెలుగుదేశ ప్రభుత్వం కంకణం కట్టుకొని సంచార న్యాయస్థానాల ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకుని అందుకోసం 85 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. కేంద్రం నుండి

మనకు రావలసిన షేర్ ఎస్. సి. కార్పొరేషన్‌కు సంబంధించినది రాలేదు. కేంద్ర వెంటనే రిలీజు చేయటానికి బాపిరాజుగారు శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఎస్. సి. స్టూడెంట్స్ ఐ. పి. ఎస్. ఐ. ఎ. ఎస్. పరీక్షలకు వెళ్ళటానికి వారికి ట్రయినింగ్ ఇవ్వటానికి అందుకోసం ప్రత్యేకంగా 16 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ అన్నిరకాల కార్యక్రమాలను చేపడుతూ తెలుగుదేశ ప్రభుత్వం హరిజన సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నదని మనవిచేస్తున్నాను.

ఈ తెలుగు దేశము ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తరువాత చేసిన కొన్ని ముఖ్య కార్యక్రమాలను వివరిస్తాను. అవి 21 పాయింట్స్ క్రింద వున్నవి. వాటి గురించి మనవి చేస్తాను. విడో పెన్షన్స్ గాని Scholarships to those engaged in the occupations of study tours and excursions. Residential Polytechnics అదే విధంగా pensions to landless, Library facilities, medical aid and supply of games and sports material for Government Hostels, Loans to S.C. Employees అంటే ఎవరైనా చదువుకొని యితర దేశాలకు వెళ్లవలసిన అవసరం వున్నప్పుడు వారికి కూడ ఋణాలు ప్రత్యేకంగా డబ్బు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం ఎటువంటి వుద్దేశముతో వుందో. పేదలపట్ల ఏ విధంగా ఆలోచిస్తున్నదో చెప్పడానికి నిదర్శనము:గా మనవి చేస్తున్నాను. అదే విధంగా Universal Essential Text Books for S.Cs. in Engineering and Medical Colleges. Medical Relief to S.C. patients undergoing to Bye-pass Surgery విశంగా షెడ్యూల్డు కులాలకు చెందిన బీదవారు ఎవరైనా బైపాస్ సర్జరీ చేయించుకోవాలన్నా లేక హార్ట్ ఎటాక్ వచ్చి ఏదైనా చేయించుకోవాలనుకున్నా ఎక్కడైనా ఫారిన్ కంట్రీస్‌కు వెళ్లి చేయించుకోడానికి సౌకర్యాలు లేని పరిస్థితి వుంది. కాని తెలుగు దేశము ప్రభుత్వము ఋణాలు అటువంటి వారి కొరకు రెండు లక్షలు కేటాయించిందని మనవి చేస్తున్నాను. అదేరకంగా ఇరిగేషన్ విషయము మనవిచేస్తాను. ఏవో ఆవులను, బర్రెలను యిచ్చి నమ్మించడానికి వీలు లేదు. అందుకని తెలుగు దేశము ప్రభుత్వము అగ్రికల్చరల్ ల్యాండు డెవలప్ చేయడానికి వారికి బావులు త్రవ్వించడానికి 12 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఎన్.టి. రామారావు గారి నాయకత్వములో హరిజనుల కొరకు చేపట్టిన కార్యక్రమము అని మనవి చేస్తున్నాను. అదర్ డెవలప్‌మెంటల్ స్కీమ్సు అంటే ఎక్కడైనా అవసరం వుంటే వాడుకోడానికి 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. Liberation and rehabilitation of joging women. ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేకంగా టైలరింగు నేర్పించి వారి ద్వారానే బడి పిల్లలకు, హాస్టళ్ళలోని బోర్డర్సుకు బట్టలు కుట్టించడానికి ట్రేనింగు యివ్వడం జరుగు

తోంది. దాని కొరకు 12 లక్షలు కేటాయించడం జరిగింది. Scouting and guiding fir hostel boys. దాని కొరకు 2 లక్షల 75 వేలు కేటాయించి యీనాడు తెలుగు దేశము ప్రభుత్వము బలహీనవర్గాలైన పేదల కొరకు హరిజనుల కొరకు పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను. వాస్తవంగా పని చేస్తున్నది, మాటలు చెప్పడం కాదు, కల్లబొల్లి కబుర్లు కావు. నీతి, నిజాయితీతో ధర్మబద్ధంగా పని చేస్తూ యీ కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మనవి చేస్తున్నాను. చాలా మంది పెద్దలు మాట్లాడారు. హాస్టళ్లలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని చాలా మంది చెప్పారు. ముఖ్యంగా రాంభూపాల్ చౌదరి గారు ఒక విషయం చెప్పారు. విజిలెన్సు కమిటిని వేయాలన్నారు. హాస్టళ్ల మీద విజిలెన్సు కమిటీని గత సంవత్సరమే ఏర్పాటు చేయడం జరిగింది. పని కూడా చేయడం జరుగుతోందని చెబుతున్నాను. పోతే యీనాడు 14 పర్సంటు వున్న రిజర్వేషనును 15 పర్సంటుకు యీ ప్రభుత్వం పెంచింది. అందుకని తెలుగుదేశం ప్రభుత్వము యీ కార్యక్రమాలన్నింటిని చేపట్టి వాస్తవ దృష్టితో పని చేస్తున్నదని చెబుతున్నాను. పెద్దలు యిచ్చిన సూచనలను తప్పకుండా పాటించి ప్రభుత్వ పరంగా చర్య తీసుకోడానికి సిద్ధంగా వుందని మరొకసారి గౌరవసభ్యులకు మనవి చేస్తూ వారు ఏది అడిగినా, ఏది చేసినా, రిప్రజంటేషన్సు యిచ్చినా పేదవారికే సంబంధించి వుంటాయి గాబట్టి అవి తప్పకుండా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— విడో పెన్షన్స్ 1986–87 లో ఎంత మందికి యిచ్చారు? 87–88 లో ఎంత మందికి యివ్వనున్నారు? వృద్ధాప్యపు పెన్షన్స్ 86–87 లో ఎంత మందికి యిచ్చారు? 87–88 లో ఎంత మందికి సాంక్షను చేస్తున్నారు? మూడవది, ఈ రాష్ట్రములో హరిజనులకు రావలసిన వుద్యోగాలకు సంబంధించి 20 పర్సంటు ఖాళీలు వున్నవి—భర్తీ గాకుండా — వేరియస్ డిపార్టుమెంట్సులో — అవి ఎప్పుడూ భర్తీ చేస్తారు ?

శ్రీ యం. నర్సింహులు :—1986–87లో 8 కోట్ల 66 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ మహమ్మద్‌జానీ :— ఎంత మందికి?

శ్రీ యం. నర్సింహులు :— 2 లక్షల 28 వేల మందికి 1986 లో కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. దానికిగాను 8 కోట్ల 66 లక్షలు యివ్వడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— జిల్లాకు రెండు వేల మందికి మించి సాంక్షను చేయకూడదనే నిబంధన వుంది. రెండు లక్షల మందికి ఎలా యిచ్చారు?

శ్రీ ఎమ్. నరసింహులు :— విడో పెన్షన్సు ఒక్కొక్క జిల్లాకు 2 వేల మంది చొప్పున 22 జిల్లాలకు ఇవ్వడం జరిగింది. 5 వేల మందికి ట్విన్‌సిటీసులో ఇవ్వడం జరిగింది. 1987–88 లో 5 వేల మందికి ఇవ్వాలని ప్రపోజ్ చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— వృద్ధాప్యపు పెన్షన్సు గురించి అడిగాను. వివిధ డిపార్టుమెంట్సులో హరిజనులకు ఇవ్వవలసిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పుడు భర్తీ చేస్తారు?

శ్రీ ఎమ్. నరసింహులు :— 1986–87 లో ఓల్డ్ ఏజ్ పెన్షన్సు 2 లక్షల 28 వేల మందికి ఇవ్వడం జరిగింది. దానికోసం 8 కోట్ల 66 లక్షల రు.లు ఇవ్వడం జరిగింది. రిజర్వేషన్సు గురించి అడిగారు. ఎక్కడెక్కడైతే ఖాళీలు ఉన్నాయో అవి మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తే వాటిని ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :— గత శాసనసభ సమావేశంలో షెడ్యూల్డు కాస్ట్స్ వెల్ఫేరు కమిటీ ఒక నివేదికను ఇవ్వడం జరిగింది. దానిలో ఆ విషయాలన్నీ పొందు పరచడం జరిగింది. ఈ శాసనసభా సమావేశంలో కూడా షెడ్యూల్డు కాస్ట్సు వెల్ఫేరు కమిటీ ఒక రిపోర్టును ఇవ్వబోతున్నది. ఈ రాష్ట్రంలో వేరియస్ డిపార్టుమెంట్సులో 20 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

శ్రీ ఎమ్. నరసింహులు :— తప్పకుండా పరిశీలించి వాటిని ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:— సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమం క్రింద కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ప్రభుత్వం తాను పెట్టే నిధులను కాగితాల మీద చూసుకొని సంతృప్తి చెందితే చెందవచ్చు కాని అవి సరిగా అమలు కావడం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. హాస్టల్సులో పిల్లలకు గడ్డి పెడు తున్నారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టరులో ఒక హరిజన హాస్టలు ఉంది. ఎ,బి,సి,డి అని నాలుగు విభాగాలుగా ఉంది. అక్కడ బిల్డింగు చాలా బాగున్నది. నలుగురు వార్డెన్సు ఉన్నారు. ఎక్స్‌పెన్షనుకు ఒక బిల్డింగు కట్టారు, దొడ్లు కట్టారు. కాని నీళ్లు లేవు. ఈ నెల మూడవ తేదీన నేను ఆ హాస్టలుకు వెళ్లాను. నీళ్లకోసం ఆందోళన చేస్తే ఒక ఓవర్ హెడ్ టాంకు కట్టారు, అది పాడైపోతున్నది. బిల్డింగు కూలే పరిస్థితి వస్తే కట్టిన నాలుగు మాసాలకు దానిని కూలగొట్టారు. దొడ్డికి వెళ్లడానికి అవి దొడ్లు కావు. దాదాపు పందుల దొడ్ల కన్నా హీనంగా ఉన్నాయి. నేను నా౽గు గంటలకు అక్కడకు వెళ్లాను. అప్పుడు పిల్లలకు అన్నం పెడుతున్నారు. పట్టి నీళ్లచారు పోస్తున్నారు. కొంత మంది పిల్లలు అన్నం లేదని ఏడ్చారు. నేను వెళ్లిన సంగతి తెలుసుకొని సమయానికి వార్డెన్ వచ్చి నాతో

ఇంగ్లీషులో సంభాషణ మొదలు పెట్టాడు. అయ్యా, మనం తెలుగువాళ్లం, తెలుగులో మాట్లాడుకుందాము, పిల్లలకు అర్థం కావాలి అని చెప్పాను. మాతో కూడా ఇంగ్లీషు తప్ప తెలుగు మాట్లాడడు అని ఏడు, ఎనిమిది మంది పిల్లలు చెప్పారు. మరుగు దొడ్లు చాలా దారుణంగా ఉన్నాయి. ఆ బిల్డింగులోనే ఒక భాగంలో కూర్చుంటున్నారు. ఎలక్ట్రిక్ వైరింగు సరిగా లేదు. లూజు కనెక్షన్సు. ఒక్క గదిలో కూడా లైటు లేదు. పిల్లలు తీసుకొని వచ్చి పెట్టుకుంటున్నారు. వర్షం వచ్చినప్పుడు గోడలు ముట్టు కుంటే షాక్ కొట్టి బాధపడుతున్నామని పిల్లలు అన్నారు. అక్కడ పిల్లలకు ఇచ్చే ఆహారంలో నీళ్లతో తప్ప నూనె తాలింపు వేయడం లేదు. ఇంత అధ్వాన్నంగా ఉంది. ఒక్కొక్క పిల్లవాడికి తిండికి రు. 100 లు ఇస్తున్నారు. అది చాలదు. కనీసం 150 రూపాయలు అయినా ఇవ్వాలి. వారికి పుస్తకాలు ఇవ్వలేదు. బట్టలు ఇవ్వలేదు మీరు రెండు సంవత్సరాలకు ఒకసారి దుప్పట్లు ఇస్తున్నారు. అవి కూడా చి గిపోయినటు వంటివి తీసుకొని వచ్చి ఇచ్చినట్లు చెప్పారు. వాటిని మీరు వెళ్లి పరిశీలించండి. గిరిజన సంక్షేమ మంత్రి గారు చెప్పారు—కొట్టుకొని పో బునవాటికి--పుస్తకాలు మొదలైనవి కొన డానికి 4 లక్షలు నాలుగు జిల్లాలలో ఇచ్చామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో డి. ఇ. ఒ. ఈ నాటికి పుస్తకాలు కొనడం కాని ఫర్నిచరు కొనడం కాని జరుగలేదు. మీరు విచారించండి. నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. దానిమీద యాక్షను తీసు కోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నరసింహులు :— తప్పకుండా.

శ్రీ కె. ఆదెన్న :— షెడ్యూల్డు కాస్ట్సు వారికి సి. ఐ. వెల్సును మంజూరు చేస్తున్నాము. వాటికి ఒక్కొక్క బావికి 30 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. కాని ఆ ఇరిగేషను వెల్సుకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేయకపోవడం వల్ల వారు వ్యవ సాయం చేసుకోలేకుండా ఉన్నారు. మన విద్యుచ్ఛక్తి బోర్డువారు ఆ బావులకు ఫ్రీగా విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేస్తే వారు వ్యవసాయం చేసుకొని లాభ పడటానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఈ విధంగా డిపార్టుమెంటుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నరసింహులు :— హరిజనులకు సంబంధించినటువంటి బావులకు 11 వేల రూపాయలు ఖర్చును భరించి అయినా ఎలక్ట్రిసిటీ బోర్డువారు కనెక్షన్సు ఇస్తున్నారు. ఎక్కడైనా దూరంగా ఉండి లక్షలు కావలసిన బావికి తప్ప మిగిలిన వాటికి చేస్తున్నారు. వాటికి కూడా అంచెలంచెలుగా ఎలక్ట్రిసిటీ బోర్డువారు చేస్తున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— ఖమ్మంలో బుక్సు ఇవ్వలేదనే విషయం చెప్పాను, దానిమీద యాక్షను తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. నరసింహులు :— బుక్సు కొనేటటువంటి విషయం ఉంటే నేను పరిశీలించి వెంటనే యాక్షను తీసుకుంటాను.

గౌరవసభ్యుడు :— రాష్ట్రంలో 68 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. వాటికి పక్కా బిల్డింగ్సు లేవు. అక్కడుండే విద్యార్థులకు కనీసావసరాలు తీరే పరిస్థితి లేదు. ఏ ఆశయాలతో ప్రభుత్వం ఆ పాఠశాలలు పెట్టిందో ఆ ఆశయాలు, ఉద్దేశాలు నెరవేరవు కనుక వాటికి పక్కా బిల్డింగ్సు కట్టించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎమ్. నరసింహులు : – అంచెలంచెలుగా బిల్డింగ్సు కట్టించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మనవిచేస్తున్నాను. గరల్సు హాస్టల్సుకు ప్రస్తుతం అన్ని జిల్లాలలో అన్ని హాస్టల్సుకు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ :— నేను మహబూబ్‌నగర్ పశ్చిమ గోదావరి, తూర్పు 7–30 p m
గోదావరి జిల్లాలలో చూశాను–రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆయా పాయింట్స్‌లో హరిజనులకు, గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఆ అభ్యర్థులు దొరకడం లేదని చెప్తూ, ఆ పోస్టులు మూడు సంవత్సరాలు ఉంచి ప్రభుత్వ అనుమతికోసం పంపి, అగ్రకులాల వారిని నియమిస్తున్నారు. కనుక ఈ గడువును మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలకు పెంచాలని అడిగాను. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి వెయ్యి రూపాయలు ఇవ్వడమే కాకుండా ఆ ఇద్దరిలో ఒకరికి తప్పకుండా ఉద్యోగం కల్పించాలని కోరాను. బుల్లారం, లెలదేవరపల్లి గ్రామాల్లో గిరిజనులు కొన్ని సంవత్సరాలుగా భూములు సేద్యం చేసుకుంటున్నారు, అయినా వారికి ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు, వారికి పట్టాలు ఇప్పించాలని అడిగాను. హరిజన వాడల్లోను, గిరిజన గ్రామాల్లోను ఎలక్ట్రిసిటీ ఇవ్వమంటే – ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు, పోల్స్‌లేవు, డబ్బులేదు అంటూ ఏవో సాకులు చెప్తున్నారు–వారికి వెంటనే విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించాలని అడిగాను.

శ్రీ ఎమ్. నర్సింహులు :— తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ మహమ్మద్ రజబలీ : – హాస్టల్సులో సరైన భోజన సదుపాయం, మంచి నీరు వసతి లేదని చెప్పాను. దానికి పరిశీలించడం ఏమిటి ? సరైన సమాధానం చెప్ప మనండి. చేయిస్తానని చెప్పకపోతే బాధ్యత ఎలా అవుతుంది ? ఫుడ్ చార్జెస్ వంద రూపాయల నుండి 150 రూపాయలకు పెంచాలని అడిగాను–దానికి కూడా సమాధానం చెప్పాలి. హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఎసైన్‌మెంట్ పట్టా భూములు లేని వారికి ఆ ప్రాంతాలలో రిస్ట్రిక్షన్ సడలించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ? ఎడ్వయిజరీ కమిటీల్లో మేము కూడా సభ్యులుగా ఉన్నాం. అసంబ్లీ ఉన్నప్పుడో, మాకు పనులు ఉన్నప్పుడో, మేము లేకుండా చూసి ఆ కమిటీ సమావేశాలు జరుపుతున్నారు. మేము అడుగుతున్నది పెద్ద పెద్ద వారి సంక్షేమం విషయం కాదు–పేదల సంక్షేమం విషయం అడుగుతున్నాము. ఇంత పొద్దు పోయే వరకు ఎందుకు ఇక్కడ కూర్చున్నాము–మంత్రిగారి నుంచి సరైన సమాధానాలు తీసుకుని వెళ్లి మా ప్రాంతాల లోని ప్రజలకు చెప్పాలన్న ఉద్దేశంతో ఉన్నాము–కనుక మంత్రి సరైన సమాధానాలు చెప్పాలి. మంత్రి పరిశీలిస్తాను అంటె మాకు ఎన్‌లైటెన్‌మెంట్ ఏమి వస్తుంది? పాయిఖానాలవిషయంలో హాస్టల్సు విషయంలో భూముల పట్టాల విషయంలో సత్వరం పరిష్కారం చేయడానికి మంత్రి చర్య తీసుకుంటారా ? హాస్టల్సు కమిటీ సమావేశాలు ఏ కలెక్టర్

ఆఫీసుల్లోనో కాకుండా హాస్టల్సులోనే ఏర్పాటు చేస్తే పిల్లల మంచి చెడ్డలు చూసి, వారి సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా ఉంటుంది. మంత్రిగారు బాధ్యతగా సమాధానం చెబితే మేము తెలుసుకుని ప్రజలకు చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి సమాధానాలే మేము చెబితే మమ్మల్ని వారు లెంపకాయ కొడతారు.

శ్రీ ఎమ్. నర్సింహులు :— ఖమ్మం జిల్లాలో హాస్టల్సు విషయం, నీటు లేదని, భోజనం బాగాలేదని చెప్పారు—దాని విషయంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతకంటే సమాధానం ఏమి చెప్పాలో నాకు తెలియడం లేదు. అక్కడ ఉన్న విషయాలు చెప్పారు—వెంటనే తప్పకుండా చర్య తీసుకుంటామని చెప్పాను.

శ్రీ మహమ్మద్ రజబలీ :— ఏ హాస్టలులో అయినా ఇది జనరల్ సమస్య అయిపోయింది. ఖమ్మంలోనే కాదు ఎక్కడ అయినా మీరు సర్‌ప్రయిజ్ విజిట్ చేయిస్తే తెలుస్తుంది.

శ్రీ ఎమ్. నరసింహులు:—విజిలెన్సు కమిటీ ఒకటి వేయడం జరిగింది—వారుపోయి చూసి, వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి విజిలెన్సు కమిటీ పనిచేస్తున్నది. గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి వెంటనే తగు చర్య తీసుకుంటాం.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— 1986–87లో 212 కమ్యూనిటీ హాల్సు కట్టాము అన్నారు. 1987–88లో ఎన్ని కట్టే ప్రతిపాదన ఉంది, ఎంత డబ్బు కేటాయించారు ? దానిలో ఎన్. ఆర్. ఇ. పి. ఆర్. ఎల్. ఇ. జి. పి., ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంత ఉంది ?

శ్రీ ఎమ్. నర్సింహులు :— 1987–88లో 49 న్యూ కమ్యూనిటీ హాస్టల్సు నిర్మిస్తారు—దానికి 75 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. గత 4 సంవత్సరాలకు కలిపి 214 కమ్యూనిటీ హాస్టల్సు నిర్మించడం జరిగిందన్నాను—ఒక్క 1986–87 సంవత్సరానికి కాదు.

శ్రీ కె. బాపిరాజు :— 75 లక్షల రూపాయలతో అన్ని బిల్డింగ్సు వస్తాయా? ఆ భవనాలు ఎంత గట్టిగా ఉంటాయి ?

శ్రీ ఎమ్. నర్సింహులు :— మీరు కట్టిన హట్స్ కంటే బాగానే ఉంటాయి.

శ్రీ కె. బాపిరాజు — ఏ స్కీమ్ క్రింద పెడుతున్నారు స్పెసిఫిక్ ఆన్సర్ ఇవ్వండి. నేను వేసిన ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ ఎం. నరసింహులు —అధ్యక్షా, ఆ బెంచెస్‌లో కూర్చున్న వాళ్లు (కాంగ్రెసు సభ్యులవైపు చూస్తూ) ఏదో దృష్టిలో పెట్టుకొని కక్షతో వాస్తవం కాని ప్రశ్నలు వేస్తున్నారు. తమరే నన్ను రక్షించాలి.

శ్రీ కె. బాపిరాజు — అడవి శాఖ మంత్రి, ముద్దు క్రిష్ణమనాయుడు గారికి పని లేదు. వారేదో సలహా యిచ్చారు ఇప్పుడే

(నవ్వులు)

శ్రీ ఎ. ధర్మారావు —విడో పెన్షన్ క్రింద గత సంవత్సరములో, 3 కోట్ల 35 లక్షల రూపాయలు 49 వేల మందికి బడ్జెటులో కేటాయించారు. ఈ సంవత్సరం అదనంగా 5 వేల మందికి ఇస్తామని అన్నారు. గత సంవత్సరం బడ్జెటు ఎలాట్‌మెంట్ 3 కోట్ల 35 లక్షలు కాగా, ఈ సంవత్సరం అదనంగా డబ్బు కేటాయించకుండా, అదే మొత్తాన్ని కేటాయించారు. మీరు, అదనంగా ఎంచుకొన్న 5 వేల మంది చనిపో తారని అంచనా వేశారా? డబ్బు లేకుండా ఎట్లా పంచుతారు అదనంగా వచ్చిన వారికి? మీరు తెరచిన ఆర్ఫనేజెస్ 46 వున్నాయి. గతంలో 3-4 వుండేవని అన్నారు. ప్రయివేటు ఆర్ఫనేజెస్ గతములో కొన్ని వందలుండేవి. ప్రభుత్వము వాటికి ఎయిడ్ ఇస్తూ వుండేది ఇపుడుస్టాప్‌చేసింది. అక్కడి వారు దిక్కుదివానా లేకుండా చచ్చిపోతు న్నారు. మీరు తెరచిన 46 ఆర్ఫనేజెస్ చాలడం లేదు. ప్రయివేటు వారు వారు నడుపుతున్న ఆర్ఫనేజెస్‌ను మెయింటెయిన్ చేయకుండా వదలిపెట్టారు. కనుక ప్రయి వేటు వారికి ఎయిడ్ కంటిన్యూ చేస్తారా? లేక మీరు సరిపోయినన్ని ఆర్ఫనేజెస్‌ను ఓపెన్ చేస్తారా? లోగడ ప్రయివేటు ఆర్ఫనేజెస్ వారికి ఎయిడ్ స్టాప్ చేశారు. వారికి ప్రభుత్వము ఎరియర్స్ యివ్వవలసి వుండగా, దానిని వాయిదాల పద్ధతిలో సంవత్సరానికి ఇంత అని ఇస్తున్నారు. ప్రభుత్వము అంత దివాలా స్థితిలో వుందా? ఒకేసారి వారి బకాయిలను చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

హౌస్ సైట్స్‌కుగాను ఈ సంవత్సరము 13 కోట్ల రూపాయలు కేటాయించి, గత సంవత్సరముతో పోల్చారు. గత సంవత్సరములో 18 కోట్ల రూపాయలు ఎలాట్ చేశారు. ఇపుడు 13 కోట్ల రూపాయలే ఎలాట్ చేశారు. దీనితో హౌస్ సైట్స్ ఎట్లా సాధిస్తారు? రైతులకు, ల్యాండు అక్వయిర్ చేసినందుకు గాను ఇంతవరకు 39 కోట్ల రూపాయలు బకాయి చెల్లించవలసివుంది. మీరు ఎలాట్ చేసింది 13 కోట్లు మాత్రమే. కొత్తగా డబ్బు రావడం లేదు. ఈ 13 కోట్లతో వడ్డీలకు కోర్టు ఖర్చులు తీర్చుటకే సరిపోతుంది. కొత్తగా ల్యాండు అక్వయిర్ చేయటానికి డబ్బు వుండదు. కోర్టుల నుండి దేనిమీదనైనా స్టేలు వస్తే, వాటిని వెకేట్ చేయటానికి డబ్బులులేవు. కోర్టులలో టెక్నికల్ గ్రవుండ్స్ మీద కేసులు కొట్టి వేస్తే, 3 మాసా లయ్యేదాకా ప్రొసీడింగ్స్ తీసుకోరు. ఇండ్ల స్థలాల విషయంలో మీరు ఫుల్‌స్టాపు పెట్టినట్లే. కాని ఈ సంవత్సరం అడుగు కూడా మీరు ముందుకు ..............

శ్రీ ఎం. నరసింహులు :— విడో పెన్షన్ అడిగారు. దాని విషయంలో తప్ప కుండా ఎంతవరకయితే ఇవ్వాలో ప్రపోజల్ పెట్టిన వ్యక్తులకు ఇస్తాము. విడోస్ అంటే 18 సంవత్సరాలుండి, పెండ్లి చేసుకొనిన వారి భర్తలు చనిపోయిన స్త్రీలు అందరూ దీని క్రిందకు వస్తారు. అయితే, మరల పెండ్లి చేసుకొనే స్త్రీలు కూడా వుంటారు కాన, అటువంటి వారు పోను, మిగిలిన వారికిస్తాము.

శ్రీ యు. సాంబయ్య :— రెండు విధానపరమైన ప్రశ్నలు అడుగుతున్నాను. నా దగ్గర ఎస్. సి. ల విషయంలో కొన్ని వినతి పత్రాలు వచ్చాయి. వీళ్లలో అనేక కులాలవారున్నారు. అందులో మేజరు కులాలు - 'మాల, మాదిగ'. మాల వారు చదువులో గాని, ఆర్థికంగా గాని ముందున్నారు. మాదిగ వారు వెనకబడి వున్నారు. వీళ్లకు బిసి. లకు రిజర్వేషన్ పెట్టినట్లుగా 'ఎ.బి.సి.డి.' గ్రూపులుగా రిజర్వేషన్ చేస్తారా? ఐ.ఎ.ఎస్. లాంటి పెద్ద పెద్ద పోస్టులలో వీళ్లుండడం లేదు. దీనికి ఏమి చర్య తీసుకుంటారు. దోభీలను ఎస్.సి. ల క్రిందకు చేర్చాలని ప్రభుత్వము రెకమెండ్ చేసింది. దోభీలు సమాజంలో అంటరాని వారు కాదు. అందువల్ల వాళ్లను ఎస్.సి. ల క్రిందకు చేర్చే ప్రతిపాదనను విరమిస్తారా?

శ్రీ ఎం. నరసింహులు — సాంబయ్య గారు చాలా విషయాలు అడిగారు. వారు అడిగిన అన్ని ప్రశ్నలు కేంద్ర ప్రభుత్వము వారు చేయవలసి వుంటుంది. హరిజనులకు అనేక విధాలుగా వివిధ కార్యక్రమాల క్రింద అభివృద్ధి జరుగుచున్నది. అందరికి ఆ అభివృద్ధి జరగాలనేదే ప్రభుత్వము యొక్క ఉద్దేశము. దోభీల విషయంకూడా కేంద్ర ప్రభుత్వము చూస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము చేసేది ఏమీ లేదు

(ఇంటరప్షన్స్)

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ అల్లాడి పి. రాజుకుమార్:— అధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన తరగతుల వారు అభివృద్ధిలోకి వచ్చారు...(ఇంటరప్షన్స్).. ఒక్కసారి పరిశీలించుకుంటే— గత ప్రభుత్వము 1982–83 లో 2,101 లక్షల రూపాయలు కేటాయిస్తే, 1987–88 లో తెలుగు దేశం ప్రభుత్వము 6,134 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ముఖ్య మంత్రి, అన్నగారు, ఎన్. టి. రామారావు గారు వెనుకబడిన తరగతుల వారికి ఏవిధంగా చిత్తశుద్ధితో వారి అభివృద్ధి కొరకు కేటాయింపులు చేశారో తెలుస్తుంది. పూరికే మాట్లాడడం కాదు. వారు ఆచరణలో చేస్తున్నారు. దానికి నిదర్శనం — మండల్ ఎలక్షన్స్‌లో 20 శాతం ప్రత్యేకంగా వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ ఇచ్చారు. ఇవన్ని చూసి, ప్రజలు ఏవిధంగా స్పందిస్తున్నారో మన కందరకు తెలుసు ఆరు ఎలెక్షన్స్ 5 సంవత్సరాలలో జరగటం ఒక నిదర్శనం.

బి. సి. వెల్‌ఫేర్ స్కీముల క్రింద మొదట హాస్టల్సు విషయం చూస్తే ఇప్పటికి మొత్తం రాష్ట్రములో 1215 హాస్టల్సున్నాయి. వీటిల్లో 1013 బాలుర హాస్టల్సు, 202 బాలికల హాస్టల్సున్నాయి. ఇందులోని స్ట్రెంగ్త్—బాలబాలికలు కలిసి 87.361 మంది వున్నారు. బాలురు 74,953 మంది వుండగా, బాలికలు 12,408 మంది హాస్టల్సులో ఉంటున్నారు. ఈ ప్రభుత్వము ప్రత్యేకంగా వెంటనే హాస్టలును పెట్టుకోవాలంటే, అద్దెకు తీసుకొని కొన్ని హాస్టల్సు వుంటున్నాయి. తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాత, 460 బి.సి హాస్టళ్లను పర్మనెంటు బిల్డింగులుగా కట్టడానికి డబ్బు కేటాయించడం జరిగింది. అందులో 194 ఇపుడు రెడీ అయిపోయినాయి. యింకో 90 హాస్టల్సు ఈ సంవత్సరము ఆఖరిలో తయారవుతాయని మనవిచేస్తున్నాను.

ఈ 1215 బి.సి. హాస్టళ్లలో ప్రత్యేకంగా, 747 హాస్టళ్లు మండల హెడ్ క్వార్టర్సులో ఉండడం, నిజంగా మనమందరం గర్వించాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ సంవత్సరము 1739 లక్షల రూపాయలు కేటాయించారు. హాస్టల్సు విషయంలో 50 నుంచి 100 వరకు బి. సి. హాస్టల్సు రావలసి ఉన్నదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. హాస్టల్సు విద్యార్థులకు ఈ సంవత్సరము అదనంగా 2,500 మంది నుంచి 5000 మంది వరకు వసతులు కల్పిస్తున్నాంది. హాస్టల్సు విషయంలో ప్రత్యామ్నాయ బిల్డింగ్సు లేవని చెబుతున్నారు. హాస్టల్సు ఏ విధంగా అభివృద్ధిలోనికి తీసుకుని వచ్చి వారికి తగిన వసతులు కల్పిస్తారా అని సభ్యులు మాట్లాడుతూ బి. సి. వారికి 61 కోట్ల రూపాయలు కేటాయించారు. ముష్టిగా పడేశారు అని చెప్పి మాట్లాడినారు. విత్తనం వేయగానే చెట్టురాదు. దానికి నీరు పోసి పెంచి పైకి తీసుకుని రావాలి. అప్పుడు చెట్టు పెరిగి పండ్లు కాస్తుంది. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయంలో ఒకటి క్లాసు నుంచి 10 వ తరగతి వరకు స్కాలర్‌షిప్స్ యివ్వడం జరిగింది. 1982-83 సంవత్సరములో 4,49, 143 మంది బెనిఫియర్సు ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 6,50,919 మంది బెనిఫియర్సు ఉన్నారని మనవి చేస్తున్నాను. 1, 2 తరగతుల వారికి 30 రూపాయలు, 3, 4 తరగతుల వారికి 45 రూపాయలు, 5 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు 50 రూపాయలు 8 వ తరగతి మంచి 10 వ తరగతి వరకు 70 రూపాయలు యివ్వడం వలన మొత్తం 6,51,000 మంది విద్యార్థులు బెనిఫిట్ పొందుతున్నారు. పోస్టు మెట్రిక్ మొదటి సంవత్సరము ఇంటర్మీడియేట్ నుంచి డాక్టరేట్ వరకు ఎన్నో సదుపాయలు కల్పించారు. 1982-83 సంవత్సరములో 421 లక్షల రూపాయలు కేటాయించారు. 1986-87 సంవత్సరములో 1289 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. పోస్టు మెట్రిక్ విద్యార్థులు 1982-83 సంవత్సరములో కేవలం 82 వేల మంది బెనిఫియర్సు ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పోస్టు మెట్రిక్ విద్యార్థులు, 1,21,000 మంది బెనిఫిట్ పొందడం జరిగింది. ఫిషర్‌మెన్ విషయం వచ్చేటప్పటికి వారిని కూడా హాస్టల్సు చేర్చుకుంటున్నాము. 50 ఆశ్రమ హాస్టల్సు ఉన్నాయి. ఈ సంవత్సరము క్రొత్తగా 8 హాస్టల్సు పెట్టడం జరిగింది. 400 మంది పిల్లలకు వసతులు కల్పించడం జరుగుతున్నది. కని విని ఎరుగని రీతిలో-ఐ ఏ యస్, ఐ. పి. యస్. కోర్సులకు ఈనాడు ప్రత్యేకంగా వారికి కోచింగ్ యివ్వడం కోసము 49 మందికి ప్రత్యేకంగా కోచింగ్ యిస్తే మొదటి సంవత్సరము 26 మంది ప్రిలిమినరీ పాసు అయినారు. ఐ టి ఐ లో చదువుకుంటున్న బి. సి. విద్యార్థులకు స్టైపెండు గురించి 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. స్టైపెండు 70 రూపాయల నుంచి 110 వరకు పెంచడం జరిగింది. న్యాయవాదుల ట్రైనింగు పిరియడులో మూడు సంవత్సరాల కోర్సులో మొదటి, రెండవ, మూడు సంవత్సరాల గురించి వారికి డబ్బు కేటాయించడం జరిగింది. న్యాయవాదులకు మొదటి సంవత్సరములో 300 రూపాయలు ప్రతి నెలకు, రెండవ సంవత్సరము చదువుతున్న న్యాయవాదులకు ప్రతి నెల 350

రూపాయలు, మూడవ సంవత్సరము చదుతువన్న న్యాయవాదులకు 400 రూపాయలు యిస్తున్నారు. వీరికి ప్రత్యేకంగా పుస్తకాల గురించి 1000 రూపాయలు సబ్సిడీగా యివ్వడం జరుగుతున్నది. 69 మంది స్టూడెంట్స్ చేరితే 49 స్టూడెంట్స్ సెలక్ట్ అయినారు. రెసిడెన్షియల్ స్కూల్స్ వెనుకబడిన తరగతుల గురించి ఏర్పాటు చేసినది మన రాష్ట్రమే. భారతదేశంలో మరి ఏ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల గురించి రెసిడెన్షియల్ స్కూల్సు ప్రారంభించలేదు. గత సంవత్సరము అన్నగారు 3 స్కూల్సు ప్రారంభించారు. సింహాచలం, నాగార్జునసాగరు, శ్రీశైలంలలో ప్రారంభించారని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కంప్లీట్ అయినది. ఒక స్కూలు వలన 2000 మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులు బెనిఫిట్ పొందు తున్నారు. మండల ఎన్నికలు జరిగినవి. మండల్‌వైజ్ మోరల్ స్కూల్స్ కొన్ని తీసు కోవడం జరిగింది. నెల్లూరులో కోటలోను, మెదక్ జిల్లాలో దౌలతాబాదులోను, అనంత పురంజిల్లాలో లేపాక్షిలోను ఒక్కొక్కటి చొప్పున మూడు ఆశ్రమ పాటశాలలు 1957–88 సంవత్సరంలో ప్రారంభించాలని ప్రతిపాదించడమైనది. ఈవిధంగా వీటిలో 70 శాతం సీట్లను వెనుకబడిన తరగతుల వారికి 9 శాతం సంచార తెగల వారికి, 15 శాతం షెడ్యూల్డు కులాల వారికి, 6 శాతం షెడ్యూలు తెగల వారికి రిజర్వు చేయడం జరిగింది. హాస్టల్సు ప్రయివేటు బిల్డింగ్సులో ఉన్నాయని, సౌకర్యాలు లేవని, ప్రాపరుగా మెయిన్‌టెయిన్ చేయడం లేదని, విద్యార్థులు చాలా యిబ్బందులు పడు తున్నారనియు చాలా మంది గౌరవసభ్యులు చెప్పినారు. ఈ విషయంలో 22 మంది శాసనసభ్యులు చెప్పారు. చాలా అవకతవకలు జరుగుతున్నాయి అని చెప్పినారు. శ్రీ వి. రాంభూపాల్ చౌదరి గారు మాట్లాడుతూ ప్రాపరుగా హాస్టల్సు మెయిన్‌టెయిన్ చేయడం లేదని, వాటిని చెక్ చేయాలని కోరారు. గత సంవత్సరం విజిలెన్సు కమిటీని వేయడం జరిగింది. గత సంవత్సరం కొన్ని అవకతవకలు జరిగినవి. హాస్టల్సును స్ట్రీమ్‌లైను చేసి విద్యార్థులకు మంచి వసతులు కల్పించి, హాస్టల్సును మంచి అభివృద్ధి లోనికి తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. డైట్ చార్జెస్ 85 రూపాయలుంటే 100 రూపాయలకు పెంచడం జరిగింది. హాస్టల్సులో జరిగే లూప్‌హోల్స్ బయటకు లాగి వాటిని దిద్దడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:— ఇ పి బి విద్యార్థుల విషయంలో పర్సంటేజ్ యిస్తున్నారా?

శ్రీ అల్లాడి పి. రాజ్‌కుమార్:— హాస్టల్సు విషయంలో అవకతవకలు జరుగు తున్నాయని అన్నారు. వాటి విషయంలో అధికారులు చర్యలు తీసుకోవడం జరుగు తుంది. బి. సి. వారి రిజర్వేషను విషయంలో గత సంవత్సరము జరిగిన విషయాలు మన అందరికి తెలుసు. నేను ఆ విషయంలోకి దాని లోతుపాతుల్లోకి పోవడం లేదు. క్రొత్తగా ఒక కమీషను ఏర్పాటు చేయడానికి ఏక్టివ్ కన్సిడరేషనులో ఉందని మనవి చేస్తున్నాము. మాధవరెడ్డిగారు, సూర్యారావు గారు టేపర్సు గురించి బార్బర్సు

గురించి, రజకుల గురించి మాట్లాడినారు. 555 దోభీఘాట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వారికి నీటి సౌకర్యము లేదని, కరెంటు లేక యిబ్బందులు పడుతున్నారని వారు చెప్పినారు. దీని విషయంలో నేను ప్రత్యేకంగా పవర్ మినిస్టరుగారితో సంప్రతించి ఎక్కడయినా విద్యుచ్ఛక్తి లేకుండా వుంటే తప్పకుండా ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. తరువాత లింగయ్య గారు మాట్లాడారు. చౌహాన్ గారు మాట్లాడి నపుడు దోబి ఘాట్స్‌కు వాటర్ ఎక్కడా లేదని వాళ్లకు విద్యుచ్ఛక్తి సప్లయి ఫ్రీగా యివ్వాలని కోరినారు. నా దృష్టికి స్పెసిఫిక్ కేసును తీసుకొని వస్తే లేదా ఆకేసు నాదగ్గరుంటే ఆ ఇబ్బందిని తొలగించడానికి ప్రయత్నిస్తాను. విద్యుత్చ్ఛక్తి ఫ్రీ సప్లయి చేయాలంటే అది సాధ్యపడదు. అయినా వీలైనంతవరకు ప్రయత్నము చేస్తాను. ఈ సందర్భంగా విద్యుశక్తి మంత్రి గారితో సంప్రతించి ఫార్మర్స్‌కు ఎట్లా ఇస్తున్నారో అదేవిధంగా యిచ్చేటట్లు చూస్తానని మనవి చేస్తున్నాను. రాజయ్య గారు మాట్లాడారు. స్కాలర్‌షిప్ సబ్ స్టాండర్డ్‌గా వుందని అన్నారు. 50 లు ఇస్తూ వుంటే దాన్ని 100 రూపాయలకు పెంచడం జరిగింది. రెండు జతల క్లోత్స్ స్టాండర్డ్ క్వాలిటీని సబ్ కమిటీ ద్వారా సెలెక్ట్ చేయించి యిప్పించే దానికి ప్రయత్నం చేస్తున్నాము. జయపాల్ గారు, సాంబయ్య గారు, దుక్కాగారు మాట్లాడారు. ఓంకార్ గారు మాట్లాడినప్పుడు, 'మాటల్లో కాదు, చేతల్లో చూపాలి, అని అన్నారు. చేతల్లో చేయాలంటే ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఏవిధంగా అభివృద్ధి చెందిందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే, గత 5 సంవత్స రాల క్రిందట ఎట్లా వుండింది? ఇపుడు ఎట్లా వుంది ? తెలుస్తుంది. తరు వాత రాజారమణి గారు మాట్లాడారు. స్కాలర్‌షిప్స్ విషయం వచ్చినపుడు, భారత దేశములో ఇంత పెద్దెత్తున బి. సి. లకు స్కాలర్‌షిప్పులు ఎక్కడా యివ్వలేదు. ఈ తెలుగు దేశం ప్రభుత్వము, అన్నగారి ఆధ్వర్యములో ఇంత మంది బి. సి. లకు ఇస్తు న్నామంటే హర్షించతగిన విషయం. చాలా మంది సోదరులు బి. సి. హాస్టల్సు మెయింటెనెన్స్ సరిగ్గా లేదని అన్నారు. విజిలెన్స్ సెల్ అనేది ఒకటి వుంది. దానిద్వారా క్రమశిక్షణతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. సోదరులు పండరి గారు, భానుమతి గారు మాట్లాడారు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్, వారి ట్రెయినింగ్ గురించి, గత సంవత్సరములో 49 మందిని ఐ.ఏ. ఎస్. ఐ.పి.ఎస్ కు కూర్చోబెడితే 26 మంది ప్రియిమరిలోనే పాసయ్యారు. మిగతా వారు మొదటి టెస్ట్‌లోనే పోయారు. దీని క్రింద ప్రత్యేకంగా బడ్జెటును కేటాయించి, చిత్త శుద్ధితో ట్యూటోరియల్ కాలేజీలలో ట్రెయినింగ్ యివ్వడానికి ప్రభుత్వము కృషి చేస్తుంది. సోదరులు శ్రీపాదరావు గారు మాట్లాడినప్పుడు రిజర్వేషన్ గురించి మాట్లాడారు. ఇప్పుడే చెప్పాను సోసియో ఎకనామిక్ సర్వే ఇంకా జరుగుచున్నది. 90 శాతం పూర్తి అయింది. అది పూర్తి కాగానే వెంటనే, తప్పకుండా అన్నగారు ఏదయితే వాగ్దానము చేశారో దానికి కట్టుబడి వుంటామని మనవి చేస్తున్నాను. పెద్దలు రామచంద్రారెడ్డి గారు మెదక్ జిల్లాను గురించి ప్రత్యేకించి చెప్పారు.

మొత్తం జిల్లా రిజల్టు చూస్తే 86–87 లో మెదక్ జిల్లాలో 683 విద్యార్థులు కూర్చుంటే, 349 విద్యార్థులు పాసయ్యారు. ఇది 57.4 శాతం వుంది, మరి పెద్దలు ఏవిధంగా చెప్పారో ? వారు యింకో విషయం చెప్పారు. పై . క్లాసులకు వెళ్లేటప్పటికి బోర్డర్సు హాజరు కావడం లేదని చాలా తక్కువ శాతంలో హాజరవుతున్నారని అన్నారు, దానికి అవసరమైన కటినమైన చర్యలు తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను. పెద్దలు చిత్తరంజన్ దాసు గారు చెప్పారు. ఎ.సి.బి. వారు కేవలం వెనుకబడిన తరగతుల వారిపైననే రెయిడ్స్ చేస్తున్నారని అన్నారు. అది సత్య దూరమని మనవి చేస్తున్నాను. ఎవరైతే తప్పు చేస్తారో వారు ఏ క్యాస్ట్‌కు చెందిన వారైనా, వారిని ఈ ప్రభుత్వము స్పేర్ చేయదని మనవి చేస్తున్నాను. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద బి.సి. కార్పొరేషన్ ఏదయితే 20 శాతం మార్జిన్ మనీ, సబ్సిడీ ఇస్తున్నదో దాన్ని కొంత మంది సోదరులు దుర్వినియోగం చేస్తున్నారు. ఉదాహరణకు — బి.సి. కార్పొరేషన్‌లో కొందరు సోదరులకు లారీ కొనుగోలుకు లక్ష రూపాయలు మంజూరు చేస్తే, లారీని అమ్ముకొని ఆ విధంగా డబ్బును దుర్వినియోగం చేయడంవల్ల, వేరే పేదవారికి, అత్యంత అవసరమున్న వారికి లోను యివ్వలేని పరిస్థితి వస్తున్నది. ఐదువేలే మార్జిన్ మని, 20 శాతం మార్జిన్ లోను యివ్వడం జరుగుచున్నది. మనస్సు మార్గం వుంటుంది. దానికి అనుగుణంగా నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండే. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీములో 5వేల రూపాయలు సబ్సిడీ యివ్వడమే కాకుండా డి. ఆర్ డి. ఎ. స్కీము క్రింద 33 1/2 శాతం సబ్సిడీ యివ్వడం జరుగుతుంది. మిగతది బ్యాంకు ఇస్తుంది. మిగతా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోటానికి ఎన్నో విధాలుగా వున్నాయి. అది చేసు కుంటే కనీసం కొంతవరకయినా ఎంప్లాయిమెంట్ ప్రాబ్లం తీరుతుంది. షెఫర్డ్స్ గురించి చెప్పారు. గొర్రెలకు ఈ సంవత్సరం 15,46,000 రు.లు కేటాయించాము. అది 22 హాస్టళ్లకు, 1100 మంది విద్యార్థులకు అవకాశము కల్పించడానికి కేటాయించడం జరిగింది. అదేవిధంగా సోదరులు టాడీ టాపర్స్ గురించి మాట్లాడారు. ఇందులో 90 శాతం బోగస్ సొసైటీలున్నాయి. వాటిని ఏడవుట్ చేయాలంటే చిత్తశుద్ధితో ఒక నిర్ణయానికి రావాల్సి వుంది. ఏవిధంగానైనా అన్నగారి .....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. చినమల్లయ్య :— 90 శాతం సొసైటీలు బోగస్‌వి అనటం తప్పు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— బోగస్ సొసైటీలని చెప్పి, వారి యొక్క పొట్టలు కొడుతున్నారు. వారన్నమాట తప్పు.

శ్రీ అల్లాడి. పి. రాజకుమార్ :— ఎంత శాతం వున్నా బోగస్ సొసైటీలు వున్నాయి. వారికి సహకార సంఘాల నుండి గీత కార్మికులకు న్యాయం చేస్తానని మనవి చేస్తున్నాను. చిత్తశుద్ధితో తెలుగు దేశం ప్రభుత్వము వెనుకబడిన తరగతుల వారికి ఏ విధంగా వెలుగు చూపించారో తమద్వారా మనవి చేశాను. ఈ కట్‌మో

షన్లను గౌరవ సభ్యులు ఉపసంహరించుకొని, తెలుగు దేశం ప్రభుత్వము వెనుకబడిన తరగతుల వారికి చేపట్టిన కార్యక్రమాలను అభినందించి, ఈ డిమాండును అందరు గౌరవ సభ్యుల్లు ఏకగ్రీవంగా ఆమోదించి, పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— ముఖ్యంగా పట్టణాలలో దోభీ ఘాట్స్ నిర్మాణం సరిగ్గా జరగడం లేదు. ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో గత నాలుగు సంవత్సరాల నుండి వరుసగా కలెక్టరుకు, మునిసిపల్ కమీషనరుకు ఈ విషయం గురించి వ్రాసి నప్పటికి, ఇప్పటికి కూడా చేపట్టలేదు. హాస్టళ్లలో ఇ.బి.సి. వారికి ఏ శాతం ప్రకారం వసతి కల్పిస్తున్నారు. ఇ.బి.సి. లలో కూడా చాలా మంది, పేద విద్యార్థులు వున్నారు. వారికి మీరు ఏశాతం యిచ్చి ఆదుకొంటున్నారు?

డా. అల్లాడి పి. రాజకుమార్:—అధ్యక్షా, దోభీఘాట్స్ విషయంలో ప్రత్యేకంగా ఏమైనా గౌరవసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే నేను జిల్లా కలెక్టరు ద్వారా ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చి దానిని రెక్టిఫై చేయిస్తామని మనవి చేస్తున్నాను. ఇ. బి. సి. క్లాస్‌కు 5 పర్సెంటు ఇస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:—చాల తప్పు అది చాల అన్యాయం. దానిని పెంచేదానికి ప్రయత్నం చేయాలి.

డా. అల్లాడి పి. రాజకుమార్:—ఈ 5 పర్సెంటు ప్రతి హాస్టలుకి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య:—మన గవర్నమెంటు ప్రతి మండలంలో బి. సి. హాస్టలు నిర్మాణం కొరకు పూనుకుంటాను అని వాగ్దానం చేసింది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో 4 మండలాలు ఉంటే 2 మండలాలలో బి. సి. హాస్టల్సు లేవు. ఇప్పుడు అయినా ఆ బి. సి. హాస్టల్సు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఒకటి. ఇందుర్తి నియోజకవర్గం అంటే ఒక నియోజక వర్గం గ్రామం అయినటువంటి పెద్ద గ్రామాలలో కూడా హాస్టల్సుకావాలని మేము గత రెండు సంవత్సరాల నుంచి పదే పదేకోరుతూ ఉన్నాము. అటువంటివాటికి కూడా ఇవ్వడం లేదు. అవి ఇవ్వడానికి ఆలోచిస్తుంగా? బి. సి. బావులకు, వ్యవసాయ బావులలో ఇన్ వెల్ బోరులు వేయడానికి లెక్కలు సేకరించడం జరిగింది. అన్ని బావులలో బండలు ఉన్నటువంటి బావులలో వేయిస్తాము అన్నారు. నా కాన్‌స్టిట్యుయన్సీలో కరీంనగర్ జిల్లాలో అనేక గ్రామాలలో ఒక్క బావిలో కూడా ఇన్‌వెల్ బోరు వేయించ లేదు, అటువంటిది, ఎందుకంటే బండలు పడ్డవి కాబట్టి ఈ సంవత్సరమైనా వాళ్లకు ఇన్‌వెల్ బోరులు వేసి నీళ్ల ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తారా? అదే విధంగా బి. సి. లలో వడ్డెర వాళ్లను చేర్చారు. వడ్డెర వాళ్ల అంటే రాళ్ల కొట్టుకుని బతికేటటువంటి వారు. ప్రత్యేకంగా అణగారి పోయినటువంటి జీవులు. అటువంటి వాళ్లను బి. సి. లో చేర్చారు. వాళ్లని ఎస్. టి. లో చేర్చడానికి ఈ ప్రభుత్వం ఏమైనా రెకమెండేషన్ చేస్తుందా? అదే విధంగా వాళ్ల ఇళ్ల నిర్మాణముగాని

వాళ్లకు ఎద్దు మొదలైన వసతులు కలిగించేందుకు ఆలోచన ఏమైనా ప్రభుత్వం చేస్తుందా? మీరు అంటున్నారుగాని అది అమలు జరగడంలేదు. అది ఇంప్లిమెంటు కావడానికి తగుచర్యలు తీసుకుంటారా?

డా. అల్లాడి పి. రాజకుమార్:— మండలాలవారిగా నేను చెప్పాను. ఇదివరకే 1215 మండలాలకు 747 మండలాలలో కవరు అయ్యాయిఅని చెప్పాను. మిగతా 357 మండలాలకు ఫేజుడు మేనర్‌లో ఈ సంవత్సరంలో 50 నుంచి వంద హాస్టల్సు ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా మండలం వారిగా ప్రిఫరెన్సు ఇవ్వడం జరుగుతుంది. ఇన్‌వెల్ బోర్‌లను గురించి అడిగారు. అది పరిశీలిస్తాము. వడ్డెర వారి విషయంలో అటువంటి ప్రతిపాదన ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:—బి. సి. హాస్టల్సు విషయంలో బాలికలు ఉన్నటువంటి హాస్టల్సు ఎట్లా ఉన్నాయి అంటే ఆ బాలికలు పారిపోయే పరిస్థితి వచ్చింది. అక్కడ ఉన్నటువంటి వార్డెన్సు ఎంతవరకు రక్షణ కల్పిస్తారు? మంత్రిగారు రక్షణ కల్పిస్తారా? గోలుకొండలో ఒకటి ఉంది వారికి రక్షణలేదు. దోభీ ఘాట్స్ విషయంలో రజకులు 27 సంవత్సరాల నుంచి ఇందిరా పార్కు దగ్గర దీనదయాళ్ నగర్ అని పేరు పెట్టుకుని వాళ్ళు కొన్ని సంవత్సరాలనుంచి ఉంటే వాళ్ళు పట్టాలు అడుగుతుంటే ఇచ్చిన నాధుడు లేడు. వాళ్లకు పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తారా?

డా. అల్లాడి పి. రాజకుమార్:—గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు, తప్పకుండా ప్రత్యేకంగా సందర్శించి అవకతవకలు ఉంటే కఠినమైన చర్య తీసుకుంటాను. పట్టాల విషయం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ (సంపర):—రాష్ట్రంలో మత్స్య పారిశ్రామికుల విషయంలో కూడా వారు హరిజనులు గిరిజనులకంటే చాల వెనుకబడి ఉన్నారు. అయితే మంత్రివర్యులు శలవిచ్చారు. రాష్ట్రములో 50 ఫిషర్‌మెన్ ఆశ్రమ స్కూల్సు పెట్టాము అన్నారు. అయితే గత రెండు సంవత్సరాలనుంచి తూర్పు గోదావరి జిల్లాలో పోర్టు ఐలెండ్‌లో పెట్టమని మనవి చేస్తూఉన్నాము. ఇంత వరకు ఏవిధమైన చర్య తీసుకోలేదు. మీరు పెట్టినవి 86—87 లో ఏయే జిల్లాలలో ఏయే మత్స్య పారిశ్రామిక గ్రామాలలో పెట్టారు? 87—88 లో 8 ఫిషర్‌మెన్ ఆశ్రమ స్కూల్సు మీరు శాంక్షన్ చేశాము అన్నారు. ఏయే జిల్లాలలో ఏ మత్స్య పారిశ్రామిక గ్రామాలలో నిర్ధారణ చేశారు? ఫిషర్‌మెన్ ఆశ్రమ స్కూల్సు ఇంకా ఎక్కువ పెంచేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

డా. అల్లాడి పి. రాజకుమార్:—ఈ సంవత్సరంలో ఫిషర్‌మెన్ గురించి 8 ఆశ్రమ హాస్టల్సు పెట్టడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఎక్కడైతే పాపులేషన్ ఎక్కువ ఉందో అక్కడ ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:—అధ్యక్షా, మన రాష్ట్రంలో వెనుకబడిన జాతులకు 1215 హాస్టల్సు ఉన్నాయని అన్నారు. అందులో బాలురకు మాత్రము వెయ్యి చిల్లర ఉన్నాయి. బాలికలకు 200 చిల్లర ఉన్నాయి. బాలికలకు అవి ఏమాత్రము చాలవు. బాలికలు చదువుకునేదానికి రావడమే చాల తక్కువ. వారు హాస్టల్సులో సీట్లు దొరకక చాల బాధ పడుతున్నారు. వారు చదువు మానుకునే పరిస్థితి వస్తున్నది. ఇ. బి. సి. లకు కూడా సీట్లు దొరకక చాల బాధలు పడుతున్నారు. వాళ్లకు కూడా శాతము పెంచి హాస్టల్సులో సదుపాయము కలిగించేదానికి చర్య తీసుకుంటారా?

డా. అల్లాడి పి. రాజకుమార్ :—ఈ సంవత్సరం 50 నుంచి వంద హాస్టల్సు కట్టడం జరుగుతూ ఉంది. దీంట్లో ప్రత్యేకంగా బాలికలకు పరిశీలించడం జరుగుతుంది. ఇ. బి. సి. లకు చాల చోట్ల ఎస్. సి. హాస్టల్సులో 5 పర్సంటు ఇంకా వేకెంటుగానే ఉన్నాయి. దాంట్లో భర్తీ కాలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రాజేశంగౌడ్ :—అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారు మొదటలో ఒక నిమిషానికి పరిమితం చేస్తాము అని వారు ప్రత్యేకంగా ఆలోచించినట్లు కన్పిస్తున్నది. నిమిషానికి ఒక ఇల్లు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టిస్తున్నమాట వాస్తవమే నెలకు 35 వేల ఇళ్లు ఒక రోజుకి 8గంటల లెక్కన అయితే నిమిషానికి ఒక ఇల్లు అవుతుంది. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారిని మిగతా అందరు సభ్యులను అభినందిస్తున్నాను.

(ఇంటరప్షన్సు.)

గౌరవ సభ్యులు అందరు మాట్లాడుతున్నప్పుడు ఎవరూ విమర్శించలేదు. అదే విధంగా నేను చెబుతున్నంతసేపు వారు మాట్లాడరని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా: ఈనాడు భారతదేశంలో 1983 ఎన్. టి. రామారావు గారు గౌరవ ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ ప్రజలకు కూడు గుడ్డ నీరు ఏ పరిస్థితిలో అయినా అందించాలనే ఉద్దేశంతో రెండు రూపాయలు కిలో బియ్యము అయితేనేమి, బట్టలు అయితేనేమి ఇళ్లు అయితేనేమి అందించాలనే ఉద్దేశంతో వారు ప్రత్యేకించి ఒక పాలసీని నిర్ణయించడం జరిగింది. 1983 కి కేవలం 46 వేల పక్కా ఇళ్ల నిర్మాణం మాత్రమే జరిగితే మరి అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 4 సంవత్సరాలలో 7 లక్షల 66 వేల ఇళ్ల నిర్మాణం అయిందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. దానికి దాదాపు 4 కోట్ల 78 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే కాదు. గత సంవత్సరం కేవలం రెండు లక్షల 12 వేల ఇళ్లు దాదాపు 172 కోట్ల 36 లక్షల రూపాయల దానికోసం గత సంవత్సరం నిర్ణయించింది. అదే కాదు. మరి ఏదైతే ఆనాడు 400 రూపాయలు వెయ్యి రూపాయలలో గుడిశలు నిర్మించడం జరిగిందో వాటి స్థానంలో, అవి అలాగ ఉంటే పనికిరావని సైక్లోను వస్తేనో వరదలు వస్తేనో కొట్టుకు పోతాయి అనే ఉద్దేశంతో వారికి కూడా ఇళ్లు నిర్మించాలని తలపెట్టడం జరిగింది. అదే కాదు మొదట తీసుకున్న 6 వేల రూపాయలు ఉంటే అది సరిపోవడంలేదని గౌరవసభ్యులు

చాలరమంది విజ్ఞప్తి చేసిన మేరకు 6 వేలు ఉన్న ఇళ్లను 8 వేల యూనిట్ కాస్టుకి పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదేగాక పట్టణ ప్రాంతాలలో 9 వేలు ఉంటే సరిపోవడం లేదు అని 12 వేలకి పెంచడం జరిగింది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారతదేశంలోని రాష్ట్రాలలో యిళ్ల నిర్మాణంలో ముందడుగు వేసి మొట్టమొదటిదిగా నిలుస్తున్నది. ఈ ఇళ్లు కట్టి కాలనీలు ఏర్పరచి చిన్న పట్టణాలు, టౌన్స్‌ను ఏర్పాటు చేస్తున్నది. ఈనాడు గ్రామాలలో పక్కా యిళ్ల నిర్మాణం జరుగుతున్నది. మొన్న గోదావరికి వరదలు వచ్చినపుడు పూరి గుడిసెలు కొట్టుకొని పోతే పేద ప్రజలు యీ ప్రభుత్వం కట్టించిన పక్కా యిళ్లలో తల దాచుకున్నారు. ఈ సంవత్సరం యీ వీకర్ సెక్షన్సు కోసము 1,20,000 యిళ్లు నిర్మిస్తున్నాము. వృత్తి పనులు చేసుకునేవారికి కూడా యిళ్లు కట్టించి యివ్వడం జరుగుతున్నది. పేదవారికి యిళ్లు యివ్వడానికి స్పెషల్ హవుసింగు ప్రోగ్రాము కూడా పెట్టడం జరిగింది. స్పెషల్ హవుసింగు ప్రోగ్రాములో పద్మశాలీల కోసము, ట్రయిబల్స్ కోసము వీవర్స్ కోసము బి. సి. హవుసింగు, మరియు ఆర్. ఎల్. ఇ. పి. హవుసింగు క్రింద మొత్తం రాష్ట్రంలో 1,32,000 యిళ్లు చేపడితే అందులో 85 వేల యిళ్లు పూర్తి అయినవి. ఈ కాలనీలు మంచి పద్ధతిలో ఉండాలని కాలనీలలో చెట్లు సోషల్ ఫారెస్ట్రీ ప్రోగ్రాము క్రింద నాటడం జరుగుతున్నది. కాలనీలలో రోడ్లు బోర్‌వెల్స్ 58 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడం జరిగింది. గౌరవనీయులైన సభ్యులు యీ కాలనీలలో విద్యుచ్ఛక్తి సరఫరా విషయం అడిగారు. 1382 కాలనీలకు విద్యుచ్ఛక్తిని అందించాము. ఇంకా యివ్వవలసిన కాలనీలకు త్వరలో విద్యుచ్ఛక్తిని అందించడం జరుగుతుంది. ఈ కాలనీలలో నివసించేవారికి ఆర్థికపరమైన యిబ్బందులు ఉండకుండా వారికి కుటీర పరిశ్రమలు స్థాపించడం జరుగుతున్నది. చాకలి వారికి ఇస్త్రీపెట్టెలు, బార్బర్స్‌కు కావలసిన పనిముట్లు, యింకా హరిజన సోదరులకు కాలనీలలో కావలసిన సదుపాయాలు కలుగజేయడం జరుగుతున్నది. వారికి కావలసిన స్కీములు చేపట్టడం జరుగుతున్నది. ఈనాడు ఎక్కడలేని విధంగా భారతదేశంలో ఆంధ్రరాష్ట్రంలో హరిజనులకు 50 శాతం యిళ్లు రిజర్వుచేయడం జరిగింది. వెనుకబడిన తరగతుల వారికి కూడా 30 శాతం, ఇళ్లు రిజర్వు చేయడం జరిగింది ఎస్. టిలకు 10 శాతము ఇతరులకోసం 10 శాతం ఇళ్లు కాలనీలలో కేటాయించడం జరుగుతున్నది. అన్ని కులాలవారు ఒకేచోట ఉండే విధంగాకూడా కాలనీలను ఏర్పాటు చేసి యిళ్ల నిర్మాణం జరుగుతున్నది. కాలనీలలో సిక్కులు, ముస్లిమ్స్, హరిజనులు, వెనుకబడిన తరగతుల అన్ని కులాలవారికి ఒకే కాలనీలో యిళ్లు కట్టించి యిస్తున్నాము. ఇతరచోట్ల అనేకమైన మారణహోమాలు జరుగుతున్నాయి. కాని యీ రాష్ట్రంలో అటువంటివి ఏవీ జరగడంలేదు. తరువాత తక్కువ ధరలలో బీద ప్రజలకు యిళ్లు కట్టించి యివ్వడానికి సెంట్రల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ద్వారా తక్కువ ధరలో కొట్టి, తక్కువ ధరలో ఇటుక మొదలైనవి సప్లయి చేయడానికి ప్రయ

త్నం చేస్తున్నాము. ఈనాడు మేము చెప్పడమే కాదు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, హరిజనవాడలు యిళ్లనిర్మాణాలు ఎక్కడ బాగా జరుగుతున్నాయని ప్రశ్నవచ్చినపుడు ఆంధ్రప్రదేశ్‌లో యిళ్ల నిర్మాణం బాగుందని కేంద్రమంత్రులే ప్రసంశించారు. ఇపుడు ఇంటర్‌నేషనల్ హవుసింగు యియర్‌లో మంచి కాలనీని ఒకటి కట్టాలని చూస్తున్నాము. ఈ విధంగా ప్రతి నెల ఒక కార్యక్రమం ఏదో ఒక ప్రాంతంలో చేపట్టడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలను టి. వి. లో కూడా ప్రసారం చేయించడం జరుగుతున్నది. ఇక్కడ సభ్యులందరూ కూడా యీ కార్యక్రమాలలో పాల్గొనవచ్చును. నేషనల్ బిల్డింగు ఆర్గనైజేషన్ ద్వారా, నేషనల్ రిసెర్చి ఇనిస్టిట్యూట్స్ ద్వారా కాలనీలను మంచి పద్ధతిలో యిళ్లను చౌకలో కట్టించడానికి నిర్ణయం చేసామని మనవిచేస్తున్నాను. హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు కూడా వారు ఏ విధంగా యిళ్ల నిర్మాణం చేసుకుంటె బాగుంటుందనేది డాక్యుమెంటరీ తీసి పేద ప్రజలకు చూపించడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులకు కూడా అటువంటి ప్రయోజనకరమైన డాక్యుమెంటరీలు చూపించడం జరుగుతుందని కూడా మనవిచేస్తున్నాను. ఈ నాడు వరదలు వచ్చాయి. రాష్ట్రప్రభుత్వం ఊరికే కూర్చొలేదు. ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వయంత్రాంగం అంతా స్వయంగానెళ్ళి అక్కడ వరదల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి, నిరాశ్రయులైనవారికి ఆదుకోవాలని నిర్ణయించడం జరిగింది, వెంటనే ఉన్న నిధుల ప్రకారం 29 వేల ఇళ్లను మంజూరుచేయడం జరిగింది. ఇవి సరిపోవని కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఆర్‌ఎల్‌జిపి క్రింద మీరు ఇస్తున్నారు. సోదరులు ఇంకా ఎక్కువగా ఇవ్వాలని, 25 వేల ఇళ్ళు వరద ప్రాంతాలవారి కోసం ఆర్ ఎల్‌జిపి క్రింద ఇవ్వాలని యీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కాని, ఇప్పటి వరకూ జవాబు రాలేదు. సభ్యులు ఏపార్టీకి చెందినా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా. వరదలకు గురైనవారికి కనీసం నిధులు తీసుకువచ్చి పూర్తిచేయాలని కోరుతున్నాను. అంతేకాదు, ఈనాడు ఏ పరిస్థితుల్లో అయితే మంచి తరహాలో ఇళ్ళు కట్టిస్తున్నామో, ఆ ఉద్దేశ్యంతో మహారాష్ట్ర మంత్రులు, మిగతా రాష్ట్రాల మంత్రులుగాని చాలా మంది కలిసి చూసి వెళ్లారు. ఆ రాష్ట్రమంత్రులు స్వయంగా చూశారు. మెచ్చుకున్నారు. బయట పాటించే విధంగా చేయాలని ఆ పార్టీ వారికి కూడా కేంద్రప్రభుత్వానికి కూడా మేం ఈ సందర్భంగా సూచిస్తున్నాము. మొన్న మేలో జరిగిన కాశ్మీరు కాన్ఫరెన్సులో కేంద్రప్రభుత్వం స్వయంగా మెచ్చుకోవడం జరిగింది. అక్కడ జరిగిన సమావేశంలో మహారాష్ట్ర మంత్రిగారు, పంజాబు మంత్రిగారు, గుజరాతు మంత్రిగారు గాని ఈనాడు ఏ రాష్ట్రానికి చెందిన మంత్రిగాని ఆతృతతో అడిగారు, మెచ్చుకున్నారు. మీ రాష్ట్రం వస్తాము, కాలనీలను చూస్తాము, మేము కూడా మా రాష్ట్రంలో చేస్తామని చెప్పడం జరిగింది. ఆ పేరు ప్రతిష్టలు మీరు దక్కించుకోండి. ఇతర రాష్ట్రాలలో మీరు అమలు చేయండి? వరద ప్రాంతాలలో ఎక్కువగా కట్టమనండి? ఈనాడు మేము ప్రతి విషయాన్ని ఆలోచించి, కూలంకషంగా చర్చించి ఏ జిల్లాలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రయత్నం చేస్తాము. ఇంకా చాలా సమ

8-30 p. m.

యం తీసుకోవలసి వచ్చినా, ఎక్కువగా సమయం తీసుకోవడం భావ్యం కాదు. ఈ నాడు ఏదో చెప్పడం కాదు. జోగినుల కోసం కూడా ప్రత్యేకించి ఇళ్ళు కట్టిస్తున్నాము. అవి కరీంనగర్ జిల్లా, నిజామాబాదు జిల్లాలలో కేటాయించడం జరిగిందని తెలియ చేస్తున్నాను. బిసి సాయిల్ ఉన్నచోట సరిపోవడం లేదని ప్రతి ఇల్లుకు వెయ్యి రూపాయల చొప్పున పెంచాలని అభ్యర్థన వచ్చింది. పట్టణ ప్రాంతాలలో ఎవరైనాగాని కోరినప్పుడు ముందుకు వచ్చినప్పుడు తప్పనిసరిగా ఇళ్ళు ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలియచేస్తున్నాను. ఆర్ఎల్జిపి ఏది అయితే ఉందో దానిలో రు. 7,000 ఉంది. దాన్ని పెంచవలసిన అవసరం ఉంది శ్రీ రాంభూపాల్ చౌదరి, ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ 10 లక్షం ఇళ్ళు ప్రతిజిల్లాకు కేటాయిస్తామని చెప్పామని చెప్పడం అది తప్పు అర్థ్యం. మేము ఎన్నడుఅనలేదు. ఒక ప్రణాళికలో — 5 సంవత్సరాలలో 10 లక్షల ఇళ్ళు కేటాయించడ ంజరిగిందని. చెప్పడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనల ప్రకారంగా పాటించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. శ్రీ మాధవరెడ్డి (భువనగిరి) ఎం.ఎల్.ఏ. గారు గౌరవ సభ్యులు, రాష్ట్రప్రభుత్వం చేస్తున్న విషయాన్ని వారు ప్రశంశించడం కాకుండ కొన్ని సూచనలు చేశారు. తప్పనిసరిగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. అదే విధంగా నల్లగొండ జిల్లాలో మాడల్ కాలనీ కూడా ప్రారంభించడం జరిగింది. అది వంగపల్లి — హరిజన శాసనసభ్యులు అప్పుడు వారి నియోజకవర్గంలో, నర్సిములుగారి నియోజకవర్గంలో తీసుకోవడం జరిగింది. ఆ మాడల్ కాలనీ ప్రతి జిల్లాకు వర్తింప చేయడానికి ప్రయత్నం చేస్తాము. అధికారులు స్వార్థపరులు ఇనుము కొని డిపార్టుమెంటు పరంగా కాలనీలలో అన్యాయం చేస్తున్నారని రామయ్యగారు చెప్పారు. ఎవరు అయినా గాని ప్రత్యేకించి స్పెసిఫిక్‌గా చెప్పితే వారు ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నాసరే తప్పనిసరిగా చర్య తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను. వారు ఇంకా ఎలక్ట్రిసిటి గురించి కూడా పెంచాలని చెప్పారు. అది పరిశీలిస్తామని తెలియచేస్తున్నాము. చౌహాన్‌గారు మాట్లాడారు. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటిస్తాము. ఇప్పటికే 7 లక్షల 66 వేల ఇళ్ళలో ఒక లక్ష 12 వేల 25 ఇళ్ళు గిరిజనుల కోసం కట్టబడ్డాయని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అందులో సెమి పర్మనెంటు, పర్మనెంటు ట్రైబల్‌కు ప్రత్యేకించినవి 34 వేలు ఇళ్ళు ఉన్నాయి. మిగతా గౌరవ సభ్యులు చాలా మంది చాలా విషయాలు అడిగారు. అందరికి జవాబు చెప్పడం నా ధర్మంగా భావిస్తున్నాను. రాజయ్య ఎం.ఎల్.ఏ. గారు ఈ నాడు భారత దేశంలో మొట్టమొదటి సారిగా ఎక్కువ హౌసింగు

(ఇంటరప్షన్)

కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. అయ్యా, ఇది సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటులో ఉంది. బలహీనవర్గాల కోసం కేటాయించబడింది. గౌరవ సభ్యులకు బలహీనవర్గాలమీద ప్రేమ లేకపోతే దానికి నాకు అభ్యంతరము లేదు. బలహీన

వర్గాలకు చెందిన కార్యక్రమాన్ని వారికి కాదనడం గాని అది తప్పని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాజయ్యగారు, సాంభయ్యగారు హరిజనులకు ఇళ్ళు దూరంగా కేటాయిస్తున్నారని చెప్పారు.

(ఇంటరప్షన్)

గౌరవ సభ్యులకు బలహీన వర్గాలపై అత్యధిక ప్రేమ ఉన్నవారు అయితే తప్పనవిరిగా 2 నిమిషాలు వినాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ మహ్మద్ జానీ :—అయాంప్ సీకింగ్ ఎ క్లారిఫికేషన్ ఫ్రం ది చేర్. మీరు డిమాండ్సు సభకు సబ్‌మిట్ చేయకుండా మరి సపరేట్ హవుసింగు మీద సబ్‌మిట్ చేయలేదు. ఏ డిమాండు మీద చర్చ జరిగిందని జవాబు ఇస్తున్నారో మాకు క్లారిఫికేషన్ కావాలి. సోషియల్ వెల్‌ఫేర్‌లో ప్రతి మంత్రి, బి.సి., ఎస్.సి. దేనికి రిప్లయి ఇప్పిస్తున్నారో అర్థం కావడం లేదు. క్లారిఫికేషన్ ఇవ్వండి మీరు

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— సోషల్ వెల్ఫేర్ డిమాండులోనె ఉందని చెప్తున్నారు.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— వారికి ఈ పేరు ప్రతిష్టలు వచ్చే ఇష్టం లేక పోవచ్చు కాని ఈనాడు సోషల్ వెల్‌ఫేర్ బడ్జెట్‌లో 69 వ పేజీలో ఉంది అని మనవి చేస్తున్నాను. కావాలంటే చదువుకోవాలి. జానీగారు బాగా చదువుకున్న వారు, సౌమ్యులు, ఇటువంటివారు చదువుకోకపోతే మా పొరపాటు కాదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

**మిస్టర్ డిప్యూటీ స్పీకరు** :— పేజీ నెంబరు 69 లో ఉంది......

శ్రీ మహ్మద్ రజబలీ :— మీరు చెప్పడంలో అభ్యంతరం లేదు గాని, డిమాండులో ఏమిటంటే, మాకు సర్క్యులేటు చేయకుండా వాటి మాట్లాడుతున్నందుకు వచ్చింది. చెప్పేది ఏమిటంటే, క్లబ్ చేసినటువంటి పాయింటు — సాంఘిక సంక్షేమ శాఖ దాంట్లో వారు చేయకూడదని అభ్యంతరం చెప్పలేక 2 నిమిషాలు మాట్లాడి ముగించండి.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— సోషల్ వెల్‌ఫేర్ డిమాండులో హవుసింగు అనే కార్యక్రమం సెపరేటుగా ఉంది. 69 వ పేజీలో ఉంది. జానీగారు చదువుకోవాలి... ఐ గాట్ రైట్... నాకు హక్కు ఉంది. పర్మిషన్ ఇచ్చారు, మాట్లాడుతున్నాను మీరు వినవలసిందే.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ఇది కంపోజిట్ డిమాండు. సబ్‌మిట్ చేశారు. అందులో ఉంది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— సెపరేట్ డిమాండు ప్రజెంటు చేయాలని లేదా అండి? అది ఏమిటండి? 62 లో ఉంది సోషల్ వెల్ ఫేర్‌లో ఉంది అంటె ఎలా? సోషల్ వెల్ ఫేర్ మినిష్టరు గివ్ ది ఆన్సర్.

శ్రీ జి. రాజేశంగౌడు :— సెపరేట్‌గా ప్రింటుచేసే అవకాశం కల్పించాలని మేము కూడా గౌరవ అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

Sri H. B. Narse Gowd : — The Minister has got a right to explain. There is no need to give separate Demand.

శ్రీ జి. రాజేశంగౌడు :— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విధానాన్ని దాని వల్ల వచ్చే పేరు ప్రఖ్యాతులకు ఈర్ష్యగా తీసుకుంటే దానికి మేము బాధ్యులం కాము. దయచేసి నేను రెండు నిముషాల్లో పూర్తి చేస్తాను. రాజయ్యగారు భారత దేశంలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలహీనవర్గాల కోసం ఎక్కువ సంక్షేమ పథకాలను చేపట్టిందని, ఇళ్ల కార్యక్రమం చేపట్టిందని చెప్పడం జరిగింది. కాని హరిజనులను దూరంగా ఉంచడం జరిగిందని అన్నారు. అది తప్పు. భూస్వాములు కోర్టులకు వెళ్లడం వల్ల అక్కడక్కడ కాలనీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అలాగే, ఆర్‌ఎల్‌జిపి పథకం గురించి సబ్సిడీ గురించి రాఘవ రెడ్డిగారు, సాంబయ్యగారు చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్)

అలాగే, శ్రీ ఎ. గోవింద్ నాయక్‌గారు గిరిజనుల గురించి చాలా సలహాలు ఇవ్వడం జరిగింది. ఆ సలహాలను తప్పకుండా పాటిస్తాము. గిరిజనుల కోసం నిర్మించే ఇళ్లు పూర్తి చేస్తలేరని చెప్పారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి రాజాన రమణిగారు 30 నుంచి 50 ప్రత్యేకించాలని చెప్పడం జరిగింది. ఇక ఆర్‌ఎల్‌ఇజిపి క్రింద బి.సి. లకు, వరదలలో, అగ్నిప్రమాదాలకు గురైన వారికి ఎస్.సి.లకు వర్తింప చేయాలని సభ్యురాలు కోరారు. బి.సి.లకు కూడా వర్తింపచేయాలన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి కూడా వ్రాయడం జరిగింది. ఇది నిజమైన, న్యాయమైన కోరిక. వెనుకబడిన తరగతుల వారికి కూడా, వరదలకు గురైన వారికి కూడా వర్తింపచేయాలని వ్రాయడం జరిగింది. అదే విధంగా స్టీలు ఫ్యాక్టరీలో వారి కోసం ప్రత్యేకించి ఇంకా అదనంగా 5 వేల ఇళ్లను కూడా మంజూరు చేయడం జరిగింది. అలాగే శ్రీపాదరావుగారు, జయరాంబాబుగారు తెలిపారు. మేం ప్రత్యేకించిన నఇళ్లు కరీంనగరు జిల్లాలో, వరద ప్రాంతాలకు మంజూరు చేయడం జరిగింది. అక్కడి ప్రజలందరూ ఈనాడు అభినందిస్తున్నారు. రామచంద్రారెడ్డిగారు, చిత్తరంజన్‌దాసు గారు ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తాము. గౌరవ సభ్యులు ఎంతసేపూ అల్లరి చేసేదానికన్నా—జానిగారు 500 ఇళ్లు గుంటూరు ప్రాంతంలో అగ్నిప్రమాదానికి గురైన వారికి కేటాయించాలని చాలా వేదనగా చెప్పారు. బలహీన వర్గాలకు కేటాయించినటువంటి సంక్షేమ కార్యక్రమాన్ని వీరు ఇప్పటివరకు

అభ్యంతరం చెప్పకపోతే బాగుండేది. ఏ పార్టీ అయినా తప్పు లేదు. ప్రభుత్వం అంటే ప్రభుత్వం — తప్పనిసరిగా మేము మంజూరు చేయడానికి ప్రయత్నం చేస్తామని కూడా తెలియచేస్తున్నాను. ఈనాడు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సభ్యులందరకూ అభినందనలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ జానీ :—డిమాండ్స్ మూవ్‌చేస్తారు కాదా, ఇప్పుడు పాసు చేసుకోవడానికి సెపరేట్‌గా మూవ్‌చేస్తారా? మంత్రిగారు హౌసింగుకు సబ్‌మిట్‌చేస్తున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:—లేదండి. పార్టు అండ్ పార్సల్ ఆఫ్ ది సోషల్ వెల్‌ఫేర్ డిమాండు. అది కూడా ఇందులో ఉంది.

శ్రీ మహ్మద్ జానీ :—బ్యాకు వార్డుకు ఒకటి, హౌసింగుకు ఒకటి, ఇప్పుడు వీరందరూ సెపరేట్‌గా డిమాండు కలిపి చేస్తారు కాదా, ఈ మంత్రిగారు ఎప్పుడు మూవ్ చేస్తారు? డిమాండు పాసు చేసుకోవాలి కాదా? పర్‌ఫార్మెన్సు బడ్జెట్ ఎలాట్‌మెంటు ఇవన్నీ పాసు చేసుకోవాలి కదా? రిప్లయి చేశారు. 1937–88 సంవత్సరానికి, హౌసింగుకి బడ్జెట్, పర్‌ఫార్మెన్సు బడ్జెట్ చెప్పేపి ఆయన డిమాండ్సుతో పాసు చేసుకోవాలి. ఇది అర్థం చేసుకోవాలి, నన్ను సాటిస్‌ఫై చేయండి? చేర్‌కు ప్రశ్న వేశాను, నన్ను సాటిస్‌ఫై చేయడం మీ బాధ్యత. నేను ప్రభుత్వాన్ని అడగడం లేదు ఈ సభాపతిగారిని అడుగుతున్నాను, మీరు చెప్పితే కూర్చుంటాను.

(ఇంటరప్షన్)

నా ఆన్సర్ అటునుంచి కాదు. మీ దగ్గర నుంచి, అయాం సీకింగ్ క్లారిఫికేషన్ ఫ్రం ది చేర్.. ...

Sri H. B. Narse Gowd:—Housing is part and parcel of Social Welfare. It has been allocated to a separate Minister. No Member can object it.

Sri Mohd. Jani:—I don't want a reply from the Minister. **I want a Ruling from the Chair.**

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను ఇందాక చెప్పింది రూలింగే ..... **It is part and parcel of Social Welfare Demand.**

శ్రీ మహ్మద్ జానీ:—వివరణ ఇవ్వవలసిన బాధ్యత మీకుంది. మీరు ఇవ్వాలి. లేకపోతే కూర్చోమని చెప్పండి? ఏ విధంగా సాటిస్‌ఫై చేస్తారో చేయండి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఇది పార్టు అండ్ పార్సల్ ఆఫ్ ది సోషల్ వెల్‌ఫేర్ అని మూడు, నాలుగు సార్లు చెప్పాను.

శ్రీ మహమ్మద్ జానీ:—కావచ్చు అండీ... ఆయన మూవ్ చేయకూడదా; సెపరేట్ డిమాండు మీరు పాసు చేసుకోవాలి. అదిచేయండి?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:— సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటు మీరు పెట్టినప్పుడు నాలుగు హెడ్స్ క్రింద సభకు ఇచ్చారు. దాంట్లో సాంఘిక సంక్షేమం, బ్యాక్ వర్డు క్లాసు గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమం, పర్‌ఫామెన్సు బడ్జెటు ఈ నాల్గింటికి ఇచ్చినప్పుడు సెపరేట్ సోషల్‌వెల్‌పేర్ భాగం అయినప్పుడు సోషల్‌వెల్ ఫేర్ మినిష్టరు గారు దానికి జవాబు చెప్పాలి. మీరు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలి, మూవ్ చేయాలి అప్పుడు గాని పాసు చేయాలి. ఇది మీ ప్రిసిడెంటుగా ఉందా? మీరు చెప్పండి? ఎవరైన జవాబు చెప్పవచ్చా? దీన్ని మూవ్ చేయకుండా......

మిష్టర్ డిప్యూటీ స్పీకరు :—సోషల్‌వెల్‌ఫేర్ ఒక పోర్టుఫోలియో అయినా నాలుగు విభాగాల క్రింద నలుగురు మంత్రులున్నారు. కాబట్టి ఇవాళ దీన్ని తీసుకున్నాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—దీనికి ప్రత్యేకించి పర్‌ఫామెన్సు బడ్జెట్ ఇచ్చారా? మూవ్‌చేశారా? అది చెప్పండి? ఇటువంటప్పుడు మీ క్లారిఫికేషన్ లేకుండా... పార్టు అండ్ పార్శల్ అయితే మినిష్టరు జవాబు చెప్పుతాడా అండీ...

శ్రీ హెచ్ బి. నర్సేగౌడ్ :—అధ్యక్షా, ఇంతవరకు ప్రిసిడెంటు అనేది లేదు. ప్రప్రథమంగా ఆర్థిక విధానాన్ని...

(ఇంటరప్షన్)

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :—డిమాండు మూవ్‌చేసేటప్పుడు కూడా ఒకరు మూవ్‌చేస్తారండి...

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి:—స్పీకర్ సార్ మీరు సాటిస్‌ఫై అయ్యారా? ఇది సార పాటున జరిగి ఉండాలి. ఏ రూల్సులో ఉంది. రూల్సుకు విరుద్ధంగా ఉంది, కోడ్ ఆఫ్ కండక్టు ఉన్నది కదా?...

(ఇంట ప్షన్)

శ్రీ మహ్మద్ జానీ:—మీ దగ్గర నుంచి జవాబు అడిగితే అటునుంచి ఇస్తారు ఏమిటి? మీరు సాటిస్‌ఫై అయ్యారా? హవుసింగు దాని మీద మొదటిసారిగా యీ సభలో పర్‌ఫామెన్సు ఇవ్వకుండానే, సబ్‌మిట్ చేయకుండానే ఎలా చేశామని మంత్రిగారికి అంటే చెప్పండి?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—రూలు ప్రకారం చేయండి? ఎలా చేయడం అయి పోయింది అంటే...

మిష్టర్ డిప్యూటి స్పీకరు:- ఎలా చేయడం అయిపోయింది కదండి...

శ్రీ మహ్మద్ జానీ :—చేర్ చెప్పితే కూర్చుంటాము... బుచ్చయ్య చౌదరిగాని మినిష్టరుగాని చెప్పితే సరిపదు

శ్రీ మహమ్మద్ రజాబ్‌ఆలి :—అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు మినిస్టరు గారు అన్ని విషయాలు చెప్పి దీనిని కూడ ముగించుకొని వుంటే బాగానే వుండేది. మిగతా శాఖలకు సంబంధించిన ముగ్గురు మంత్రులు సమాధానము చెప్పారు. చివరకు రాజేశం గౌడుగారు యిండ్లకు సంబంధించిన విషయాలు చెప్పారు. సెపరేట్ డిమాండు లేకపోయినా కనీసము యిందులో ఒక నోటు అయినా సర్క్యులేట్ చేసి వుంటే, వారు చెప్పిన విషయాలు గణనలోకి తీసుకొని వాటిపైన శ్రద్ధను అగ్నిం చేయడానికి వీలుండేది. డిమాండు లేకుండా మాట్లాడడం అనే దానికి చాలా మంది అభ్యంతరం చెప్పారు. అయితే అది ఆక్షేపణీయం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఆయన నాలుగు మాటలు చెప్పకుండా చాల విషయాలు చెప్పినందున సభ్యులు ఎక్కువగా ఎక్సర సైజు అయినందున యీ తగాదా అంతా వచ్చింది. దీనిని యింతటితో ఆపితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ జానీ :—అది ఇల్లీగల్

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—ఇల్లీగల్ పాయింటు ఏమీ కాదని అభిప్రాయపడుతున్నాను. అధికంగా చెప్పినందువల్ల ఎక్సరసైజు అయింది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :—రాష్ట్రములోనే గాకుండా దేశములోనే గాకుండా అంతర్జాతీయంగా ఖ్యాతి గడించింది యీ హవుసింగు విషయము అని చెప్పు కుంటున్నప్పుడు దానికి సెపరేట్ డిమాండు పెట్టి మూవ్ చేయించడానికి మంత్రి గారికి అవకాశం కల్పించకపోవడం భాధాకరమైనటువంటి విషయము సోషల్ వెల్ఫేరు క్రింద యిది వుంది గాబట్టి టెక్నికల్‌గా యిర్రెగ్యులారిటీ ఏమీ లేదు. మంత్రి గారు మూవ్ చేస్తే అయిపోతుంది. ఇంతటితో దీనిని ఆపి, మొత్తం డిమాండును పాసు చేసుకుంటే బాగుంటుంది.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—జానీ గారు, మీరు చెప్పిన దానికి నేను చెబు తున్నాను. ఐ యామ్ సాటిస్‌ఫైడ్—వీకరు సెక్షను హవుసింగు సోషల్ వెల్ఫేరు డిమాండులో పొందుపరచబడివుంది. ఫైనలుగా నేను యిచ్చే రూలింగు ఏమంటే—మీరు సాటిస్‌ఫై అయినారా అని అడిగారు, ఔను, నేను సాటిస్‌ఫై అయినాను అని చెబు తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—ఈ సాంప్రదాయాన్ని కొనసాగించండి అని కోరుతు న్నాను. ఇంతవరకు యీ సాంప్రదాయం లేదు. ఇకముందు కొత్తగా మొదలు పెడుతున్నామని చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, రాష్ట్రములోని టవున్సులో, డెల్టా ప్రాంతము లో పేదలకు యిండ్లు కట్టించడానికి యిండ్ల స్థలం ఎక్వైయిర్ చేయడం కష్టంగా వుంది. అందుకని మల్టీస్టోరీడ్ బిల్డింగ్సు కట్టడానికి ఆలోచన చేస్తారా?—మద రాసులో లాగా—మంత్రిగారు నేషనల్ స్టేట్ ఎఫేర్సు చెబుతూ పేదవారి మీద అభి మానాన్ని వెలిబుచ్చారు—మాకేదో తక్కువ వున్నట్లు ఆయనకే ఎక్కువ వున్నట్లుగా

—ఈ సందర్భములో ఒక విషయం మనవి చేస్తాను. గుంటూరు జిల్లాలోని లచ్చన్న పూడి అనే గ్రామములో హరిజనులకు ఇండ్లస్థలాలు యిచ్చి పట్టాలు అయిన తరువాత హవుసెస్ గ్రాంటు చేసిన తరువాత వారు పునాదులు వేసుకొని కొంతవరకు కట్టుకున్న తరువాత ప్రభుత్వంవారు వాటిని కట్టకుండా నిలుపుదల చేస్తూ స్టే యిచ్చారు, ఇప్పటికి ఎనిమిది మాసాలు అయింది. స్టే వెకేట్ కొరకు దరఖాస్తు పెట్టుకున్నారు, అది కన్‌ఫర్మ్ చేయరు, వెకేట్ చేయరు, యిండ్లు కట్టుకోనివ్వరు, ఇది హరిజనుల మీద వున్న ప్రేమా లేకపోతే రాజకీయ నాటకమా అని అడుగుతున్నాను. ల్యాండులార్డ్స్‌కు లొంగిపోయి చేస్తున్నారా? శాసనసభ్యులు మంత్రిగారికి రిప్రజంటేషను యిచ్చారు, ఆరు మాసాలు అయింది. అబ్జక్షను వుంటే క్యాన్సల్ చేయండి, లేకపోతే కట్టుకోనివ్వండి.

శ్రీ జి. రాజేశం గౌడు:— మల్టీ స్టోరీడ్ బిల్డింగ్సు హవుసింగు బోర్డుద్వారా కట్టిస్తున్నాం. వీకర్ సెక్షన్సు హవుసింగు ప్రోగ్రాం ద్వారా అవి అవసరమైతే రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను. రెండవ ప్రశ్నకు జవాబు— స్టే గ్రాంటు అయిన మాట వాస్తవమే. అయితే గౌరవసభ్యులు వెకేట్ చేయమని కోరారు. ఫైలు సర్క్యులేట్ అయి నా వద్దకు రావడంలో ఆలస్యం తప్ప రాజకీయ దురుద్దేశం లేదు. వీలైనంత త్వరలో వెకెట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—ఈ ప్రభుత్వం బలహీనవర్గాలవారి కొరకు గృహ నిర్మాణపథకం చేపట్టి యిండ్లు కట్టిస్తున్నందుకు సంతోషం. ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని ఫైర్ విక్టిమ్స్‌కు, ఫ్లడ్ విక్టిమ్స్‌కు ఆర్ ఎల్ ఇ జి పి క్రింద 6 వేల రూపాయలు యిస్తున్నారు. కాని మెటీరియల్ కాస్ట్ విపరీతంగా పెరిగిపోయింది. అందుకని దానిని 8 వేల రూపాయలకు పెంచడానికి ఆలోచిస్తారా? రెండవది, బలహీనవర్గాలకు సంబంధించిన కాలనీలలో కరంటు సప్లయిచేసే విషయములో శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు, మంచిదే నా అనుభవంలో వచ్చిందేమంటే, 20 స్థంభాలు వేసి వంద గాని రెండు వందల యిండ్లు గాని వుంటే అంతవరకే యిస్తామంటున్నారు. యిది ఎక్కడి పద్ధతి? దానిని సడలించి ఎలక్ట్రిఫై చేయ దలచుకున్నప్పుడు మొత్తం కాలనీని ఎలక్ట్రిఫై చేసే పద్ధతిని ఆలోచిస్తారా?

శ్రీ జి. రాజేశం గౌడు :—ఈ ప్రశ్నను గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావు గారు రజనా రమణిగారు అడిగారు. ఫైర్ విక్టిమ్స్‌కు, ఫ్లడ్ విక్టిమ్స్‌కు ఆర్ ఎల్ ఇ జి పి క్రింద రావలసిన డబ్బు కేంద్ర ప్రభుత్వం యిస్తుంది. ఆ నిధులు సరిపోవడం లేదు. ఎనిమిది వేల రూపాయలకు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము. హరిజనుల గిరిజనుల కొరకే కాదు, మిగతా కులాలకు కూడ, వెనుకబడిన కులాలకు యితరులకు కూడ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. బలహీనవర్గాలవారికి ఎలక్ట్రిసిటి సప్లయి గురించి గతములో వడ్డెంలు గారు మంత్రిగా వున్నప్పుడు ఎక్కువ చేయాలని మీటింగు పెట్టడం జరిగింది. డిపార్ట్మెంటు పేమెంటు చేయాలంటే— బలహీనవర్గాల గృహ

నిర్మాణ సంస్థకు కెపాసిటి లేనందున కష్టము—దాని గురించి ఎలక్ట్రిసిటిబోర్డు ఆలోచిస్తున్నది. మళ్లీ మీటింగు పెట్టి సాధ్యమైనంతవరకు చేస్తాము. 80 లక్షలు వుంటే ఇప్పుడు రెండు కోట్లు చేశాము. ఇంకా ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker. --The question is.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి మూడు తరగతుల పిల్లలకు యిస్తున్న గుడ్డలు చాలా చౌకబారుగా వుండి, వెంటనే చిరిగిపోతున్నా విచారించనిది దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

హాస్టల్స్‌లో ఐపాంఘిక శక్తులు తిష్టవేసి విద్యార్థులను చెడగొడుతున్నా, అధికారులు అక్రమాలు సాగిస్తున్నా అరికట్టలేని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

విద్యార్థులకు యివ్వవలసిన స్కాలర్‌షిప్పులు సకాలంలో యివ్వకుండా పైరవీల పాలుచేసిన జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసులలో పట్టించుకునే నాదుడు లేనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To discuss the need to open B.C. Hostels in each Mandal in Wardhannapet Assembly Constituency.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To discuss about starting B.C. Hostels in Mandal Headquarters (Itikyal, Manopad, Alampur, Waddepally) in Alampur taluk.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

పేదబ్యాలు కులాల వారికి ఇండ్ల స్థలాలు సేకరించి కాలనీలు నిర్మించిన వాటిలో రహదారులు, కరెంటు, మంచినీళ్ళు మొదలయిన సౌకర్యాలు కలుగజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To protest against official apathy in acquiring sites offered for providing house-sites and housing colonies for Harijans in Parkal Assembly Constituency.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To protest against official apathy in Parkal Assembly Constituency towards Electrification of Harijanawadas, i.e., Wells of Harijans.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

For not allotting a Residential School for Boys (S.C.) to Chityal.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

For not opening a Boys Hostel in Gatla Koniparthi in Shayampet Mandal.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

One hundred/for not acquiring the fund for a Dhobighat for Washermen in Parkal proper in Parkal Mandal.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To discuss the corrupt practices and illegal functioning of Social Welfare Department of Anantapur district.

To reduce the allotment of Rs. 348.56,99,000 for Social Welfare by Rs. 100.

One hundred/for not starting in construction of House Building for Girls in Parkal.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

One hundred/for not acquiring in free colony to the S.Cs. of Akkinopally (village) in Bhoopalpally (village) in Warangal district.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

వెల్దుర్తి మండల కేంద్రములో బి. సి. హాస్టలు ఒక పురాతనమైన ఇల్లు ప్రయివేటు వాళ్ల దాంట్లో ఉండినది. విద్యార్థులకు భద్రతలేదు, పురాతనమైన ఇల్లు కూలే పరిస్థితి ఉన్నందున బి. సి. హాస్టలు భవనము నిర్మించుటకు నిధులు మంజూరు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

అత్తిలి నియోజక వర్గం గణపవరం మండలం గణపవరం గ్రామంలో హరిజనులు, వెనుకబడిన బలహీన వర్గాల వారు గత 10 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలకై దరఖాస్తులు పెట్టుకొనగా రైతులు కోర్టుకు వెళ్లగా కోర్టు 5 ఎ. ఎంక్వయిరీ జరిపించి ఇండ్ల స్థలములు పంచిపెట్టవలసినదిగా కలెక్టరుకు ఆదేశించినప్పటికీ, గణపవరం ఎం. ఆర్. ఒ. గాని కలెక్టరుగారు గాని ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

రాష్ట్రంలో అన్ని హాస్టల్స్‌కు స్వంత భవనాలు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

ఆచంట నియోజక వర్గం బాలికల హాస్టల్ విద్యార్థినులకు సరియైన సౌకర్యములు లేక ఇబ్బందులకు గురిఅగుచూ, సబ్-కలెక్టర్‌గారు చూసి హాస్టల్ భవనం మార్చమని డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 2 సంవత్సరాలు అయినప్పటికి ఇంతవరకు భవనము మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

షెడ్యూలు కులముల వారికి ఇళ్ల స్థలములు కేటాయించుటలో తగిన శ్రద్ధ తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

హాస్టలు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పడిపోయినప్పటికి వారికి విద్యా ప్రమాణాలు పెంచుటకు తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

పెరిగిన ధరలకనుగుణంగా హాస్టలు విద్యార్థులకు మెస్, కాస్మెటిక్స్, ఇతర చార్జీలు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

పాలేరు నియోజక వర్గంలో నేలకొండపల్లి, సుబ్లేడు, ఖమ్మం జనరల్ హాస్టల్స్ కమిటీలలో ఎమ్మెల్యేలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 348,56,99,000 for Social Welfare by Rs. 100.

పాలేరు నియోజక వర్గంలో హరిజన, వెనుకబడిన కులాలవారికి గత 2 సంవత్సరాలుగా దరఖాస్తులు పెట్టుకొంటున్నప్పటికి తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

వికలాంగులకిస్తున్న పెన్షన్ విరిపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

వెనుకబడిన తరగతులవారి జనాభాకు తగినంతగా హాస్టల్స్ క్రొత్తగా తెరవడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలలో విద్యావంతులైన యువకులకు నిరుద్యోగ భృతి చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

60 సంవత్సరములకు పైబడిన వ్యవసాయ కార్మికులకు చేతి పనివారలకు వృద్ధాప్య పెన్షన్ యివ్వడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

ఇందుర్తి, కోహెడ, హైన్యాళ్లకు బి. సి. హాస్టల్లు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

అన్ని బి. సి. హాస్టల్‌లకు బిల్డింగ్‌లు మంజూరి చేయకపోవడం పెరుగుతున్న ధరలకనుకూలముగా స్కాలర్‌షిప్పులు పెంచక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

Failure of Government in construction of Houses and Hostel Buildings for Weaker Sections in Devarakonda Constituency.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజక వర్గంలోని దాయిబాగ్‌లో యున్న వారికి ఇండ్ల పట్టాలు మరియు ఇండ్లు కట్టించనందులకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

To discuss about the starting of new B.C. Hostels proportionate to the B.C. Students in Alampur Constituency.

To reduce the allotment of Rs. 348,56,99 000 for Social Welfare by Rs. 100.

విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజిలో నాల్గవ (చివరి) సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ కోర్సు (పి టి) చదువుచున్న నెం. 8313–సిపిటి–01 నంబరుగల

పోతన శివాజీ అను నిరుపేద విద్యార్థికి మార్చి 84 నుండి డిసెంబర్ 84 వరకు, మరియు 1986 వ సంవత్సరమునకు డిపార్ట్‌మెంటల్ మెరిట్ స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయనందుంకు నిరసనగా.

To reduce the allotment of Rs. 348,56,99,000 for Social Welfare by Rs. 100.

ఎస్. సి. హాస్టల్స్ నిర్వహణ అధ్వాన్నంగా వున్నందుకు ఖమ్మం టౌన్‌లోవున్న ఎస్. సి. మగ పిల్లల హాస్టల్ నిర్వహణ మరుగుదొడ్లు పనికి రాకుండా పోవడం, గదులలో బల్బులు లేకపోవడం, కరెంటువైర్లు లూజు కనెక్షన్లువుండటం, నీళ్ల టాంకు నిర్మాణం శక్తికిగురై నిర్మించిన 4 నెలలలోనే కూలిపోవడం, తిండి, కూరగాయలు చాలనివిధంగా పెట్టకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

నల్లగొండ జిల్లాలో మాడా పథకం క్రింద జరిగిన దుర్వినియోగాన్ని అరికట్టని దానికి మరియు హాస్టళ్ల మరియు ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

To protest against non-electrification of Tribal areas in Parkal Assembly Constituency.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

Failure of Government in Construction of School Buildings under Tribal Welfare in Devarakonda Constituency.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

Failure of Government for providing of Drinking Water facilities in Tribal areas in Devarakonda Constituency.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

Need for discussion on Electrification of Tribal areas in Devarakonda Constituency.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

బస్మాపురం, రామవరం గ్రామాలలో ట్రైబల్ హాస్టల్లు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Triba Welfare by Rs. 100

1983 ఆగస్టు నెలలో సంభవించిన వరదలలో భద్రాచలం నియోజక వర్గంలో ఇండ్లు నష్టపోయిన గిరిజనులకు వెనుకబడిన తరగతుల వారికి గాని నష్టపోయిన వారందరికీ పక్కా గృహములు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 75,64,01,000 for Tribal Welfare by Rs. 100.

గిరిజన హాస్టళ్లలో విద్యార్థులకు సరియైన భోజన వసతులుగాని పుస్తకాలు వగైరా సక్రమంగా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 39,53,22,000 for Women and Child Welfare by Rs. 100.

గర్భిణి స్త్రీలకు ప్రసూతి ఎలవెన్సుగా ఇచ్చే సహాయం అర్హతగలవారికి ఇవ్వకుండా సరియైన క్రమ పద్ధతిలో మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 39,53,22,000 for Women and Child Welfare by Rs. 100.

గ్రామీణా ప్రాంతాల్లో స్త్రీలకు బయలు భూములను ఏర్పాటు చేయుటంలోనూ పేదవారికి యింటింటికి మరుగుదొడ్లను ఏర్పాటు చేయుటలో విఫలమైనందుకు నిరసనగా.

The Cut Motions were negatived.

(Repeated interruptions from the Opposition Benches.)

Mr. Deputy Speaker:—Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 39.53,22,000 under Demand No. XXVII—Women and Child Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 75,64,01,000 under Demand No. XXV—Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 38,48,84,000 under Demand No. XXVI—Tribal Sub-Plan."

"That the Government be granted a sum not exceeding Rs. 348,56,99,000 under Demand No. XXIV—Social Welfare."

The Motion was adopted and the Demands were granted.

Mr. Deputy Speaker:—The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned at 9-00 p.m. to meet again at 8-30 a.m. on Friday, the 24th July, 1987.)